



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ: విశాఖపట్నం - పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర సంపుటి:1 సంచిక: 222 - శుక్రవారం 10 ఏప్రిల్ 2026 - ఎడిటర్: కంచర్ల అచ్యుతరావు - పేజీలు: 8+16+16+8+8 - వెల :రూ.9/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్





## బెంగాల్‌లో మార్పు ఖాయం

- మళ్లీ అదే రిపీట్ అవుద్ది: ప్రధాని మోదీ
- టీఎంసీకు వీడ్కోలు పలికే సమయం ఆసన్నమైంది
- హాల్దియా ప్రచారంలో దీదీపై ప్రధాని నిప్పులు



బెంగాల్‌లో మార్పు గాలి వీస్తోందని, త్వరలోనే రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరబోతుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో నందిగ్రామ్‌లో జరిగిన అద్భుతం, ఈసారి భవా నీపూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతుం దని ఆయన జోస్యం చెప్పారు. బెంగాల్ ప్రజలు ప్రస్తుత ప్రతికూల పరిస్థితులను ఓడించాలని నిర్ణయించుకున్నారని మోదీ పేర్కొన్నారు.

.. వివరాలు 4లో



"పూర్తిస్థాయి ఒప్పందం అమలయ్యే వరకు మా సైనికులు వెనక్కి రారు. మా సైన్యం ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటూనే, తదుపరి మిషన్ కోసం సిద్ధంగా ఉంది" అని ట్రంప్ పేర్కొన్నారు.

## ఇరాన్ చుట్టూ అమెరికా బలగాల పహారా

కాల్పుల విరమణ తాత్కాలికమే..

ఉల్లంఘిస్తే మునుపెన్నడూ లేరీతిలో దాడి

డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

.. వివరాలు 4లో



# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

### 21 నెల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం

జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి

విభజన కన్నా జగన్ వల్లనే ఎపి నష్టపోయింది

'మీ భూమి-మీ హక్కు'లో సీఎం చంద్రబాబు

సూరేపల్లిలో పట్టా పుస్తకాలు అందజేత

**బాపట్ల, ఏప్రిల్ 9:** ప్రజలకు సుపరిపాలన అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని..దానిని నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఎన్నికల్లో చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని సీఎం విమర్శించారు.గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో పర్యటించిన సీఎం.. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. విభజన కంటే వైసీపీ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయని.. దారిలో పెడుతున్నామని వెల్లడించారు.

మిగతా 2 లో

## సూరేపల్లిలో ప్రభుత్వ స్టాళ్ల పరిశీలన

రాజముద్రతో పట్టా పాస్ పుస్తకాలు



"రాష్ట్రంలో భూ వ్యవస్థల గందరగోళం, పెరిగిన వివాదాలు, ప్రజల్లో నెలకొన్న అనిశ్చితి.. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం ఏమిటి? ప్రజల ఆస్తులకు భద్రత ఎలా కల్పించబోతుంది? ఈ ప్రశ్నలకు సమాధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరికొత్త కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చారు."

## పిల్లల జోలికొస్తే వదలం



వివరాలు 2వ పేజీలో

- 13 ఏళ్ల లోపు బాలలకు సోషల్ మీడియా నిషేధం..
- అక్కాచెల్లెమ్మలను వేధిస్తే పాతాళంలో ఉన్నా వదిలిపెట్టం
- 'డిజిటల్ సైకో'లకు మంత్రి లోకేష్ వార్నింగ్!
- ఐటీ చట్టంతో ఉక్కుపాదం.. ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం



## ద్వారకా తిరుమల నకిలీ టికెట్ల స్కాం

2

ఏఈవో రమణరాజు కుమారుడు రాజు ప్రధాని నిందితుడు

ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు సరికాదు

శాంతియుత నిరసనలతో ఖండించాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

2

పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు.

## సెల్ఫీ సరదా

ముగ్గురు యువతులు బలి

అల్లూరి జిల్లా జలపాతం వద్ద ప్రమాదం

ఇంటర్ విద్యార్థినుల దుర్మరణం

మరొకరి పరిస్థితి విషమం..

జంబువలస గ్రామంలో విషాదం



.. వివరాలు 2లో

## పైలట్ శిక్షణకు వచ్చిన యువతిపై లైంగికదాడి

2

ట్రైనీ ఇన్‌స్ట్రక్టర్ పలుమార్లు అఘాయిత్యం

## జగన్ ఒక 'మావిగన్ జోకర్'

వైఎస్సార్ ఆశయాలకు పాతరేశారు

బీజేపీకి జగన్ దత్తపుత్రుడిగా మారారు

రాజధానుల పేరిట రుషికొండను మింగారు

ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ధ్వజం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి నిప్పులు చెరిగారు. జగన్ కేవలం తన తండ్రి వైఎస్సార్ పేరును వాడుకుంటున్నారే తప్ప, ఆయన ఆశయాలను పూర్తిగా తుంగలో తొక్కారని విమర్శించారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ.. "వైఎస్సార్ తన జీవితకాలం బీజేపీని వ్యతిరేకించారు. కానీ జగన్ మాత్రం అదే పార్టీకి దత్తపుత్రుడిలా మారిపోయారు. ఇదేనా ఆయన వారసత్వం అంటే?" అని నిలదీశారు.

3



## వైఎస్ గురించి ఎందుకు?



- రాజకీయాల కోసం ఇంత దిగజారుతారా..
- అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు అహంకారపూరితం!
- బొత్స సత్యనారాయణ తీవ్ర ఆవేదన
- వైఎస్‌తో విడదీయరాని అనుబంధం..
- విశాఖలో మాజీ మంత్రి కంటతడి

3



# ద్వారకా తిరుమల నకిలీ టికెట్ల స్కాం

## ఏఈవో రమణరాజు కుమారుడు రాజు ప్రధాని నిందితుడు

## ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

**ఏలూరు, ఏప్రిల్ 9:** ద్వారకా తిరుమల నకిలీ టికెట్ల స్కాం వ్యవహారంలో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రవణ్ కుమార్ వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాజుతోపాటు మరో ఆరుగురు దేవస్థానం ఉద్యోగులను అరెస్ట్ చేశామని చెప్పారు. గురువారం ఏలూరులో డీఎస్పీ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. నిందితుల వద్ద నుంచి నకిలీ టికెట్ల ప్రింటింగ్‌కు ఉపయోగించిన ల్యాప్‌ట్యాప్, ప్రింటర్, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఏడాది మార్చి రెండో వారంలో ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలో కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నకిలీ దర్శనం టికెట్ల విక్రయం బహిర్గతమైంది. ఆలయంలో స్కానింగ్ పాయింట్ వద్ద కొన్ని దర్శనం టికెట్లు స్కాన్ కాకపోవడంతో ఈ వ్యవహారం బట్టబయలు అయింది. ఈ వ్యవహారంలో దేవస్థానం ఏఈవో రమణరాజు కుమారుడు రాజు ప్రధాని నిందితుడు కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. దేవాలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో సిబ్బంది తగు జాగ్రత్తలు పాటిస్తుంటారు. భక్తులు.. కౌంటర్‌లో టికెట్లు కొనుగోలు చేసి దేవాలయంలో ప్రవేశించి.. స్కానింగ్ పాయింట్ వద్ద భద్రతా సిబ్బందికి వాటిని ఇస్తారు. వారు ఈ టికెట్లను స్కాన్ చేసి భక్తులను దేవాలయంలోకి అనుమతిస్తారు. ఆలయంలో ఏఈవో కుమారుడు రాజు దేవాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రూ.200 టికెట్లను అతడు టికెట్ కౌంటర్‌లో విక్రయించాడు. అవి ఆలయంలో స్కానింగ్ పాయింట్ల వద్ద స్కాన్ చేస్తే.. టికెట్లు స్కాన్ కావడం లేదు. దీంతో ఈ విషయాన్ని దేవస్థానం ఉన్నతాధికారుల దృష్టికి భద్రతా సిబ్బంది తీసుకెళ్లారు. వారు వెంటనే రంగంలోకి దిగి.. కౌంటర్‌లో జారీ చేసిన టికెట్లను పరిశీలించారు. అవి 61 టికెట్లు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ టికెట్లు జారీ చేసిన రాజును దేవస్థానం అధికారులు ప్రశ్నించారు. అనంతరం ఈ వ్యవహారంపై పోలీసులకు దేవస్థానం ఉన్నతాధికారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో ఈ కేసులో మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# సెల్ఫీ సరదా..

## ముగ్గురు యువతులు బలి!

### అల్లూరి జిల్లా జలపాతం వద్ద ఘోర ప్రమాదం: ఇంటర్ విద్యార్థినుల మృతి

### మరొకరి పరిస్థితి విషమం.. జంబువలస గ్రామంలో మిన్నంటిన రోదనలు



**అల్లూరి, ఏప్రిల్ 9:** సరదాగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవాలని యువత పడుతున్న ఆరాటం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. సెల్ఫీ మాయలో పడి తమ వైపు పొంచి ఉన్న ముప్పును తెలుసుకోలేక అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో. అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అనంతగిరి మండలం మూలగుమ్మిలో సెల్ఫీ దిగుతూ నలుగురు బాలికలు జలపాతంలో పడిపోయారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బాలిక అంజలి పరిస్థితి విషమంగా ఉంది. బాలికను అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. మృతులు త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16)ను హుకుంపేట మండలం జుంబువలస వాసులుగా స్థానికులు గుర్తించారు. ఇటీవలే వీరంతా ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెల్ఫీ పిచ్చి వీరిని ప్రమాదంలోకి నెట్టేసింది. తాజాగా అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. సెల్ఫీ సరదా ముగ్గురు యువతుల ప్రాణాలను బలిగొంది. అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ మల్లంగుమి గ్రామ సమీపంలో ఉన్న జలపాతం వద్ద నలుగురు యువతులు సరదాగా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు మృతి చెందగా... మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురమ్మాయిలు జలపాతం సమీపంలో నిలిచి ఉండగా.. మరొక అమ్మాయి సెల్ఫీ తీస్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు నలుగురు అమ్మాయిలను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ముగ్గురు యువతులు మరణించారు. ఓ యువతిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు బూర్జ పంచాయతీ జంబు వలస గ్రామానికి చెందిన త్రిష, పవిత్ర, రత్నకుమారిగా గుర్తించారు. అంజలి అనే మరో యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతుల మృతితో జంబు వలస గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మావిగన్ పేరుతో మరో నాటకం

## జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

**ఏలూరు, ఏప్రిల్ 9:** మావిగన్' పేరు ఎత్తితే జనం నవ్వుకుంటున్నారని హోం మంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై అక్కసుతో ఇలా చేస్తున్నారని, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హోం మంత్రి విరుచుకుపడ్డారు. 'గత వైపీపీ హయాంలో కనీసం ఒక ఫైర్ ఇంజన్ కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. తప్పు చేసిన వారి విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటామన్నారు. అవగాహన లేని వాళ్ళు గతంలో ఇష్టానుసారంగా వ్యవహరించి కోర్టుల నుంచి మొట్టికాయలు వేయించుకున్నారని తెలిపారు. విజ్ఞత కలిగిన నాయకులు మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో అలాంటి తప్పులు చేయదలుచుకోలేదని హోం మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏదైనా చట్ట ప్రకారం చేయడమే తప్ప ఎక్కడా ఉదాసీనతగా వ్యవహరించదని పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఉన్నట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. ఉదయం ఏలూరు చేరుకున్న హోం మంత్రికి ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ, గన్ని వీరాంజనేయులు, రెడ్డి అప్పలనాయుడు స్వాగతం పలికారు.

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

వైసీపీ హయాంలో ప్రజల భూములపై కన్నేశారని.. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని మండిపడ్డారు. 'పట్టా పుస్తకంపై జగన్ ఫొటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫొటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతినెలా 9న ఒక ప్రాంతంలో రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తామని.. జులై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. 2027 మార్చి నాటికి కోటి 12 లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రికార్డులు మారుస్తున్నామని చెప్పారు. రైతులకు ఇస్తున్న పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరన్నారు. కరెన్సీకి వాడే టెక్నాలజీని పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడామని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశామని సీఎం తెలిపారు. 22ఏ నుంచి మీ భూములు తొలగిస్తామని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. భూ రిజిస్ట్రేషన్ల పద్ధతిలో కూడా మార్పులు తీసుకొస్తామన్నారు. తల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి మనకు ఆదర్శం కాకూడదని సీఎం అన్నారు. సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. భూమి నుంచి వచ్చే ఆదాయమే కాకుండా.. సముద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులు చేసిందని.. ప్రతి దానిపైనా అప్పులు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. ఆనాడు హైదరాబాద్‌ను డెవలప్ చేశానని.. ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్నీ ఆలోచించే రాజధానికి అమరావతి పేరు పెట్టానని స్పష్టం చేశారు. 'ప్రజా రాజధాని.. దేవతల రాజధాని.. అమరావతి' అని పేర్కొన్నారు. ఆనాడు బాబాయ్‌ని చంపి.. ఆ నేరం తనపై వేశారని సీఎం మండిపడ్డారు. అమరావతిపై జగన్ కక్షగట్టారని.. ఆనాడు ఆడబిడ్డలను వేధించారన్నారు. డ్రోన్లతో ఆడబిడ్డలను వీడియోలు తీశారని, లాఠీలతో కొట్టించారని గుర్తుచేశారు. అమరావతి విషయంలో న్యాయం, ధర్మం, చట్టం గెలిచిందన్నారు. ప్రాంతాలు, కులాలతో రాజకీయం చేస్తే గెలవలేమని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు జగన్ ఒక్కడే సైకో అనుకున్నామని.. వైసీపీ నేతలంతా సైకోలుగా మారారని వ్యాఖ్యానించారు. 'నీలాంటి వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి ఆగదు' అని స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే విధ్వంసం చేశారని.. ప్రతిపక్షంలో ఉంటే బెదిరిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలనుకుంటే.. దాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.



# సూరేపల్లిలో ప్రభుత్వ స్టాళ్ల పరిశీలన

## రాజముద్రతో కూడా పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ

**బాపట్ల, ఏప్రిల్ 9:** బాపట్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. గురువారం ఉదయం భట్టిప్రోలు మండలం సూరేపల్లి చేరుకున్న సీఎం... అక్కడ ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరయ్యారు. ప్రభుత్వ స్టాళ్లను సందర్శించారు. 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు. అమరావతి గెజిట్ వచ్చాక సీఎం మొదటి పర్యటనగా బాపట్లకు వచ్చారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వేమూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని.. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆగిన అభివృద్ధి ఇప్పుడు మళ్లీ పట్టాలెక్కిందన్నారు. సీఎం ఆలోచనల మేరకు ఉద్యాన పంటలు పెంచడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. మూత పడిన జంపని షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలని.. ఈ ప్రాంతంలోని కాలువలు ఆధునీకరించాలని సీఎంను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు. తాను లోక్‌సభ ప్యానెల్ స్పీకర్‌గా ఉన్నప్పుడు అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందిందని బాపట్ల ఎంపీ టి.కృష్ణ ప్రసాద్ అన్నారు. అన్ని పార్టీలు అమరావతి జై అంటే ఒక్క పార్టీ మాత్రమే వ్యతిరేకించిందని తెలిపారు. వైసీపీ అమరావతి బిల్లును వ్యతిరేకిస్తూ సభ నుంచి బాయ్‌కాట్ చేసిందని విమర్శించారు. జగన్ వల్ల రాష్ట్ర అభివృద్ధి పాతికేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. చంద్రబాబు వల్లే మళ్లీ అమరావతి నిలబడిందని ఎంపీ తెలిపారు. జగన్ హయాంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో భూములు లాక్కున్నారని మండిపడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 'మీ భూమి – మీ హక్కు' పేరిట రక్షణ కల్పించిందని ఎంపీ కృష్ణప్రసాద్ వెల్లడించారు.




# దేశమంతా అమరావతికి ఓకే..

# జగన్ మాత్రం నో

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అనగాని

**బాపట్ల, ఏప్రిల్ 9:** ప్రపంచంలో తెలుగువారంతా గర్వించే నగరం అమరావతి అని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. దేశంలోని అన్ని పార్టీలు అమరావతినే రాజధానిగా కావాలన్నారని పేర్కొన్నారు. ఒకే ఒక్క వైసీపీ మాత్రం అమరావతిని వ్యతిరేకిస్తోందని ధ్వజమెత్తారు. రాజధాని రైతుల పాదయాత్ర ఈ ప్రాంతం గుండా వెళ్లిందని చెప్పుకొచ్చారు. అప్పుడు రైతులకు తాము మద్దతిచ్చామని అన్నారు. గురువారం బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మంత్రి అనగాని హాజరై మాట్లాడారు. జగన్ హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో గందరగోళం చేశారని ఆగ్రహించారు. జగన్ ఫొటోతో ఉన్న పాస్ పుస్తకాలు మనకు అవసరమా అని ప్రశ్నించారు. రైతుల భూములను 21ఏ లో చేర్చి ఇబ్బందులకు గురి చేశారన్ని ÷ర్ అయ్యారు. కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని ప్రస్తావించారు. రైతులకు ఇబ్బంది లేకుండా పాసుపుస్తకాలు ఇస్తున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో సరిహద్దు రాళ్లపై జగన్ బొమ్మలు వేశారని ఎద్దేవా చేశారు. రైతులు భూమిని ఆత్మగౌరవంగా భావించారని.. అందుకే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని అన్నారు. తుగ్లక్ పార్టీని మరోసారి అధికారంలోకి రాకుండా జనం చూడాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు.

# వ్యతిరేక వార్తలు వస్తే దాడులు సరికాదు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**చిత్తూరు, ఏప్రిల్ 9:** పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు తెలపవచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని ఎస్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. జన్మనిచ్చిన తల్లి ఊరు, దేశాన్ని ఎవరు మరువకూడదని చెప్పుకొచ్చారు. విద్యార్థులు యువత సోషల్ మీడియా ఊబిలో పడవద్దని సూచించారు. మనిషి జీవన ప్రమాణం మెరుగుపడాలంటే అందుకు అనుగుణంగా ఆహారపు అలవాట్లను కొనసాగించడం మంచిదని అన్నారు. విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం చదువుతోపాటు ఆటలకు



ఇవ్వాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరోగ్యం కోసం తీసుకువచ్చిన యోగా కార్యక్రమాన్ని ప్రపంచ దేశాలు స్వాగతించాయని.. అమలు చేయడానికి శ్రీకారం చుట్టాయని ప్రస్తావించారు. తాను రాజకీయ వారసత్వానికి వ్యతిరేకినని.. కానీ సేవా కార్యక్రమాలు కొనసాగించే కుటుంబాల వారసత్వాన్ని ప్రోత్సహిస్తానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# పిల్లల జోలికొస్తే వదిలే ప్రసక్తే లేదు

**అమరావతి, ఏప్రిల్ 9:** "మన బిడ్డల భవిష్యత్తును, వారి మేధస్సును నాశనం చేస్తున్న సోషల్ మీడియా రాక్షసత్వంపై రాజీలేని పోరాటం చేస్తాం. పిల్లల డిజిటల్ భద్రత విషయంలో ఎంతటి కఠిన నిర్ణయాలకైనా వెనకాడం" అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అత్యంత పదునైన హెచ్చరిక జారీ చేశారు. గురువారం ఉండవల్లి నివాసంలో జరిగిన మంత్రుల బృందం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 13 ఏళ్ల లోపు చిన్నారులను సోషల్ మీడియాకు పూర్తిగా దూరం చేసేలా చట్టం రూపొందించాలని అధికారులను ఆదేశించారు. "ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న కఠిన నిబంధనలను మన రాష్ట్రంలోనూ అమలు చేస్తాం. వయస్సు నిర్ధారణ కోసం 'డిజిలాకర్' ఆధారిత ఏజ్ టోకెన్లను ప్రవేశపెడతాం" అని ఆయన స్పష్టం చేశారు.

### తోకలు కత్తిరిస్తాం.. ప్లాట్‌ఫారమ్‌లకు హెచ్చరిక

సోషల్ మీడియా వేదికగా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే 'డిజిటల్ సైకో'లపై లోకేష్ నిప్పులు చెరిగారు. "అక్కాచెల్లెమ్మలపై అసభ్యకర పోస్టులు పెట్టినా, విద్వేషం చిమ్మినా పాతాళంలో ఉన్నా లాక్కొచ్చి జైల్లో వేస్తాం. ఐటీ చట్టంలోని సెక్షన్–46 కింద వెంటనే న్యాయ నిర్ణయాధికారిని నియమించి, నిందితులపై ఉక్కుపాదం మోపుతాం" అని హెచ్చరించారు. సోషల్ మీడియా సంస్థలు సైతం ప్రభుత్వానికి సహకరించాలని, లేనిపక్షంలో విధివిధానాలు మరింత కఠినతరం చేస్తామని పరోక్షంగా హెచ్చరించారు.

### స్కూల్ నుంచి ఇళ్ల వరకు చైతన్య రథం

కేవలం చట్టాలతోనే కాకుండా, సామాజిక మార్పు కోసం భారీ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు లోకేష్ ప్రకటించారు. "పాఠశాలల్లో 'నో బ్యాగ్ డే' ద్వారా విద్యార్థులకు, పేరెంట్స్ మీటింగ్ ద్వారా తల్లిదండ్రులకు సోషల్ మీడియా విషం గురించి వివరిస్తాం. మహిళా సంఘాల ద్వారా ఇంటింటికీ ఈ సందేశాన్ని తీసుకెళ్తాం. మన పిల్లల సృజనాత్మకత దెబ్బతినకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

- 'డిజిటల్ సైకో'లకు మంత్రి లోకేష్ వార్నింగ్!
- 13 ఏళ్ల లోపు బాలలకు సోషల్ మీడియా నిషేధం..
- అక్కాచెల్లెమ్మలను వేధిస్తే పాతాళంలో ఉన్నా వదిలిపెట్టం
- ఐటీ చట్టంతో ఉక్కుపాదం
- ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం






# ఆ అధికారం ఎవరిచ్చారు

**సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం**

**పోలీసులు కఠినంగా ఉంటే ఇలా జరిగేది కాదని వ్యాఖ్య**

**అమరావతి,ఏప్రిల్ 9 :** సామాజిక మాధ్యమాల పోస్టింగ్‌లపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2029లో మీరు చేసే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నట్లు ఫ్లెక్సీలు పెడతారా? అంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటే ఎంత ధైర్యం ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరిని విధ్వంసం చేస్తారు.. రాష్ట్రాన్నా? రాష్ట్ర ప్రజలనా? అని ప్రశ్నించింది. సీఎంను అవమానించడ మంటే 5 కోట్ల ఆంధ్రులను అవమానించడం కాదా? వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడుతారా? అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరిచ్చారు అన ఇప్రశ్నించింది. వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతం అయ్యేదే కాదు. కోర్టులు, చట్టమంటే భయం కలిగేలా పోలీసుల చర్యలు ఉండాలి. పోలీసులు కఠినంగా ఉంటే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం ఎలా వస్తోంది? అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది. వైకాపా సోషల్ మీడియా పూర్వ ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఈ కేసులో హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తూ ఉన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

# రాయలసీమ రిజిస్ట్రార్‌కు హైకోర్టు షాక్

**వాయిదాలకు గైర్హాజరు కావడంపై ధర్మాసనం ఆగ్రహం**

**అమరావతి,ఏప్రిల్ 9:** రాయలసీమ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాకిచ్చింది. వాయిదాలకు గైర్హాజరు కావడంపై ధర్మాసనం ఆగ్రహించింది. ఈ మేరకు బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. గతంలో యూనివర్శిటీ విధుల నుంచి తమను తొలగించడంపై ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాల అమలులో యూనివర్శిటీ రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడు నిర్లక్ష్యం వహించారు. 52 రోజులపాటు వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీనిపై మరోసారి కోర్టును సదరు కాంట్రాక్టు ఉద్యోగులు ఆశ్రయించారు . తమకు 52 రోజుల జీతం కూడా ఇప్పించాలని విన్నవించారు. వాయిదాలకు రాకపోవడం, కోర్టు ఉత్తర్వులు అమలు చేయడంలో జాప్యం చేసినందున రిజిస్ట్రార్ విజయ్ కుమార్ నాయుడుపై బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది ధర్మాసనం. ఇప్పటికే యూనివర్శిటీలో పలు అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వులు సంచలనంగా మారాయి.

# ఐదేళ్లుపాటు జగన్ విధ్వంస పాలన

**ఒక్క ఛాన్స అంటూ రాష్ట్రం లూటీ**

**టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు**



**విజయవాడ,ఏప్రిల్ 9:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు మరోసారి నిప్పులు చెరిగారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి పరదాలు కట్టుకుని తిరిగారని.. తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాలేదంటూ జగన్ ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గురువారం విజయవాడలో దేవినేని ఉమామహేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ.. ఐదేళ్లు పరిపాలన చేసి రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించరంటూ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. మళ్లీ అధికారం కోసం అర్రులు చాస్తున్నారని మండిపడ్డారు. ప్రజా వేదిక విధ్వంసంతో మొదలైన అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌కు మంచి నీరు ఇవ్వడానికి కూడా చేతులు రాలేదంటూ జగన్ తీరును ఎండగట్టారు. ఐదేళ్ల విధ్వంస పాలనలో అడ్డగోలుగా చేసిన అవినీతి బయటకు తీయటానికే సగం మంది అధికారులకు సరిపోతుందని వ్యంగ్యంగా అన్నారు. లిక్కర్ దోపిడీలో రూ. వేల కోట్ల దోపిడి కారణంగా మీతో కలిసి పని చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు జైళ్లలో మగ్గుతున్నారని చెప్పారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లు సైతం ఆపేశారని గుర్తు చేశారు. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గెజిట్ నోట్ విడుదలైతే తట్టుకోలేక రాజధానిపై విషం చిమ్ముతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో వైసీపీ తప్ప అన్ని పార్టీలు అమరావతికి మద్దతు తెలిపాయని ఈ సందర్భంగా దేవినేని ఉమా గుర్తు చేశారు. హంద్రీనీవా, గాలేరు–నగరి, గండికోట ద్వారా రాయలసీమ చివరి ప్రాంతంలోని భూములకు సైతం నీళ్లు వెళుతుంటే ఒక్క మంచి మాట కూడా మాట్లాడలేక పోతున్నారంటూ వైసీపీ నేతల వైఖరిపై నిప్పులు చెరిగారు. హైదరాబాదులో హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్లు నిర్మిస్తుంటే విషం చిమ్మిన వారే.. వైసీపీగా రూపాంతరం చెంది నేడు అమరావతిపై అక్కసు వెళ్ళగక్కుతున్నారని వివరించారు. ఈటీవీ, టీవీ 5, ఏబీఎన్‌లపై ఐదేళ్లు వేధింపులకు పాల్పడి.. అధికారం కోల్పోయినా విషం చిమ్మడం మాత్రం మానలేదంటూ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతల తీరును విమర్శించారు. మీకు అధికారం కావాల్సింది.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పడానికేనా? అంటూ వైఎస్ జగన్‌కు దేవినేని ఉమా చురకలంటించారు. మళ్లీ అధికారంలోకి రావడం అనేది కల్లా.. ఇకనైనా ఉత్తర కుమార ప్రగల్భాలు మానండంటూ వైసీపీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నిర్మించిన భవనాల్లోనే ఐదేళ్లు పరిపాలన చేశారని వైసీపీ నేతలకు గుర్తు చేశారు. మావిగన్ పేరుతో రెచ్చగొట్టాలనుకున్న వైసీపీ వాళ్లకు సీఆర్డీఏ పరిధి తెలుసా? అంటూ దేవినేని ఉమా సూటిగా ప్రశ్నించారు.

# జగన్ ఒక 'మావిగన్ జోకర్'..

- వైఎస్సార్ ఆశయాలకు పాతరేశారు
- బీజేపీకి జగన్ దత్తపుత్రుడిగా మారారు
- రాజధానుల పేరిట రుషికొండను మింగారు
- ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ధ్వజం



**అమరావతి, ఏప్రిల్ 9:** వైఎస్సార్ తన జీవిత కాలం వ్యతిరేకించిన బీజేపీకి దత్తపుత్రుడుగా జగన్ మారారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇదేనా వారసత్వం అంటే అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా జగన్ మిగిలారని సెటైర్లు గుప్పించారు. సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం, కన్నీళ్ల నుంచి పుట్టిందేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకుడు, మా నాన్న వైఎస్సార్ ప్రజాప్రస్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఈరోజుకి పదిలమని షర్మిల చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 9, 2003లో చేవెళ్ల నుంచి ఇచ్చాపురం దాక ప్రజాహితమే పరమావధిగా వైఎస్సార్ చేపట్టిన1457 కిలోమీటర్ల పాదయాత్ర సాగిందని తెలిపారు. ఈ పాదయాత్రకు 23 ఏళ్లని చెప్పారు. వారసులమని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పేరును వాడుకున్నారు తప్పితే.. ఆయన ఆశయాలకు వారసులు ఎందుకు కాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. వైసీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే జగన్ సీఎం అయ్యాక కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ లైన్ వాడుకోవడం తప్పిస్తే, పూర్తి మద్యపాన నిషేధమని మాట ఇచ్చి, కల్తీ మద్యం అమ్మి 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు చేశారని షర్మిల ప్రశ్నించారు. వారసులమని చెప్పుకొనే జగన్ కేవలం వైయస్సార్ పేరును మాత్రమే వాడుకున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ భావజాలం ఉంటే జలయజ్ఞం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.'వైఎస్ఆర్ వ్యతిరేకించిన భాజపాకి దత్తపుత్రుడిగా ఎందుకు మారారు? ఎస్సీలు, క్రైస్తవులపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారు? మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలారు. వైయస్సార్ హయాంలో రాష్ట్రంలోనే ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే మౌనంగా ఎందుకున్నారని షర్మిల ప్రశ్నించారు.



- అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు అహంకారపూరితం!
- రాజకీయాల కోసం ఇంత దిగజారుతారా..
- బొత్స సత్యనారాయణ తీవ్ర ఆవేదన
- వైఎస్సార్‌తో మా కుటుంబానికి విడదీయరాని అనుబంధం..
- విశాఖలో మాజీ మంత్రి కంటతడి

# వైఎస్ గురించి ఎందుకు?

**విశాఖపట్నం, ఏప్రిల్ 9:** వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు దిగజారి మాట్లాడుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు ఖండించడానికి తాను మీడియా ముందుకు రాలేదన్నారు. ఆయన వ్యాఖ్యలు అహంకార పూరితంగా ఉన్నాయని బొత్స అభివర్ణించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తనకు మధ్య ఎంతో అనుబంధం ఉందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ గుర్తు చేసుకున్నారు. గురువారం రాజధాని అమరావతిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో బొత్స సత్యనారాయణ విశాఖపట్నంలో స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డిని గుర్తు చేసుకుని బొత్స తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. టీడీపీపై గతంలో మీరు ఏమన్నారో మర్చిపోయారా అంటూ అచ్చెన్నాయుడును ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత.. తాను, తన భార్య పావురాల గుట్టకు వెళ్లామని పేర్కొన్నారు. కావాలంటే రాజధాని అమరావతిపై మాట్లాడండి.. అంతేకానీ ఏమిటి ఈ మాటలు? అంటూ అచ్చెన్నాయుడిని బొత్స నిలదీశారు. చనిపోయిన వ్యక్తి గురించి ఎందుకు మాట్లాడతారు? అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాలు కోసం ఇంత దిగజారుడా.. ఇదేమి రాజకీయం అంటూ సీఎం చంద్రబాబును బొత్స ప్రశ్నించారు. తానెప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు బాధాకరమన్నారు. వైఎస్ మరణంపై అచ్చెన్నాయుడు దిగజారి విమర్శలు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా బొత్స భావోద్వేగానికి గురయ్యారు. వైఎస్‌తో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. తన మంత్రి పదవితో అచ్చెన్న ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. రాజకీయాల్లో గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. జగన్‌పై రాజకీయ విమర్శలు ఎన్నైనా చేయండని.. వైఎస్ఆర్ మరణం ప్రస్తావన తీసుకురావడం అప్రస్తుతమని తెలిపారు. కావాలంటే పాత వీడియో క్లిప్పింగులు చూసుకోవచ్చన్నారు. మావిగన్ నచ్చకపోతే అమరావతే కావాలని చెప్పండని తెలిపారు.

# ఆరోగ్య స్పృహ, వ్యాధుల గుర్తింపు పరీక్షలు

**సకాలంలో చికిత్స తీసుకునేలా ప్రోత్సహించడం**

**గొల్లపూడి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శించిన కేంద్ర కార్యదర్శి**

**విజయవాడ,ఏప్రిల్ 9 :** కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ గురువారం గొల్లపూడిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించి.. ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య స్పృహ, వ్యాధుల గుర్తింపు పరీక్షలు, సకాలంలో చికిత్స తీసుకునేలా ప్రోత్సహించడం వంటి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. టీబీ వ్యాధి నిర్ధారణకు అనుసరిస్తున్న విధానాలతో పాటు టీబీ ముక్త్ భారత్ అభియాన్ – 100 రోజుల ప్రచార కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన పోర్టబుల్ ఎక్స్‌రే వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ వల్ల ప్రజలు తేలిగ్గా ఎక్కడెక్కడికో వెళ్లనవసరం లేకుండా తమకు దగ్గర్లోనే పరీక్షలు చేయించుకునేందుకు వీలవుతుంది. అనంతరం నిక్షయ్ మిత్ర చొరవ ద్వారా క్షయ రోగులకు




పోషకాహార కిట్లను అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలను అనుసంధానం చేస్తూ దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా ప్రజలకు సత్వర నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. 2024, డిసెంబర్‌లో ప్రారంభమైన రెండో విడత ఇంటెన్సి÷డ్ టీబీ ముక్త భారత్ అభియాన్ ద్వారా గణనీయమైన ఫలితాలు సాధించామని.. ప్రపంచవ్యాప్తంగా టీబీ తగ్గుదల రేటుతో పోలిస్తే భారత్‌లో టీబీ కేసులు, మరణాల తగ్గుదల రెట్టింపు వేగంతో కొనసాగుతున్నట్లు వివరించారు. డేటా విశ్లేషణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో దేశవ్యాప్తంగా టీబీ ముప్పు అధికంగా ఉన్న 1,58,000 గ్రామాలు, పట్టణ వార్డులను గుర్తించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. టీబీ ముక్త్ భారత్ యాప్ – నిక్షయ్ ద్వారా రోగులు, వైద్య నిపుణులకు సరైన మార్గనిర్దేశర అందుతోందని చెప్పారు. ఏఐ చాట్‌బాట్ ద్వారా రోగులకు తక్షణ సహాయం అందించడం జరుగుతోందని.. టీబీ రోగులకు పౌష్టికాహారం, సామాజిక మద్దతు అందించడంలో నిక్షయ్ మిత్ర కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. టీబీని ప్రారంభ దశలోనే గుర్తించి, పూర్తి చికిత్స తీసుకోవడం ద్వారా పౌష్టికాహారం, మానసిక స్థైర్యంతో టీబీపై విజయం సాధించవచ్చని పుణ్య సలిలా శ్రీవాస్తవ పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ రోణంకి గోపాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ (సెంట్రల్ టీబీ డివిజన్) రఘురామ్ రావు, అడిషనల్ డైరెక్టర్ డా. సుబ్రమణెళ్ళిశ్వరి, జేడీ (ఎన్‌టీఈపీ) డా. రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ మరణం వేళ.. సీఎం పదవి కోసం ఎత్తులు

- ఆనాడు సంతకాల సేకరణలో జగన్ బిజీ
- బొత్స కూడా వైఎస్ మృతిపై అనుమానించారు
- ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు

**అమరావతి, ఏప్రిల్ 9:** దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు. ఏం జరిగిందో నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు. అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంపై జగన్‌కు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఎన్డీఏపై అచంచల విశ్వాసంతో ప్రజలు అధికారం ఇచ్చారని తెలిపారు. 22 నెలల్లోనే కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని చెప్పారు. 2004లో రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యారని.. నాడు వారి ఆర్థిక పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. వైఎస్సార్‌ను జగన్ మానసిక క్షోభకు గురిచేసినట్లు చెప్పారు. వైఎస్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. 'వైఎస్సార్ ఆచూకీపై అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం జగన్ పాకులాడతారా? ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరిస్తారా? ఇతర రాష్ట్రాల్లో జగన్ ఉండాల్సిన అవసరం ఏంటి?' అంటూ మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. బాబాయిని కిరాతకంగా చంపింది జగన్ కాదా అని మంత్రి నిలదీశారు. తల్లి, చెల్లిని రోడ్డున



పడేసిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. పదవి గురించి తప్ప.. జగన్‌కు మరో ఆలోచన లేదని విమర్శించారు. వైఎస్ మృతిలోనూ జగన్ పాత్ర ఉందన్న అనుమానాలున్నాయని తెలిపారు. సైకోకు పదవి ఇస్తే ఎలా ఉంటుందో జగన్ పాలన చూస్తే తెలుస్తుందన్నారు. వైఎస్సార్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని బొత్స సత్యనారాయణనే మాట్లాడారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



**సంపాదకీయం**

# ఒక యుద్ధం.. అనేక చేదు అనుభవాలు!

ట్రంప్, నెతన్యాహులు కలసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మ్యాజ్ జలసంథ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మ్యాజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷– నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహ్రైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు హర్మ్యాజ్ జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది. కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే హర్మ్యాజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.




**డాక్టర్ కంచర్ల అచ్యుత రావు**
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

- హర్మ్యాజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ
- లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: 40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది. ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్ముజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం



మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది. ఇజ్రాయెల్ లెబెనాన్‌పై మిస్సైల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసి వేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ది ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా ఈజ్ బ్యాక్. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. హోర్ముజ్‌ను తెరవకపోతే దాడులు తప్పవు. ఒప్పందం కుదరకపోతే ఈసారి తీవ్రమైన దాడులు చేస్తాం. ఎన్నడూ లేని విధంగా ఇరాన్‌పై విరుచుకుపడతాం. ఇప్పటికే ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలున్నాయి. అణ్వాయుధాలను ఇరాన్ వదలాల్సిందేనని రాసుకొచ్చారు. అయితే ఇరాన్ కూడా పట్టుదలగానే ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ మరోసారి హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. అమెరికా, ఇరాన్‌లు బుధవారం రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించాయి. దీనిలో భాగంగా, ప్రపంచ ఇంధన సరఫరాలను పునరుద్ధరించేందుకు వీలుగా హర్మ్యాజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. అమెరికా తీసుకున్న నిర్ణయానికి ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మద్దతు తెలిపారు. అయితే లెబనాన్‌తో కాల్పుల విరమణ ఉండదని చెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. పది నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై సుమారు 100 ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. ఈ దాడుల్లో దాదాపు 180 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. 837 మంది గాయాల పాలయ్యారు. 1982 తర్వాత లెబనాన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదే కావడం గమనార్హం. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్.. హోర్ముజ్ జలసంధిని తిరిగి మూసేసింది. మెరికా–ఇరాన్ మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో హిజ్బుల్లాను చేర్చలేదని పేర్కొంటూ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న సైనిక చర్యకు ట్రంప్ మద్దతు తెలిపారు. 'లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యను ఒప్పందం నుంచి ఎందుకు మినహాయించార'ని ప్రశ్నించగా.. 'హిజ్బుల్లా కారణంగానే లెబనాన్‌ను ఒప్పందంలో చేర్చలేదు. అది కూడా త్వరలోనే పరిష్కారమవుతుంది. ఫర్వాలేదు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# ఇరాన్ చుట్టూ అమెరికా బలగాల పహారా

- కాల్పుల విరమణ తాత్కాలికమే..
- ఒప్పందం ఉల్లంఘిస్తే మునుపెన్నడూ చూడని రీతిలో దాడి
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

**వాషింగ్టన్/బీరుట్, ఏప్రిల్ 9:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్టకు చేరుకున్నాయి. అమెరికా – ఇరాన్ మధ్య రెండు వారాల పాటు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, యుద్ధ మేఘాలు ఇంకా తొలగిపోలేదు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు ఆ ప్రాంతం నుండి కదిలేది లేదని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక కీలక ప్రకటన చేస్తూ, ఇరాన్ పరిసరాల్లో తమ యుద్ధ నౌకలు,



విమానాలు, అత్యాధునిక ఆయుధ సంపత్తి నిరంతరం పహారా కాస్తాయని తెలిపారు. "పూర్తిస్థాయి ఒప్పందం అమలయ్యే వరకు మా సైనికులు వెనక్కి రారు. మా సైన్యం ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటూనే, తదుపరి మిషన్ కోసం సిద్ధంగా ఉంది" అని ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఇరాన్ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా భారీ స్థాయిలో విరుచుకుపడతామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానానికి ఎటువంటి ఆటంకం కలగకూడదని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం అయ్యాయి. లెబనాన్‌పై జరిగిన ఈ భీకర దాడుల్లో ఇప్పటివరకు కనీసం 254 మంది మరణించగా, 1,100 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యంగా రాజధాని బీరుట్ మరియు దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లోని నివాస సముదాయాలు, వాణిజ్య కేంద్రాలపై క్షిపణుల వర్షం కురవడంతో భారీ ఆస్తి నష్టం సంభవించింది. లెబనాన్ కూడా కాల్పుల విరమణలో భాగమేనని ఇరాన్ వాదిస్తుండగా, ఇజ్రాయెల్ మాత్రం తన దాడులను సమర్థించుకుంటోంది. ఈ పరిణామాలు తాత్కాలిక శాంతి ఒప్పందం భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయి. ప్రపంచ దేశాలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**పుదుచ్చేరిలో అత్యధికంగా 86.92 శాతం నమోదు.. మే 4న ఫలితాలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాలోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు




చేపట్టింది. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# బెంగాల్‌లో మార్పు ఖాయం..

- మళ్లీ అదే రిపీట్ అవుద్ది: మోదీ
- టీఎంసీ సర్కారుకు వీడ్కోలు పలికే సమయం ఆసన్నమైంది
- హాల్దియా ప్రచారంలో దీదీ సర్కారుపై ప్రధాని నిప్పులు

**హాల్దియా, ఏప్రిల్ 9:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం హాల్దియాలో జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న ఆయన.. బెంగాల్‌లో మార్పు గాలి వీస్తోందని, త్వరలోనే రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరబోతుందని ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో నందిగ్రామ్‌లో జరిగిన అద్భుతం, ఈసారి భవానీపూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. బెంగాల్ ప్రజలు ప్రస్తుత ప్రతికూల పరిస్థితులను ఓడించాలని నిర్ణయించుకున్నారని మోదీ పేర్కొన్నారు. "దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆర్థికంగా వేగంగా దూసుకుపోతుంటే, టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తోంది. ఇది కేవలం సాధారణ ఎన్నికలు మాత్రమే కాదు.. బెంగాల్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పునాది వేసే ఎన్నికలు" అని ఆయన అభివర్ణించారు. దేశం పురోగమిస్తున్న తరుణంలో టీఎంసీ సర్కార్ రాష్ట్రాన్ని వెనక్కి నెడుతోందని ఆరోపించారు. హాల్దియా వంటి పారిశ్రామిక కేంద్రాల



దుస్థితిపై ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దేశం నలుమూలల నుంచి ప్రజలు ఉపాధి కోసం హాల్దియాకు వచ్చేవారని, కానీ నేడు ఇక్కడి యువత ఉద్యోగాల కోసం అండమాన్, ఒడిశా వంటి ప్రాంతాలకు వలస వెళ్తున్నారని విమర్శించారు. "టీఎంసీ హయాంలో కర్మాగారాలు మూతపడ్డాయి. కానీ చొరబాటుదారుల పరిశ్రమలు, నకిలీ పత్రాల తయారీ, పశువుల అక్రమ రవాణా వంటి అసాంఘిక రంగాలు మాత్రం విచ్చలవిడిగా పెరిగాయి" అని మోదీ ఎద్దేవా చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు మే 4వ తేదీన వెలువడనున్నాయి. ప్రధాని పర్యటనతో బెంగాల్ బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# పాకిస్థాన్‌పై నమ్మకం లేదు

**ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.



# పదే పదే వైరల్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారా?
# ఈ జాగ్రత్తలు తీసుకోండి.!

ఈ రోజుల్లో వైరల్ ఇన్ఫెక్షన్లు ఒక సాధారణ సమస్యగా మారాయి. బలహీనత, జలుబు, జ్వరాలు లేదా తరచుగా వచ్చే అనారోగ్యాలు వాతావరణం వల్ల మాత్రమే సంభవించవు. మన అలవాట్లు, రోగనిరోధక శక్తి, పరిశుభ్రత లేకపోవడం కూడా ఎక్కువగా కారణమవుతాయి. వైద్యుల ప్రకారం, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వైరల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఇన్ఫెక్షన్‌లను నియంత్రించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..



**ఈ జాగ్రత్తలు తీసుకోండి**

మీ చేతులను తరచుగా కడుక్కోవడం వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. సబ్బు, నీరు అందుబాటులో లేకపోతే హ్యాండ్ శానిటైజర్‌ను ఉపయోగించండి.

టూత్ బ్రష్‌లు, తువ్వాళ్లు, రేజర్లు, చేతి రుమాలు లేదా నెయిల్ కట్టర్ వంటివి బ్యాక్టీరియా, వైరస్‌లకు ప్రధాన వనరులు. వాటిని ఎప్పుడూ పంచుకోకండి. మీ పిల్లలకు కూడా అదే నేర్పండి.

దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు మీ నోటిని టిష్యూ పేపర్ లేదా మోచేయితో కప్పుకోండి. ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని బాగా తగ్గిస్తుంది.

మీకు జలుబు, దగ్గు లేదా జ్వరం ఉంటే మాస్క్ ధరించడం వల్ల మిమ్మల్ని మాత్రమే కాకుండా ఇతరులను కూడా రక్షించవచ్చు. రద్దీగా ఉండే ప్రదేశాలలో కూడా మాస్క్‌లు ఉపయోగకరంగా ఉంటాయి.

ప్రయాణ సమయంలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. శుభ్రమైన నీరు తాగండి. పచ్చి లేదా సరిగ్గా ఉడికించని మాంసం, చేపలను తినకండి. అవసరమైన టీకాలు వేయించుకోండి.

సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గుతుంది. అధిక చక్కెర, ఉప్పు, వేయించిన ఆహార పదార్థాలను నివారించండి. తగినంత పండ్లు, కూరగాయలు, ప్రోటీన్, నీరు తాగడం చాలా అవసరం.

నిద్ర లేకపోవడం వల్ల రోగనిరోధక శక్తి బలహీనపడి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రోజుకు కనీసం 7 గంటలు నిద్ర అవసరం.

## సీతాఫలం నుంచి గింజలను సింపుల్‌గా ఇలా వేరు చేయవచ్చు..



ఆరోగ్యానికి ఎన్ని పండ్లు ఉన్నా.. అత్యధిక పోషకాలు ఉన్నవి మాత్రం కొన్నే ఉన్నాయి. వాటిలో సీతాఫలం ఒకటి. వీటిలో అత్యధిక పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్లు, పొటాషియం, మెగ్నీషియం తదితర ఖనిజాలు అందుతాయి. అంతేకాదు శరీరానికి వ్యాధి నిరోధక శక్తిని సైతం అందుతుంది. తద్వారా వ్యాధులను నివారిస్తుంది. అయితే అంతా బాగానే ఉంటుంది. కానీ ఈ సీతాఫలం తింటున్నప్పుడు మధ్యలో గింజలు అడ్డు వస్తాయి. దీంతో ఒకింత చిరాకు అనిపిస్తోంది. అయినా అలాగే సీతాఫలాలను కాయ మీద కాయను లాగించేస్తూ ఉంటారు.

కానీ సీతాఫలానికి సంబంధించి.. మాస్టర్ చెఫ్ నెహా దీపక్ షా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేసింది. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సీతాఫలాన్ని రెండు భాగాలుగా కోసింది. ఒక చెంచాతో సీతాఫలంలోని ఒక భాగాన్ని ఫుడ్ చాపర్‌లో వేసింది. అలాగే మరో భాగాన్ని సైతం అందులో వేసింది. అనంతరం ఫుడ్ ఛాపర్ మూత పెట్టి.. కొన్ని సెకన్ల పాట్లు దీనిపై ఉంచిన తాడును పలుమార్లు లాగింది. అనంతరం ఫుడ్ ఛాపర్ మూత తీయగానే.. అందులో విత్తనాలు, గుజ్జు వేర్వేరు అయిపోయాయి. స్పూన్‌తో గింజలను వేరు చేసి.. పేస్ట్‌లాగా మారిన సీతాఫలం గుజ్జును స్పూన్‌తో తినడమే తరువాయి.

ఈ వీడియోను వీక్షించిన నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఈ సింపుల్ చిట్కాను పంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇది చాలా బాగుదంటూ వ్యాఖ్యానించారు. మరొకరు.. సీతాఫల్ నుంచి విత్తనాలను తొలగించడానికి ఇది అద్భుతమైన ట్రిక్ అని అభివర్ణించారు. దీనిని తమతో పంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకో నెటిజన్ స్పందిస్తూ.. మేడం మీకు ఒక సింపుల్ చిట్కా చెబుతానంటూ.. ఒక వైర్ మెష్ కాడ ఉన్న జాలీని తీసుకుని.. అందులో సీతాఫలం గుజ్జును వేసి.. ఒక చెంచాతో.. గట్టిగా నొక్కితే గుజ్జు కింద ఉన్న పాత్రలో పడిపోతుంది. జాలీలో గింజలు ఉండిపోతాయని వివరించారు. దయచేసి దీన్ని కూడా ప్రయత్నించడంటూ నేహకు సూచించాడు.

## చిన్న పిల్లల్లో డయాబెటిస్.. ప్రారంభ లక్షణాలు ఇవే!

డయాబెటిస్ అనేది అన్ని వయసుల వారిని ప్రభావితం చేసే వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ప్రతి సంవత్సరం రోగుల సంఖ్య పెరుగుతోంది. వృద్ధులు మాత్రమే కాదు, చిన్నపిల్లలు కూడా వివిధ కారణాల వల్ల డయాబెటిస్‌ను ఎదుర్కొంటున్నారు. డయాబెటిస్ తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుంది. అందువల్ల, డయాబెటిస్ ప్రారంభ లక్షణాలను తెలుసుకోవడం ముఖ్యం. కాబట్టి, పిల్లలలో ఏ లక్షణాలను గమనించాలో ఇప్పుడు తెలుసుకుందాం..



**అధిక దాహం:**

మధుమేహం ఉన్నవారికి తరచుగా అధిక దాహం వేస్తుంది. దీని వలన నీటి వినియోగం పెరుగుతుంది. మీ బిడ్డ ఎక్కువ నీరు తాగుతుంటే మీరు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు అంటున్నారు.

**అధిక మూత్ర విసర్జన:**

పిల్లల్లో మధుమేహం మరొక ముందస్తు హెచ్చరిక సంకేతం అధిక మూత్ర విసర్జన. ఈ లక్షణం కనిపిస్తే, వెంటనే అప్రమత్తంగా ఉండాలని నిపుణులు అంటున్నారు. ఈ స్థితిలో, గ్లూకోజ్ మూత్రం ద్వారా విసర్జించబడుతుంది. ఇది క్రమంగా పిల్లలలో తీవ్రమైన నిర్జలీకరణానికి దారితీస్తుంది. ఇది చివరికి మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

**అధిక ఆకలి:**

ఇది పిల్లలలో కనిపించే మరొక లక్షణం. వారి శరీరంలో గ్లూకోజ్ లేకపోవడం వల్ల ఆకలిగా అనిపించవచ్చు. వైద్యుల ప్రకారం, అధిక ఆకలి మంచిది కాదు. అందువల్ల, ఈ లక్షణం కనిపించినట్లయితే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

**అస్పష్టమైన దృష్టి:**

పిల్లలలో అస్పష్టమైన దృష్టి మధుమేహం లక్షణం. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు ఇది సంభవిస్తుంది. దీని వలన కంటి లెన్స్ ఉబ్బిపోయి సరిగ్గా దృష్టి కేంద్రీకరించడం కష్టమవుతుంది.

**బరువు తగ్గడం:**

పిల్లల్లో డయాబెటిస్‌కు ఇది కూడా ఒక ప్రధాన లక్షణం. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు బరువు తగ్గడం చాలా ఆందోళన కలిగిస్తుందని నిపుణులు అంటున్నారు. పిల్లలకు ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే అప్రమత్తంగా ఉండటం ఉత్తమం. ఇంకా, సమీపంలోని వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## కేలరీలను ఎలా బర్న్ చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య ఊబకాయం లేదా అధిక బరువు. చాలా మంది బరువు తగ్గడానికి డైటింగ్, వాకింగ్, యోగా, వ్యాయామం వంటి వివిధ పద్ధతులను ఫాలో అవుతారు. ఈ పద్ధతులన్నీ కేలరీలను బర్న్ చేస్తాయి. అయితే, శరీరం ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తే, బరువు తగ్గడం వేగంగా జరుగుతుందని చాలా మంది నమ్ముతారు. అయితే, బరువు తగ్గడానికి ఇది ఆరోగ్యకరమైన మార్గం కాదు. ఒక రోజులో ఎక్కువ కేలరీలను బర్న్ చేయడం వల్ల ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు ఉంటాయి. మీరు ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గాలనుకుంటే, మీరు పరిమిత సంఖ్యలో కేలరీలను బర్న్ చేయాలి. ఎక్కువ కేలరీలను బర్న్ చేయడం శరీరానికి హానికరం. అందువల్ల, మీరు ఒక రోజులో ఎన్ని కేలరీలను బర్న్ చేయాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం.



**కేలరీలను ఎలా బర్న్ చేయాలి?**

నిపుణుల ప్రకారం, మీరు రోజుకు 300 నుండి 500 కేలరీలు బర్న్ చేయాలి.

దాదాపు 40 నిమిషాలు క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి

గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ తాగడం అలవాటు చేసుకోండి.

ఒకేసారి ఏదైనా సరే అధికంగా తినకండి.

క్రమం తప్పకుండా అల్పాహారం తినండి. తక్కువ కొవ్వు ఉన్న ఆహారం తినండి.

తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. నిపుణులు రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగాలని సిఫార్సు చేస్తున్నారు.

**ఈ విధంగా కూడా కేలరీలను బర్న్ చేయవచ్చు.!**

చాలా మంది కేలరీలు బర్న్ చేయడానికి జిమ్‌కు వెళతారు. కొందరు కఠినమైన వ్యాయామం కూడా చేస్తారు. అయితే, మీరు సరదా కార్యకలాపాలు చేయడం ద్వారా కూడా కేలరీలను బర్న్ చేయవచ్చు. ఇంటి పనులు చేయడం, ఊడ్చడం, తుడవడం, బట్టలు ఉతకడం ద్వారా మీరు కేలరీలను బర్న్ చేయవచ్చు. మీరు నృత్యం చేయడం ద్వారా కూడా కేలరీలను బర్న్ చేయవచ్చు. మీ భాగస్వామి, పిల్లలు లేదా కుటుంబ సభ్యులతో కాసేపు డ్యాన్స్ చేయడం ద్వారా మీరు కేలరీలను బర్న్ చేయవచ్చు. డ్యాన్స్ కేలరీలను బర్న్ చేయడమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

షాపింగ్ కూడా కేలరీలను బర్న్ చేస్తుంది. షాపింగ్ చేసేటప్పుడు ప్రజలు చాలా నడుస్తారు. ఇది కేలరీలను బర్న్ చేస్తుంది. బరువు తగ్గడానికి కేలరీలు బర్న్ చేయడం చాలా అవసరం. మీరు అధిక కొవ్వు ఉన్న ఆహారాన్ని తింటే, మీరు ఎక్కువ కేలరీలు బర్న్ చేయాల్సి ఉంటుంది. కానీ రోజుకు 500 కేలరీలు మించకూడదని గుర్తుంచుకోండి. ఇది మిమ్మల్ని శారీరకంగా బలహీనపరుస్తుంది. ఆరోగ్య సమస్యలకు కూడా దారితీస్తుంది.

## ఉదయం గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తాగితే ఎన్ని లాభాలో తెలుసా?

నెయ్యి ఆరోగ్యానికి చాలా మంచిదని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అయితే, చాలా మంది నెయ్యి తినడం వల్ల బరువు పెరుగుతారనే భయంతో తినరు. అయితే, మితంగా నెయ్యి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

నిపుణుల ప్రకారం, నెయ్యి మెదడును ఉత్తేజపరుస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నెయ్యి ఆహార రుచిని పెంచడమే కాకుండా గణనీయమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. నెయ్యిలో విటమిన్లు %ూ, ఐ, జు, ఖ%, అలాగే శరీరానికి మేలు చేసే భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం, ఇనుము వంటి పోషకాలు ఉంటాయి.

క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. కానీ ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి



తాగడం వల్ల కూడా అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని మీకు తెలుసా? ఇది ఆరోగ్యం, శ్రేయస్సుకు దివ్యౌషధం. ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

**జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది:**

మీకు తరచుగా కడుపు సమస్యలు ఉంటే, ప్రతిరోజూ ఉదయం ఒక చెంచా నెయ్యిని గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం అలవాటు చేసుకోండి. ఇది పేగులను శుభ్రపరుస్తుంది, జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిపి తాగడం వల్ల అసిడిటీ, మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది.

**కీళ్ల నొప్పులతో**

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తాగడం వల్ల కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇది కీళ్లను బలపరుస్తుంది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రపంచ యుద్ధానికి ప్రేరణ.. పద్మనాభ యుద్ధం

ఆ రాజు ప్రేమ పురాణం...ఆ ముట్టడికైన ఖర్చులు ఇవికావోయ్ చరిత్రకు అర్థం అన్నారు. కానీ కొన్ని చరిత్రలకు కొన్ని..యుధ్ధాలు...దాడులు పునాదులుగా నిలిచాయి. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్ళతో అణిచేందుకు అవే ప్రేరణగా నిలిచాయి. యుధ్ధానికి సంస్థానాల ఆధిపత్యాలు...అధికారాలు కారణాలు కావచ్చు. కానీ వాటివెనుక భవిష్యత్‌ని నిర్ధేశించే ప్రయోజనాలున్నాయని రజువు చేశాయి. అయితే రాజరిక వ్యవస్థలో వెన్నుపోటు దారుల వల్ల...లొంగిపోయే స్వాభావాల వల్ల యుద్ధాలు జరిగాయి. కొన్ని నీటి వరులకు..మరికొన్ని బానిస సంకెళ్ళను విడిపించేదుకు ఉన్నాయి. శిస్తులపై.. పన్నులపై జరిగిన తిరుగుబాటుల్లో..యుద్ధవాతావరణాన్ని మించిన పౌరుషాగ్ని రగిలించిన అల్లూరి కంటే ముందు విజయనగర రాజులకు కూడా ఆ కీర్తి దక్కింది.

---------------------------

**ఎం.విజయ భాస్కర్,**
**9963068913, విజయనగరం**




విశాఖపట్నం జిల్లా పద్మనాభంలో 1794 జులై 10న ఆంగ్లేయులు విజయనగరం సంస్థానాధీశులు మధ్య జరిగిన యుద్ధానికి నేటికి 232 ఏళ్లు. ఆ యుద్ధంలో చినవిజయరామరాజుతో పాటు 394 మంది మరణించారు. దీంతో ఆ యుద్ధాన్ని స్కాట్లాండ్ ఫ్లోడెన్ యుద్ధంతో పోల్చారు. చినవిజయరామరాజును మచిలీపట్నం పంపించడానికి పన్నాగం పన్నగా అతను తన సామంతులతో కలిసి పద్మనాభం వద్ద ఆంగ్లేయులపై యుద్ధం చేసి వీరమరణం పొందారు. అక్కడే ఆయనకు సమాధి నిర్మించారు.పద్మనాభ యుద్ధం 1794, జూలై 10న విశాఖపట్నం జిల్లా, పద్మనాభం వద్ద జరిగింది. ఈ యుద్ధం మద్రాసు గవర్నరు జాన్ ఆంద్రూస్ తరఫున వచ్చిన బ్రిటిషు కల్నల్ పెండర్‌గాస్ట్ కు విజయనగర రాజులకూ మధ్య జరిగింది. యుద్ధములో చిన్న విజయరామరాజు మరణించాడు. యుద్ధ పర్యవసానంగా విజయనగరం పూర్తిగా బ్రిటిషు పాలనలోకి వచ్చింది.1768 నాటికి గంజాం గిరిజన ప్రాంతంలో పర్లాకిమిడి, మొహిరి, గుంసూరు, ప్రతాపగిరి మొదలైన 20 మంది జమీందారులు ఉండేవారు. వారి ఆధీనంలో 34 కోటలు, ఇంచుమించు 35,000 సైన్యం ఉండేది. వీరిలో ఎక్కువమంది ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసారు. వీరిలో కొందరికి కొండలకు ఎగువనున్న మన్యం ప్రాంతంలో కోటలు ఉండేవి. అందువలన ఓడిపోయిన జమిందారులు ఈ కోటలలో తలదాచుకుని తిరుగుబాటును కొనసాగించేవారు.విజయనగర రాజు ఆనంద గజపతిరాజు మరణం తరువాత చిన విజయరామరాజు జమీందారయ్యాడు. అతడు బాలుడు కావడం వలన సవతి తల్లి కుమారుడైన సీతారామరాజు దివానుగా నియమించబడ్డాడు. చిన విజయరామరాజుకు యుక్త వయసు రాగానే సీతారామరాజును దివాన్ పదవి నుండి తొలగించాడు. అందుకు ఆగ్రహించిన దివాన్ ఆంగ్లేయులతో చేతులు కలిపాడు.1759-68 మధ్య కాలంలో విజయరామరాజు గంజాం, విశాఖపట్నం ప్రాంతాలలోని అనేక మంది జమీందారులను ఓడించి వారిని కారాగారంలో బంధించి, వారి భూముల్ని ఆక్రమించి నిరంకుశంగా పాలించసాగాడు. విజయనగర జమీందారు చెల్లించవలసిన పేష్కస్ పెంచడానికి, అతని సైనిక బలాన్ని తగ్గించడానికి, అతడి నుండి ఎనిమిదిన్నర లక్షల పేష్కస్ బకాయిలను వసూలు చేయడానికి ఆంగ్లేయులు ప్రయత్నించారు. తాను వారికి ఋణపడలేదని అతడు ఋజువు చేసినప్పటికీ ఆంగ్లేయులు 1793 ఆగస్టు 2 న విజయనగరాన్ని ఆక్రమించారు. రాజ్యంలోని రైతులు ఆంగ్లేయులకు భూమి శిస్తు చెల్లించడానికి నిరాకరించారు. అందువలన ఆంగ్లేయులు చిన విజయరామరాజును నెలకు 1200 రూపాయల పింఛనుతో మచిలీపట్నానికి వెళ్ళవలసిందిగా ఆదేశించారు. దానిని లెక్కచేయకుండా రాజు విజయనగరం, భీమునిపట్నం మధ్యనున్న పద్మనాభం చేరాడు. ఆంగ్లేయుల సేనలు చిన విజయరామరాజును ముట్టడించి యుద్ధంలో ఓడించి వధించాయి.ఒప్పందం ప్రకారం చెల్లించవలసిన కప్పాన్ని ఇంకాస్త పెంచి అదనంగా చెల్లించాలని, సైన్యం సంఖ్య తగ్గించుకోవాలనీ విజయనగర పాలకుడు చిన్నవిజయరామరాజును బ్రిటీష్ వాళ్ళు డిమాండ్ చేశారు. బ్రిటీష్ వాళ్ళు బకాయిలుగా డిమాండ్ చేస్తున్న లక్షా యాభైవేల పెస్కాలను తాను చెల్లించవలసిన అవసరం లేదని, ఒప్పందం ప్రకారం చెల్లించిన వలసి కప్పం మొత్తం ఇప్పటికే చెల్లించానని, సైన్యం సంఖ్య ఎలాంటి పరిస్థితుల్లో తగ్గించబోనని బ్రిటిషర్లకు విజయరామరాజు గట్టిగా సమాధానమిచ్చాడు. దాంతో ఆగ్రహించిన బ్రిటీష్ వారు విజయనగరాన్ని అక్రమించారు. విజయనగరం నుంచి విజయరామరాజు పద్మనాభం ఊరికి మకాం మార్చాడు. మద్రాస్ గవర్నర్ సర్ చార్లెస్ ఓక్లే తరపున కల్నెల్ పెండర్గస్ట్ బ్రిటీష్ సైన్యానికి నాయకత్వం వహించాడు. పద్మనాభం వద్ద మకాం వేసిన చిన్న విజయ రామరాజుపై దొంగదెబ్బతీయడానికి పథకం రచించాడు.అంతకు ముందు కొండూరు యుద్ధంలో ఫ్రెంచివారిని తుదముట్టించిన చరిత్ర సొంతం చేసుకున్న విజయనగర రాజులు అదే స్ఫూర్తితో బ్రిటీష్ వారిపై కూడా పోరుకు సిద్ధమయ్యారు.



## స్మారక మందిరం

పద్మనాభయుద్ధానికి గుర్తుగా రెండో విజయరామరాజు సమాధిని, స్మారక మందిరాన్ని మండల కేంద్రమయిన పద్మనాభంలో నిర్మించారు.మొదటి ప్రపంచ యుద్ధం, ఐరోపాలో ఉద్భవించిన ప్రపంచ యుద్ధం. ఈ యుద్ధం 1914 జూలై 28 నుండి 1918 నవంబరు 11 వరకు జరిగింది. దీనిని మహా యుద్ధం అనీ, అన్ని యుద్ధాలనూ ముగించే యుద్ధం అని కూడా పిలుస్తారు. ఇది చరిత్రలో జరిగిన అతిపెద్ద యుద్ధాల్లో ఒకటిగా నిలిచింది.ండవ ప్రపంచ యుద్ధం లేదా రెండవ ప్రపంచ సంగ్రామం అనేది 1939 నుండి 1945 వరకు ప్రపంచంలోని అనేక దేశాల నడుమ ఏక కాలంలో ఉమ్మడిగా, విడివిడిగా జరిగిన అనేక యుద్ధాల సమాహారం. దీనికి పూర్వ రంగంలో జరిగిన రెండు ప్రధాన సైనిక సంఘటనలు ఈ మహా యుద్ధానికి దారి తీశాయి. వాటిలో మొదటిది, 1937లో మొదలయిన రెండవ చైనా-జపాన్ యుద్ధం



## కోవెలలో వ్యూహరచన

పద్మనాభ స్వామి సన్నిధి లోనే వ్యూహరచన చేసి పోరుబాట పట్టారు. విజయనగర రాజుల తిరుగుబాటు సమాచారాన్ని తెలుసుకున్న బ్రిటీష్ ప్రభుత్వం కలవరపాటుకు గురయింది. దీన్ని అణిచివేసేందుకు 1794 మే 29వ తేదీన కల్నల్ ఫ్రెండర్ గార్డు నేతృత్వంలోని అయిదు కంపెనీల సైన్యాన్ని భీమిలి ప్రాంతంలో మోహరించింది. యుద్ధమో, మద్రాస్ వెళ్ళేందుకు సిద్ధమవడమో తేల్చుకోవాలన్న బ్రిటిష్ సైన్యం ఆదేశాలను విజయరామరాజు ధిక్కరించాడు. తన నాలుగువేల సైన్యంతో పద్మనాభం వద్ద యుద్ధానికి సిద్ధమయ్యాడు.విజయరామరాజు ఒకవైపు బ్రిటీష్ దౌత్యవేత్తలతో రాయబారం నడుపుతూ, సామరస్య పూర్వక పరిష్కారానికి ప్రయత్నిస్తున్న తరుణంలోనే అర్ధరాత్రి వేళ దాడికి బ్రిటీష్ వాళ్ళు రంగం సిద్ధం చేసుకున్నారు. గాఢనిద్రలో ఉన్న విజయనగరం సైన్యంపై బ్రిటిష్ మూకలు దాడిచేసి భయభ్రాంతులకు గురిచేశారు. పరిస్థితిని అంచనా వేసిన విజయరామరాజు తన వెంట వచ్చిన సైన్యంతో కలిసి తెల్లదొరలపై జూలై 10వ తేదీన పోరాడాడు. అయితే విజయనగరం సైనికుల్లో ఒకడు శత్రుసేనానితో చేతులు కలపడంతో దొంగదారిలో వచ్చి తెల్ల దొరలు కురిపించిన గుండ్ల వర్షానికి చిన విజయరామరాజుతో పాటు సుమారు మూడు వందల మంది సైనికులు, సామంత రాజులు నేలకొరిగారు. వీరి తిరుగుబాటు తెల్లవారి వెన్నులో వణుకు పట్టించింది. అంతేకాకుండా తర్వాత తరాలకు తర్వాత జరిగిన అనేక ఉద్యమాలకు ఊపిరిగా, ఉత్తేజంగా నిలిచింది.చిన విజయరామరాజు చనిపోయిన తరువాత అతని కుమారుడైన నారాయణబాబు మక్కువ ప్రాంతంలో తలదాచుకున్నాడు. అక్కడి కొండ దొరలు, సర్దారులు అతనికి అండగా నిలిచారు. చివరికి అతడు బ్రిటిష్ వారికి 5 లక్షల పేష్కస్ చెల్లించడానికి అంగీకరించి రాజీ చేసుకున్నాడు.ఆంగ్లేయులు విజయనగరాన్ని ఆక్రమించిన తరువాత కారాగారంలో బంధింపబడిన జమిందారులకు విముక్తి కలిగించారు. వారి భూములను వారి ఆధీనం చేసి వారితో ప్రత్యేక ఒడంబడికలు చేసుకున్నారు. సా.శ. 1802లో వారి జమీనులకు శాశ్వత శిస్తు నిర్ణయ విధానం అమలు జరుపబడింది.

# ఖైదీల ఆరోగ్యం కోసం జైళ్లలో మెడికల్ క్యాంపులు

**మూడు నెలలకోసారి స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య పరీక్షలు**

**చంచల్‌గూడలో ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**చంచల్‌గూడ, ఏప్రిల్ 9 (మనసులో మాట):** చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మూడు రోజుల మెడికల్ క్యాంపును ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ శిబిరంలో ఖైదీలకు హెచ్‌ఐవీ, టీబీ వంటి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేసేందుకు ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో ప్రతి పౌరునికి మెరుగైన వైద్యం అందించి, వారి ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### మూడు నెలలకోసారి వైద్య శిబిరాలు

ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌ఐవీపై అవగాహన కార్యక్రమాలు, స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. జైళ్లలో ఉన్న ఖైదీల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జైళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్లు, డయాగ్నసిస్ సర్వీసులతో కూడిన హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్యశాఖ, జైళ్ల శాఖ సమన్వయంతో ఖైదీలకు ఈ సేవలు అందిస్తున్నాయని మంత్రి వివరించారు. తెలంగాణ జైళ్లను ఆశ్రమాల తరహాలో నిర్వహిస్తున్న జైళ్ల శాఖ అధికారులను ఆయన అభినందించారు. ఖైదీలకు మెరుగైన చికిత్స అందించేలా తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# యూనిఫాం - అవినీతి కలిసి ఉండలేవు

- అక్రమార్కులకు డీజీపీ శివధర్ రెడ్డి గట్టి హెచ్చరిక
- వరస దాడులతో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న ఏసీబీ

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** "యూనిఫాం, అవినీతి రెండూ కలిసి ఉండలేవు.. శాంతి భద్రతలను కాపాడాల్సిన వారు అక్రమ సంపాదనకు అలవాటు పడితే కఠిన చర్యలు తప్పవు" అని రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసు సిబ్బందిని హెచ్చరించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన రాసిన లేఖలో నిబద్ధత, పారదర్శకతతో పనిచేయాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే పేదలు, బలహీన వర్గాల పట్ల సానుభూతితో వ్యవహరించి న్యాయం చేయాలని ఉద్ఘాటించారు. స్టేషన్లను సివిల్ సెటిల్మెంట్లకు వేదికగా మార్చవద్దని కుండబద్దలు కొట్టారు.

### ముమ్మరంగా ఏసీబీ దాడులు

డీజీపీ ఆదేశాలు కఠినంగా ఉన్నా క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు పాత పద్ధతులు మార్చుకోవడం లేదు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా పర్యవేక్షణలో అవినీతి నిరోధక శాఖ దాడులు ముమ్మరం చేసింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ అవుట్‌పోస్టు ఇన్‌స్పెక్టర్ సంపాతి కనకయ్య, ఎస్సై సిద్దేశ్వర్ ఓ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేసేందుకు ఐదు లక్షల లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రెండు లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిని పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నివాసంలో సోదాలు చేయగా 33,97,000 నగదు లభించడం కలకలం రేపింది. అలాగే మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పీఎస్‌లో ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు లక్ష రూపాయల లంచం తీసుకుంటూ దొరికిపోయారు.



### జిల్లాల్లోనూ అదే తీరు

అవినీతి జాడ్యం జిల్లాల్లోనూ కొనసాగుతోంది. నిర్మల్ జిల్లా మామడ ఎస్సై అశోక్ 20 వేలు, మాదాపూర్ ఎస్సై వినయ్ 50 వేలు, వరంగల్ కేయూసీ ఎస్సై శ్రీకాంత్ 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని ములుగు ఎస్సై విజయ్ కుమార్ 50 వేలు, మెదక్ జిల్లా టేక్మల్ ఎస్సై రాజేష్ 30 వేలు తీసుకుంటూ దొరికిపోయారు. టేక్మల్ ఎస్సై అధికారులను చూసి పొలాల్లోకి పారిపోగా వెంటాడి పట్టుకున్నారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీజీ ప్రజలను కోరారు.

# అంగన్‌వాడీలకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ

**కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతుల మీదుగా పంపిణీ**

**కరీంనగర్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** అంగన్‌వాడీ సేవల్లో పారదర్శకత, వేగం పెంచేందుకు ప్రభుత్వం టీచర్లకు స్మార్ట్‌ఫోన్లను అందజేసింది. కరీంనగర్ టీఎన్జీఓ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్లకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ వై. సునీల్ రావు, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులందరూ అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### డేటా నమోదు సులభతరం

పోషణ అభియాన్ యాప్ అమలును సులభతరం చేయడం, డేటా నమోదు ప్రక్రియను వేగవంతం చేయడమే ఈ ఫోన్ల పంపిణీ ప్రధాన ఉద్దేశమని మేయర్ తెలిపారు. కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని టీచర్ల కోసం సుమారు 11,650 రూపాయల విలువైన శాంసంగ్ మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ ఫోన్లలో 4జీబీ ర్యామ్, 64జీబీ మెమరీ వంటి ఫీచర్లు ఉన్నాయి. వీటి ద్వారా టీచర్లు, హెల్పర్లు సర్వే వివరాలు, పిల్లల సమాచారం, గర్భిణులు, బాలింతల ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయవచ్చు.

### పోషణ పక్షం ప్రారంభం

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రోత్ డ్రైవ్‌లో ఆరోగ్యంగా ఉన్న పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. ఇదే వేదికపై 17 మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలను అందజేశారు. ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే 'పోషణ పక్షం' కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ సరస్వతి, సీడీపీఓ సబిత, డీఎంహెచ్ఓ వెంకటరమణ, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. చిన్నారులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# క్వార్టర్ ఫైనల్లో ఆయుశ్..

## తొలి రౌండ్‌లోనే సింధు, ప్రణయ్ ఇంటికి..!



భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి అదుర్స్ అనిపించాడు. ప్రతిష్మాత్మక బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో సీనియర్లు తేలిపోగా.. ఈ కుర్రాడు మాత్రం క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. గురువారం చీ యు జెన్(చైనీస్ తైపీ)ను చిత్తు చేసిన ఆయుశ్ టైటిల్‌పై ఆశలు రేపుతూ క్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. పురుషుల సింగిల్స్‌లో హెచ్‌హెచ్ ప్రణయ్ చేతెలెత్తేయగా.. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు సైతం మొదటి రౌండ్‌లో ఓటమితో ఇంటిదారి పట్టింది. చైనా వేదికగా జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో గురువారం భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదు-రయ్యాయి. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన పీవీ సింధు తొలి రౌండ్‌లో, హెచ్‌ఎస్ ప్రణయ్ క్వార్టర్స్‌కు ముందే నిష్క్రమించారు.

# అగ్రస్థానానికి వైశాలి..

## క్యాండిడేట్స్ చెస్ టోర్నీ



**సైప్రస్ :** ప్రతిష్టాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో భారత యువ గ్రాండ్‌మాస్టర్ వైశాలి రమేశ్‌బాబు అద్భుత ప్రదర్శన కొనసాగుతున్నది. బుధవారం జరిగిన తొమ్మిదో రౌండ్ పోరులో వైశాలి 1-0 తేడాతో భారత్‌కే చెందిన ప్రపంచ చాంపియన్ దివ్యాదేశ్‌ముఖ్‌పై విజయం సాధించింది. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పోరులో వైశాలిదే పైచేయి అయ్యింది. ఈ విజయంతో తొమ్మిది రౌండ్లు ముగిసే సరికి వైశాలి 5.5 పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకొచ్చింది. వైశాలితో పాటు జు జినర్(చైనా) సంయుక్తంగా టాప్‌లో ఉంది. మరోవైపు ఓపెన్ విభాగంలో వీ యి(చైనా)తో జరిగిన తొమ్మిదో రౌండ్ గేమ్‌ను ఆర్ ప్రజ్ఞానంద డ్రాగా ముగించుకున్నాడు. విజయం కోసం ఇరువురు ప్లేయర్లు కడదాకా హోరాహోరీగా పోరాడారు. ప్రజ్ఞానంద 3.5 పాయింట్లతో కొనసాగుతుండగా, జావోకిర్ సింద్రోవ్ 6.5 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు.

# షూటర్లకు నిరాశ



**గ్రానడా (స్పెయిన్) :** ఐఎస్ఎస్ఎఫ్ రైఫిల్, పిస్టల్ షూటింగ్ వరల్డ్ కప్‌లో తొలిరోజే పసిడి పతకంతో బోణీ కొట్టిన భారత్‌కు రెండో రోజు నిరాశ ఎదురైంది. పురుషుల పది మీటర్ల ఎయిర్‌పిస్టల్ క్వాలిఫికేషన్ బరిలో నిలిచిన ముగ్గురు షూటర్లు.. టాప్-8 ర్యాంకును దక్కించుకున్నవారు పాల్గొనే ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యారు. మంగళవారం జరిగిన మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో పాలక్‌తో కలిసి స్వర్ణం గెలిచిన ఆంధ్రప్రదేశ్ కుర్రాడు ముకేశ్.. అర్హత రౌండ్లలో 579 పాయింట్లు స్కోరు చేసి 14వ స్థానంలో నిలిచాడు. భరద్వాజ్ ఆకాశ్ పదో స్థానం (580), మాలిక్ ఉజ్వల్ (577) 22వ స్థానంలో నిలిచాడు.



# సూపర్ ఛేజింగ్

## నైట్ రైడర్స్‌పై లక్నో గెలుపు సూపర్ విక్టరీ



- భారీ స్కోరు చేసినా కాపాడుకోలేకపోయిన బౌలర్లు
- గెలుపు ముంగిట కోల్‌కతా బోల్తా
- ఫలించని బౌలర్ సునీల్ వ్యూహం

**కోల్‌కతా, ఏప్రిల్ 9:** ఐపీఎల్ టోర్నీలో భాగంగా గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్ అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఆఖరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో లక్నో జట్టు 3 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో లక్నో జట్టు 7 వికెట్లు కోల్పోయి ఆఖరి బంతికి విజయాన్ని అందుకుంది.





### కోల్‌కతా బ్యాటింగ్ తీరు

ముందుగా బ్యాటింగ్ చేపట్టిన కోల్‌కతా బ్యాటర్లు సమష్టిగా రాణించారు. అంగ్క్రిష్ రఘువంశీ 33 బంతుల్లో 45 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అజింక్య రహానే 24 బంతుల్లో 41 పరుగులతో అద్భుత ప్రదర్శన చేశాడు. చివర్లో రోవ్‌మన్ పావెల్ కేవలం 24 బంతుల్లోనే అజేయంగా 39 పరుగులు సాధించి జట్టుకు భారీ స్కోరును అందించాడు. లక్నో బౌలర్లలో దిగ్వేష్ రాఠీ, ఎం సిద్దార్థ్, ఆవేశ్ ఖాన్ తలా ఒక వికెట్ పడగొట్టారు. కోల్‌కతా బ్యాటర్లు నిలకడగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు.

### అదరగొట్టిన లక్నో బ్యాటర్లు

182 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో జట్టుకు మిడిలార్డర్ బ్యాటర్లు అండగా నిలిచారు. ముఖ్యంగా ఎం చౌదరి 27 బంతుల్లో అజేయంగా 54 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆయుష్ బదోని సైతం 34 బంతుల్లో 54 పరుగులతో రాణించాడు. ఐడెన్ మార్క్రమ్ 15 బంతుల్లో 22 పరుగులు చేశాడు. కోల్‌కతా బౌలర్లలో అనుకూల్ రాయ్ 2, వైభవ్ అరోరా 2 వికెట్లు పడగొట్టగా సునీల్ నరైన్ ఒక వికెట్ తీశాడు. చివర్లో మ్యాచ్ ఉత్కంఠగా మారినా చౌదరి అద్భుత బ్యాటింగ్‌తో లక్నోకు సంచలన విజయాన్ని అందించాడు.

# తొలి టైటిల్ కోసం ఎదురుచూపులు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్).. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన టీ20 లీగ్. అలాంటి టాప్ టోర్నీలో ప్రతి ఫ్రాంచైజీ టైటిల్ గెలవాలని చూస్తోంది. ఇందుకోసం ప్రతి జట్టు తీవ్రంగా పోరాడుతుంది. అయితే కొన్ని జట్లు ప్రారంభంలోనే ట్రోఫీని అందుకోగా.. మరికొన్ని జట్లు సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఐపీఎల్ చరిత్రలో తొలి టైటిల్ గెలవడానికి జట్లు తీసుకున్న రోజుల సంఖ్య చూస్తే.. ఆసక్తికరమైన గణాంకాలు ఉన్నాయి. ఆ డీటెయిల్స్ ఏంటో ఓసారి చూద్దాం. ఐపీఎల్ తొలి సీజన్ 2008లోనే రాజస్థాన్ రాయల్స్ అద్భుత ప్రదర్శనతో టైటిల్ అందుకుంది. రాజస్థాన్ కేవలం 45 రోజుల్లోనే టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఐపీఎల్‌లో కొత్తగా ఎంట్రీ ఇచ్చిన గుజరాత్ టైటాన్స్ కూడా 64 రోజుల్లోనే తమ తొలి ట్రోఫీని అందుకుంది. ఇక డెక్కన్ చార్జర్స్ 401 రోజుల్లో టైటిల్ సాధించింది. ఇక ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్‌కు కూడా కొంత నిరీక్షణ తప్పలేదు. 737 రోజులు తర్వాత చెన్నై తమ తొలి టైటిల్ అందుకుంది. చెన్నై 2008లో ఫైనల్ చేరినా.. ఫైనల్లో ఓడిపోయింది.

మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ 1153 రోజులు ఎదురుచూసి.. 2016లో ట్రోఫీ గెలుచుకుంది. 2013లో ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన హైదరాబాద్.. మూడో ఏడాదిలో కప్ అందుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ మొదటి కప్ అందుకోవడానికి 1499 రోజులు పట్టింది. ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటైన ముంబై ఇండియన్స్ కూడా తొలి టైటిల్ కోసం 1864 రోజులు వేచి చూడాల్సి వచ్చింది. టాప్ జట్లకు కూడా ప్రారంభంలో టైటిల్ గెలవడం ఎంత కష్టమో ఈ గణాంకాలు చూస్తే అర్ధమవుతుంది. ఈ జాబితాలో అత్యంత ఆశ్చర్యకరమైన విషయం అంటే.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల తర్వాత తొలి ట్రోఫీని అందుకుంది. ఎంతో మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నప్పటికీ.. ట్రోఫీ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలింది. ఎట్టకేలకు 6255 రోజుల తర్వాత తొలి ఐపీఎల్ టైటిల్ కైవసం చేసుకుంది. మొత్తానికి ఈ గణాంకాలు ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయి. ఐపీఎల్‌లో విజయం సాధించడం అంత సులభం కాదు. కొన్ని జట్లు తక్కువ సమయంలోనే చరిత్ర సృష్టిస్తే.. మరికొన్ని జట్లు ఏళ్ల పాటు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇదే ఐపీఎల్ ప్రత్యేకత అని చెప్పాలి.


- ఆర్సీబీనే కాదు, చెన్నై-ముంబైకి తప్పని నిరీక్షణ!
- అత్యంత ప్రజాదరణ పొందిన టీ20 లీగ్ ఐపీఎల్
- 45 రోజుల్లోనే టైటిల్‌ను కైవసం చేసుకున్న రాజస్థాన్
- టైటిల్ కోసం చెన్నై-ముంబైకి తప్పని నిరీక్షణ



# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్

అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది.ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరో వైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.






# డెకాయిట్ బ్లాక్ బస్టర్ అందుకోవాలి

కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో 'డెకాయిట్' సందడి కనిపిస్తోంది. అడివి శేష్ హీరోగా షానియల్ డియో తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు అందరూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. తాజాగా నటి సమంత టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర నిర్మాత సుప్రియను ఉద్దేశించి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. 'సుప్రియ.. 'డెకాయిట్' కోసం నువ్వు పడిన కష్టం, నీ పట్టుదల, సినిమాపై నీకున్న అంకితభావం అన్నీ నేను స్వయంగా చూశాను. బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడానికి నీకంటే ఎవరూ అర్హులు కారు. దేవుడి ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉండాలి' అని సమంత అన్నారు. 'డెకాయిట్' విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌కు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్ సరసన మృణాల్ నటించగా.. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా కనిపించనున్నారు. విడుదల తేదీ ప్రకటించిన నాటినుంచి చిత్రబృందం జోరుగా ప్రచారం చేసి సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్, ట్రైలర్ ఆకట్టుకునేలా ఉండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.



# పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ

రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.





# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎటెఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు.ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు.సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.



# హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు

వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా – కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861

KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

# అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

శుక్రవారం 10 ఏప్రిల్ 2026 పేజీ : 1



# కదులుతోన్న 'భూ' అక్రమార్కుల కూసాలు..!!

- గురజాల ఆర్‌డీవో కార్యాలయం రికార్డులు స్వాధీనం
- అదే దారిలో విజిలెన్సు అధికారులు
- దాచేపల్లి, గురజాల మండలాల్లోని గ్రామాల రికార్డులపై ఆరా
- 2019-2024 వరకు రికార్డులే లక్ష్యంగా అడుగులు
- 3 వేల ఎకరాలు ప్రభుత్వ భూమి మాయం
- అప్పనంగా ప్రభుత్వ భూములు కొట్టేసిన అక్రమార్కులపై విచారణ
- అధికారుల గుండెల్లో గుబులు
- ఇప్పటికే బ్యాంకుల్లో రూ.కోట్ల రూపాయల రుణాలు
- 300 మందికి నోటీసులు పంపిన తాహశీల్దార్
- కొట్టేసిన 90 ఎకరాల భూములను ప్రభుత్వ భూములుగా మార్పు
- తాహశీల్ధార్ కార్యాలయాల్లో మ్యూటేషన్ ఫైల్స్ మాయం

**అమరావతి,పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

రెవిన్యూ..ఇదొక మాయా ప్రపంచం. పైసలేనిదే పని పని జరగదు. రెవిన్యూ పైసలు వెదజల్లితే చాలు ఎంతటి క్లిష్టమైన పనినైనా అవలీలగా చేస్తారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలపై కూటమి ప్రభుత్వం ఆరా తీస్తోంది. ఎక్కడ అవినీతికి ఆస్కారం ఉందో దానిపై పూర్తి స్థాయి విచారణ చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం అందుతోంది. దీంతో అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. 2019-2024 మధ్య జరిగిన ప్రభుత్వ భూములను అప్పనంగా భూ అక్రమార్కులకు దారా దత్తం చేసిన అధికారుల మెడకు చుట్టుకునేలా కనిపిస్తోంది. కటమి సర్కార్ చేపట్టిన ఆపరేషన్ సర్కార్ భూములపై ప్రధానంగా దృష్టి పెట్టఇనట్లు ఈనేపథ్యంలో రాష్ట్రంలోని అన్నీ రెవిన్యూ కార్యాలయాలు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో జరిగిన..జరుగుతోన్న అవినీతి చిట్టాను వెలికి తీస్తున్నారు. అధికారుల జరుపుతోన్న విచారణలో అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఒక్కొక్క మండలంలో ప్రభుత్వ భూములు ఏ విధంగా అన్యాక్రాంత మయ్యాయో చూసిన సిబిఐ, విజిలెన్సు అ ది, కా ం ు లో వి న్తు పో తు న్నారు. ఉదాహరణకు ఒక సర్వే నంబరులో భూమి 90 ఎకరాలు ఉంటే వాటికి తోక నంబర్లు తగిలించి దానిని 200 ఎకరాలు చేస్తున్నారు. వాటిని అడంగల్‌లో చూపించి భ్యాంకులలో రుణాలు పొందారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు ప్రభుత్వం దగ్గర వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు:**

ప్రభుత్వానికి అందిన సమాచారాన్ని బట్టి ప్రభుత్వ భూముల అప్పనంగా కాజేసిన వారినుంచి తిరిగి స్వాదీనం చేసుకోవాలని ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ కార్యాలయాలలో సోదాలు చేస్తున్నారు. ముఖ్యంగా పల్నాడు రాయలసీమలో ఈ జాడ్యం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయా ప్రాంతాలలో ఉన్న భూములపై విచారణ చేసి రికార్డులు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఉన్నాయి. దీంతో పల్నాడు జిల్లా జరిగిన..జరుగుతోన్న వాటిపై వాచారణ చేయాలని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సైతం సీరియఎస్‌గా తీసుకున్నారు. ఇక్కడా ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేకుండా అప్పనంగా కాజేసిన వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ఉంది. ఇప్పటికే పల్నాడు జిల్లా దాచేపలిల మండలం పొందుగల గ్రామంలో 90 ఎకరాల ఎద్దుల బీడును ఎవరికి ఇష్ట వచ్చినట్లుగా రాసుకున్నారు. వాటిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. అదే విధంగా రాష్ట్రంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను సైతం ఇదే విధంగా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

**2019-2024 మధ్య జరిగిన అక్రమాలపైనే టార్గెట్:**

గతంలో ఎన్నడూ లేని విధంగా 2019-2024 మధ్యనే భ్రుత్వ భూములు ఎకక్కువగా కబ్జాకు గురయ్యాయని కూటమి భ్రుత్వం భావిస్తోంది. దీంతో ఆ కాలాన్నే టార్గెట్‌గా చేసుకుని విచారణ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా గురజాల, దాచేపల్లి మండలాల్లోనే ప్రభుత్వ భూములను ఇష్ట వచ్చిన విధంగా రాసుకున్నట్లు విచారణలో తేలింది. కొందరు 20 నుంచి 30 ఎకరాలు, రాయించుకుని బ్యాంకులలో రుణాలు తీసుకున్నట్లు సిబిఐ వద్ద ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు 3 వేల ఎకరాలు కబ్జాకు గురయినట్లు స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పలుమార్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలిపారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విచారణ చేసి భూములను తిరిగి తీసుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలపారు. అనుకున్న విధంగానే ఎమ్మెల్యే యరపతినేని అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పజెపుతున్నారు.

**బ్యాంకుల్లో రూ. కోట్లల్లో రుణాలు:**

ప్రభుత్వ భూములను అప్పనంగా కాజేసిన అక్రమార్కులు వాటిని బ్యాంకుల్లో పెట్టి రూ.కోట్లల్లో రుణాలు తీసుకున్నట్లు ప్రభుత్వ విచారణలో రాష్ట్ర వ్యాప్యంగా వేల ఎకరాలు కొల్ల గొట్టిన నేపథ్యంలో ప్రభుత్వం వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంటున్న తరుణంలో రుణాలు ఇచ్చిన బ్యాంకుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇదిఇలావుండగా, ఇప్పటికే సుమారు 300 మందికి ఎమ్మార్వో నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లి మండలంలో తంగెడ, కేశానుపల్లి, పొందుగల, రామాపురం, గామాలపాడు గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ భూములవివరాలను ఇప్పటకే సేకరించినట్లు సమాచారం అందుతోంది.

# ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డును మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**పల్నాడు, ఏప్రిల్ 9, (మనసులో మాట):** వ్యవసాయ అనుబంధ శాఖలు, బ్యాంకర్లతో కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ పైన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో రైతులకు ఆర్థికంగా మరింత బలాన్నిచ్చే లక్ష్యంతో కిస్సాన్ క్రెడిట్ కార్డ్స్ పథకాన్ని విస్తృతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులు తక్కువ వడ్డీతో సులభంగా రుణాలను పొందగలరని పేర్కొన్నారు. కిస్సాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఇతర వ్యవసాయ అవసరాల కోసం తక్షణ ఆర్థిక సహాయం పొందవచ్చు. ఇది రైతులపై ఉన్న అప్పుల భారాన్ని తగ్గించడంలో, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. లబ్ధిదారులకు బ్యాంకులు విరివిగా ఋణాలు మంజూరు చేయాలని తెలిపారు. ఇప్పటికే కార్డు పొందిన రైతులు సకాలంలో రుణాలను తిరిగి చెల్లించి ప్రభుత్వ సబ్సిడీ ప్రయోజనాలను పొందాలని కోరారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకు ప్రతినిధులు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పూర్తి సమాచారం అందించాలని ఆదేశించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచు కోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి

# ఏకగ్రీవంగా ఎన్నికైన నగేష్




**పల్నాడు, ఏప్రిల్ 9, (మనసులో మాట):** చిలకలూరిపేట నియోజక వర్గ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందని తుర్లపాటి వెంకట నగేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా రంగంలో ఉన్నప్పటి నుంచి అందరితో గుర్తింపు తెచ్చుకోవాలనే విధంగానే ఉన్నానని, ఒక సామాన్య చిన్న స్థాయి కుటుంబం నుంచి నేను రావడం జరిగిందని, గతంలో కొన్ని ఆర్గనైజేషన్ లో పనిచేయడం జరిగిందన్నారు. నేను చేసే జీవన వృత్తి చేసుకుంటూ నేనుండే పరిధిలో ఉంటూ అందరిలో ఒకడిగానే ఉన్నానని మీడియా రిపోర్టర్ గా ఉంటూ నా వల్ల చేతనైనంత వరకు ఎంతోమందికి సహాయం చేయడమే గాని మీడియాపరంగా ఎవరితో ఎటువంటి విరోధం తెచ్చుకోలేదన్నారు. అందరి సపోర్ట్ ఉండటం వల్ల చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి నా తోటి యూనియన్ కమిటీ సభ్యులు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నాపై పెట్టినటువంటి నమ్మకాన్ని ఎప్పుడు కాపాడుకుంటానని నాకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.





గుంటుపల్లిలో కొర్లపాటి మేరీ, విజయ్ కుమార్ గారి కుమార్తె వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు హాజరయ్యారు. సీవీ కన్వెన్షన్‌లో వివాహానికి సీఎం చంద్రబాబు హాజరై నూతన వధూవరులు ప్రశాంతి, రాజేష్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



# నేటి బాలలే - రేపటి పౌరులు

### సమస్యలు గుర్తించి అధికారులకు వినతిపత్రం అందించిన ఏ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సభ్యులు

**తాడేపల్లి, ఏప్రిల్ 9, (మనసులో మాట):** తాడేపల్లి మండలం బ్రాహ్మనందపురం ఏరియాలో ఉన్న ఏ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సమావేశం గురువారం జరిగినది. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం బ్రహ్మనందపురం ఏరియాలో ఉన్న ఏ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ గ్రూప్ సమావేశంలో పిల్లలు గుర్తించిన సమస్యలు గురించి సచివాలయం సిబ్బందికి వినతి పత్రం అందించటం జరిగినది. ఈ సమావేశంలో బ్రాహ్మనందపురం లో ఉన్న ముఖ్యమైన మూడు సమస్యలను పిల్లలు గుర్తించి ఆ సమస్యల గురించి సచివాలయం సిబ్బంది టి.లావణ్య మహిళా పోలీస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.నారాయణరావు, ఆర్. రాజేశ్వరి హెల్త్ సెక్రటరీలకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా ఈ ఏరియాలో దోమలు ఎక్కువగా ఉన్నాయని, మురుగు కాలువలు పూడిక తీసి బ్లీచింగ్ చల్లించాలని ,కొందరు పెద్దవారు మద్యం తాగి సీసాలు ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారని కొందరు త్రాగిన సీసాలు పగలుకొడుతున్నారని అటువంటి వాటి గురించి దండోరా లాంటి ప్రచారోద్యమం నిర్వహించాలని అర్జీ ద్వారా విన్నవిన్నవించుట జరిగినది. పిల్లలకు ఇలాంటి మంచి విషయాలు నేర్పించి, సమాజం పట్ల బాధ్యతా భావం, గౌరవ భావాలు కలిగేలా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం గొప్ప విషయమని గ్రామ ప్రజలు గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ సేవలను అభినందించారు. ఈ విషయాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని సచివాలయం సిబ్బంది శానిటరీ సెక్రటరీ రవి కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు మహిళా పోలీస్ టి లావణ్య, ఏ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను తిరిగి ఇచ్చిన అమరావతి పోలీసు



**పల్నాడు, ఏప్రిల్ 9, (మనసులో మాట):** పల్నాడు జిల్లా అమరావతి మండల అమరావతి గ్రామ నివాసి గుడిసె సతీశ్ కుమార్ గత నెల 26వ తారీఖున తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు అమరావతి పోలీసు స్టేషన్ లో ఫిర్యాది ఇవ్వగా, ఆమేరకు, అమరావతి పోలీసు స్టేషన్ సిఐ వై.అచ్చయ్య , పల్నాడు జిల్లా పోలీసులు సాంకేతిక ఆధారిత పోలీసింగ్ సాధనాలను ఉపయోగించి తక్కువ కాల వవ్యధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను విజయవంతంగా గుర్తించి సరైన ధృవీకరణ తర్వాత అప్పగించటం జరిగినది. ఈ మొబైల్ ఫోన్ను చాకచక్యంగా గుర్తించిన పల్నాడు జిల్లా అమరావతి పోలీసు స్టేషన్ సిఐ వై.అచ్చయ్య ని సాంకేతిక సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించడం జరిగినది.



## గారపాడులో పిడుగు పడి 14 జీవాలు మృతి

**పల్నాడు, ఏప్రిల్ 9, (మనసులో మాట):** పెదకూరపాడు మండల పరిధిలోని గారపాడు గ్రామంలో గురువారం సాయం కాలం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అకస్మాత్తుగా పిడుగు పడటంతో గారపాడు గ్రామానికి చెందిన నల్లగొండ నాగమల్లేశ్వరరావు మేపుకునే 14 మేకలు పిడుగుపాటుకు మృతి చెందాయని నాగమల్లేశ్వరరావు తెలిపారు. సుమారు మూడు లక్షలు విలువ కలిగిన జీవాలు చనిపోవడంతో నాగమల్లేశ్వర రావు కన్నీరు మున్నీరు అయ్యారు.

# దాచేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రాజేష్



**దాచేపల్లి,ఏప్రిల్ 9 ( మనసులో మాట)** దాచేపల్లి సిఐగా ఎం రాజేష్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఒంగోలులో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న రాజేష్ బదిలీపై దాచేపల్లి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ అనేక ఫిర్యాదుల నేపథ్యంలో వి ఆర్ కు పంపించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - ఏవో నాగం సుధామాధురి

**కిర్లంపూడి (మనసులో మాట) ఏప్రిల్ 9..** ప్రస్తుత సీజనులో మండలంలో ముమ్మరంగా వరి కోతలు కొస్తున్నందున ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి పిలుపునిచ్చారు. కిర్లంపూడి మండలంలో రైతు సేవా కేంద్రాల్లో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతులు తాము పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. దళారులను నమ్మి ధాన్యాన్ని తక్కువ రేటుకు అమ్ముకోవద్దని సూచించారు. ఆరుదల కామన్ రకం ధాన్యానికి 1777 రూపాయలు,గ్రేడ్ ఎ రకం ధాన్యానికి 1792 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించడం జరిగిందన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శుక్రవారం 10 ఏప్రిల్ 2026 పేజీ : 3

# ఎమ్మెల్యే పర్యటనకు అపూర్వ స్పందన



- వీ. కోటలో మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమంతో దూసుకెళ్తున్న అమర్
- ప్రజల ముంగిటకెళ్ళి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే
- గ్రామాల్లో మౌలిక, శాశ్వత నీటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ
- ఎండను సైతం లెక్క చేయక ఎమ్మెల్యే వెంట నడుస్తున్న నాయకులు



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో పాటు.. సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న ఎమ్మెల్యే పని తీరుపై మండల వాసుల హర్షం

పలమనేరు ఏప్రిల్ 9 (మనసులో మాట):వి.కోట మండలంలో మీ ఊరికి - మీ ఎమ్మెల్యే కార్యక్రమం పేరిట శాసనసభ్యులు అమరనాథ రెడ్డి రెండు రోజులుగా చేపడుతున్న విస్తృత పర్యటనకు అపూర్వ స్పందన లభిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఇప్పటిదాకా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించడమే గాక గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించారు. అందులో భాగంగా గురువారం మండలంలోని నెర్నిపల్లి,బోడిగుట్లపల్లి పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. మొదట నెర్నిపల్లి పంచాయతీలోని పైపల్లె లో పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శించి, స్థానికులతో మమేకమయ్యారు. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోగా గ్రామానికి చెందిన రైతులు దశాబ్దాల నుంచి తమ అనుభవంలో ఉన్న 14 ఎకరాల భూములకు సంబంధించిన పట్టాల సమస్యపై ఆయనకు వివరించి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అక్కడికక్కడే ఆయన స్పందిస్తూ జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యను తెలియజేశారు. ఇది వంద శాతం జెన్యూన్ కేస్ అని, అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరగాలని, వెంటనే నివేదిక పంపాలని కలెక్టర్ ను ఆయన కోరారు. దానిపై స్పందించిన కలెక్టర్ త్వరలో జరగనున్న జిల్లా కమిటీ సమావేశంలో ఈ అంశాన్ని పొందుపరచి సమస్య పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. అనంతరం సాయి గార్డెన్-2 లో పర్యటించిన ఆయనకు స్థానికులు నీటి సమస్యపై విన్నవించుకున్నారు. అక్కడి నుంచి రామాపురంలో పర్యటించిన ఆయన టిడిపి కార్యకర్తను పరామర్శించి అతను ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేశారు. తదనంతరం మిట్టురులో 11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును,దెయ్యాలపల్లి, నెర్నిపల్లిలలో కేపీ రోడ్డు నుంచి వయా రామాపురం - మిట్టురు వరకు రూ. 237 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించి శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. నీలం దాసర్లపల్లిలో రూ. 7. 8లక్షల సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. అదేవిధంగా మధ్యాహ్నం బోడిగుట్లపల్లి పంచాయతీ పరిధిలోని బోడిగుట్ల పల్లిలో రూ. 18 లక్షల సిసి రోడ్డు, దొడ్డిపల్లిలో రూ. 37 లక్షలతోనూ, ఎర్రంపల్లిలో రూ. 50 లక్షలతో నిర్మించిన రోడ్లను ఆయన ప్రారంభించారు. మరోవైపు ఇదే పంచాయతీలోని చల్లపల్లి, చాడేపల్లి,తిరుమల పిచ్చి గుంట పల్లిలలోనూ ఆయన పర్యటించి ప్రజల ముంగిటికెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రోడ్లు,మౌళిక వసతులు, వందశాతం శాశ్వత నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎండను సైతం లెక్క చేయని ఎమ్మెల్యే... అభివృద్ధిని హర్షిస్తూ వెంట నడుస్తున్న నాయకులు ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా నిరంతరం ప్రజా సేవే తన ధ్యేయంగా ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి నిరూపిస్తూ వీ. కోట మండలంలో తన పర్యటన సాగిస్తున్నారు. ప్రస్తుతం ఎండలు ఠారెత్తిస్తున్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిని చూపుతున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో రోడ్డు పనులను ఆయన పూర్తి చేయించడం, క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్న ఆయన పని తీరుపై మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమాలలో ఏఎంసి చైర్మన్ రాజన్న, కూటమి నాయకులు ఆర్వీ బాలాజీ, రామచంద్ర నాయుడు,రాంబాబు,రంగనాథ్, ఈశ్వర్ గౌడ్,చౌడప్ప,ధీరజ్, శభరీష్, మురుగేష్ లతో పాటు జనసేన నాయకులు దిలీప్ కుమార్,బాబు,నాగరాజు, నెర్నిపల్లి పంచాయతీ నాయకులు రమేష్, ఆయాజ్, జిలాని,రిజ్వాన్,నాగరాజు, బోడిగుట్ల పల్లి పంచాయతీ నాయకులు విశ్వనాథ్, ప్రకాష్, క్రిష్ణప్ప, రాజన్న, ఆనందప్ప, వినోద్, సుబ్రహ్మణ్యం,చంద్రప్ప, మంజునాథ్,మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం పోలీస్ స్టేషన్లలో బదిలీ అయిన సిబ్బందికి ఘన సన్మానం




ధర్మవరం ఏప్రిల్ 9 (మనసులో మాట).. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో పోలీస్ శాఖలో బదిలీ అయిన సిబ్బందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి 16 మంది సిబ్బందికి బదిలీలు జరిగాయి. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై ఉమాదేవి ఆధ్వర్యంలో బదిలీ అయిన సిబ్బందిని రిలీవ్ చేసి, వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. అలాగే వారికి బదిలీ నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సైలు మాట్లాడుతూ, స్టేషన్ అభివృద్ధికి వారు చేసిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో 11 మంది సిబ్బంది బదిలీ అయ్యారు. వీరికి కూడా వారి సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

రూరల్ పోలీస్ స్టేషన్లో సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో 8 మంది సిబ్బంది బదిలీ కాగా, వారికి సన్మానం చేసి బదిలీ ఆదేశ పత్రాలను అందజేశారు. మూడు పోలీస్ స్టేషన్లలో పనిచేసిన సిబ్బంది సేవలను అధికారులు కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో సేవలు అందించాలని ఆకాంక్షించారు.




# రూ. కోటి విరాళం చెల్లించే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్న టిటిడి

కలియుగ దైవం తిరుమల శ్రీవారికి రూ. కోటి విరాళం ఇచ్చే భక్తులకు టిటిడి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తోంది. తిరుమలలో ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజులలో మినహా మిగిలిన రోజులలో విరాళం ఇచ్చిన భక్తులు తమకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవచ్చు. రూ. కోటి విరాళం ఇచ్చే దాతలకు జీవితకాలంలో దాతతో పాటు నలుగురికి ప్రతి ఏడాది క్రింది సౌకర్యాలను టిటిడి కల్పిస్తోంది. సంవత్సరంలో 3 రోజులు సుప్రభాత సేవ మరియు 3 రోజులు బ్రేక్ దర్శనం, 4 రోజుల పాటు సుపథం ప్రవేశ దర్శనం ద్వారా శ్రీవారి దర్శనం చేసుకోవచ్చు. వీటితోపాటు 10 పెద్ద లడ్డూలు, 20 చిన్న లడ్డూలు, దుప్పట - 1, రవికే - 1, మహా ప్రసాదం ప్యాకెట్లు - 10, ఒక సారి వేద ఆశీర్వచనం వంటి సౌకర్యాలను పొందవచ్చు. వీటితో పాటుగా రూ. 3 వేలు రుసుం విలువ చేసే వసతి గదుల సదుపాయం 3 రోజులు కల్పిస్తారు. అంతేకాక జీవిత కాలంలో ఒకసారి దాతకు ఒక 5 గ్రాముల శ్రీవారి బంగారు డాలర్ మరియు ఒక 50 గ్రాముల సిల్వర్ డాలర్ ను తగిన ఆధారాలను కార్యాలయం వారికి చూపించి పొందవచ్చు. దాతలు క్రింద కనబరిచిన టిటిడి ట్రస్ట్ లకు విరాళాలు ఇవ్వవచ్చు. కాటేజ్ డొనేషన్ స్కీం, ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్, ఎస్వీ విద్యాదాన ట్రస్ట్, బర్డ్ ట్రస్టు, శ్రీవేంకటేశ్వర అన్నదాన ట్రస్ట్, శ్రీవేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్ట్, శ్రీవేంకటేశ్వర సర్వశ్రేయాస్ ట్రస్ట్, శ్రీవేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్ట్, శ్రీవాణి ట్రస్ట్, శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ట్రస్ట్, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదినీ స్కీమ్ (స్విమ్స్) లకు దాతలు విరాళాలు చెల్లించి సంబంధిత సౌకర్యాలను పొందవచ్చు. దాతలు టిటిడి అధికారిక వెబ్ సైట్ అయిన ttddevasthanams.ap.gov.in లో ఆన్ లైన్ ద్వారా విరాళాలు చెల్లించవచ్చు. ఆఫ్ లైన్ లో అయితే దాతలు ఈవో, టిటిడి పేరిట డి.డి/ చెక్ లను తీసుకుని తిరుమలలోని దాతల విభాగంలో ( డోనార్ సెల్) అందజేయాలి

# అమ్మవారి సేవలో ప్రముఖ సినీనటి నయనతార



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని గురువారం ప్రముఖ సినీనటి నయనతార కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు మరియు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు గావించారు అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు, మరియు అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలును అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మరియు అర్చకులు విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చంద్రా రాజేశ్వరరావు

**నెల్లూరు /గూడూరు (మనసులో మాట )ఏప్రిల్ 9:** బడుగు , బలహీన వర్గాల కోసం నిరంతరం కృషిచేసిన ఆదర్శ నేత చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్ ప్రభాకర్ కొనియాడారు. గురువారం కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా గూడూరు సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. పేదల కోసం వేల ఎకరాలను పంచినమహనీయుడు అని పేర్కొన్నారు. భూ పోరాట యోధుడు అని కొనియాడారు.ఆయన తుది శ్వాస వరకు పేదల అభివృద్ధి కొరకు అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు.

నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జీ .శశి కుమార్, , ఏ. ఐ.టి. యు .సి నియోజకవర్గ అధ్యక్షులు సి.వి.ఆర్ కుమార్ , సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్ ,చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, వెంకటేష్ , శివ, శ్రీనివాసులు , ప్రసాద్ , రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## జె.వి.వి ఆధ్వర్యంలో గర్భిణీలకు భోజనాలు పంపిణీ...



జే.వి.వి.ఆధ్వర్యంలో (9-4-26) గర్భిణీ స్త్రీలకు భోజనాలు (వెజిటబుల్ రైస్, గుడ్డు, అరటిపండు, వాటర్ బాటిల్స్) పంపిణి...

నెల్లూరు బ్యూరో (మనసులో మాట ) ఏప్రిల్ 09: నెల్లూరు జిల్లా గూడూరు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ యన్. హరిప్రసాద్ గారి దాతృత్వంలో గర్భిణీ స్త్రీలకు భోజనాలను (వెజిటబుల్ రైస్, గుడ్డు, అరటిపండు, వాటర్ బాటిల్స్) లను ముఖ్యఅతిథి డాక్టర్ రాజా, డాక్టర్ చలపతి చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. డాక్టర్ రాజా గారు మాట్లాడుతూ డాక్టర్ యన్ హరి ప్రసాద్ గారు తను చేసే సేవలకు గాను వరుసగా ఎనిమిది సార్లు అవార్డు తీసుకున్నందుకు మరియు సేవా కార్యక్రమాలకు కూడా దాతృత్వం ఇస్తున్నందుకు వారిని అభినందిస్తున్నానని చెప్పారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు కూడా ఈ వేసవికాలంలో కూల్ డ్రింక్స్ తాగవద్దని అవి తాగినందువలన ఎలాంటి ఉపయోగం లేదని కూల్ డ్రింక్స్ తాగితే పుట్టబోయే బిడ్డకు కూడా హాని కలిగిస్తుందని కాబట్టి గర్భిణీ స్త్రీలు ఎవరూ కూడా కూల్ డ్రింక్స్ తాగవద్దని సూచించారు. మీ ఆరోగ్యం మీ చేతుల్లో ఉందని డాక్టర్ గారి సలహా మేరకు తగిన జాగ్రత్తలు తీసుకొని ఉచిత కాన్పు జరిగేలా మీరు ఉండాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ చలపతి గారు డాక్టర్ హరిప్రసాద్, చెంచు నారాయణ, నాగరాజు, రామ మోహన్, సుబ్బారావు, ప్రభాకర్, రజనీకాంత్, సుమన్ రెడ్డి, శ్రీనివాసచారి, అరుణ్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### ఆడిశంకర ఫైనల్ ఇయర్ యూజీ & పీజీ విద్యార్థుల కోసం ప్రత్యేక క్యాంపస్ డ్రైవ్

## గూడూరు ఆడిశంకర డీమ్డ్ టు బీ యూనివర్సిటీ లో విజయవంతం




**నెల్లూరు బ్యూరో (మనసులో మాట ), ఏప్రిల్ 09:** ఆదిశంకర డీమ్డ్ టు బీ యూనివర్సిటీ, గూడూరు లో ఏప్రిల్ 8 న ఫైనల్ ఇయర్ యూజీ మరియు పీజీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా క్యాంపస్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం అన్ని విభాగాల విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కోర్ మరియు ఐటి రంగాలకు చెందిన 1300 కు పైగా విద్యార్థులు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు.

లెజెట్ & ప్లాట్, పోలిహోస్, బాలింగా లైట్నింగ్, ఎస్-ఎల్ ల్యామాక్స్, మదర్సన్, హెక్స్ అవేర్, ఆల్‌డిజీ వంటి ప్రముఖ సంస్థలు నియామక ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నాయి. ఈ డ్రైవ్ ద్వారా 900 కు పైగా విద్యార్థులు ఉద్యోగాలను సాధించడం ద్వారా విశిష్టమైన మైలురాయిని నమోదు చేసింది.

ఎంపిక ప్రక్రియలో వన్-టు-వన్ ఇంటర్వ్యూలు, గ్రూప్ డిస్కషన్లు వంటి పలు దశలు ఉండి, అభ్యర్థుల ప్రతిభను సమగ్రంగా అంచనా వేశారు. ఎంపికైన విద్యార్థులు తమకు లభించిన ఉద్యోగ ఆఫర్లపై ఆనందం మరియు సంతృప్తి వ్యక్తం చేశారు.

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎం. రాజయ్య గారు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ప్లేస్మెంట్ టీమ్ కృషిని మరియు పాల్గొన్న సంస్థల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి భారీ స్థాయి క్యాంపస్ డ్రైవ్‌లను నిర్వహించి విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

ఈ విజయవంతమైన కార్యక్రమం ద్వారా విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం మరియు పరిశ్రమవిద్యా రంగాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడంలో విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని స్పష్టమైంది.

## నాణ్యమైన ప్రజాస్వామ్యం కోసం మహిళలు ఉద్యమించాలి



**పలమనేరు ఏప్రిల్ 9 ( మనసులో మాట):** భారతదేశంలో నాణ్యమైన ప్రజాస్వామ్యం కోసం మహిళలు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైకోర్టు న్యాయవాది బహుజనుల ఉద్యమ నేత ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుణ్యమూర్తి చింతమాకుల పిలుపునిచ్చారు. అందులో భాగంగా గురువారం గంగవరం సమీపంలోని ఫంక్షన్ హాల్లో జాతీయ మానవ హక్కులు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి .మునిరత్నం, గౌరవ అధ్యక్షులు మణి ఆధ్వర్యంలో మహిళా అధ్యక్షురాలు సరస్వతి అధ్యక్షతన నాణ్యమైన ప్రజాస్వామ్య స్థాపన బహుజన మహిళల పాత్ర అనే అంశంపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో నాణ్యమైన ప్రజాస్వామ్యం లేదని,దాన్ని కల్పించాల్సిన పాలకులు స్వార్థ ప్రయోజనాల కోసం పాకలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంతో పాటు హక్కులు, చట్టాలను కాపాడుకోవడానికి మహిళలు సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో మహిళలకు రాజ్యాంగమే ఉండి ఉంటే ఎందుకు మహిళలు ముక్కు పచ్చలారని చిన్నారులపై అఘాయిత్యాలు, హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీశారు. మహిళలకు చట్టాలు హక్కులు ఉన్నప్పటికీ వాటిని అందించడంలో పాలకులు పూర్తికు విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని ముమ్మరంగా కుట్ర చేస్తున్నారని అలాంటి దుర్మార్గమైన చర్యలను ఎండ కట్టాలంటే గ్రామస్థాయి నుండి సంఘాలను ప్రతిష్ట పరచాలని కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని ముఖ్యంగా యువకులు ముందంజలో ఉండాలన్నారు. అనంతరం ఆయన సమక్షంలో జాతీయ మానవ హక్కుల సంస్థ పలమనేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ గా పలమనేరు రూరల్ మండలం పెంగరగుంట పంచాయతీకి చేరిన జంగాలపల్లి ఎస్.మధును ఎంపిక చేశారు. మధు మాట్లాడుతూ....నాపై నమ్మకముతో ప్రజా సమస్యలతో పాటు వారి హక్కులను కాపాడడానికి ఇలాంటి ఉన్నతమైన బాధ్యతను తనకు అప్ప చెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు.

### రావులచెరువు ఎస్సీ బి కాలనీలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్

## 106 వ జయంతి ఘనంగా నిర్వహణ

### - పేదల ఆరాధ్య దైవం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు



**ధర్మవరం ఏప్రిల్ 9 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా, ధర్మవరం రూరల్ మండల పరిధిలోని రావులచెరువు ఎస్సీ బి కాలనీలో ప్రముఖ సేవా తపస్వి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు కలిసి కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొని ఫాదర్ ఫెర్రర్ సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పేదల పాలిట ఆరాధ్య దైవం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని కొనియాడారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అపూర్వమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, వికలాంగుల సంక్షేమం, మహిళా సాధికారత వంటి అనేక రంగాల్లో ఆయన చూపిన దారిలో నడవడం మనందరి బాధ్యత అని తెలిపారు. పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు ఆయన జీవితాంతం శ్రమించారని, ఆయన సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.

అనంతరం పాల్గొన్నవారు ఫాదర్ ఫెర్రర్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నిర్ణయించారు. కాలనీలో ఐక్యతతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థులకు సహాయం అందించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువత మరియు పిల్లలు పాల్గొని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నెట్వర్క్ లీడర్స్ సావిత్రమ్మ, అరుణ, సి డి సి మెంబర్స్, సంఘం సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో 92 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**పలమనేరు ఏప్రిల్ 9( మనసులో మాట):** పట్టణ సమీపంలోని సాయి నగర్ లో ఉన్న ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ సౌజన్యంతో జరిగిన ప్రాంగణ ఎంపిక లో గురువారం రాడికల్ మైండ్స్ సంస్థ కు 26 మంది టాటా గ్రూప్స్ ఏడు మంది ఎస్బీఏ కి 24 ఆల్ సెట్ సంస్థకు 20 ఏడి ఈసిసిఓ 15 మంది మొత్తం 92 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి తెలియజేశారు. వారికి సంవత్సరానికి 1.8 లక్షల నుండి 2.8 లక్షల వరకు వార్షిక వేతనం లభిస్తుందన్నారు ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధా ఆధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా పోషణ్ పక్వాడ




**పలమనేరు ఏప్రిల్ 9( మనసులో మాట)..** పలమనేరు పట్టణంలో గల కాకా తోపు, యు పి ఎస్ సి నందు గురువారం ఘనంగా పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం ఐసిడిఎస్, సూపర్వైజర్ నజ్మా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐ సి డి ఎస్, సి డి పి ఓ ఉమారాణి ముఖ్య అతిథిగా హాజరై పోషణ్ పక్వాడా కు సంబంధించిన పోస్టర్లను ఆమె చేతుల మీదుగా విడుదల చేశారు. సిడిపి ఓ, ఉమారాణి మాట్లాడుతూ..... జీవితములో మొదట ఆరు సంవత్సరాల పిల్లల మెదడు పూర్తిస్థాయిలో అభివృద్ధి ఎలా జరుగుతుందనే విషయంపై క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా వెయ్యి రోజుల సంరక్షణ గురించి ప్యాక్ చేసిన పదార్థాలు ద్వారా కలిగే నష్టాలు, పిల్లలను స్క్రీనింగ్ వస్తువులకు దూరంగా ఉంచడం పై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. ఇళ్లల్లో ప్రతి ఒక్కరూ చక్కెరను వాడడం తగ్గిస్తే కొన్ని అనారోగ్య సమస్యలు నుండి మనం బయటపడడానికి అవకాశం ఉందన్నారు. సూపర్వైజర్ నజ్మా మాట్లాడుతూ... ముఖ్యంగా పిల్లలకు, గర్భవతులు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. అలా చేయడం వలన గర్భవతులు బాలింతలు వారి బిడ్డలు అనారోగ్య బారిన పడకుండా బలవంతులుగా , ఆరోగ్యవంతులుగా ఉంటారని, సూచించారు. చిన్నపిల్లలను ఇళ్లల్లో ఉన్న టీవీ, సెల్ఫోన్లుకు దూరంగా ఉంచడం వలన పిల్లలు చదువుపై శ్రద్ధ చూపడంతో వారి భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, వైద్య సబ్ యూనిట్ అధికారి జయశంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చిన్నపిల్లలు, పెద్దవారు, వృద్ధులు ఎక్కువగా ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ నీళ్లు ఎక్కువ మోతాదులో తీసుకోవడం వలన వడదెబ్బకు గురికాకుండా ఉంటారన్నారు. అదే విధంగా ఫ్రిడ్జ్ లో పెట్టిన చల్లని పదార్థాలను తీసుకోకూడదని సూచించారు. ప్రజలు ఎండను దృష్టిలో పెట్టుకొని మీ దగ్గరలోని ఆశ ,ఏఎన్ఎం, డాక్టర్లను ఎప్పటికప్పుడు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ, ఏఎన్ఎంలు, అంగన్వాడి వర్కర్లు స్థానికులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణపై వెంటనే చర్యలు తీసుకోవాలి - పూజిత

- రాధా కృష్ణ వ్యాఖ్యలు మహిళా జాతికి అవమానం
- జర్నలిజం అంటే నోటికి వచ్చినట్లు ఏది పడితే అది మాట్లాడటం కాదు
- మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఊరుకోం






**సర్వేపల్లి/ పొదలకూరు ఏప్రిల్ 9 (మనసులో మాట)..** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణపై వెంటనే చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా,సర్వేపల్లి నియోజకవర్గం,పొదలకూరు పోలీస్ స్టేషన్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలతో కలిసి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణపై గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ

ఏబీఎన్ రాధాకృష్ణ జర్నలిజం ముసుగులో మహిళల పట్ల అత్యంత హేయంగా, అగౌరవంగా మాట్లాడడ రాధాకృష్ణ వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తిని ఉద్దేశించినవి కావు , మొత్తం మహిళా జాతిని అవమానించేలా ఉన్నాయన్నారు .

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా భావించే జర్నలిజం గౌరవాన్ని రాధాకృష్ణ దిగజార్చారనీ తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ఉన్న కక్షతో జర్నలిజం విలువలను పక్కనబెట్టి, ఏది పడితే అది మాట్లాడటం సరికాదన్నారు .

నిజాలను నిర్భయంగా బయటపెట్టాల్సిన జర్నలిస్టులు, ఇలా ఇతరుల వ్యక్తిగత విషయాలపై, ముఖ్యంగా మహిళలపై అసభ్యంగా మాట్లాడటం దురదృష్టకరంమన్నారు. జర్నలిజం అంటే పక్కింటి వారి గురించి తప్పుగా మాట్లాడటం కాదు,జర్నలిస్ట్ అనే ముసుగు ఉంటే ఏది పడితే అది మాట్లాడే హక్కు లేదన్నారు. రాధాకృష్ణ వ్యాఖ్యలు వినడానికి కూడా అసహ్యంగా ఉన్నాయన్నారు, రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలు, ఒక తల్లిని, సోదరిని, భార్యను అవమానించినట్లే ఉన్నాయన్నారు .

పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తప్పు చేసిన ప్రతి ఒక్కరిపై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు .మహిళల మనోభావాలు దెబ్బతిన్న ప్రతి చోటా ఫిర్యాదులు అందుతాయి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతాం

బంధాలు, బాంధవ్యాల మీద గౌరవం ఉన్న సమాజంలో మహిళలను ఇబ్బంది పెట్టేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు.రాధా కృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలను కూటమి ప్రభుత్వం సమర్థించడం, నిరసన తెలుపుతున్న మహిళలను పోలీసుల తో అడ్డకోవడం దురదృష్టకరమన్నారు.

ఇది కేవలం ఒక పార్టీకో, ప్రాంతానికో సంబంధించిన విషయం కాదు, మహిళలందరి గౌరవానికి సంబంధించిన అంశం మన్నారు.మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు .

మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

పోలీస్ వ్యవస్థపై నమ్మకంతో మేము ఫిర్యాదు చేశాం, కచ్చితంగా రాధాకృష్ణ పై చర్యలు తీసుకోవాలన్నారు .

ఏబీఎన్ రాధాకృష్ణ వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలన్నారు ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో

# మత్తు రహిత ఆంధ్రప్రదేశ్ అవగాహన సదస్సు




**సర్వేపల్లి /వెంకటాచలం ఏప్రిల్ 9 (మనసులో మాట)..** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం , జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్థానిక సర్ సి.వి. రామన్ సెమినార్ హాల్లో "మత్తు రహిత ఆంధ్రప్రదేశ్" "దండి మార్చ్ 2.0" అంశాలపై విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచి, దేశాభివృద్ధిలో భాగస్వాములను చేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ సదస్సుకు నెల్లూరు జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, ఐపీఎస్ ముఖ్య అతిథిగా, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ (ఇన్చార్జ్) డా. కె. సునీత విశిష్ట అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్పీ డా. అజిత వేజెండ్ల మాట్లాడుతూ డ్రగ్స్ కేవలం ఒక వ్యసనం మాత్రమే కాదని, అది మన దేశ భద్రతపై జరుగుతున్న ఒక రకమైన యుద్ధమని, భారతీయ యువశక్తిని నిర్వీర్యం చేయడానికి సరిహద్దుల ద్వారా శత్రు దేశాలు పన్నుతున్న కుట్ర అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. 18 నుండి 22 ఏళ్ల వయస్సు భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలక దశ అని, ఈ సమయంలో డ్రగ్స్ ఉచ్చులో పడితే ఏకాగ్రత లోపించి ఐఏఎస్, గ్రూప్-1, పోలీస్ ఉద్యోగాల వంటి లక్ష్యాలు నీరుగారిపోతాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎన్డీపీఎస్ చట్టం కింద ఒక్కసారి కేసు నమోదైతే, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం అసాధ్యమని, పాస్పోర్ట్ జారీలో కూడా శాశ్వత ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. క్యాంపస్లలో కానీ, బయట కానీ డ్రగ్స్ విక్రయాలు, వాడకం గురించి పోలీసులకు సమాచారం ఇస్తే, వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని, ఇప్పటికే డ్రగ్స్కు బానిసలైన వారిని డీ-అడిక్షన్ సెంటర్లు, కుటుంబ సభ్యుల ప్రేమతో బయటకు తీసుకురావాలని ఆమె సూచించారు.

అనంతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె. సునీత ప్రసంగిస్తూ, విద్యార్థులు తమ విద్యాభ్యాసంపై, నిర్దేశించుకున్న కెరీర్ లక్ష్యాలపై పూర్తి దృష్టి సారించాలని ఉద్బోధించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని డ్రగ్స్ రహితంగా ఉంచడంలో ప్రతి విద్యార్థి బాధ్యత వహించాలని, తాత్కాలిక ఆనందాల కోసం బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆమె హితవు పలికారు. డ్రగ్స్ వినియోగంపై క్యాంపస్లో జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నామని స్పష్టం చేస్తూనే, విద్యార్థులకు ఏవైనా మానసిక ఒత్తిళ్లు ఉంటే అధ్యాపకుల, కౌన్సిలర్ల సహాయం తీసుకోవాలి తప్ప వ్యసనాల బారిన పడకూడదని సూచించారు. యువత శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.గాంధీజీ దండి యాత్ర స్ఫూర్తితో 'వైబ్రేంట్స్ ఆఫ్ కలాం' సంస్థ వ్యవస్థాపకుడు విజయ్ కలాం నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల మీదుగా 1000 కిలోమీటర్లు సాగుతున్న "దండి మార్చ్ 2.0" యాత్ర లక్ష్యాలను వక్తలు ఈ సందర్భంగా ప్రశంసించారు. మత్తు రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో ప్రతి విద్యార్థి ఒక సైనికుడిగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సి.హెచ్. సౌజన్య, ఏఎస్పీ స్వరూప రాణి, వెంకటాచలం సీఐ ఎం. సుబ్బారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డా. ఉదయ్ శంకర్ అల్లం, వి ఎస్ యు కళాశాల ప్రిన్సిపాల్ (ఇన్చార్జ్) ప్రొఫెసర్ టి. వీరారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఆర్.వి.ఎస్.ఎస్. నాగభూషణ రావు, డాక్టర్ బి.వి. సుబ్బారెడ్డి, డాక్టర్ పి.బి. సుచరిత , విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

బెంగుళూరుకు చెందిన జి.విజయ్ హేమంత్ అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,00,104 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## ఏప్రిల్ 11, 12 వ తేదీ కళాజ్యోతిలో పురాతన నాణ్యాలు ప్రదర్శన

**ధర్మవరం ఏప్రిల్ 09 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం లో పురాతన నాణ్యాలు ప్రదర్శన. ఏప్రిల్ 11 ,12 వ తేదీలలో కళా జ్యోతిలో పురాతన నాణేలు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు రాయలసీమ నాణల ల సేకరణ సంఘం ఆధ్వర్యంలో పురాత న నాణ్యాలు ,నోట్లు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ నాణేల సేకరణ సంఘం వారు మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల విద్యాసంస్థల ఆహ్వానం మేరకు ఈ నాణేల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు పూర్వం నుండి క్రీస్తు శకం వరకు వినియోగంలోని నాణ్యాలు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులు విద్యార్థులు తప్పక హాజరై శాతవాహనలు, ఇక్ష్వాకులు, మగధ రాజులు, చోళులు, కాలంలో వినియోగించినటువంటి అనేక రకాల జ్ఞానాలు ప్రదర్శన చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలతో పాటు విద్యార్థులు విద్యార్థులు తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాజ్యోతి అధ్యక్షులు నారాయణ, వైస్ ప్రెసిడెంట్ జగ్గా, తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తలకు సన్మానం



పలమనేరు ఏప్రిల్ 9( మనసులో మాట) :యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కు 95 సెంట్లు భూమి దానం చేసినటువంటి రత్నారెడ్డి గంగిరెడ్డి మరియు గీతారెడ్డి సుధాకర్ రెడ్డి వారికి సన్మానం చేయడం జరిగింది. రూరల్ మండలంలోని కో లమసనపల్లి వారి కుటుంబ సభ్యులకు పూలమాలలు వేసి శాలవాకప్పి ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్. చంగారెడ్డి, యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ జయప్రకాశ్ రెడ్డి, వి.పి భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, బాలాజీ రెడ్డి, రమేష్ రెడ్డి, అమర్నాథరెడ్డి, మనోజ్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, కొండారెడ్డి, రమేష్ రెడ్డి, రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ




**నెల్లూరు /గూడూరు (మనసులో మాట )ఏప్రిల్ 09:** గూడూరు డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ నందు బుధవారం జరిగిన కార్యక్రమంలో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ శ్రీ లక్ష్మి, గ్రావీ రావు దంపతుల ఆర్థిక సహకారంతో హాకీ నేర్చుకుంటున్న పదిమంది క్రీడాకారులకు పౌష్టికాహారం అందించడం జరిగింది. బీహార్లో జరిగిన హాకీ సబ్ జూనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టులో స్థానం సంపాదించి మంచి ప్రతిభ చూపిన ఇద్దరు హాకీ క్రీడాకారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు ఆర్థిక ప్రోత్సాహాన్ని డాక్టర్ శ్రీ లక్ష్మి, పీఎం రావు గార్లు అందించినందుకు వెస్ట్ క్లబ్ వారిని అభినందించడం జరిగింది. సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల మీద ఆసక్తితో శ్రీ లక్ష్మి, గ్రావీ ఋషీ గారి దంపతులు క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి, క్లబ్ సెక్రటరీ రాఘవరెడ్డి, గ్రావీ రావు, డాక్టర్ శ్రీలక్ష్మి, వాసు గౌడ్, ధనంజయ రెడ్డి, తాళ్లూరి శ్రీనివాసులు, కృష్ణంరాజు, సిద్ధారెడ్డి, చీమ రెడ్డి, శ్రీనివాసరాజు, హరినాథ్ రెడ్డి, పాదర్తి ప్రసాద్, కోట కృష్ణ, ఎరమాక కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, నవీన్ జయ కుమార్, హాకీ కోచ్ దీపక్, హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పాదయాత్రను విజయవంతం చేయండి..

### - సిపిఐనియోజకవర్గ కార్యదర్శి మధు




**ధర్మవరం ఏప్రిల్ 09 (మనసులో మాట) ..** ఏప్రిల్ 10, 11,12 వ తేదీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని విబిజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పాదయాత్రను ప్రజలు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ మూడు రోజుల పాదయాత్రలో అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉంటారని తెలిపారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఏప్రిల్ 10వ తేదీన 10 గంటలకు సమతా గ్రామం దగ్గర ప్రారంభమై ఆకుతోటపల్లి ఎస్కే యూనివర్సిటీ, మధ్యాహ్నం ఒంటిగంటకు పుడమి ఎస్టేట్ కృష్ణంరెడ్డిపల్లి క్రాస్ వద్ద భోజనం, మనీలా క్రాస్, రాత్రి బస సంజీవపురం కాటమయ్య కొండ దగ్గర ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీ రెండవ రోజు ఉదయం 9 గంటలకు కాటమయ్య కొండ దగ్గర ప్రారంభమై లింగారెడ్డిపల్లి అనంతసాగరం మాల్యవంతం తర్వాత రాత్రి భాషా పప్పూరు సాయిబాబా గుడి దగ్గర ఉంటుందన్నారు. ఏప్రిల్ 12వ తేదీ మూడవరోజు ఉదయం 9 గంటలకు సాయిబాబా గుడి దగ్గర ప్రారంభమై బండపల్లి బహిరంగ సభ స్థలం వరకు పాదయాత్ర జరుగును అని తెలిపారు. ఈ పాదయాత్రలో పాల్గొంటున్న నాయకులలో సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కే. రామకృష్ణ. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, బి కే ఎం యు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నాయకులు శైలజనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఇక బహిరంగ సభలో మాజీ ఎంపీ. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా, మాజీ ఎమ్మెల్యే సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, పీకే ఎం యు జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శి నీరాజ, మాజీ ఎంపీ సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, బి కే యం యు జాతీయ కార్యదర్శి వి ఎస్ నిర్మల్, మాజీ ఎమ్మెల్సీ పీకేఎంయు జాతీయ నాయకులు జల్లి విల్సన్, బి కే ఎం యు రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, బి కే ఎం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ తో పాటు అన్ని వామపక్షాల సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్, సిపి ఎం ఎల్, సిపిఐ ఎంఎల్ న్యూ డెకరసి, ఎస్ యు సి ఐ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్, ఎం సిపిఐయు, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, జాతీయ, రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని సిపిఐ, సిపిఎం, వివిధ వామపక్షాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఏబీఎన్ ఛానల్ రాధాకృష్ణపై కేసు నమోదు చేయండి..

### - వైఎస్ఆర్సిపి నాయకులు



ధర్మవరం ఏప్రిల్ 09 (మనసులో మాట) ఏబీఎన్ ఛానల్ రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని కోరుతూ వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను కించపరిచేలా తన సొంత ఛానల్ ఏబీఎన్ లో ప్రసారాలు చేయడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మీడియాను అడ్డం పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఏప్రిల్ నాలుగవ తేదీన ఏబిఎన్ లో ప్రసారమైన వీకెండ్ కామెంట్ బై ఆర్కే అనే కార్యక్రమంలో చేసిన అత్యంత అవమానకర దూషణాత్మక అసత్య దురుద్దేశక పూర్వక వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు ప్రసారం కాగా, వాటిని యూట్యూబ్వంటి సామాజిక మాధ్యమం లో చూడడం ద్వారా మాకు తెలిసిందని తెలిపారు. సదరు కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని పూర్తిగా ఆధార రహితమైన అసత్యమైన వాక్యాలు చేయబడ్డాయని తెలిపారు. ఈ ప్రసారం బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రమాణాలకు విరుద్ధంగా ఉంది అని ప్రజల్లో తప్పుదారి పట్టించే విధంగా, వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా రూపొందించబడిందని వారు మండిపడ్డారు. వైయస్సార్ పార్టీ లోనినాయకులు ,కార్యకర్తలను వెన్నెముక లేని బ్యాచ్గా అభివర్ణించడం సరికాదు అని తెలిపారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడం జరిగిందని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలను అవమానకరంగా ,అసభ్యంగా, అగౌరకంగా చూపించే విధంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన వాక్యాలు పూర్తిగా అసత్యమైనవని ఆధార రహితమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## పూలే జన్మదిన కరపత్రమును ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పలమనేరు ఏప్రిల్ 9( మనసులో మాట): స్థానిక ఏటీఎం సర్కిల్ వద్ద ఈనెల 11 తేదీన పూలే జయంతి వేడుకలను అద్దంకి రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పూలే గోవిందస్వామి తెలిపారు. గురువారం పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథరెడ్డి చేతులు మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అద్దంకి రమణమూర్తి మాట్లాడుతూ... బీసీ నాయకులు అందరూ కలిసిమెలసి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీ.సీ ఎఫ్ జాతీయ అధ్యక్షులు ప్రజాపతి అద్దంకి రమణ మూర్తి, పూలే గోవిందస్వామి, గడదేశీ వెంకటరమణ, మునిరాజా, నంజుడప్ప,త్యాగరాజులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా!

### ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాసరాజు ఉప్పలపాటి!



పలమనేరు ఏప్రిల్ 9 (మనసులో మాట) :రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాసరాజు ఉప్పలపాటి తెలిపారు.

గురువారం ఆయన పలమనేరు కోర్టులోని బార్ అసోసియేషన్ కు విచ్చేసి స్థానిక న్యాయవాదులను కలిసి ఇటీవల జరిగిన రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తమ వంతు సహకరించి తన విజయానికి కృషిచేసిన న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు, హెల్త్ ఇన్సూరెన్స్,చత్తీస్గఢ్ రాష్ట్రంలో ఉన్న విధంగా న్యాయవాదులకు పెన్షన్ పద్ధతి,రిటైర్మెంట్ బెనిఫిట్ విధానం,మహిళా న్యాయవాదులకు సంబంధించిన సమస్యల విషయంలో బార్ కౌన్సిల్లో జరిగే సమావేశంలో ఇతర సభ్యులతో చర్చించి అందుకున్న విధి విధానాలను పరిశీలించి తప్పక కృషి చేస్తానని పేర్కొన్నారు. భార్ అ సోసియేషన్ సభ్యులకు ఇలాంటి సమస్య ఏర్పడిన తన దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయనను స్థానిక బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు బార్ కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాసరాజును పూల బొకే తో పాటు, దుశ్యాలవతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇర్షాద్ అలీఖాన్, మాజీ అధ్యక్షులు ఎల్. భాస్కర్, ఉపాధ్యక్షులు లోకేష్, కృష్ణమూర్తి, కోశాధికారి మునిరాజులు, మాజీ ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, చంద్ర శేఖర్, మాజీ కోశాధికారి ఫామిద్ బాషా, సీనియర్ న్యాయవాదులు జె.సుబ్రహ్మణ్యం, బి.మోహన్ రెడ్డి ఎస్.రెడ్డెప్పశెట్టి, ఇ. కృష్ణప్ప, ఆరిఫుల్లా ఖాన్, సయ్యద్ మొహిద్దీన్, నారాయణ రెడ్డి, కె.రంజిత్ కుమార్, విజయవాడ చెందిన సీనియర్ న్యాయవాదులు షేక్ బాజీ, మురళి, పి. గోవింద ల తో పాటు పలువురు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఈ ఉచిత శిబిరాలు పేదలకే అంకితం...

### ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించిన మంత్రి హరీష్ బాబు



**ధర్మవరం ఏప్రిల్ 09 (మనసులో మాట)..** ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో రెండవ రోజు కూడా ఘనంగా ఉచిత కంటి పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. మంత్రి ప్రత్యేక చొరవతో, సంస్కృతి సేవా సమితి సహకారంతో, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరం రెండోవ రోజు కూడా విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా శిబిరాన్ని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు సందర్శించి అక్కడ జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించి వైద్య బృందాన్ని అభినందించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్యంపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్లే ఇలాంటి అత్యాధునిక వైద్య సేవలు ధర్మవరం ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నాణ్యమైన కంటి వైద్య సేవలను తమ ప్రాంతంలోనే పొందగలగడం మంత్రి సేవా దృక్పథానికి నిదర్శనమని ఆయన తెలిపారు. రెండోవ రోజు శిబిరంలో మొత్తం 201 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 24 మందిని కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన ఈ రోగులకు ఈనెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడతాయని వెల్లడించారు. అలాగే వివిధ రకాల దృష్టి లోపాలతో బాధపడుతున్న 30 మందిని చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ శిబిరం ఈనెల 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని, కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ కంటి పరీక్షలు చేయించుకోవాలని హరీష్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ధర్మవరం నియోజకవర్గంలో మరింత విస్తరించనున్నాయని, ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# జనగణన దేశ అభివృద్ధికి మూలం

### - ఆర్డీవో, ప్రత్యేక అధికారి సూర్యనారాయణ రెడ్డి




**ధర్మవరం ఏప్రిల్ 09 (మనసులో మాట)..** క్రమబద్ధమైన, ఖచ్చితమైన జనాభా సేకరణ దేశాభివృద్ధికి కీలకమని ధర్మవరం ఆర్డీవో ,ధర్మవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ సూర్య నారాయణరెడ్డి తెలిపారు. జనగణన 2027 లో భాగంగా ఎన్నుమురేటర్లు, సూపర్వైజర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ధర్మవరం పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ 2021 లో చేపట్టవలసిన జనాభా సేకరణ కోవిడ్ కారణంగా ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొంటున్న మీరు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తదుపరి మే నెల లో జరిగే ఇండ్ల గణన , ఫిబ్రవరి 2027లో జరిగే జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి క్రమశిక్షణతో హాజరై ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని సక్రమంగా జన గణన చేపట్టి దేశ నిర్మాణంలో మనమందరం భాగస్వాములు అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లుగా ఉపాధ్యాయులు సానే రవీందర్ రెడ్డి, అమానుల్లా, నాగభూషణ లు పాల్గొన్నారు.

# అమరావతి స్కూలు లో గ్రాడ్యుయేషన్ డే...

### - విద్యార్థులకు సర్టిఫికేట్లు,మెడల్స్ అందజేత

**సర్వేపల్లి/పొదలకూరు ఏప్రిల్ 9 (మనసులో మాట)..** పొదలకూరు పట్టణం లోని అమరావతి స్కూల్లో యూకేజీ మరియు 5వ తరగతి విద్యార్థుల కోసం గ్రాడ్యుయేషన్ డే వేడుకను ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ కె. సురేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతి విద్యార్థికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి, వారి కృషిని అభినందించారు.పిల్లల ఎదుగుదలకు అండగా నిలిచిన తల్లిదండ్రుల పాత్రను ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మంచి విలువలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ఆనందంమరియు ఉత్సాహంతో నిండి అందరికీ మరపురాని అనుభవంగా నిలిచింది. ఈ వేడుకలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూ అఫిలియేషన్ నోటిఫికేషన్ విడుదల

### - 17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**సర్వేపల్లి/ వెంకటాచలం ఏప్రిల్ 9 (మనసులో మాట)నెల్లూరు (విద్యావిభాగం):** విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ) పరిధిలోని డిగ్రీ, పీజీ, ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, లా, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి తాత్కాలిక, శాశ్వత అనుబంధ (అఫిలియేషన్) పునరుద్ధరణ కోసం యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. వైస్ చాన్సలర్ గురువారం ఓ ప్రకటనలోఆదేశాలు జారీ చేశారు.

ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తులు

అనుబంధ కళాశాలల యాజమాన్యాలు ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ ఆధ్వర్యంలోని https://affiliation.apcfss.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన సేవలకు గాను కళాశాలల నుంచి యూజర్ ఛార్జీలు వసూలు చేస్తారు. ఈనెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ జరగనుంది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం, ఆ దరఖాస్తు కాపీతో పాటు ఫీజు చెల్లించిన చలాన్, ఇతర ధ్రువీకరణ పత్రాలను జతచేసి ఏప్రిల్ 18వ తేదీలోగా యూనివర్సిటీలో హార్డ్ కాపీలను సమర్పించాలి. ఫీజులను వీఎస్‌యూ క్యాంపస్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో ఉన్న అఫిలియేషన్ ఖాతాలో జమ చేయాలి. అనంతరం ఏప్రిల్ 18 నుంచి 25వ తేదీ వరకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ (ఫీఫీజూ) కళాశాలల్లో తనిఖీలు నిర్వహిస్తుంది.

తప్పనిసరి పత్రాలు ఇవే..

దరఖాస్తుతో పాటు నో డ్యూస్ సర్టిఫికెట్, అఫిడవిట్, ఏపీఎస్‌సీహెచ్‌ఈ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈ, బార్ కౌన్సిల్ (దీజ×), పీసీఐ వంటి సంస్థల అనుమతి పత్రాలు, పాత అఫిలియేషన్ ఆర్డర్లు, భూమి, భవనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, కార్పస్ ఫండ్ ఎఫ్‌డీఆర్‌లు, సిబ్బంది వివరాలు, ఫైర్, శానిటరీ, స్ట్రక్చరల్ సర్టిఫికెట్లను విధిగా జతచేయాలి. యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు అఫిలియేషన్ ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని రిజిస్ట్రార్ సూచించారు.



ఘనంగా జరిగిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

# పుట్టినరోజు వేడుకలు

**ధర్మవరం ఏప్రిల్ 09 (మనసులో మాట)..** పట్టణములోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి చిలకం మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కొత్తపేట సర్కిల్ నందు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ముందుగా డిష్ రాజు, సంకు, అఖిల్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల మధ్యన కేకు కట్ చేశారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి నందు డిష్ రాజు ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి పక్కన అన్నా క్యాంటీన్ నందు అడ్డగిరి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజలకు ఉచిత అన్నదానమును నిర్వహించారు. కొత్తపేట శిరిడి సాయి ఆలయంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ చిలకం మధుసూదన్ రెడ్డి సేవా దృక్పథంతో ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, వారి స్ఫూర్తితోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు, సమాజంలో సేవాభావం పెంపొందించడంలో వారి పాత్ర ఎంతో గొప్పదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చీటీల బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ లో

# ఫిర్యాదు చేయవచ్చు

- సీఐ మోహన్ రెడ్డి




పలమనేరు ఏప్రిల్ 9 ( మనసులో మాట ): చీటీల బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చునని పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందులో ఏడు మంది ముద్దాయిలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. బాధితుల వద్ద నుండి కూడా వారు చీటీకి కట్టిన డబ్బులకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. చీటీల బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్లో వివరాలు తెలపాలన్నారు. దీనికి సంబంధించిన ఒక ఎస్సైని నియమించడం జరిగిందన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసిన ఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కేసుకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న పోలీసులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే గిరిజనుల్లో చైతన్యం-సోమిరెడ్డి

- ప్రతి బిడ్డా చదవాలి.. ఉజ్వల భవిష్యత్తు పొందాలి
- జ్యూట్ బ్యాగ్ కుట్టు శిక్షణతో కుటుంబ ఆర్థికాభివృద్ధికి దోహదం
- మిషన్లు పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సోమిరెడ్డి పిలుపు



**సర్వేపల్లి /వెంకటాచలం ఏప్రిల్ 9(మనసులో మాట)..** చదువుతోనే గిరిజనుల్లోచైతన్యం వస్తుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.వెంకటాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్ లో గురువారం జ్యూట్ బ్యాగ్ కుట్టు శిక్షణ పొందిన గిరిజన మహిళలకు సర్టిఫికెట్లతో పాటు మిషన్ల సోమిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ ట్రైనింగ్ సెంటర్ లో 45 రోజుల పాటు జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పొందిన నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన 30 మంది గిరిజన మహిళలుఒక్కక్కరికి రూ.24 వేలు విలువ చేసే జ్యూట్ బ్యాగ్ తయారీ మిషన్ల అందజేయడం జరిగిందన్నారు.గిరిజనుల అభ్యున్నతిని నేను నిరంతరం ఆకాంక్షిస్తానని తెలిపారు.

సమాజంలో అత్యంత పేదరికంలో ఉన్న గిరిజనుల్లో మార్పు రావాలి


ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలను మైదాన ప్రాంతాల్లోనూ అమలు చేయాలని ఇటీవల నెల్లూరుకి వచ్చిన జాతీయ ఎస్టీ కమీషన్ చైర్మన్ ను కోరానని తెలిపారు. చల్లా యానాదుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి హౌస్ కమిటీ వేయాలని సీఎం చంద్రబాబు నాయుడుకి విన్నవించానని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి అన్ని అర్హతలు ఉన్నా వేలాది మంది వాటి ఫలాలు పొందలేకపోతున్నారన్నారు.

కూటమి ప్రభుత్వం రాగానే సర్వేపల్లి గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించామన్నారు.

3 వేల మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించామన్నారు.ఆ కార్యక్రమానికి హాజరైన అప్పటి కలెక్టర్ ఆనంద్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి 11 వేల మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం మా వంతుగా 10 గిరిజన కాలనీలను 10 పామాయిల్ కంపెనీలకు దత్తత ఇప్పించామని తెలిపారు.మల్లికార్జునపురం గిరిజన కాలనీలోని 280 కుటుంబాలను శైల్ కంపెనీ దత్తత తీసుకుందన్నారు.

280 కుటుంబాలకు ప్రత్యేక కిట్లు పంపిణీ చేయడంతో పాటు వారి ఆర్థికాభివృద్ధి కోసం గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. గిరిజనులను విద్య పరంగా ప్రోత్సహించేందుకు తల్లికి వందనం పథకం ఎంతో దోహదం చేస్తోందన్నారు. గొలగమూడిలోని గురుకులంలో అవసరమైన వసతులు కల్పిస్తున్నాం.. జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేదరికం నుంచి గిరిజనులను బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు అధికారులందరూ గిరిజనుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల టిడిపి నాయకులు గిరిజన సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రఘు మేడ్జ్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్



**ధర్మవరం ఏప్రిల్ 09 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో రఘు మేడ్జ్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం అక్రమ ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని ఆరోపిస్తూ, సంబంధిత పాఠశాలపై తక్షణ చర్యలు తీసుకుని గుర్తింపును రద్దు చేయాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.ఈ మేరకు పీఎస్‌యూ, ఏఐఎస్బి, ఏఐఎస్ఓ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వరకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పీఎస్‌యూ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర, ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య, ఏఐఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో అనుమతి లేకుండా ప్రచార బ్యానర్లు ఏర్పాటు చేసి, రంగురంగుల కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారనే పేరుతో, అనుమతులు లేని కోర్సుల గురించి తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తూ మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగించాలని మున్సిపల్ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.కాబట్టి రెవెన్యూ అధికారులు స్పందించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రఘు మేడ్జ్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి, సురేష్, గణేష్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సమీపిస్తున్న పట్టదా...!

## మరమ్మత్తులు చేయించరూ...

సర్వేపల్లి పొదలకూరు ( ఏప్రిల్ 9) మనసులో మాట)పొదలకూరు: మండలంలోని బాలాజీ నగర్ మొదటి వీధిలో ఏర్పాటు చేసిన బోరు కొన్ని నెలల క్రితం మరమ్మత్తులకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదు.ఇప్పుడు వచ్చే వేసవి కాలంలో పైపులైన్ ద్వారా పంచాయతీ నీరు రాకుంటే బోరు ఉపయోగపడు తుందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఆర్ డబల్యూఎస్ అధికారులు స్పందించి బోరు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శుక్రవారం 10 - 04 - 2026 1



# దేశ అభివృద్ధికి పరిశ్రమలు ఎంతో అవసరం

- ప్రతీ కార్మికుడు దేశానికి ఒక విలువైన ఆస్థి
- ఉద్యోగుల భద్రతకు అధిక ప్రాధాన్యత
- రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, భీమ, మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి

**శ్రీకాకుళం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** దేశాభివృద్ధికి పరిశ్రమలు ఎంతో అవసరమని రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, భీమా శాఖ మంత్రి వాసంసెట్టి శుభాష్ వెల్లడించారు. నాగార్జున అగ్రికం కెమికల్ లిమిటెడ్ (ఎన్ఎసిఎల్)లో 55వ జాతీయ భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి మంత్రి తో పాటు ఎచ్చెర్ల నియోజకవర్గం శానన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛీజశ్రీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లో నిర్వహిస్తున్న 55వ జాతీయ భద్రతా దినోత్సవ ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం న ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సంస్థలోని యాజమాన్యం,ఉద్యోగులు, కాం ట్రాక్ట్ సిబ్బంది భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ పట్ల చూపుతున్న నిబద్ధతకు అభినం దనలు తెలిపారు". జాతీయ భద్రతా దినోత్సవం ఒక సాధారణ వేడుక మాత్రమే కాదని, ఇది మనందరికీ భద్రతపై అవగాహన పెంచే ఒక జాతీయ ఉద్యమన్నారు. దేశ అభివృద్ధికి పరిశ్రమలు ఎంతో అవసరం. అయితే, ఆ అభివృద్ధి భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ తో కలిసి ఉండాలన్నారు. ప్రతి కార్మికుడు దేశానికి ఒక విలువైన ఆస్తని, వారి భద్రతను కాపాడటం కేవలం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాదు, ఒక నైతిక బాధ్యత కూడా ఉంటుందన్నారు. ప్రతి ఉద్యోగి భద్రతలో భాగస్వామ్యం చేయాలని

10వ పేజీలో

## గంజాయి కేసుల్లో పట్టుబడితే జీవితాలు అస్తవ్యస్తమే : విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** ఎవరైనా గంజాయితో పట్టుబడితే ప్రస్తుతం అమలులో ఉన్న కఠిన చట్టాలతో జీవితాలు నాశనమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కావున, గంజాయి రవాణ, విక్రయాలు, వినియోగం వంటి వాటికి యువత దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతూ, చట్టాలను కూడా కఠినతరం చేసారన్న విషయాన్ని యువత గుర్తించాలన్నారు. చట్టాలు ఎంత కఠినంగా మారాయంటే, హత్య చేసిన వ్యక్తికి న్యాయస్థానాలు 12సం.లు వరకు శిక్ష విధిస్తే, అదే విధంగా ఒక వ్యక్తి గంజాయి అక్రమ రవాణాకు పాల్పడి, పోలీసులకు పట్టుబడితే సదరు వ్యక్తికి మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం ప్రకారం 20సం.లు వరకు శిక్ష విధించబడుతుందన్నారు. అంటే గంజాయి అక్రమ రవాణాకు పాల్పడడం అన్నది ఎంత తీవ్రతరమైన నేరమన్న విషయాన్ని యువత గుర్తించాలన్నారు. గంజాయి కేసుల్లో ఎక్కువగా యువతే పట్టుబడుతూ, జైళ్ళలో మగ్గుతున్నారన్నారు. గంజాయి కేసుల్లో న్యాయస్థానాలు కూడా వెంటనే బెయిలు మంజూరు చేసే పరిస్థితులు లేవన్నారు. యువత చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటుపడి, తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటుపడి, వారి అవసరాలను తీర్చుకొనేందుకు అక్రమదారుల్లో ప్రయాణిస్తూ, జైలుపాలవుతున్నారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.

### ప్రతి కుటుంబం ఆన్‌లైన్‌లో తమ వివరాలను
# స్వయంగా నమోదు చేసుకోవాలి : కలెక్టర్

**పార్వతీపురం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియలో భాగంగా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' సదుపాయం ఈ నెల 16 నుండి అందుబాటులోకి రానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్ ఈ నెల 16 నుండి 30వ తేదీ వరకు 15 రోజుల పాటు అందుబాటులో ఉంటుందన్నారు. నమోదు విధానం : ప్రజలు తమ మొబైల్ నంబర్ ద్వారా se.census.gov.in అనే అధికారిక పోర్టల్‌లో లాగిన్ అయ్యి, తమ కుటుంబ వివరాలను సులభంగా నమోదు చేయవచ్చని అన్నారు. ఈ పోర్టల్‌లో ఇంగ్లీష్, హిందీతో పాటు తెలుగు వంటి ప్రాంతీయ భాషలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు తమకు నచ్చిన భాషలో వివరాలు సమర్పించవచ్చని చెప్పారు. స్వయంగా వివరాలు



నమోదు చేయడం వల్ల సమాచారం ఖచ్చితంగా ఉండటమే కాకుండా, ప్రజల సమయం కూడా ఆదా అవుతుందన్నారు. అలాగే వివరాల నమోదు పూర్తి చేసిన తర్వాత ఒక రిఫరెన్స్ ఐడి కేటాయించ బడుతుందని, భవిష్యత్తులో ఎన్యూమరేటర్లు మీ ఇంటికి వచ్చినప్పుడు ఈ ఐడిని చూపిస్తే సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోని పక్షంలో, ఎన్యూమరేటర్లే నేరుగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరిస్తారన్నారు. జనగణన అనేది దేశాభివృద్ధికి, ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ప్రాథమిక ఆధారమని, కావున ప్రతి పౌరుడు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మ్యుటేషన్స్ త్వరగా పూర్తి చేయాలి

### పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ వేగంగా జరగాలి : జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, రీసర్వే, మ్యుటేషన్స్ వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో రెవిన్యూ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాసుపుస్తకాలు, రీసర్వే, 22 ఏ భూములు, పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్, ఎస్.ఐ.ఆర్, సెన్సస్ తదితర రెవెన్యూ అంశాలపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం, రీసర్వే వేగవంతం చేయాలని తహసీల్దారులను ఆదేశించారు.. ఒక్క తప్పుకూడా లేకుండా పాసు పుస్తకాలను రూపొందించాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా మ్యుటేషన్లను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే రెవిన్యూ రికార్డులు డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రత్యేకంగా గుర్తించిన గ్రామాల్లో పట్టాదారు పాసుబుక్ లలో



లోపాలు సరిదిద్ది నూరుశాతం తప్పులు లేని పుస్తకాలు భూ యజమానులకు అందించాలని తెలిపారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలలో వచ్చి న అర్జీ లను త్వరగా పరిష్కారం చేయాలని, రీ ఓపెన్ అయిన అర్జీ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అర్జీదారునితో మాట్లాడాలన్నారు. జాయింట్ ఎల్ పి ఎం సమస్యను జూన్ లోగా పరిష్కరించాలని, రికార్డు లు సరిచేయాలని తెలిపారు. రెవిన్యూ పిటిషన్లు కు సంబంధించి తహశీల్దార్లు వ్యక్తిగతంగా హాజరు కావాలని అన్నారు. రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన పిటీషన్లను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, వాట్సప్ గవర్నెన్స్ సేవలు పెరగాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమానికి సంబంధించి మ్యాపింగ్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదు:జిల్లాలో ఎల్ పి జి కొరత లేదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మండల నోడల్ అధికారులుగా తహసీల్దార్ లు గ్యాస్ ఏజెన్సీలలో తనిఖీ లు నిర్వహించాలని తెలిపారు. బుకింగ్ సీరియల్ ప్రకారంగా మాత్రమే గ్యాస్ డెలివరీ చేయాలని, అవకతవకలకు పాల్పడే ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా బుక్ చేసుకున్న వారికి ముందుగా డెలివరీ ప్రాతిపదికన సిలిండర్లు అందించాలని, ప్రస్తుతం ఏడు రోజుల వ్యవధిలో డెలివరీ జరుగుతున్నదని, అంతకుమించి వెయిటింగ్ ఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చి గ్యాస్ అందించాలని తెలిపారు. పాఠశాలలు సాంఘిక సంక్షేమ, బీసీ వెల్ఫేర్, వసతి గృహాలు మొదలగు వాటికి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశం లో డి.ఆర్.ఓ సత్తిబాబు , ఆర్.డి.ఓ లు , తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీస్



**పార్వతీపురం , ఏప్రిల్ 09 (మనసు లో మాట) :** ప్రయాణి కుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాలకొండ నుండి పార్వతీపురం వరకు ఉదయం 5.00 గంటలకు ఎక్స్‌ప్రెస్ బస్సు సేవను నిర్వహిం చనున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి కె. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకొండలో ఉదయం 5గం॥ బయలుదేరడం వల్ల ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు మరియు అత్యవసర పనుల నిమిత్తం ప్రయాణించే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు సేవ ద్వారా మార్గమధ్యం లోని ప్రధాన స్టాపేల వద్ద అవసరమైన చోట్ల ఆగుతుం దన్నారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించమే ఏపీఎస్ ఆర్టిసి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా పార్వతీపురం పట్టణానికి ఉదయం సమయానికి చేరుకోవాల్సిన వారికి ఈ సేవ పెద్ద ఉపశమనంగా నిలుస్తుందని తెలిపారు. వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకుని ఈ సేవను ప్రారంభించామని ఆయన అన్నారు. ప్రయాణికులు సమ యానికి బస్సు స్టాండ్ వద్దకు చేరుకుని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికుల స్పందన ఆధారంగా మరిన్ని సేవలను కూడా విస్తరించే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

**ఎక్స్ ప్రెస్ బస్సు సమయం**

పాలకొండలో ఉదయం 5గంటలకు బయలుదేరి పార్వతీపురం పట్టణానికి 6.15గం॥లకు చేరుకుంటుంది. మరలా ఉదయం 6.40 గం॥లకు బయలుదేరి పాలకొండ 7.55 గం॥లకు చేరుకుంటుంది.. పాలకొండ 8.20- పార్వతీపురం 9.35- 9.55, పాలకొండ 11.10- 11.25, పార్వతీపురం 12.40 -1.10 (మధ్యాహ్నం) పాలకొండ 2.25-2.50, పార్వతీపురం 4.05- 4.25, పాలకొండ 5.40- 5.55 (సాయంత్రం), పార్వతీపురం 7.10- 7.25 (రాత్రి), పాలకొండ 8.40 ..ఎక్స్ ప్రెస్ బస్సు సేవలను ప్రతీ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎల్ నినో ప్రభావంపై రైతులుకు అవగాహన



**ఎన్. రాయవరం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** రానున్ ఖరీఫ్ సీజన్లో ఎల్ నినో ప్రభావంతో వర్షాలుపడేఅవకాశం తగ్గటంతో పాటుఉష్ణోగ్రతలు పెరిగేఅవకాశం ఉన్నందున రైతులు తీసుకోవలిసిన జాగ్రత్తలుపై గురువారం అవగాహనా కార్యక్రమంతోపాటు సిబ్బంది కి శిక్షణ నిర్వహించారు. మం డలంలోని చిన్నగుమ్ములూరు గ్రామంలో రైతుసేవకేంద్రం సిబ్బందితోపాటు ప్రకృతివ్యవసాయ సిబ్బందికి క్షేత్ర స్థాయి శిక్షణ నిర్వహించారు. ఖరీఫ్ పంటకాలంలో చేపట్ట వలిసినచర్యలు, పిడిఎంఎస్ కిట్స్ విశ్లేష్ట వివరిం చారు. రైతులుకుఅదనపు ఆదాయంనుఇచ్చేవిత్తన గుళికలు తయారీ ప్రక్రియ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిసౌజన్య, ప్రకృతి వ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్మలక్ష్మీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన ప్రభుత్వ విప్



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి, గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణంతో గ్రామస్తుల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందన్నారు. ఇంతకుముందు రహదారి అధ్వానంగా ఉండడంతో రాళ్ళు తేలి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా ఉండేదని తెలిపారు. ప్రస్తుతం నిర్మించిన సీసీ రహదారి వల్ల రాకపోకలు సులభతరం అవుతాయని, ప్రజలకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం రహదారి అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ కడ్రక కళావతి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కూటమి నాయకులు వెంపటాపు భారతి, పాడి సుదర్శన్ రావు, మండంగి భూషణ్ రావు, ఆరిక జానకి, కడ్రక అప్పలస్వామి, నిమ్మక సింహాచలం, చిన్న, రాజేష్, అనిల్, దొరబాబు, రామారావు, దమయంతి, రామకృష్ణ, కొండలరావు, లోవరాజు, బాలు, మన్మధ, గుంజన్న, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి నిధులు విడుదల చేయండి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వినతి



**కంచరపాలెం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదలపై జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వన్నెంరెడ్డి సతీశ్ కుమార్ విశాఖ విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ గురువారం మీడియా తో మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల ప్రస్తుత స్థితిగతులను ఉప ముఖ్యమంత్రికి వివరించడం జరిగిందన్నారు. 2008-09 నుండి ప్రభుత్వం నుంచి సుమారు రూ. 30.02 కోట్ల గ్రాంట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపామన్నారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ల నుండి రూ. 200 కోట్లకు పైగా, గ్రామ పంచాయతీల నుండి రూ. 24 కోట్లు, మున్సిపాలిటీల నుండి రూ. 73 లక్షల గ్రంథాలయ పన్ను బకాయిలు వసూలు కావలసి ఉందని చెప్పామని తెలిపారు. నిధుల కొరత కారణంగా గ్రంథాలయాల సిబ్బంది వేతనాలు, పెన్షన్ల చెల్లింపు కష్టతరంగా మారడంతో పాటు ప్రస్తుత జిల్లా కేంద్ర గ్రంథాలయం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగు తుందని తెలియజేశామన్నారు. గ్రంథాలయాలకు మొత్తం 132 మంజూరైన పోస్టులలో 87 పోస్టులు ఖాళీగా ఉండగా ప్రస్తుతం కేవలం 45 మంది మాత్రమే విధుల్లో ఉన్నారని వివరించినట్టు తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి సాను కూలంగా స్పందించారని, ప్రభు త్వం తరపున సహాయ సహకారాలు అందజే స్తామని, మన్య ప్రాంతాల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారి స్తామని హామీ ఇచ్చినట్టు వెల్లడించారు.

# బాలిక మిస్సింగ్..గండిపేట వద్ద గుర్తింపు

**గొలుగొండ , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** గొలుగొండ మండలం నర్సీపట్నం రూరల్ సర్కిల్ పరిధిలోని కేడీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం మిస్సింగ్ అయిన ఒక బాలికను పోలీసులు వేగవంతంగా స్పందించి విజయవంతంగా గుర్తించారు. ఈ రోజు ఉదయం సుమారు 8:30 గంటలకు బాలిక మిస్సింగ్ అయినట్లు ఫిర్యాదు అందిన వెంటనే కేడీపేట ఎస్సై శ్రీ రిషికేష్ తమ సిబ్బం దితో కలిసి వెంటనే చర్యలు ప్రారంభించారు. నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి. శ్రీనివాస రావు సూచనల మేరకు మూడు ప్రత్యేక బృందాల ను ఏర్పాటు చేసివివిధ ప్రాంతాల్లో శోధన చర్యలు చేపట్టారు. పోలీసులు సమన్వ యంతో సాంకేతిక సమాచారాన్ని వినియోగించి వేగంగా దర్యాప్తు కొనసాగించారు. పోలీసుల చాకచక్యంతో ఫిర్యాదు అందిన మూడు గంటల్లోనే బాలికను తూర్పు గోదావరి జిల్లా గండిపేట ప్రాంతంలో సురక్షితంగా గుర్తించారు. వెంటనే ఆమెను సంరక్షణలోకి తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వేగవం తంగా స్పందించి కేసును ఛేదించిన కేడీపేట ఎస్సై శ్రీ రిషికేష్ రావు వారి సిబ్బం దిని నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు అభినం దించారు.. పోలీసుల అప్రమత్తత సమ యోచిత చర్యల వలన బాలికను సురక్షితంగా గుర్తించడం సాధ్యమైంది. ప్రజలు ఇలాంటి సందర్భాల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేయడమైనది.

# స్పేసెస్ డిగ్రీ కళాశాల (అటానమస్) మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



**పాయకరావుపేట , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల (అటానమస్) 2025-26 మొదటి సెమిస్టర్ ఫలితాలను నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎమ్. శివయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పేసెస్ అటానమస్ సాధించిన తరువాత మొదటిసారిగా తాను ఫలితాలు విడుదల చేయడం,72% ఉత్తీర్ణత సాధించడం హర్షణీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బిసిఎ లో జి. రామ్ ప్రభాస్, 10/10, బిఎస్సి లో కె.రుష్మితా దేవి 9.85/10, బిబిఏలో వా. నిజిత 9.2/10, బీకాం లో ఖుషి పటేల్ 8.8/10 గ్రేడ్ పాయింట్స్ తో అగ్రగాములుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డీన్ డా. వి.వి.ఎస్.బి.బంగార్రాజు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ పెనుగొండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి.కే. నరసింహారావు,సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తదితరులు అభినందనలు తెలియచేసారు.

## ఈనెల 26న ఎస్.రాయవరం లో

# శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం



**ఎన్. రాయవరం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మహాకవి గురజాడ అప్పారావు జన్మస్థలమైన ఎస్. రాయ వరం గ్రామంలో ఈనెల 26వ తేదీన శ్రీపూర్ణ పుష్కలాంబ సహిత శ్రీఅయ్యప్ప స్వామి, కన్నెమూల గణపతి, శ్రీసుబ్రహ్మణ్యస్వామి,శ్రీకురుప్ప స్వామి,మాలికాపుర రత్నమ్మ, మంజులోకమాంబ వార్ల విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం నిర్వహించనుట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అదేసమయంలో ఉత్తరాంధ్ర జిల్లాలు లోనే మొదటిసారిగా ఏకశిల పతినెట్టంపడి( 18మెట్లు), పశిడికలశం ప్రతిష్ఠ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠా మహోత్సవం ఉదయం 7గంటలకు శ్రీమాన్ రేజేటిశ్రీరామాచార్యులు వారిపర్యవేక్షణ ఆగమ శాస్త్ర పండితులుశఅధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలోభాగంగా 24 వతేదీన అగ్నిప్రతిష్ఠ, అంకురార్పణ, హోమకార్యక్రమంలు ఉంటాయని తెలిపారు. 25 వతేదీన వేదపారాయణం, నిత్యహోమంలు, వాస్తుపూజ, నీరాజనమంత్రపుష్పములు నిర్వహిస్తారన్నారు. 26న వేదపారాయణం, విష్వకేశన పూజ, ప్రతిష్ఠాసంకల్పం, పతి నెట్టంపడిపూజ అనంతరం విగ్రహప్రతిష్ఠ, శాంతికళ్యాణం జరిపిస్తామన్నారు. మూడురోజులుపాటు పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. ఈ కారక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్,వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, కొణతాల రామకృష్ణ, కె ఎస్ ఎన్ రాజు, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తులు తాతయ్య బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొంటారని ఆలయ నిర్వహకులు తెలిపారు.

## బదిరుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బధిరుల ఆశ్రమపాఠశాల, (పూల్ బాగ్, విజయనగరం)లో చెవిటి మూగ బాల, బాలికల ప్రవేశం కొరకు, వినికిడి లోపం.ఉన్నట్లు సదరం సర్టిఫికేటు, పుట్టిన తేది సర్టిఫికేటు, కులధృవీకరణ పత్రం, రైస్/రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటు పాస్ పుస్తకం మొదటి పేజీ జిరాక్సు కాపితో పాఠశాలలో సంప్రదించవచ్చు.. 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు అడ్మిషన్లు ఆరంభమైయ్యాయి. .

ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలవారు పాఠశాలలో చేరడానికి అర్హులు. 1వ తరగతిలో చేరడానికి 6సండి 8సం// వయస్సు ఉండాలి. బదిలీ సర్టిఫికేటు (టి.సి)పై అన్ని తరగతులలో ప్రవేశం ఉంది. ఉచిత విద్యతో పాటు తరగతి పుస్తకాలు, నోటుపుస్తకాలు, హాస్టలు-భోజనవసతి, కాస్మెటిక్స్ డబ్బులు, వినికిడియంత్రం.. 4-జతల బట్టలు (యూనిఫారమ్), దుప్పట్లు, ట్రంకుపెట్టె, ప్లేటు-గ్లాసు, బూట్లు మరియు సాక్సులు, టై, బెల్టు మొదలగునవి ప్రభుత్వంచే సరఫరా చేస్తారు. ఎలాంటి ప్రవేశరుసుం మరియు డొనేషన్లు లేవు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విధ్యాభోధన, కంప్యూటర్ విద్య డిజిటల్ క్లాస్ రూమ్,అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానముతో చదువు చెబుతారు. గేమ్స్, స్పోర్ట్స్ కొరకు విశాలమైన ఆటస్థలం కూడా ఉంది. వెంటనే ఈ క్రింది నెంబరుకు సప్రదించ వచ్చు. సెల్ నెం : 9963809120

# థామస్ పేటలో పేదల వద్ద 'పైసా వసూళ్లు'

**- పేదవాడు నిర్మించుకునే గృహాలు,బోర్లు వద్ద 5 వేల నుంచి పదివేల వరకు వసూల్**
**- అక్రమార్కుల ఆగడాలపై సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు తీవ్ర ఆగ్రహం**



**నెల్లిమర్ల , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** పేదవాడు నిర్మించుకునే ఇళ్ల వద్ద, నీటి కోసం వేయించుకునే బోర్లు వద్ద మాకు" మామూళ్లు ఇవ్వాల్సిందే " లేదంటే మీ గృహ నిర్మాణాలను మీ బోర్లను అడ్డుకుంటాం పని జరగనివ్వం.... ఇది థామస్ పేట లో అక్రమార్కులు చేస్తున్న నిర్వాకం. కాయకష్టం చేసుకునే పేదవాడు సొంతింటి కల నిజం చేసుకుందామనుకుంటే, అక్కడ అక్రమార్కులు కాపు కాస్తున్నారు. ఇళ్లు కట్టుకున్నా, గుక్కెడు నీటి కోసం బోరు వేయించుకున్నా "మాకు మామూళ్లు ఇచ్చుకోవాల్సిందే" అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని థామస్ పేటలో సాగుతున్న ఈ అక్రమ వసూళ్ల పర్వంపై జ్యూట్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కిల్లంపల్లి రామారావు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. థామస్ పేటలోని ఉమా కాలనీ, గణేష్ కాలనీలలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న సమాచారంతో రామారావు స్వయంగా ఆయా ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులు తమ గోడును ఆయన ముందు వెళ్లగక్కారు. ఇళ్ల నిర్మాణం చేపట్టినా, బోర్ వెల్స్ వేస్తున్నా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు వచ్చి పనులను అడ్డుకుంటున్నారని చెప్పారు. ఒక్కో లబ్దిదారుడి నుంచి రూ. 5వేలు నుండి రూ. 10వేలు వరకు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోతే పని జరగనివ్వమని భయపెడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ, పేదలు కష్టపడి ఇళ్లు నిర్మించుకుంటుంటే ప్రైవేటు వ్యక్తులు వచ్చి వసూళ్లకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. "నిర్మాణాలకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత ప్రభుత్వ అధికారులు మాట్లాడాలి కానీ, ఈ ప్రైవేటు వ్యక్తుల పెత్తనం ఏంటి? పేదల రక్తాన్ని తాగుతున్న అక్రమార్కుల కు అధికారుల సహకారం ఉందన్న అనుమానం కలుగుతోందన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్మాణ పనులు జరిగేలా చూడాలని కోరారు. యంత్రాంగం వెంటనే స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే, ఈ వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, పేదల పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని రామారావు హెచ్చరించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు స్థానిక కార్మిక నాయకులు, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏబిఎన్ రాధాకృష్ణ పై చర్యలు తీసుకోవాలి..పోలీస్ స్టేషన్ లో వైసీపి నేతలు పిర్యాదు

**కంచరపాలెం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** రాధాకృష్ణ ఎ బి ఎన్ లో కొత్త పలుకు పేరుతో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డిని, పార్టీని, పార్టీ నాయకుల భార్యలను అనుచితంగా దూషించిన వైనం పట్ల గురువారం వైసీపీ జిల్లా నాయకులు నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకపోగ, మరింత దిగజారి ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా ఎబి ఎన్ రాధాకృష్ణ పైన, ప్రచారం చేసినవ్యక్తులపైన చర్యలు తీసుకోవాలని జీవీఎంవీ మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆదేశాలు మేరకు 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం సీఐ ఉమాకాంత్ కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వైసిపి ఉత్తర నియోజకవర్గ రాష్ట్ర, జిల్లా నాయకులు, వై ఎస్ ఆర్ పార్టీ మహిళా విభాగం, అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, మాజీ డైరెక్టర్లు, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర సమరయోధులు చండ్ర రాజేశ్వరరావు 32వ వర్ధంతి



**కంచరపాలెం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** సి ఆర్ గా పిలువబడే చండ్ర రాజేశ్వరరావు 32వ వర్ధంతి స్థానిక 5వ వార్డు మధురవాడ నగరంపాలెంలో సిపిఐ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుడు, సామ్యవాది, తెలంగాణా సాయుధ పోరాటంలో అగ్ర బాగాన నిలబడి పోరాటం నడిపిన నాయకుడు సి ఆర్ అని కొనియాడారు. 18 సంవత్సరాలకు పైగా సి.పి.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండి 1992లో అనారోగ్య కారణాల వల్ల స్వచ్ఛందంగా పదవి బాధ్యతలు నుండి విరమించుకున్న గొప్ప నాయకుడని నివాళులు అర్పించారు. కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళిన సి ఆర్ కు ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డుతో సోవియట్ యూనియన్, ఆర్డర్ ఆఫ్ డెమిట్రోవ్ అవార్డుతో బల్గేరియా, అలాగే జెకోస్లోవేకియా, మంగోలియా దేశాలు అవార్డులతో సత్కరించాయన్నారు. దేశ సమైక్యతను కాపాడడం కోసం బాబ్రీ మసీదును మ్యూజియంగా కాపాడాలని, రాజీ ఫార్ములా ధైర్యంగా ప్రతిపాదించిన గొప్ప మానవతావాది సి ఆర్ అని తెలిపారు. ఢిల్లీలో వేసవిలో ఉష్ణోగ్రత భరించరానంత ఉన్నప్పటికీ కూలర్ కాని, ఎముకలు కొరికే చలి ఉన్నా హీటర్ కానీ వాడలేదని, పార్టీ క్యాంటీన్లో వాలంటీర్లతో కలిసే భోజనం చేసే వారని గుర్తు చేశారు. "నాకు ఆస్తిపాస్తులు లేవు, నేను ఎవరికీ ఏమీ ఇవ్వవలసిన అవసరం లేదు, ఎవరి నుంచీ ఏమీ తీసుకోలేదు" అని విల్లు రాశారని తెలిపారు. హరిజన, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగితే స్పందించి స్వయంగా వెళ్ళేవారన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ 1994 ఏప్రిల్ 9న సి ఆర్ మరణించారని తెలిపారు. కార్యక్రమంలో ఎ పి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం డి బేగం, ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ, బి కేశవయ్య, తదితరులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రాజేంద్రపాలెంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహణ



**కొయ్యూరు , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** 8వ పోషణ పక్వాడ కార్యక్రమం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కొయ్యూరు సీడీపీఓ దేవమణి ఆధ్వర్యంలో రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్, తహసీల్దార్ మురళీబాబు, డాక్టర్ జగదీష్, మాజీ ఎంపిటిసి శివరామరాజు హాజరయ్యారు. ఈ నెల 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రాజెక్టు పరిధిలోని అన్ని కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన అంశంగా తల్లి, శిశు పోషణపై అవగాహన కల్పించారు. గర్భధారణ సమయంలో సరైన ఆహారం, సంరక్షణ, గర్భిణీ పరీక్షల ప్రాముఖ్యత, పుట్టిన శిశువుకు పూర్తిగా తల్లిపాలు ఇవ్వడం, సరైన వయసులో అనుబంధ ఆహారం ప్రారంభించడం వంటి విషయాలను గర్భిణీలు, బాలింతలకు వివరించారు. ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అందుబాటులో ఉన్న ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరపాలని సూచించారు. గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, సూపర్వైజర్లు, సిహెచ్ఓ ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఐక్య పోరాటమే విజయానికి ఆయుధం



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల మరియు కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడినప్పుడే సమస్యల పరిష్కారం అవుతాయని ఏపీ జేఏసీ కురుపాం తాలూకా యూనిట్ అధ్యక్షుడు ఎస్ ఎస్ ప్రకాష్ అన్నారు. గురువారం కురుపాం పెన్షనర్లు భవనంలో ఏపీ జేఏసీ కురుపాం తాలూకా యూనిట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల మరియు కార్మికుల సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సంఘం అధ్యక్షుడిగా ఎస్ఎస్.ప్రకాష్, అసోసియేట్ అధ్యక్షుడు టి.పాండురంగ, సెక్రటరీ ఎ.వెంకటనాయుడు, ఉపాధ్యక్షులుగా జి.నారాయణరావు, ఎ.జగదీశ్వరరావు, ఎన్. శ్రీరాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్ర సాయి, జాయింట్ సెక్రటరీలగా జె.తిరుపతిరావు, ఎ.మురళీకృష్ణ, బిఎల్. ప్రకాష్, ట్రెజరర్ బి.సంతోష్ గుణకరరావు- మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ కె.రస్మిత, మహిళా విభాగం సెక్రెటరీ జె సరోజ, మహిళ విభాగం మెంబర్ కె. అరుణ జ్యోతి, అలేఖ్య కుమార్. తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ సేవలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** మహిళల భద్రత, ఇవ్ టీజింగ్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ సేవలు పొందడంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు హోర్డింగులు ఏర్పాటు చేసినట్లు నెల్లిమర్ల ఎసఐ గణేశ్ తెలిపారు.

నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక మిమ్స్ ఆసుపత్రి జంక్షన్‌లో ఒకటి, సీకేఎమ్ కాలేజీ జంక్షన్‌లో మరోక హోర్డింగును ఏర్పాటు చేసినట్లు గురువారం చెప్పారు. ఈ హోర్డింగులు ద్వారా ప్రజలకు మరింత అవగాహన కలుగుతుందన్నారు.

# పార్వతీపురంను నంబర్ వన్ గా నిలపడమే లక్ష్యం

## ఉపాధి హామీ పథకం అమల్లో ఉమ్మడి జిల్లా ఫస్ట్ : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం ( విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతతో పనిచేసి, ఇబ్బందులను అధిగమించి జిల్లా అభివృద్ధిలో, నిధుల ఖర్చులో పార్వతీపురాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలుపుతామని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో పాలక పక్షం, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజలకు చేరాల్సిన పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సర్వసభ్య సమావేశంలో పేర్కొన్నారు. పార్వతీపురం అభివృద్ధికి నిధులు రావడం శుభపరిణామమని, వచ్చిన నిధులను సద్వినియోగం చేస్తూ, పనులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అమలులో ఉమ్మడి జిల్లా మొదటిస్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. విజయనగరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం గురువారం జెడ్పిలో జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్, జెడ్పీ సీఈఓ బి.వి. సత్యనారాయణ భాగస్వామ్యం కాగా జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ సమావేశాలు అత్యంత కీలకమని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గతంలో సభ్యులు లేవనెత్తిన ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు మరియు ఇతర సాంకేతిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, ప్రస్తుతం అవి చాలా వరకు పరిష్కారమై పనులు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. తద్వారా రాష్ట్రస్థాయిలో ఉమ్మడి విజయనగరం జిల్లా అత్యుత్తమ పనితీరు కనబరుస్తోందని ఆయన వివరించారు.

### 1912 టోల్ ఫ్రీ సేవలను పై అవగాహన కల్పించాలి

జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయి అధికారుల కంటే 1912 టోల్ ఫ్రీ నంబర్‌ను ఆశ్రయించడం ద్వారా వేగవంతమైన ఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏఈ లేదా ఇతర అధికారులకు సమాచారం అందించే లోపు సమయం వృథా అయ్యే అవకాశం ఉందని, అదే 1912 కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేస్తే, అక్కడి నుండి నేరుగా సంబంధిత సిబ్బందికి మెసేజ్ వెళ్లడం ద్వారా పనులు నిర్ణీత సమయం లోగా పూర్తవుతాయన్నారు. అంతేకాకుండా కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు రికార్డు చేయబడుతుందని, కాబట్టి సమస్య పరిష్కారం అయ్యే వరకు దానిని ట్రాక్ చేసే వీలుంటుందన్నారు. కావున ఎక్కడ విద్యుత్ సమస్య తలెత్తినా వెంటనే 1912 నంబర్‌కు కాల్ చేయాలని, ఈ నంబర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులు మరియు ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు.

# కష్టపడి పనిచేస్తే వచ్చే పంచాయతీ ఎన్నికల్లో వైసీపీదే విజయం

**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే ప్రజలు వైసిపి వైపే ఉన్నారని వచ్చే స్థానిక ఎన్నికల్లో అధిక పంచాయతీలు వైసీపీ గెలుచుకుంటుందని నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం నాడు ఎలమంచిలి పార్టీ కార్యాలయంలో పదవీకాలం పూర్తిచేసిన పంచాయతీ సర్పంచుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ సర్పంచిగా కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరు వచ్చే స్థానిక ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తారని కూటమి ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, మూడు పార్టీల్లోనూ సఖ్యత లేక మరి కొంతమంది కూటమి కార్యకర్తలు ఇసుగు చెందుతూ ఉన్నారని, ఇవన్నీ వచ్చే ఎన్నికల్లో మన పార్టీకి లాభాలు పంట పండుతుందని ధర్మశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైసిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు పండగ చేసుకునే వారిని, నేటి కూటమి ప్రభుత్వ పాలనలో ఉన్న పెన్షన్లు తీసి, కొత్త




పెన్షన్లు మంజూరు కూడా లేదని, ప్రజలు కూటమి పథకాలు పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రానున్న స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్న ప్రజలు, మళ్లీ మనల్ని అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రసాద్ అన్నారు. అనంతరం సర్పంచులు, కౌన్సిలర్లు పదవులు పూర్తి చేసుకున్న వారికి ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి గురువులు, మాజీ ఎంపీపీ బోదెపు గోవిందు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్య దొర, జడ్పిటిసిలు సేనాపతి సంధ్యారాము, ధూళి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరావు, అర్రేపు గుప్తా, గొట్టి మొక్కల శ్రీనుబాబు, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వైసీపీ నాయకులు దాసరి కుమార్, కోడిగుడ్డు రమణ, కొటారు కొండబాబు, ధూది నరసింహమూర్తి, గొర్లె వెంకట్, రాంబిల్లి, ఎలమంచిలి మండలాలసర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమ వసూళ్ల పై పోలీసులకు ఫిర్యాదు



**దేవరాపల్లి , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మండలంలోని ఎయంఆర్ సంస్థ పేరిట అక్రమ డబ్బు వసూళ్లు చేస్తు న్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు గురువారం పోలీసులకు పిర్యాదు చేశారు. బిల్లలు మెట్ట క్వారీ నుంచి ఇళ్లు నిర్మాణానికి పునాదిరాయి తరలిస్తున్న ట్రాక్టర్ యజమానుల వద్ద నుండి అధిక సీనరేజ్ వసూలు చేయడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.సంస్థ ప్రతి నిధులు వద్ద కనీసం గుర్తింపు కార్డులు కూడా లేవన్నారు. అధికారిక రసీదులు చూపిం చాలని కోరగా చూపించక పోవడంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆరోపిస్తు వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్ ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. విరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పాల్గోని మాట్లాడారు. ఎయంఆర్ సంస్థ దోపిడీకి పాల్పడు తుందని అగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా ఇల్లు నిర్మించుకుంటే ట్రాక్టరు మట్టి రెండు వందలు రూపాయలకు తీసుకునేవారని ఎయంఆర్ సంస్థ అక్రమంగా డబ్బులు వసూళ్లు చేయడం వల్ల 800 నుండి 1000 రూపాయలు వరకు వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. పూనాది రాళ్ళు తెచ్చుకుంటే దానికి ధర పెరిగి పోయాయని తెలిపారు. ఇలా ప్రతి దానికీ ఎయంఆర్ సంస్థ అక్రమ వసూళ్లు వల్ల గృహ నిర్మాణదార్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీని వలన ఇల్లులు నిర్మించుకోలేక నిలిచి పోవడం వల్ల బిల్లింగ్ వర్క్స్ పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎప్పుడు ఇటువంటి పరిస్థితి లేదని తెలిపారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి ఇస్టాను సారం అక్రమ వసూళ్లు చేయడం స్కేడ్ అంటూ ట్రాక్టర్లను వెంబడించి డబ్బులు వసూళ్లు చేయడం వంటి చర్యలు దుర్మార్గమన్నారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని లేదంటే మండలం లోని అన్ని ట్రాక్టర్లును బిల్డింగ్ వర్క్స్ ను కూడా గట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేపడ తామని అయిన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోర్లే దేముళ్ళు, ఎన్. దేముళ్ళు, సిహెచ్ అప్పారావు, బిల్డింగ్ వర్క్స్ ట్రాక్టరు డ్రైవర్లు పాల్లోన్నారు.

# పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని తనిఖీ చేసిన జేసీ




**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూల్యాంకన ప్రక్రియలో ఎలాంటి తప్పులకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి మార్కు విద్యార్థి భవిష్యత్తుకు కీలకమని, కోడింగ్ మరియు డీకోడింగ్ ప్రక్రియలో ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగకూడదని స్పష్టం చేశారు. పార్వతీపురం పట్టణంలోని చర్చి వీధిలో గల డీవీఎం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను (స్పాట్ వాల్యుయేషన్) జాయింట్ కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాల్యుయేషన్ కేంద్రంలోని ప్రతి గదిని సందర్శించి, ఉపాధ్యాయులు సమాధాన పత్రాలను దిద్దుతున్న తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన సమయంలోగా పారదర్శకంగా మూల్యాంకనాన్ని పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఎండ తీవ్రత దృష్ట్యా మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు అవసరమైన మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్పాట్ వాల్యుయేషన్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడికొండ లో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

## భూ హక్కులకు భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

**జియ్యమ్మవలన , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ పంచాయతీ కేంద్రంలో గురువారం నాడు రీసర్వే పూర్తి చేసుకున్న రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ ఎన్.శేఖరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకుల ఫోటోలతో జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలలో అనేక తప్పిదాలు ఉన్నాయని, వాటిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం సరిదిద్దిందని తెలిపారు. ప్రస్తుతం జారీ చేస్తున్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను కేవలం ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో అత్యంత పారదర్శకంగా





రూపొందించామని, దీని ద్వారా రైతుల భూ హక్కులకు పూర్తి భద్రతతో పాటు భూ వివరాల్లో స్పష్టత తీసుకురావడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, అరకు పార్లమెంట్ సహాయ కార్యదర్శి తాడంగి రామారావు, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, బీజేపీ మండల కన్వీనర్ కద్రక అప్పలస్వామి, నిమ్మక సింహాచలం, భాస్కరరావు, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నా, బిడ్డిక కొండలరావు, స్థానిక మాజీ సర్పంచ్ జగ్గారావు, నాయకులు జయంత్, కామేష్, గుంజన్న, బుజ్జేశ్వరరావు, మురళి, మనోహర్, సచివాలయ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమికి ఆక్రమాలకు గురి చేస్తే కఠిన చర్యలు : తాసిల్దార్



**ఏప్రిల్ 09 (మనసులో మాట) :** చిట్టి వాని చెరువు సర్వే నెంబర్ 107 గన్ యొక్క విస్తీర్ణం 9 ఎకరాల 70 సెంట్లు ఈ చెరువు వెనక ఉన్న కొంత భూమిని దాదాపు పది ఎకరాలు రియల్ ఎస్టేట్ . ఫ్లాట్లుగా విభజించి అమ్ముతున్నారు ఈ సైట్లకు వెళ్ళుటకు సరైన రహదారి లేకపోవడంతో చిట్టి వాని చెరువు గట్టును రహదారిగా నిర్మాణం చేపట్టారు అధికారి పార్టీకి చెందిన ఒక వ్యక్తితో ఆ వ్యాపారులు కుమ్మక్కై ఆ చెరువులో ఉన్న గ్రావిలను సైట్లకు మరియు రహదారులకు వేయడంతో కొందరు గ్రామస్తులు తాసిల్దార్ కి ఫిర్యాదు చేయడంతో తాసిల్దార్. మరియు ఆర్ ఐ వీఆర్వో మండల సర్వేలు పరిశీలన చేపట్టారు. ఇదే కాకుండా ఆ చెరువుకు ఆనుకొని దాదాపు 25 చెట్లు అక్రమాలకు గురైందని దాన్ని మార్కింగ్ చేయడం కూడా జరిగింది. ప్రభుత్వ భూమికి ఆక్రమాలకు గురి చేస్తే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ తెలిపారు

# కురుపాం మండలంలో ఆశ్రమ పాఠశాలల తనిఖీ



- నాణ్యమైన విద్య, ఆహారం అందించాలి.
- భవన నిర్మాణ నాణ్యతలో రాజీ పడరాదు.
- జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి

**జియ్యమ్మవలన , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** కురుపాం మండలంలోని లంకజోడు, జి.శివడ, జి. ఉదయపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యా ప్రమాణాలు మరియు నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ముందుగా లంకాజోడు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జేసీ అక్కడి విద్యార్థినులతో ముచ్చటించారు. వారికి అందుతున్న భోజన నాణ్యత, వసతి సౌకర్యా లను అడిగి తెలుసు కున్నా రు. పాఠశాల రికార్డులను, హాజరు పట్టికను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అమలును, సరుకుల నిల్వలను పరిశీలించారు. అనంతరం జి.శివడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి, అక్కడ విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే జి.ఉదయపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణను పర్యవేక్షించి, విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వార్డెన్లకు సూచించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చేపట్టిన అదనపు వసతి గదుల నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించి, నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకూడదన్నారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ వెంట స్థానిక రెవెన్యూ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పునర్నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభం



**మాకవరపాలెం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మండలంలోని బురుగుపాలెం గ్రామంలో "శ్రీ రాం రెడ్డి వారి చెరువు" పునర్నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడే ఈ చెరువు పనులను సంప్రదాయబద్ధంగా కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. శ్రీ రాం రెడ్డి వారి పేరుతో ప్రసిద్ధి చెందిన ఈ చెరువు గ్రామానికి ప్రధాన జల వనరుగా నిలుస్తోంది. గత కొంతకాలంగా పూడిక చేరడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో, చెరువును పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద చెరువు పునర్నిర్మాణ పనులను చేపట్టడం గ్రామానికి శుభపరిణామంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి పాల్గొని పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, "శ్రీ రాం రెడ్డి వారి చెరువు పునరుద్ధరణతో రైతులకు నీటి సమస్య చాలా వరకు తీరుతుంది. భూగర్భ జలాల మట్టం పెరిగి వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది" అని తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి టిడిపి పార్టీ ఎప్పటికప్పుడు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెరువు పనులు వేగంగా పూర్తిచేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామఅభివృద్ధికి దోహదపడే ఈ కార్యక్రమం ద్వారా బురుగుపాలెం గ్రామం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## రావణాపల్లి సచివాలయం ప్రత్యేక అధికారిగా ఏఓ శివ బాధ్యతల స్వీకరణ



**కొయ్యూరు , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** రావణాపల్లి సచివాలయానికి ప్రత్యేక అధికారిగా వ్యవసాయ శాఖ అధికారి (ఏఓ) శివ గురువారం బాధ్యతలు చేపట్టారు.రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెల 2వ తేదీతో ముగియడంతో, ప్రభుత్వం పంచాయతీల పాలన కోసం ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రావణాపల్లి సచివాలయానికి స్పెషల్ ఆఫీసర్‌గా శివను ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి, ప్రజలకు సేవలు అందించడంలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిని, ఎంపీఈఓ సత్తిబాబు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల 10 వారాలు వేతనాల బడ్జెట్ వెంటనే విడుదల చేయాలి : గని శెట్టి




**మునగపాక , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మునగపాకమండలంలో ఉపాధి హామీ కార్మికులకు 10వారాలు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం వెంకటాపురం గ్రామంలో పని ప్రదేశంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టిసత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు 10వారాల నుండి వేతనాలు చెల్లించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులు అర్ధాకలతో జీవిస్తున్నారని 10వారాల నుండి వేతనాలు బకాయి పెట్టడం అన్యాయం అన్నారు. ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులకు మంచినీరు మజ్జిగ వంటివి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పారకి తట్టకి గుంపాంకి డబ్బులు చెల్లించాలని, వేసవి వేతనం కూడా కలిపి 40% అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను ఉపసంహరించు కోవాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు సంవత్స రానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకి 600 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారంగా 309 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లైవ్ ఆడిట్ పేరుతో ఉపాధి హామీ కార్మికులను వేధింపులకు గురి చేసే విధానం మానుకోవాలని అన్నారు. వేతనాలు చెల్లించడానికిచర్యలు చేపట్టాలని ప్రతి వారం వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని కేంద్ర ,రాష్ట్రప్రభుత్వాలను గని శెట్టి హెచ్చరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసేలా నూతనంగా జి రామ్ జి పథకాన్ని తీసుకురావడం గ్రామీణ పేదలపై దాడి చేయడమేనని అన్నారు. గత చట్టంనుఉపాధిని పక్కాగా అమలకు చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు, రైతు, కూలీలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ పేదలమైన మనకు 'పని' హక్కు ను కల్పించిన చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ఈ చట్టం కాపాడుకోవడానికి పోరాడు తామని ఈ చట్టం వలన గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడం దుర్మార్గమని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పోరాడాలని గని శెట్టి పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎస్ కోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బాలనాగు శశాంక్ కు భువనేశ్వర్ లో

# జూనియర్ రెడ్ క్రాస్ ఇంటర్ స్టేట్ స్టడీ కం ట్రైనింగ్ పూర్తి

**శృంగవరపుకోట, ఏప్రిల్ 09 (మనసులో మాట) :** 2026 మార్చి నెల 25 నుంచి 29 వరకు ఒరిస్సాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్ ఇంటర్ స్టేట్ స్టడీ కం ట్రైనింగ్ క్యాంప్ ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ పట్టణం హైటెక్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమానికి విజయనగరం జిల్లా రెడ్ క్రాస్ ఆదేశాల మేరకు ఎస్ కోట సబ్ బ్రాంచ్ తరపున శృంగవరపు కోట పట్టణంలో ఉన్న పీఎం శ్రీ హై స్కూల్ తరపున 9వ తరగతి చదువు తున్న బాలనాగ శశాంక్ అనే విద్యార్థిని పంపించడం జరిగింది.. అక్కడ శిక్షణ పొందిన శశాంక్ తో ఈరోజు పాఠశాలలో హెచ్ఎం జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఫెసిలిటేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎస్ కోట బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ పి వరలక్ష్మి, జిల్లా మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ డి సూర్యారావు,, ఎస్ కోట బ్రాంచ్ వైస్ చైర్మన్ ఏ మల్లేశ్వరరావు, బ్రాంచ్ ఎంసీ మెంబర్లు డాక్టర్ గణేష్, దుర్గాప్రసాద్ హాజరై పాఠశాల హెచ్ఎం జగదీశ్వర రావును, విద్యార్థి బాలనాగు శశాంక్




ను అభినందించారు..అదేవిధంగా విద్యార్థి బాలనాగు శశాంక్ మాట్లాడుతూ ట్రైనింగ్ లో ఉదయాన్నే యోగా నేర్పించే వారని, తర్వాత ఎయిడ్స్ రోగులకు చికిత్స, సేవ చేయడం వంటి కార్యక్రమాలు చేయించేవారని , అంతేకాకుండా ట్రైనింగ్ లో తాను పొందిన అనుభూతిని, ట్రైనింగ్ లో ఇచ్చిన బ్యాగు, ఫస్ట్ ఎయిడ్ కిట్టు రెడ్ క్రాస్ డ్రెస్ సర్టిఫికెట్లు ప్రదర్శించడం జరిగింది.. అదేవిధంగా ఒరిస్సాలోని ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రాలు అయినా కోణార్క్ మరియు పూరి దేవాలయాలను సందర్శించడం జరిగిందని శశాంక్ తెలిపాడు..

ఈ కార్యక్రమానికి పాఠశాల అధ్యాపక బృందం ఎం నరసింహారావు, ఎన్ కృష్ణవేణి, ఎస్ ధర రాజు, ఎస్కే సుభాని, పూడి రాజు, బి దేవి, వై సన్యాసిరావు గురు నాయుడు పాల్గొన్నారు .గత నెల 25 నుంచి 29 వరకు ఒరిస్సాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్ ఇంటర్ స్టేట్ స్టడీ కం ట్రైనింగ్ క్యాంపు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ పట్టణం హైటెక్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమానికి విజయనగరం జిల్లా రెడ్ క్రాస్ ఆదేశాల మేరకు ఎస్.కోట సబ్ బ్రాంచ్ తరపున ఎస్.కోట పట్టణంలో ఉన్న పీఎం శ్రీ హై స్కూల్ తరపున తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలనాగు శశాంక్ అనే విద్యార్థిని పంపించడం జరిగినది అక్కడ శిక్షణ పొందిన శశాంక్ తో ఈరోజు పాఠశాల లో హెచ్ఎం జి జగదీశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో ఫెసిలిటేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎస్.కోట బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ పి వరలక్ష్మి గారు జిల్లా మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ డి సూర్యారావు గారు ఎస్.కోట బ్రాంచ్ వైస్ చైర్మన్ ఏ మల్లేశ్వర రావు గారు బ్రాంచ్ ఎంసీ మెంబర్లు డాక్టర్ గణేష్ గారు దుర్గా ప్రసాద్ గారు హాజరై పాఠశాల హెచ్ఎం గారిని విద్యార్థి శశాంకును అభినందించారు అలాగే విద్యార్థి ట్రైనింగ్ లో తాను పొందిన అనుభూతిని ట్రైనింగ్ లో ఇచ్చిన బ్యాగు ఫస్ట్ ఎయిడ్ కిట్టు రెడ్ క్రాస్ డ్రెస్ సర్టిఫికెట్లు ప్రదర్శించడం జరిగినది ఈ కార్యక్రమానికి పాఠశాల అధ్యాపక బృందం ఎం నరసింహారావు ఎన్ కృష్ణవేణి ఎస్ ధా ర రాజు ఎస్కే సుభాని పూడి రాజు బి దేవి వై సన్యాసిరావు గురునాయుడు పాల్గొన్నారు

# మొక్కజొన్నపంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరకల్పించాలి

- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు డిమాండ్





**నెల్లిమర్ల , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మొక్కజొన్న పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని ఎమ్మెల్సీ సురేష్ బాబు అన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు అధ్యక్షతన గురు వారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సురేష్ బాబు మాట్లాడుతూ మొక్కజొన్న రైతులు పంట కొనుగోలు కాక, ఒకవేళ కొన్న ఉన్న గిట్టుబాటు రేటు కన్నా తక్కువకు కొనడం వల్ల మధ్యలో దళారులు హవా ఎక్కువై తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. అధికారులు వెంటనే మండలస్థాయి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భం గా పాలవలస యశస్విని ప్రోటోకాల్ గురించి మాట్లాడితే విషయం పక్కదారి పట్టించవద్దని ప్రజా సమస్యలు మాట్లాడడానికి ఈ సమావేశం అని ఎమ్మెల్సీ హితవు పలికారు. రైతు సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

# షెహబాస్..భాషా గ్రేస్



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** ఉదయం 7 గంటలు అయింది... గాంధీ పార్కులలో పిల్లలకు పుస్తకాలు చదించాలి. 8 అయింది..తాను చేయించిన నల్లబోర్డ్( నీళ్ళటాంక్..కొత్తపేట) దగ్గరకు వెళ్ళి పేపర్లో ముఖ్య విషయాలు బోర్డుపై రాసి ప్రజలకు చెప్పాలి. 9 అయ్యేసరికి అంబటిసత్రం దగ్గర ప్రసిద్ధ పాత్రికేయుల సర్.సి.వై చింతామణి విగ్రహాన్ని వీలైనంత వరకు శుభ్రపరచాలి. 10 అయ్యేసరికి శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి దర్శనం చేసుకోవాలి. ఇది ఒకరు దినచర్యకాదు. ప్రతినితత తయం అదే. అతనిపేరే షేక్ భాషా. అక్కడతో ఆగరు....ఏ గడపలో..నాటకాల రిహాసల్స్ జరుగుతున్నాయో...ఎక్కడ మ్యూజిక్ అర్కెస్ట్రా శిక్షణ జరుగుతున్నాదో... అన్ని తనకు ఉన్న చిక్క పుస్తకంలో రాసుకుని అందరికంటే ముందు సమయపాలన సాగిస్తూ....కాలినడకే తనకు అలవాటు. అయి నా, పరుగులు తీస్తారు. అందరికీ ఆప్తుడు. వారి సలహా శిరోధార్యమే! అందుకే అతన్ని ఎవరూ ఒదలరు. తాను ఆ దినచర్యను వీడడు. అందుకే తను లేరని వార్త తెలిసి వందలాదిమంది కళాకారులు, హితులు, సన్నిహితులు, అనేక స్వచ్ఛంధసేవా సంసస్థల ప్రతినిధులు పరుగు పరుగున వచ్చారు. షేక్ భాషా అంటే అయిదుతరాల సేవా కార్యక్రమాల జాబితా.... అనేక నాటకాలకు తెరవెనుక పాత్రధారి. గ్రంధాలయ సంస్థల వార్షికోత్సవాలకు వెన్నెముక. కళారంగా లకు గణనీయ సేవలు అందించిన మనీషి. స్నేహశీలి. నిరాడంబరుడు.

## కళామతల్లి కంటనీరు.....

...రెండు రోజుల వ్యవధిలో విజయనగరం కళారంగానికి తీరని లోటు కలిగింది. దర్శక నిర్మాత, రచయిత విజయనగర కళారంగానికి అనేక సేవలు చేసిన శేషారావు నిండు నూరేళ్లు జీవించి ఇటీవల మరణించడం నాటక రంగానికి ఒక లోటైతే, నాటక రంగానికి ఎంతో సేవ చేసిన నటులు ప్రోత్సాహకులు రేఖాన సుధాకర్ , తెర వెనుక తనదైన శైలిలో గణనీయమైన సేవలు అందించిన భాషా కూడా లేకపోవడం నాటక రంగానికి మరింత తీరని లోటు.భాష జీవనశైలి చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఆయన ముస్లిం అయినప్పటికీ పైడితల్లమ్మ మీద ప్రగాఢమైన నమ్మకం. ఒక్కడే దేవుడు కదా అలాంటప్పుడు నేను ఈ ప్రాంతంలో జన్మించాను. నాకు పూర్తిగా ముస్లిం సంప్రదాయాలు అయితే తెలీదు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎక్కువ మంది ప్రజలు నమ్మేటటువంటి పైడితల్లిలోనే నేను అందరి దేవుళ్ళని చూస్తాను. అందుకే ఆవిడంటే నాకు అపారమైన నమ్మకం అంటూ ఒక ముస్లిం అయ్యుండి తన ప్రగాఢ భక్తిని ప్రదర్శిస్తారు. ఈయనలో అపారమైన మతసామరస్యాన్ని చూస్తాం. ఆయన నిబద్ధత. విజయనగరంలో ఏ నాటక ప్రదర్శన జరిగిన దాని వెనకాల ఒక కార్యకర్తగా వెన్నుదన్నుగా నిలుస్తారు. ఈయన ఒక నాటకానికి పూర్తి బాధ్యతలు వహిస్తాను అని ఒప్పుకుంటే ఆ నాటకం రిహార్సల్స్ నుండి చివరికి ప్రదర్శన వరకు పూర్తి బాధ్యత వహిస్తూ అందులోని ప్రతి పాత్రధారి , ఆంగికం, హావభావాలు, ఆహార్యాన్ని అన్నిటిని ఈయనే పట్టించుకుంటారు. చివరికి ప్రదర్శన రోజు వచ్చినప్పుడు ఆ నాటకంలో అవసరమైన ప్రతి వస్తువును ఉదాహరణకి చీపురు, మంచం, ఫోటోలు, దండలు, పువ్వులు చివరికి సూదిలో దారంతో సహా ప్రతిదీ ఈయన ఒక లిస్టు రాసి ఆ లిస్టు ప్రకారంగా ఆ నాటకానికి కావలసిన ప్రతి వస్తువు నాటికి ప్రదర్శనకు గంట ముందు ఈయనకి అందుబాటులో ఉండాలి. నాటక ప్రదర్శన ముందు ఈయన ఎటువంటి ఆహారాన్ని తీసుకోరు. ప్రదర్శన పూర్తయి ప్రేక్షకుల హర్ష ద్వారాలు విన్న తర్వాత మాత్రమే ఈయన ఏదో ఒక ఆహారాన్ని తీసుకుంటారు అది ఆయన నిబద్ధత. కన్యాశుల్కం పూర్తి నిడివి 8 గం. ప్రదర్శన నాటకంలో కూడా ఈయన సేవలు తలుచుకుంటే చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఈ 8 గంటల నాటకానికి కావలసినటు వంటి అన్ని అంకాల యొక్క ప్రతి వస్తువులు ఈయన అందుబాటులో ఉంచుకుంటారు. ప్రతి అంకానికి తడబాటు లేకుండా తెర తీసి తెరవేసే లోపల ఆ వస్తువులన్నీ నాటకా నికి అందించడం కత్తి మీద సాములం టిది. ఈ నాటకానికి కూడా ఆయన తొలి నుండి తుది వరకు ఎటువంటి ఆహారాన్ని కూడా తీసుకోకుండా అత్యంత నిబద్ధతతో రాష్ట్రంలో ప్రదర్శించిన అన్ని ప్రదర్శనలలో కూడా పాల్గొని కన్యాశుల్కం నాటకం విజయవంతం కావడంలో వెనక నుండి ఈయన పాత్ర ఎంతైనా పొగడ తగ్గది. అంతేకాకుండా ఏ నాటకానికైనా ఈయన సునిసితమైనటు వంటి విమర్శకుడు. ఏదైనా ఒక నాటకంలో ఎటువంటి లోపాలున్న చాలా సూటిగా నిక్కచ్చిగా ఆ నటులతోను, దర్శకుడు తోను నిర్మొహమాటంగా మాట్లాడి విమర్శిస్తాడు. ఇటువంటి కార్యకర్త నాటక రంగానికి దొరకడం విజయనగరం నాటక రంగం అదృష్టంగా భావించాలి. అటువంటి గొప్ప కమిట్మెంట్ ఉన్న కార్యకర్తని కోల్పోవడం నిజంగా విజయనగరం దురదృష్టం.ఇక మూడవది ఈయన జయంతి రామ లక్ష్మణమూర్తి స్మారక గ్రంథాలయ సంఘానికి ప్రధాన బాధ్యత వహించారు. విజయనగరంలో గ్రంథాలయానికి సంబంధించి ఎటువంటి కార్యక్రమం జరిగిన ముందుండి బాధ్యత వహించి ఆ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వర్తించడంలో తన వంతు పాతని పోషిస్తారు. గ్రంథాలయ వారోత్సవాల్లో వారం రోజులు గ్రంథాలయంలో నిర్వహించిన ప్రతి కార్యక్రమానికి ఈయన తప్పకుండా హాజరై పోటీలు నిర్వహణలో కూడా బాధ్యత వహిస్తూ వారోత్సవాలు నిర్విఘ్నంగా జరగడానికి తన వంతు కృషి చేస్తారు ఇది ఒక సంవత్సరం రెండు సంవత్సరాలు కాదు గత 30 ఏళ్లుగా ఈయన ఇలాగే నిర్వర్తిస్తూ వస్తున్నారు. ఒక సామాజిక కార్యకర్తగా, నిబద్ధత కలిగిన నాటక కార్యకర్తగా, గ్రంథాలయ కార్యకర్తగా విజయనగరంలో ఈయన నిర్వర్తించిన బాధ్యతలు అనన్య సామాన్యమైనది. అటువంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం నిజంగా విజయనగరం ఒక గొప్ప సాంస్కృతిక కార్యకర్తని కోల్పోవడమే. అలాగే సాహిత్య కార్యక్రమాల్లో కూడా ఈయన పాల్గొనని సభ ఉండదు. ప్రతి సభలోను పాల్గొంటూ ఆ సభా నిర్వహణకు తనదైన సహకారాన్ని అందిస్తూనే ఉంటారు. ఇటువంటి గొప్ప కార్యకర్త చాలా అరుదుగా లభిస్తారు. ఇటువంటి సాంస్కృతిక సాహిత్య నాటక రంగ అభిమానికి, కార్యకర్తకి, సేవకునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. తన సేవలకు మెచ్చి అనేక కళాసంస్థలు అనేక బిరుదులు, ప్రసంశాపత్రాలు, సన్మానాలు చేసినా... నిగర్వి అయిన భాష తనకు పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను కనిపెట్టి వారికి శిక్షణ ఇచ్చేందుకు చాలా తహతహలాడుతారు. అలాగే తాను ఎవరినీ ఏదీ ఆశించరు. కానీ తనకు వచ్చే పింఛను( 4వేలే )లో ప్రతి నెల ఎవరు మంచి హృదయంతో కార్యక్రమాలు నిర్వహిస్తారో వారి ఇంటికి వెళ్ళి శాలువాతో సత్కరించి వారిని ఆశీర్వదించి వస్తారు. అక్కడ పిల్లలు..పెద్దలు అనేబేధం ఉండదు. పుస్తకాలు, పెన్నులు, మహనీయుల ఫొటోలు ఇలా వారి బహుమతులు చాలా మంది ఇళ్ళల్లో తారసపడుతుంటాయి. ఇటీవల కంచర్ల మీడియా గ్రూప్ పెట్టిన సమావేశం లో సహకరించడమే కాకుండా మీడియా ఎం.డి.వారికి, అక్కడకు తీసుకువచ్చిన కళాకారులను సత్కరించి శంరంబాడి సుందరరాచారి, తెలుగుతల్లి చిత్రాలను బహూకరించారు.



# ఐదుగురు మావోయిస్టు సభ్యులు లొంగుబాటు

**పాడేరు టౌన్ , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పోలవరం జిల్లాకు సంబంధించిన ఐదుగురు మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.ఒకరు డివి సీఎం ర్యాంక్.. ముగ్గురు ఏ సీఎం, పి పి సి ఎం ర్యాంక్.. ఒకరు దళ సభ్యులు స్థానిక ఎస్పి అమిత్ బర్దర్ ఎదుట లొంగిపోయారు.ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ...డి బి సి ఎం ర్యాంక్ ఉన్న వారి పైన మూడు లక్షల రివార్డు ఉందని ఏ సీఎం ర్యాంక్ ఉన్నవారికి లక్ష రూపాయలు రివార్డు ఉందని అన్నారు. వీరు పలుచోట్ల సౌత్ బస్టార్, పి ఎల్ జి ఏ లో పని చేశారని హిడ్మ దళంలో కలిసి పనిచేశారని అన్నారు. పలు బ్లాస్టింగ్లలో వీరు పని చేశారని తెలిపారు.ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లో పలు ఆపరేషన్లలో పనిచేసి ప్రస్తుత పరిస్థితుల ప్రభావాల దృశ్య ఆపరేషన్ కగార్ అమలులో ఉన్నందున స్వచ్ఛందంగా తమ వద్ద లొంగిపోయారని అన్నారు.ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పోలవరం జిల్లా పరిధిలో మావోయిస్టుల కదలికలు లేవని స్పష్టం చేశారు. లొంగిపోయిన మావోయిస్టులు స్వచ్ఛందంగా వారి గ్రామాలలో వ్యవసాయం తదితర పనులు చేసుకోవచ్చని ప్రభుత్వం కల్పించే రాయితీలు వర్తిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు డిఎస్పి అభిషేక్, చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ పాల్గొన్నారు.

# వైసిపి కార్పొరేటర్లు,సర్పంచ్ల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా సత్కారాలు

## - నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్



**కశింకోట , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** కార్పొరేటర్ల,సర్పంచ్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా వారికి సత్కార కార్యక్రమం వైసిపి అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం ఎస్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్,మాజీ ఎంపీ డాక్టర్ బిసెట్టి సత్యవతి,అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకరాలు శోభ హైమావతి, మలసాల భరత్ కుమార్,రాష్ట్ర కమిటీ నాయకులు దిలీప్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా అతిథులు, పలువురు సర్పంచ్ లు కార్పొరేటర్లు మాట్లాడిన అనంతరం , భరత్ కుమార్ మాట్లాడుతూ పార్టీ ఓడిన విజయం మనదే అన్నట్టుగా మన కార్యక్రమాలు అధినాయకుడు జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఘనంగా జరుగుతున్నాయి అన్నారు. కార్పొరేటర్లు సునీత,లక్ష్మి ప్రసన్న ఏవిధమైన కూటమి ప్రభుత్వం ప్రలోభాలకు లొంగకుండా నిలబడడం గొప్ప విషయం అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న లడ్డు అసత్య ప్రచారాలు,ఛైర్మెన్ నీచమైన పనులు పైన మనం పోరాడం,రాబోయే 3సంవత్సరాలు ఇదే బాధ్యత తో ముందడుగు వేయాలన్నారు. అనంతరం కార్పొరేటర్లకు , సర్పంచులకు సత్కార కార్యక్రమం నిర్వహించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు,అనకాపల్లి గొర్లి సూరిబాబు, మందపాటి సునీత,జానకి రామరాజు,జాజుల లక్ష్మీ ప్రసన్న రమేష్, పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, నమ్మి మీనగణేష్ , నీటిపల్లి ఈశ్వరమ్మ,దివాకర్, బొడ్డెడ శివ,విల్లూరు చంద్ర శేఖర్,నీటిపల్లి లక్ష్మీ ,నీలకంఠ లక్ష్మీ, శోభ, సర్పంచ్ లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## రైతుల సంక్షేమం కోసం ఆధునిక సదుపాయాలు అందించడం మా ప్రధాన లక్ష్యం : కిమిడి నాగార్జున

### - రైతులకు ఆధునిక పరికరాలు డిసిసిబి..ఈఈఎస్ఎల్ మధ్య ఒప్పందాలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** జిల్లాలో రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను అందిచటమే లక్ష్యమని విజయనగరం జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. మినిస్టరీ ఆఫ్ పవర్ అనుబంధ సంస్థ ఈఈఎస్ఎల్ (జుజురూ) ప్రతినిధులతో డిసిసిబి కార్యాలయంలో నాగార్జున సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో డిసిసిబి - ఈఈఎస్ఎల్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందాలు చేసుకున్నామని తెలియజేసారు. ఈ సందర్బంగా నాగార్జున మాట్లాడుతూ రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను డిసిసిబి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సొసైటీలు) ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పరికరాల వినియోగంతో రైతుల ఖర్చులు తగ్గి, ఉత్పాదకత పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానం చేరువ చేయడం, వ్యవసాయ రంగంలో ఆధునీకరణ తీసుకురావడం లక్ష్యంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఈఈఎస్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ చౌదరి, డిసిసిబి సీఈఓ జస్ట్ర. ఉమామహేశ్వరరావు, జనరల్ మేనేజర్లు వాసు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## నాతవరం స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన తహసీల్దార్ చందనరేఖ

### - మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు కార్యకర్తలు



**నాతవరం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** నాతవరం మండలం సర్పంచుల పదవీకాలం ముగిసిన అనంతరం మన గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన తహసీల్దార్ ఓ చందనరేఖ ఈ రోజు నాతవరం గ్రామ సచివాలయంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా గ్రామ సమస్యలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాతవరం మండలం సంబంధించిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెరవెనుక రాజకీయాలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** విజయనగరం జిల్లా ప్రజా ప్రతినిధుల తీరుపై సీఎం చంద్ర బాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "నేను రోజుకు 18 గంటలు పని చేస్తుంటే, మీరేం చేస్తున్నారు?" అని ప్రశ్నించారు. సర్వే నివేదికలను నేరుగా ఎమ్మెల్యేల ముందు ఉంచి క్లాస్ తీసుకున్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం అసంతృప్తిని వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని హెచ్చరించారు.ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు విజయనగరం జిల్లా ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. నిన్న జరిగిన రివ్యూ మీటింగ్‌లో సీఎం జిల్లా ఎమ్మెల్యేలతో చర్చించారు. నియోజవర్గంలో ప్రజలకు అందుబాటు లో ఉండాలని వారికి సూచించారు. జిల్లాలో ఎమ్మెల్యేల పనితీరుని స ఈక్షించినప్పుడు చివరిస్థానంలో విజయనగరం ఎమ్మెల్యే అధితి గజపతిరాజు, మొదటిస్థానంలో బేబినాయన(బొబ్బిలి) ఉండటం అలాగే విజయనగరం ఎం.పి. కలిశెట్టి ఇంకా ప్రజలతో స్నిహితులుగా మెలగాలని సూచించడం కూడా పార్టీ కార్యకర్తలను కూడా ఆలోచనలో పడేసింది. ముఖ్యంగా పురపాలక సంఘంలో మొన్నటిదాక వైఇపి కార్పరేటర్లు ఇష్టాను సారంగా పనిచేశారన్న విమర్శలు వచ్చినా ఒక్కరోజుకూడా ఎమ్మెల్యేగా ఆమె పురపాలక సంఘం గడప తొక్క లేదు. దాంతో సవాలక్ష సమస్యలతో స్థానికులు ఇబ్బందిపడ్డారు. బంగ్లాలోనే ఉంటూ అప్పుడప్పుడు కార్యక్రమాల్లోకి రావడంతో పార్టీలో ఉత్సాహవంతమైన వాతావరణ నానాటికీ కరవవుతోంది. కనీసం జనసేన కార్యకర్తల చేస్తున్న కార్యక్రమాలని చూసి కూడా తెలుగుదేశం స్పందన కన్పించపోవడం చాలామందికి చిరాకు తెప్పించిది. అయితే ఇక్కడ జనసేనకు ముగ్గురు నేతలు నబుపుతుంటారు. మూడా కార్యాలయాలు ఉంటాయి. వారికీ దిశానిర్ధేశం చేసే వారు ఉండరు. కేవలం పవన్‌కళ్యాణ్ అభిమానులుగానే మిగిలిపోతున్నారు. ఇక భారతీయ జనతాపార్టీ పెద్దగా కన్పించదు. మరి



రాబోవు ఎన్నికల్లో ఎలా మూడూ సమన్వయ పడతాయో వేచిచూడాల్సిందే. ఇక వైసిపిలో నూతన నాయకులకు కసరత్తులు చేస్తున్నారు. ఒక వైపు భీమిలి నియోజకవర్గం దగ్గరగా మజ్జిశ్రీనివాసరావు కుమార్తె సిరమ్మ, చీపురుపల్లి నియోజక వార్గనికి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కుమార్తె... ఇక మజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల కుమార్తె సిరమ్మ..ఇలా ఒక్కోదిక్కు పంచుకున్నట్లు చురుగ్గా సేవా కార్యక్రమాలపేరుతో రాజకీయ పావులు కదుపుతున్నారు. ముందు సేవ పేరుచెబుతారు. తర్వాత రాజకీయ అరంగేట్రం చేయడం రాజకీయనాయకులకు పరిపాటే అయినా....దూసుకుపోయే స్వభావం ముగుగ్గరుకు ఉండటం వల్ల తెలుగుదేశం మాత్రం ఆ స్పీడ్‌లో లేక చతికిల పడిపోతున్నాది.

# విజయనగరం మున్సిపల్ మాజీ చైర్మన్ అవనాపు సూరిబాబు 14వ వర్ధంతి

## నివాళులు అర్పించిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మున్సిపల్ మాజీ చైర్మన్,వ్యాపార వేత్త, అవనాపు సూరిబాబు 14వ వర్ధంతి పురష్కరించుని వారి కుమారుడు, జనసేన నాయకులు అవనాపు విక్రమ్ కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు, అభిమానులుతో కలిసి నివాళులు అర్పించారు. గురువారం విజయనగరంలోని బాలాజి నగర్ లోని జనసేన కార్యాలయంలో అవనాపు సూరిబాబు చిత్రపటానికి తన తల్లి అవనాపు చిన్నమ్మలు తో కలసి విక్రమ్ పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ వ్యాపార వేత్తగా, రాజకీయ నేతగా, అందరివాడిగా స్వర్గీయ అవనాపు సూరిబాబు తన చుట్టూ ఉన్న అనేక మందికి అండగా నిలిచారని అన్నారు. గుప్త దాతగా కుల మతాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నారని గుర్తు చేశారు. ప్రజల హృదయాల్లో "సూరన్న"గా చెరగని ముద్ర వేసిన ఆ మహోనీయుని కుమారుడుగా జన్మించడం తన అదృష్టమని అన్నారు. అందరూ బాగుండాలని, అందులో మనం ఉండాలన్న గొప్ప ఆశయం కలిగిన వ్యక్తికి వారసుడిగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు తన వంతు కృషి చేస్తున్నానని విక్రమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గం జనసేన నాయకులు, వీర మహిళలు, అవనాపు సూరిబాబు అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొని సూరన్న అమర్ రహే.. సూరన్న అమర్ రహే అంటూ నినాదాలు చేసి, అవనాపు సూరిబాబు కు నివాళులు అర్పించారు.

# జిల్లా సమీక్షా సమావేశంలో సీఎంని కలిసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

**చంద్రబాబు నాయుడుతో నెల్లిమర్ల నియోజకవర్గం అభివృద్ధి పై పలు కీలక విషయాలను చర్చించిన ఎమ్మెల్యే మాధవి**



**నెల్లిమర్ల , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** విజయనగరం జిల్లా అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి మర్యాదపూర్వకశీగా సమా వేశమయ్యారు. ఈ సమావేశంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా ఇన్-చార్జ్ మంత్రి వంగలపూడి అనిత మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే నాగ మాధవి పలు కీలక విన్నపాలను ముఖ్యమంత్రికి సమర్పించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు:**

నైపర్ యూనివర్సిటీ : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నైపర్ సంస్థను నెల్లిమర్ల నియోజకవర్గ పరిధిలో 80 నుండి 100 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. బయో-సిమిలర్ల పరిశోధనకు నిలయంగా నిలిచే ఈ యూనివర్సిటీ ద్వారా స్థానిక యువతకు ఉపాధి, విద్యా అవకాశాలు పెరుగుతాయని వివరించారు.

**భోగాపురం విమానాశ్రయం :**

అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

**రామతీర్థం అభివృద్ధి :**

నెల్లిమర్ల నియోజకవర్గంలోని చారిత్రాత్మక రామతీర్థం క్షేత్రాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులపై చర్చించారు.

**తాగునీటి పథకాలు:**

నియోజకవర్గ ప్రజలకు మెరుగైన తాగునీరు అందించేందుకు 'జేజేఎమ్' మరియు ' సిపిడబ్ల్యూఎస్ ' పథకాలను ఆధునీకరించాలని కోరారు.

**ముఖ్యమంత్రి హామీ:**

ఎమ్మెల్యే నాగ మాధవి సమర్పించిన వినతులపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా విద్యా సంస్థల ఏర్పాటుకు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. తమ నియోజకవర్గ సమస్యల పట్ల సానుకూలత వ్యక్తం చేసిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# సీతంపేటలో ఘనంగా 8వ "పోషణ్ పఖ్వాడా" ప్రారంభం



**పార్వతీపురం / సీతంపేట , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** మహిళా , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీతంపేట మండలంలో 8వ పోషణ్ పఖ్వాడా కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పర్యవేక్షణలో, సీతంపేట ప్రాజెక్టు సిడిపిఓ బి. సిమ్మలమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరిగే ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు పిల్లల పోషణపై అవగాహన కల్పిస్తారు. పిల్లల మొదటి 6 సంవత్సరాలలో మెదడు అభివృద్ధి అత్యంత కీలకమని, ఆ సమయంలో సరైన పౌష్టికాహారం అందించాలని అధికారులు సూచించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ కం ప్రొబేషన్ ఆఫీసర్ పి. శ్రీధర్ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, పోక్సోచట్టం-2012, గృహహింస చట్టం-2005, వరకట్న వేధింపుల చట్టం మరియు పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013 పై వివరించారు. సీతంపేట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు శారీరక శ్రమ ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. అవుట్‌రీచ్ వర్కర్ రావాడ హరికృష్ణ మాట్లాడుతూ.. పోషణ్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ పక్షోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మి, సత్యవతి, బిపిసి స్వాతి, టాటా ట్రస్ట్ ప్రతినిధి సత్యనారాయణ, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చోళపదం దళితుల సమస్యలు పరిష్కరించండి



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** రాష్ట్ర ఎస్ సి కమిషన్ సభ్యులు రావాడ సీతారాం ఆదేశాలు మేరకు గురువారం కొమరాడ మండలం. చోళ్ళపదం గ్రామం, తులసివలస గ్రామం, దళితులు సమస్యలపై కొమరాడ ఎమ్మార్వో కు వినతి పత్రం అందించినట్లు దళిత సోషల్ వర్కర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. దళితులు సాగు చేస్తున్న అసెండ్ భూములు పై..ఇతరుల ఆక్రమణ సమస్యలుపై గత వారం ఎస్.సి కమిషన్ సభ్యుల దృష్టి లో పెట్టడం జరిగిందన్నారు.. ఆ కమీషన్ సభ్యులు సూచనపై మరోసారి కొమరాడ తహసీల్దార్ వారికి, గ్రామ రెవిన్యూ అధికారి, మండల సర్వేర్, సీనియర్ అసిస్టెంట్ సమక్షంలో భూమికి సంబందించిన పత్రాలుతో సహా రికార్డ్ పరిశీలన చేసి దళితుల అసెండ్ సాగు భూములకు రక్షణ కల్పించి న్యాయం చెయ్యాలని కోరడమైనదని చెప్పారు

# నర్సుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

## కేజీహెచ్ లో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల ఆందోళన



**కంచరపాలెం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** విధుల్లో ఉన్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కేజీహెచ్ లో గురువారం కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు ఆందోళనకు దిగారు. ఏపీ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 6గంటల సమయంలో రాజేంద్ర ప్రసాద్ వార్డులో విధుల్లో ఉన్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ పైడిరాజును, కేజీహెచ్ లో మేల్ వార్డ్ బాయ్ గా పని చేస్తున్న అప్పలస్వామి తన మనుమరాలకి వైద్యం సరిగా చేయడం లేదని గొడవపడి, దాడి చేసి కొట్టారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట గురువారం బైఠాయించి నిరసన తెలిపారు. క్లాస్ 4 ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలాపు శ్రీను, ఎమ్మాన్వో అప్పలస్వామి ఆధ్వర్యంలో పదిమంది కలిసి తనను కొట్టారని పైడిరాజు సూపర్డెంట్ కి ఫిర్యాదు చేశారు. ఇలాగైతే కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ లకు ఉద్యోగ భద్రత ఎక్కడుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.



దీంతో స్పందిం చిన సూపరింటెండెంట్ ఐ వాణి యూనియన్ నాయకులతో ఏమి జరిగిందో కనుక్కొని, కమిటీ వేసి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సు ఆందోళన విరమించి యధావిధిగా వీధిలోకి వెళ్లడం తో పరిస్థితి చక్కబడింది.

# ప్రజా ప్రయోజిత సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు నేడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యొక్క ఆధ్వర్యంలో శాశ్వత ప్రజా న్యాయ పీఠం పై న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి భవిత ముఖ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమం లో వారు హాజరైన ప్రభుత్వ శాఖలను నుంచి వచ్చిన అధికారులు, అనధికారులను ఉద్దేశించి శాశ్వత ప్రజా న్యాయ పీఠం ను సేవలను అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ శాశ్వత ప్రజా న్యాయ పీఠం ఏ ఏ సేవలను అందిస్తుందో వారికి తెలియజేశారు. ఈ శాశ్వత న్యాయ పీఠం ఈ క్రింది సేవలకు సంబంధించిన తగాదాలను రాజీ మార్గము ద్వారా లేదా తుది తీర్పు ద్వారా పరిష్కరించబడతాయి. అవి ఏవనగా బీమా రంగానికి సంబంధించిన సేవలు, బ్యాంకింగ్ మరియు ఆర్థిక సంస్థల సేవలు, విద్యా లేక విద్యా సంస్థలకు సంబంధించిన తగాదాలు, నివాసము మరియు వాస్తవ ఆస్తికి సంబంధించిన సేవలు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించిన తగాదాలు, ప్రయాణికులు లేక వస్తువుల చేరవేసే రోడ్డు రవాణా, వాయు రవాణా మరియు జల రవాణా సేవలు , పోస్టల్, టెలిఫోన్ టెలిగ్రాఫ్ సేవలు ,ప్రజలకు సప్లై చేసే విద్యుత్ సరఫ రా, కాంతి సరఫరా, నీటి సరఫరా సేవలు, ప్రజారక్షణ వ్యవస్థ మరియు పారిశుద్ధ్య సేవలు, ఆసుపత్రి లేక నర్సింగ్ హోమ్ సేవలు పై వాటన్నిటికీ సంబంధించిన తగాదా లను రాజీమార్గం ద్వారా కానీ లేదా తుది తీర్పు ద్వారా పరిష్కరించుకోవచ్చు. ఇది సులువైన, సులభమైన ప్రత్యామ్నాయ పరిష్కారం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోకగల చైర్మన్ శ్రీ దుర్గయ్య జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి పరిశ్రమలు ఎంతో అవసరం

**ఒకటి తరువాయి** , వారికి అవగాహన కల్పించాలని (జుంబషేవ), నియమాలను కచ్చితంగా ఉండాలని వివరించారు. చీూజా ప్రోసెస్, భద్రత, మేనేజ్ మెంట్ సిస్టం అమలు చేస్తూ, న్యాగ్రా స్టడీస్, రిస్క్ అసెస్మెంట్స్, మేనేజ్మెంట్ ఆఫ్ ఛేంజ్ విధానాలను పాటిస్తున్నట్లు తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇంటర్లాక్స్, గ్యాస్ డిటెక్టర్లు, ఎమర్జెన్సీ షట్ డౌన్ సిస్టమ్స్ వంటి ఇంజనీరింగ్ నియంత్రణలను సమర్థంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. రెగ్యులర్ ఆడిట్లు, మాక్ డ్రిల్, లీడర్షిప్ ఆధారిత సేఫ్టీ ఇనీషియేటివ్స్ ద్వారా ప్రమాదాలను ముందుగానే నివారించే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జీరో లిక్విడ్ డిస్చార్జ్ (Zero Liquid Discharge) వంటి విధానాలను అమలు చేయడం అభినందనీయమన్నారు. ఉద్యోగులకు శిక్షణ, ఎమర్జెన్సీ సిద్ధపాటు, వ్యక్తిగత రక్షణ పరికరాలు వినియోగం పై ప్రత్యేక దృష్టి పెట్టడం ప్రసంశనీయమన్నారు. ఇలాంటి సమగ్ర భద్రతా విధానాలు ప్రమాదాలను తగ్గించడమే కాకుండా సంస్థ పనితీరును మెరుగుపరుస్తాయని కొనియాడారు. చీూజా సంస్థకు CII నుండి భద్రతా నాయకత్వం బహుమతి (Safety Leadership Award) , ICC నుండి పర్యావరణ పరిరక్షణ బహుమతి) (Environment Protection Award) లభించడం గర్వకారణమన్నారు. ఇతర పరిశ్రమలు కూడా ఇలాంటి ఉత్తమ పద్ధతులను అనుసరించి లన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, కార్మికులు కలిసి పనిచేస్తేవతీశీ ఝతీఎ (జీరో హార్మ్) లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. భద్రత కేవలం పరిశ్రమలకే పరిమితం కాదు జీవితంలో కూడా పాటించాలని చెప్పారు. ఈ సందర్భంగా అన్ని సంస్థలు భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని, శిక్షణలో పెట్టుబడులు పెట్టాలని, భద్రతను ఒక విలువగా మార్చాలని కోరారు. చీూజశ్రీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ను మరోసారి అభినందిస్తూ, వారికి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అందరం కలిసి ఒక సురక్షితమైన శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. రానున్న మూడు సంవత్సరాలలో మూడు లక్షల ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తామన్నారు. స్థానిక శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ కంపెనీలో ఉద్యోగం చేసే వారు సేఫ్ గా తిరిగి ఇంటికి రావాలని కోరుకుంటారని, వారిని బాగా చూసుకోవాలన్నారు. ప్రమాదాలు జరగక ముందే కాపాడుకోవాలని చెప్పారు. నిబంధనల ప్రకారం భద్రత ఏర్పాట్లు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. స్థానికంగా పొల్యూషన్ అనుభవిస్తున్నట్లు వివరించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అన్నిరకాలుగా పొల్యూషన్ భరిస్తున్నారు. సిఎస్ఆర్ నిబంధనల ప్రకారం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి. నియోజక వర్గంలో ఉన్న ఈ పని చేస్తున్న పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. భద్రతతో పాటు జాబ్ సెక్యూరిటీ కల్పించాలన్నారు. అంతకు ముందు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు కంపెనీ యాజమాన్యంతో సమావేశమై మంత్రి సమక్షంలోనే ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉపాధి కల్పించడం లేదని స్థానిక శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకురాగా స్థానిక యువతకు ఇక్కడే అంప్రెంటిస్ ఇచ్చి ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. తాగునీరు, తదితర సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, ఎన్ఎసిఎల్ ప్లాంట్ యూనిట్ హెడ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన సేవలు అందించాలి

**- ఎం.ఎల్.ఎస్ పాయింట్, జిసిసి గ్యాస్ గోదామును తనిఖీలో వెల్లడించిన జెసి**



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** నిత్యావసర సరుకులు, గ్యాస్ పంపిణీలో పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. గురువారం గుమ్మలక్ష్మీపురం మండలంలో జేసీ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని సివిల్ సప్లైస్ ఎం.ఎల్.ఎస్ పాయింట్‌ను మరియు గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న గ్యాస్ గోదామును ఆయన స్వయంగా పరిశీలించారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్‌లో బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలను జెసి ఈ సందర్భంగా పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసి, రికార్డుల ప్రకారం నిల్వలు సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూశారు. రేషన్ బియ్యం నాణ్యతను పరిశీలించిన ఆయన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే సరుకులు నాణ్యంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిసిసి గ్యాస్ గోదామును సందర్శించి, గ్యాస్ సిలిండర్ల నిల్వ మరియు వినియోగదారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గ్యాస్ పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదని, ఈ విషయాన్ని వినియోగదారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు కోరిక మేరకు గంగాదేవి పేటలో రచ్చబండ ఏర్పాటు

**- మూలపేట జనసేన అధ్యక్షుడు కాండ్రేగుల గాంధీ సొంత నిధులతో**

**మునగపాక , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మండలంలోని మూలపేట గ్రామపంచాయతీ శివారు గ్రామం అయినటువంటి గంగాదేవి పేట గ్రామంలో రచ్చబండనీ పున్నాహ పునః ప్రారంభించడం జరిగింది. సుమారు 150 సంవత్సరాల చరిత్ర కలిగిన రావి చెట్టు హుదుద్ తుఫాన్ లో నేల కోలడం జరిగింది. సుమారు 13 సంవత్సరాల తర్వాత అదే స్థానంలో రావి చెట్టు నాటి దాని చుట్టూ రచ్చబండ దిమ్మను నిర్మించమని గంగాదేవి పేట గ్రామస్తులు నన్ను అడగడం జరిగింది. గంగాదేవి పేట గ్రామస్తులు కోరిక మేరకు కాండ్రేగుల గాంధీ సొంత నిధులతో రావి చెట్టు చుట్టూ రచ్చబండ ది మ్మ నిర్మించడం జరిగింది. బుధవారం రచ్చబండ దిమ్మని మూలపేట గ్రామపంచాయతీ ప్రజలు సమక్షంలో అంగరంగ వైభవంగా రచ్చబండ దిమ్మ పునఃప్రారంభించడం జరిగినది. నాకు ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించిన గంగాదేవి పేట కూటమి నాయకులు కాండ్రేగుల నాయుడు కి కాండ్రేగుల నాగేంద్ర కి కొలుసు వెంకట అప్పారావుకి



మరియు గంగాదేవి పేట గ్రామ ప్రజలకు నా యొక్క ధన్యవాదములు గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరుశురాం, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షులు సూరిసెట్ అప్పలనాయుడు, కూటమి నాయకులు కాండ్రేగుల నాగేంద్ర, కొలుసు వెంకట అప్పారావు, బీసెట్టి నాగేశ్వరరావు, ఆడారి కాశీ రావు , ఎల్లపు పరదేశి నాయుడు, ఆడారి చిరంజీవి, కోయిలాడ సత్యనారాయణ , కోయిలాడచిన్నప్పల్ నాయుడు కోయిలాడు పైడ్రాజు, ఆడారి రామలింగేశ్వర రావు, కాండ్రేగుల పురుషోత్తమ, పీలా శ్రీనివాసరావు, దొడ్డి నాగ వెంకట అప్పలరాజు, సరగడం ప్రవీణ్, బిసెట్టి కేశవ రావు, శరగడం శ్రీనివాసరావు, ఎల్లపు నాయుడు, బి శెట్టి వెంకట అప్పారావు , అలంక జోగారావు, మరియు పెద్ద ఎత్తున మూలపేట మరియు గంగాదేవి పేట గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద సక్సెస్ చేసినటువంటి గంగాదేవి పేట కూటమి నాయకులకు మరియు గ్రామ ప్రజలకు నా యొక్క ప్రత్యేకమైన ధన్యవాదములు గాంధీ తెలిపారు

## మానవత్వం పరిమళించిన మంచి మనిషి మొల్లేటి

- అతి ప్రమాదంగా ఉన్న గొయ్యెను కప్పుతున్న మొల్లేటి వెంకట భోగేశ్వర రావు



**మునగపాక , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** అనకాపల్లి అచ్చుతాపురం మెయిన్ రోడ్ లో మునగపాక బ్రాందీ షాప్ సమీపంలో రోడ్డు పక్కన పెద్ద రంధ్రం ఏర్పడింది. ఈ రోడ్డులో విద్యుత్తు లైట్లు వెలుగుతున్నప్పటికి ఆ రంధ్రంసమీపంలో ఉన్న స్ట్రీట్ లైట్ వెలగకపోవడంతో ఈ రహదారిలో ప్రయాణం చేస్తున్న వాహనదారులు ఆ గోతులో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్ అండ్ బి అధికారులు కనీసం గొయ్యెను పోడ్చాలని కనీసం అనుకోవట్లేదు. అయితే మొల్లేటి వెంకట భోగేశ్వర రావు అక్కడ ఉన్న సమయంలోనే ఆ గొయ్యలో పడి ఇద్దరు ప్రమాదవశాత్తు తృటిలో తప్పించుకున్నారు. ఈ గొయ్య నుపోడ్చాలని నిర్ణయించుకున్న బోగేశ్వరరావు గురువారం ఇసుక, సిమెంట్, చిప్స్ తీసుకొచ్చి ఆ గొయ్యను పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చేపట్టారు. ఇది మంచి కార్యక్రమాన్ని కొంతమంది అక్కడికి వచ్చిన వారు సాయం చేశారు. సామాజిక సేవా భావం గల భోగేశ్వరరావు ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడం, భోజనాలు ఏర్పాటు చేయడం, మతిస్థిమితం లేని వారిని తీసుకువెళ్లి మానసిక రోగుల ఆస్పత్రికి తరలించి వారికి వైద్య సేవలు అదే విధంగా సహకారం అందిస్తున్నారు. పేదలకు బియ్యం వస్త్రాలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అతి ప్రమాదకరంగా ఉన్న గొయ్యెను కప్పేయడంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహందారులు మొల్లేటి సేవాభావానికి అభినందనలు తెలియజేస్తున్నారు

## మల్లుంగుమ్మి జలపాతంలో సెల్ఫీ కోసం వెళ్లిన ముగ్గురు మహిళలు మృతి

**అనంతగిరి , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో గల మల్లం గుమ్మి జలపాతంలో సెల్ఫీ కోసం వెళ్లిన ముగ్గురు మహిళలు హుకుంపేట మండలం బూర్జా పంచాయతీ జుంబు వలస గ్రామానికి చెందిన సాలెపు త్రిష 17 సాలేపు రత్నకుమారి 16 సాలెపు పవిత్ర 16 మృతి చెందారు గురువారం మధ్యాహ్నము 12 గంట సమయంలో జుంబు వలస గ్రామం నుండి సుమారు 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్లం మల్లుంగుమ్మి జలపాతంలో సెల్ఫీ ఫోటోల కోసం వెళ్లిన మహిళలు ఫోటో తీసుకునే నేపంలో రాయి వద్ద నిలబడి సెల్ఫీ ఫోటోలు దిగే సమయంలో ప్రమాదవసత్తు కాలుజారి ఒకేసారి ముగ్గురు మహిళలు కాలుజారి జలపాతంజలపాతం లో పడి మృత్యువాత పడ్డారు వారితో వెళ్లిన మరో మహిళ సాలెపు అంజలి సంఘటన జరిగిన విషయాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన వెళ్లిన కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుదేహాలను వెలికి తీశారు ఈ సంఘటన వివరాలు హుకుంపేట మండల పోలీస్ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వారికి అలాగే అనంతగిరి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వారికి సమాచారము ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం అరకు ఏరియా ఆసుపత్రిలో తరలించినారుఈ విషాద సంఘటన ఒకే గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో దుఖంతో మునిగి కన్నీరు మున్నీరు అవుతున్నారు

# సోలార్ విద్యుత్ వినియోగం లాభదాయకం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పూర్తి రాయితీలతోనే సూర్య ఘర్ పథకం అమలు : ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**రంపచోడవరం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** సోలార్ విద్యుత్ వినియోగం అత్యంత లాభదాయకమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. పోలవరం జిల్లా అడ్డతీగల విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ ను గురువారం ఆమె లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆమెకు స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె సోలార్ రూఫ్ టాప్ ను లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోలార్ విద్యుత్ యూనిట్ నిర్వహణ కొరకు ప్రభుత్వాలు పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రత్యేక రాయితీలు కల్పిస్తుందన్నారు. వాటిని ఎస్సీ ఎస్టీ వినియోగదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా వర్గాల వారికి సోలార్ రూఫ్ టాప్ నిర్మాణాలను పూర్తి ఉచితంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సోలార్ రూఫ్ టాప్ ల ద్వారా ఆయా లబ్ధిదారుల భవనాల విలువ కూడ పెరుగుతుం దన్నారు.. కేవలం తక్కువ నిర్వహణ ఖర్చులతో దీనిని ఏర్పాటు చేసుకోవటానికి వీలుంటుందన్నారు. దీనిని ఒకసారి ఏర్పాటు చేసుకుంటే దీర్ఘకాలంగా దీనిని ఉపయోగించుకోవచ్చున్నారు. విద్యుత్ బిల్లులు కూడా తగ్గుతాయన్నారు. ఎవరైతే వారి గృహాల ఇంటి పైకప్పులపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకుంటారో వారు నెలవారీ విద్యుత్ బిల్లులు చాలా మట్టుకు తగ్గుతాయని సూచించారు. అలాగే ఆయా సోలార్ రూఫ్ టాప్ ల ద్వారా గృహ వినియోగదారులు 300 యూనిట్లు వినియోగించుకోవచ్చున్నారు. అంతకన్నా అదనంగా విద్యుత్ ఉత్పత్తి అయితే దానిని విద్యుత్ శాఖ డిస్కం వారు కొనుగోలు చేసి ఆయా లబ్ధిదారులకు ఒక్కో యూనిట్ ఖరీదు కట్టి కొనుగోలు చేసి నగదు అందజేస్తారని సూచించారు. ఈ పథకం చాలా ఉపయోగ కరంగా ఉంటుందని దీని ద్వారా లాభాలు తప్పా ఎలాంటి నష్టాలు ఉండవని పేర్కొన్నారు. సోలార్ రూఫ్ టాప్ నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసిన 5 సంవత్సరాల వరకు గుత్తేదారు, విద్యుత్ శాఖ అధికారులు ఉచిత నిర్వహణ చేస్తారన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా పోలవరం జిల్లా వ్యాప్తంగా 10,658 మందికి ఈ పథకం వర్తింపజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా లబ్ధిదారులకు ఒక్కో యూనిట్ విలువ రూ;1,23,000/లు కాగా పోలవరం జిల్లా వ్యాప్తంగా మొత్తం రూ; 131.17కోట్ల మేర నిధులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి రాయితీతో విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 715 మంది లబ్ధిదారుల సోలార్ రూఫ్ టాప్ నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. దీనిపై గ్రామస్థాయిలో ఇప్పటికే ఆయా అధికారులు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోలార్ రూఫ్ టాప్ లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు , సంబంధిత నిర్మాణ పనులు గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


### మునగపాక ఉపసర్పంచ్, జనసేన నేత బొడ్డేడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో

## నూతనంగా నియమితులైన తహసీల్దార్ కు కూటమి నేతలు అభినందనలు



**మునగపాక , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మునగపాక మండలానికి నూతనంగా నియమితులైన పివిరత్నం కి మునగపాక కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సాలువ కప్పి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నేత బొడ్డేడ అప్పలనాయుడు మాట్లాడుతూ మండలంలోని రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తహశీల్దార్ ను కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో మునగపాక పంచాయతీ ఉప సర్పంచ్ మరియు జనసేన నాయకులు, బొడ్డేడఅప్పలనాయుడు, టిడిపి లోకేష్ యువసేన అధ్యక్షులు దాడి అప్పలనాయుడు, గిరి, సతీష్ ,నూక అప్పారావు, యశ్వంత్ సైతు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో బొండపల్లి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ





**పెదబయలు , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మండలంలోని బొండాపల్లి నచివాలయం ఉద్యోగి 30 వేల రూపాయలు నగాదు లంచం తీసు కుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఘటన పెదబయలు మండలంలో చోటుచేసుకుంది. ఏసీబీ దాడులు జరిగాయన్న విషయం పది నిమిషాల్లోనే మండల మంత విస్తృతం కావడంతో మండల ఉద్యోగులు అందరూ ఒకేసారి ఉలిక్కిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి విశాఖపట్నం అవినీతి నిరోధక శాఖ డిఎస్పీలు. బి వి ఎస్ ఎస్ రమణమూర్తి, హర్షిత, అందించిన వివరాలు ఇలా ఉన్నాయి, పెదబయలు మండలం బొండావల్లి పంచాయతీ సచివాలయం కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కె.లక్ష్మీనారాయణ, సానిటేషన్ పనులకు సంబంధించిన బిల్లు పెట్టడం కోసం 30 వేల రూపాయలు నగాదు కావాలనిపంచాయతీ కార్యదర్శి డిమాండ్ చేయడంతో పనులు నిర్వహించిన బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో. స్పందించిన అవినీతి నిరోధకశాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శి పై మాటు వేసి కార్యదర్శి నివాసం ఉంటున్న రూములో 30 వేల రూపాయలు నగదు తీసుకుంటుండగా అధికారులు పట్టుకొని నగదు స్వాధీనం చేసుకోవడమే కాకుండా వర్క్ కు సంబంధించిన పత్రాలు స్వాధీన పరుచుకుని కార్యదర్శి నీ అదుపులోకి తీసుకున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లబ్దిదారులు పనుల కోసం లంచాలు అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు. ఏజెన్సీ నుండి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ఇక పై నుండి అన్ని మండలాలకు ప్రత్యేకదృష్టి సారిస్తామని అన్నారు. ఈ విషయంలో మెరుపు ఈ ఆపరేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ లు సుప్రియ, శ్రీనివాసరావు, వెంకట్రావు, లక్ష్మణరావు సిబ్బంది పాల్గొన్నారు.

# గాజువాక బి.ఎల్.ఎ -1 గా నియమితులైన డా.కేఎన్ఆర్



**గాజువాక , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** బిజేపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పరశు రామరాజు అధ్యక్షతన ఉత్తరాంధ్ర జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న " స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రెండవ విడత కార్యక్రమం ఏప్రిల్ నెల రెండవ వారంలో ప్రారంభం అవుతుందని అన్నారు. అందులో భాగంగా ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లో బి ఎల్ ఏ - 1 లను బిజేపి తరపున నియమించామని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చిన 35 మందిని ఆయా నియోజకవర్గాల్లో బి ఎల్ ఏ -1 గా నియమిస్తూ నియామక పత్రాలను రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ చేతుల మీదుగా అందజేశారు. ఆయా నియోజకవర్గాల్లో వున్న ప్రతి పోలింగ్ బూత్ కి బి ఎల్ ఏ -2 లను వెంటనే నియమించాలని ఆదేశంచారు. గాజువాక నియోజకవర్గంకి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు నియోజకవర్గం ఇంచార్జ్ కరణరెడ్డి నరసింగరావుని బి ఎల్ ఏ -1 గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ తన కష్టాన్ని గుర్తించి ,తనపై నమ్మకంతో పార్టీ తనకు ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి, జిల్లా అధ్యక్షులు పరశు రామరాజుకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతను తన శక్తి మేరకు కష్టపడి పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు , జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు ,ప్రధాన కార్యదర్శులు దాడి రమేష్ నాయుడు, ధానేష్ ,వర్మ, తదితరులు పాల్గొన్నారు

# అందాలను వీక్షించడానికి వెళ్లి తిరిగిరాని లోకానికి చేరిన యువతులు

## సెల్ఫీ కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టిన యువతులు..హుకుంపేట మండలం లో విషాదం

**హుకుంపేట , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** హుకుంపేట అనంతగిరి మండలంలోని మలుంగుమ్మి జలపాతం వద్ద చోటుచేసుకున్న ఈ ఘోర ప్రమాదం జంబువలస గ్రామాన్ని విషాదంలో ముంచింది. ఒకే కుటుంబానికి చెందిన చిన్న పెద్ద అన్నదమ్ముల పిల్లలు ఇలా ఒక్కసారిగా ప్రాణాలు కోల్పోవడం గ్రామ ప్రజలను కుదిపేసింది. గురువారం సరదాగా జంబు వలస మజ్జివలస మీదుగా అడ్డరుపాడు దండేవలస మార్గం లో రెండు కిలోమీటర్లు కాలిబాట ను నడిచి మలుంగుమ్మి జలపాతానికి వీక్షించేందుకు వెళ్లారు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఫోటోలు దిగేందుకు వెళ్లిన నలుగురు యువతులలో ముగ్గురు గడ్డలు మునిగి మృతి చెందారు. సాలెపు కొండబాబు కుమార్తె సాలెపు కళ (19), సాలెపు సుందర్ కుమార్తె పవిత్ర (18), సాలెపు దేముడు కుమార్తె రత్నకుమారి (18)లు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మరో యువతి సాలెపు



అంజలి (17) గడ్డలు మునిగి ప్రాణాపాయ స్థితిలో ఉండగా, స్థానికులు గమనించి వెంటనే లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. జంబువలస గ్రామానికి చెందిన ఈ నలుగురు యువతులు స్నేహితురాళ్ళుగా కలిసి మలుంగుమ్మి జలపాతాన్ని చూడడానికి వెళ్లారు. గ్రామం నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరం కాలిబాటలో నడిచి జలపాతం వద్దకు చేరుకున్నారు. అక్కడి అందమైన దృశ్యాలను కెమెరాలో బంధించాలనే ఉత్సాహంతో రాళ్లపై నిలబడి ఫోటోలు దిగుతుండగా, ఒక్కసారిగా జారి నీటిలో పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఈ యువతులు అన్నదమ్ముల పిల్లలు, అక్కా చెల్లెళ్లు కావడం మరింత విషాదాన్ని మిగిల్చింది. ఒకే కుటుంబానికి చెందిన పిల్లలు ఇలా మృతిచెందడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆరుగురు సంతానంలో ఐదుగురు అమ్మాయిలలో ముగ్గురు ఒక్కసారిగా కోల్పోవడం కుటుంబానికి తీరని లోటుగా మారింది. ఇంట్లో అల్లరి ముద్దుగా పెరిగిన పిల్లలు ఒక్కసారిగా తిరిగిరాని లోకానికి వెళ్లిపోవడం తల్లిదండ్రులు జీర్ణించుకోలేక పోతున్నారు. కన్నుల



ముందే పెరిగిన పిల్లల మరణ వార్త విని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామం మొత్తం ఈ విషాద ఘటనతో నిశ్శబ్దంగా మారిపోయింది. సరదాగా వెళ్లిన ఒక చిన్న ప్రయాణం ఇలా విషాదాంతంగా మారడం అందరినీ కలచివేసింది. ఫోటోలు, సెల్ఫీల కోసం ప్రమాదకర ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలనే అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది. నాలుగు కుటుంబాలకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిన ఈ దుర్ఘటన స్థానికంగా ముద్ర వేసింది.

# రూరల్ సర్కిల్ పోలీసుల డ్రోన్ కెమెరా నిఘానేత్రం

## - గంజాయి అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యం



**నర్సీపట్నం రూరల్ , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు తమ సర్కిల్ పరిధిలోని ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో జల్లెడ పడుతూ అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తున్నారు. గురువారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు ఆదేశాలతో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, గొలుగొండ ఎస్సై రామారావు, కేడీపేట ఎస్సై రుషికేశ్వరరావు, సిబ్బందితో కలిసి సంయుక్తంగా రూరల్ సర్కిల్ పరిధిలోని చిట్టెంపాడు, పల్లావూరు, బంగారం పేట గ్రామాల పరిధిలో ప్రధాన మార్గాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారిలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రేవతమ్మ మాట్లాడుతూ, డ్రోన్ కెమెరా ఆపరేషన్ ముఖ్య ఉద్దేశం గంజాయి తరలింపుకు ఉపయోగించే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించడం, అలాగే ఇతర అసాంఘిక కార్యకలాపాలను వెలికి తీయడమేనన్నారు. అటువంటి వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసినట్లయితే సమీప పోలీస్ స్టేషన్ కు, లేదా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని ప్రజలను కోరారు. డ్రోన్ పర్యవేక్షణ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని రూరల్ సీఐ కోరారు.

# వంట గ్యాస్ అందుబాటులో ఉంచాలి : సీపీఎం డిమాండ్

**వి.మాడుగుల , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మాడుగుల మండల కేంద్రంలో గ్యాస్ ఆఫీసు వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో గ్యాస్ ఉంచాలని ఎప్పటికప్పుడు లైన్లు కట్టకుండా వెంట వెంటనే గ్యాస్ సరఫరా చేయాలని ఉదయం 6 గంటల నుంచి గ్యాస్ సరఫరా చేయాలని నిరసన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట. నరసింహమూర్తి మాట్లాడుతూ వంట గ్యాస్ సిలిండర్కు రూ.60, వాణిజ్య సిలిండర్కు రూ.115 కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై భారాలు మోస్తున్నారు . దీంతో పాటు ప్రజలకి గ్యాస్ అందడం లేదు ఉదయం నాలుగు గంటలకు వచ్చి రాత్రి అయినా లైన్లు



కట్టి ఉన్నా సరే గ్యాస్ అందడం లేదు టోకెన్ సరఫరా చేసి తిరిగి పంపించవలసి వస్తుంది గిరిజన ప్రాంతంలో బుకింగ్ సౌకర్యాలు లేకపోవడంతో గిరిజనులకు అవగాహన లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాపోయారు మూడు నెలల పైగా గ్యాస్ రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు, ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైంది. ఆ భారాన్ని నేడు ప్రజలపై నెట్టడం ఘోరం. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు పెద్ద దెబ్బ. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుంది. అంతేకాక అసంఘటిత కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు టిఫిన్, కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయి. అన్ని విధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మనుగడకు ఆక్సిజన్ సమకూరుస్తున్న టిడిపి కూడా ఒత్తిడి చేయాలని కోరుతున్నాం. గ్యాస్ భారాన్ని ఉపసంహారించాలని సీపీఎం పార్టీకోరుతున్నది. ఈ కార్యక్రమంలో గరంగి. విష్ణు. చందక. చంటి. పెందుర్తి. ప్రకాష్. కుర్ప. మాచిరాజు. గ్యాస్ వినియోగదారులు మహిళలు పాల్గొన్నారు

# ఎల్ నినో ' ముప్పును ఎదుర్కొనేందుకు రైతులు సిద్ధం కావాలి

- “ఎల్ నినో ప్రభావం - ముందస్తు సన్నద్ధత” ఏడీఏ కోటేశ్వరరావు రైతులకు పిలుపు



**నెల్లిమర్ల , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మారుతున్న వాతావరణ పరిస్థితులు, 'ఎల్ నినో' ప్రభావంతో ఏర్పడే సవాళ్లను అధిగమించేందుకు రైతాంగం ముందస్తుగా శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎన్ కోటేశ్వరరావు సూచించారు. గురువారం నెల్లిమర్ల మండల కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు “ఎల్ నినో ప్రభావం - ముందస్తు సన్నద్ధత” అనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వంటి పరిస్థితులు తలెత్తుతాయన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ పంటలను కాపాడుకోవడానికి రైతులకు అవసరమైన మార్గదర్శకాలను అందించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో పి.ఎం.డి.ఎస్ కిట్ల పాత్ర కీలకమని, వీటి వినియోగాన్ని పెంచాలని సూచించారు. వీటిని నేలలో ఏ విధంగా కలపాలో ప్రయోగాత్మక వివరణ ఇచ్చారు. విత్తనాల మొలక శాతం పెంచడానికి, తీవ్రమైన ఎండలను తట్టుకునేలా విత్తన శుద్ధి మరియు గుళికీకరణ పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. సేంద్రియ పదార్థాలను వాడటం ద్వారా నేల నిర్మాణాన్ని బలోపేతం చేసి, నీటిని నిల్వ ఉంచుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాలని వివరించారు. జీవఎరువులు, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించడం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. ఆనంద్ రావు, మండల వ్యవసాయ అధికారి పి. శ్రీలక్ష్మి, పలువురు వ్యవసాయ సహాయకులు మరియు శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ హెల్త్ సెక్రటరీని పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలి

- డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన




**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** సచివాలయ హెల్త్ సెక్రటరీని వేధింపులకు గురిచేసి ఆత్మహత్యాయత్నానికి కారకులైన ఉద్యోగి ని సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయం ఎదుట సిఐటియు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.వరలక్ష్మి లు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ సెక్రటరీగా దేవరాపల్లి పిహెచ్సి గర్సింగ్ సచివాలయంలో జి. రాజ్యలక్ష్మి పనిచేస్తున్నారన్నారు. అయితే దేవరాపల్లి పి హెచ్ సి లో పనిచేస్తున్న ఒక ఉద్యోగి గత కొంత కాలంగా శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నరన్నారు. ఈ వేధింపులకు తట్టుకోలేక రాజ్యలక్ష్మి ఈనెల 3 న ఆత్మహత్యాయత్నం చేసుకుని పాడేరు హాస్పటల్లో చేరడం జరిగిందన్నారు. తరచు చేస్తున్న శారీరక మానసిక వేధింపులు భరించలేక ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆమె ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. ఆ శాఖ పరిదిలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీని పనిచేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళలు సూర్యకళ, ఆర్ రామలక్ష్మి, ఎం విజయలక్ష్మి, నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అడుగులు పుట్టు స్వర్ణ గ్రామం వార్డు సచివాలయం తనిఖీ



**పెదబయలు , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** గిరిజన ప్రాంతాల్లో మలేరియా నిర్మూలనకు పటిష్ట చర్యలు ప్రభుత్వం చేపడుతున్నప్పటికీ అక్కడక్కడ జ్వరాలు ప్రబలుతున్నాయని వాటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా మలేరియా, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో పనిచేసి పూర్తిగా నిర్మూలిం చాడనికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాకు 34 వేల,9 వందల దోమతెరలు రాగా వాటిని ఈరోజు వివిధ పి హెచ్ సి లకు పంపిణీ చేయగా, అందులో భాగంగా పాడేరు మండలం మినుములూరు పిహెచ్ పరిధిలోగల కందమామిడి, ముంత మామిడి గ్రామాలలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా దోమతెరలు పంపిణీ చేశారు. పెదబయలు మండలం, అడుగుల పుట్టు స్వర్ణ గ్రామ వార్డు ను సందర్శించి, హాజరు పట్టిక ను పరిశీలించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సిబ్బంది విధిగా విధులకు హాజరుకావాలని సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై ఆరాతీశారు. సచివాలయ పరిధిలో ప్రతిరోజు పిజిఆర్ ఎస్ నిర్వహించాలని, ప్రజలు వారి సమస్యల పై ఇచ్చిన అర్జీలను నిచితంగా పరిశీలించి సమస్యలను గ్రామస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాలలో బాల్యవివాహాల నిర్మూలనకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సచివాలయ ఏఎన్ఎం మహిళా పోలీస్ ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. బి పి వి వ్యాక్షన్ పదివేల రూపాయల ఖర్చుచేసి, బాలికల ఆరోగ్యం నిమిత్తం 14 సంవత్సరాల నిండిన బాలికలకు వినియోగించుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాన్ని గ్రామస్థాయిలో సచివాలయ సిబ్బంది ప్రతి 14 సంవత్సరాల నిండిన ఆడపిల్లకు ఈ వ్యాక్సినేషన్ అదే విధంగా చూడాలన్నారు. గ్రామస్థాయిలో డ్రాప్ అవుట్స్ ను గుర్తించి, వారిని స్కూలుకు వెళ్లే విధంగా పిల్లలకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న పనులు వేగవంతం చేసి ప్రతి ఇంటికి కొళాయి ద్వారా త్రాగునీరు అందించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు.

# 25 నుంచి తోడపెద్దు అచ్చుపోత మహోత్సవాలు

**మునగపాక , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మండలం లోని తోటాడ-గవర్ల అనకాపల్లి గ్రామాల పరిధిలో ఈ నెల 25వ తేదీ నుంచి మే 2వ తేదీ వరకు తోడపెద్దు అచ్చుపోత మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వేణుమాధవ తోడపెద్దు సేవాగరిడి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా 25న పసుపు ముహూర్తం, 29న రాట,మే 1న పందిరిలోకి తోడపెద్దును తీసుకురావడం, ప్రథమ పాలు గొలుపు, రెండో పాలుగొలుపు కార్యక్రమం జరుగుతుందన్నారు. 2న తోడపెద్దు అచ్చుపోత, వీధుల్లో ఊరేగింపు జరుగుతుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధన ఏర్పాటు చేస్తామన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పొడి ఆశ్రమ పాఠశాల టీచర్స్ కు చార్జ్ మెమోలు : జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాల ని, విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం వహించినా సహిం చేది లేదని పార్వతీపురం మన్య ం జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన కురుపాం మండలం, పొడి గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**నిర్లక్ష్యంపై ఆగ్రహం - మెమోల జారీ**

తనిఖీలో భాగంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై జాయింట్ కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థుల ఎగ్జామ్ వర్క్ బుక్స్‌ను ఉపాధ్యాయులు సరిగా మూల్యా ంకనం చేయకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. విద్యార్థులు చేసిన తప్పులను గుర్తించి, వారికి వివరించడంలో ఉపాధ్యాయులు విఫలమయ్యారని మండిపడ్డారు. ఈ క్రమంలో, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులకు ప్రాజెక్ట్ ఆఫీసర్ ద్వారా చార్జ్ మెమోలు జారీ చేశారు.

**పరిశుభ్రత, నిర్వహణపై ఆదేశాలు**

పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత లోపించడం, స్టోర్ రూమ్‌ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పాఠశాల వాతావరణాన్ని మెరుగుపరచాలని, వర్క్ బుక్స్‌ను క్రమం తప్పకుండా పరిశీలించి విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కర్రివానిపాలెంలో వైభవంగా కనకమాలక్ష్మి జాతర



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలం కర్రివానిపాలెం గ్రామంలో గురువారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.సమీప గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. భక్తులకు స్థానిక యువకులు ఉచిత ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. జాతర సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభం



**డుంబ్రిగుడ , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** తీసుకోవడాన్ని పోషణ అంటారు గర్భం ధరించినప్పటి నుంచి చిన్నారులకు పోషకాహారం అందించేందుకు గాను ప్రభుత్వం అమలు చేస్తున్న పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని స్థానిక మండల కేంద్రంలోని డుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్తేరు రాణి, వైద్య అధికారిని అంబిక ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల మేదశక్తి తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి రెండు సంవత్సరాలలో 80 శాతం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి తల్లి గర్భం ధరించినప్పటినుండి స్థానికంగా దొరికే ఆహారం తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, కాయగూరలు, పాలు,గ్రుడ్డు ,ఆహారంలో తప్పకుండా తీసుకోవాలని చెప్పారు. గర్భిణీలకు రక్త శాతం 12 గ్రాములు తప్పనిసరిగా ఉండాలని, దీంతోపాటు ప్రసవించే సమయములో హాస్పిటల్ కు వెళ్లాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే సలహా సూచనలను తప్పకుండా పాటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాసిహిల్దార్ అరుణ చంద్ర ను కలిసిన టిడిపి నేతలు



**సబ్బవరం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** సబ్బవరం మండలం నూతన తాసిల్దార్ అరుణ చంద్ర ను గురువారం సబ్బవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలునాయుడు,సబ్బవరం పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ గండి దేవుడు బాబు, బొండా సత్య రావు , దాసరి వెంకటరమణ ,రేస్పాడి రమణ , బొబ్బరి కన్నారావు , గవర అప్పారావు , బొండా రాజు,సాలాపు సూరి బాబు లు మర్యాద పూర్వంగా కలిసి అరుణ చంద్ర ను శాలువ తో సత్కరించి పూలగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారపక్షమేమో విపక్షం..విపక్షమేమో అధికారపక్షం

**విజయనగరం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** అక్కడ రాష్ట్రంలోని అధికారపక్షమేమో విపక్షం. విపక్షమేమో అధికారపక్షం..మరి..ఆ సమావేశానికి రాష్ట్రంలోని అధికారపక్షం ఎమ్మెల్యేలు..ఇతర ప్రజాప్రతినిధులు ..కారణం ఏదైనా గాని..డుమ్మా కొడితే ఇక ఆ సమావేశం ఏకపక్షం అయిపోదూ.. అదే జరిగింది ఈరోజు విజయనగరం జిల్లా పరిషత్ సమావేశంలో... గురువారం జరిగిన ఈ సమావేశానికి తెలుగుదేశం..జనసేన కూటమికి చెందిన ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా హాజరు కాలేదు..దాంతో సమావేశం ఏకపక్షం అయింది. సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) అధ్యక్షత వహించారు. మన్యం జిల్లా కలెక్టర్.. విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ వేదికపై ఉన్నారు. సమావేశానికి రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ చైర్ పర్సన్ పాలవలస యశస్వి మాత్రమే కూటమి తరపున హాజరయ్యారు.ఎమ్మెల్యేలు రాకపోవడంతో చిన్న శ్రీను సభను ఏకపక్షంగా..ఒంటిచేత్తో నడిపించేశారు.. ఆయనే చైర్మన్..ఆయనే అధికారి అన్నట్టు సమావేశం మొత్తం పూర్తిగా చిన్న శ్రీను ఆధిపత్యంలో..అజమాయిషీలో సాగింది..ఎటూ జెడ్పీటిసీలు..మండలపరిషత్తులు వైసీపీ అధీనంలోనే ఉన్నాయి..ప్రశ్నించే ఎమ్మెల్యేలు కాని..ఎంపీలు గాని లేకపోవడంతో సమావేశం ఆయన కనుసన్నల్లోనే నడిచింది. సమావేశం మొదట్లోనే ఎమ్మెల్యేల గైర్హాజరు గురించి చిన్న శ్రీను ప్రస్తావిస్తూ కూటమి ప్రజాప్రతినిధులు సమావేశాన్ని బాయ్ కాట్ చేశారా అన్నట్టు మాటాడారు. తర్వాత ఇదే విషయాన్ని యశస్వి ప్రస్తావిస్తూ విజయనగరం ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమీక్ష సమావేశం ఉండడంవల్ల సమావేశానికి జిల్లా పరిషత్ సమావేశానికి రాలేకపోయారని వివరణ ఇస్తూ ఇలా రాకపోవడానికి జిల్లా పరిషత్ చైర్మన్ అభివర్ణించడానికి తప్పు పట్టారు. ఆ వెంటనే జనసేన చిన్న శ్రీను సమాధానం ఇస్తూ ఇలాంటి సమావేశం ఇలాంటి సమీక్ష సమావేశం ఉన్నప్పుడు ఓటమి ఎమ్మెల్యేలు ముందుగానే తమకు సమాచారం ఇచ్చి ఉంటే జిల్లా పరిషత్ సమావేశాన్ని అనుకూలమైన రోజున ఏర్పాటు చేసే వారము కదా అన్నట్టు మాట్లాడారు. అనంతరం ఎస్ఎస్సి మాట్లాడినప్పుడు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో గాని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో గాని లేకపోవడాన్ని ప్రశ్నించారు ఈ విషయంపై ఆమె మరింతగా మాట్లాడే అవకాశం ఇవ్వకుండా చైర్మన్ చిన్న శ్రీను ఆ విషయాన్ని అధికారులతో ప్రస్తావించి తగు నిర్ణయం తీసుకుంటామని దాటవేశారు . ఇక సమావేశంలో సభ్యులు ఉపాధి హామీ తోపాటు కొన్ని ముఖ్యమైన నిర్ణయాల్లో ముఖ్యమైన కార్యక్రమాల అమలులో జరిగిన ఆవకతావకలను గురించి ప్రశ్నించినప్పుడు అధికారులు సరైన వివరణ ఇవ్వలేకపోయారు అయితే అదే సమయంలో చిన్న శ్రేణి సర్దిపుచ్చుతూ వచ్చే సమావేశం నాటికి వివరాలతో రావాలని ఆ విషయాన్ని అక్కడితో తేలిక చేసేసారు ముందుగానే చెప్పినట్టు ఈ సమావేశంలో కూటమికి చెందిన ఎమ్మెల్యేలు ఎవరూ లేకపోవడంతో సమావేశం పూర్తిగా ఏకపక్షంగా సాగిపోయింది. నిజానికి కూటమికి సంబంధించి ఈ జిల్లా పరిషత్ సమావేశం చాలా కీలకమైనదిగా భావించవలసి ఉంటుంది.ఎందుకంటే ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ లో కూటమికి జడ్పిటిసిలు లేరు.. మండల పరిషత్ అధ్యక్షులు లేరు..ఉన్నదంతా ఎమ్మెల్యేలు.. ఎంపీల బలమే.. ఎమ్మెల్సీలు కూడా వైసిపి ఆధ్వర్యంలో ఉన్నవారే.. అలాంటి సమావేశంలో ఎమ్మెల్యేలు బలంగా నిలబడి ప్రజల పక్షాన ప్రశ్నించవలసి ఉంది.అంతేగాక జిల్లా పరిషత్ లో గాని..జిల్లాలో గాని అధికారుల పాలనలో జరిగిన అవకతవకలు,అక్రమాలపై నిలదీసే అవకాశాన్ని కూటమి ఎమ్మెల్యేలు వదులుకున్నారు. జిల్లా పరిషత్ పదవీకాలం ఆగస్టుతో ముగియనుంది. మిగిలిన ఈ కాలంలో ఎన్ని సమావేశాలు జరుగుతాయో చెప్పలేని పరిస్థితి.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ సమావేశాన్ని చక్కని వేదికగా వినియోగించుకొని జిల్లా పరిషత్ లో అధికార




పక్షాన్ని ఇరకాటంలో పెట్టవలసింది పోయి ముఖ్యమంత్రి సమీక్ష పేరిట కూటమి ఎమ్మెల్యేలు ఈ సమావేశానికి రాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి.. కాగా రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో పొడచూపిన ప్రజా సమస్యలపై వైఫల్యాలను సమావేశంలో జెడ్పీ ఛైర్పర్సన్ శ్రీనివాసరావు(చిన్నశ్రీను) అధికారుల నోట నుంచే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను రాబట్టించి, ప్రజల ముంగిట వాటిని బట్టబయలు చేయడంలో సఫలీకృతులయ్యారు. పార్వతీపురం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జెడ్పీ సీఈవో బీవీ సత్యనారాయణ హాజరైన ఈ సమావేశానికి అధ్యక్ష హోదాలో జెడ్పీ ఛైర్పర్సన్ చిన్నశ్రీను మార్క్ ఫెడ్, నరేగా, ఆర్ డబ్ల్యూ ఎస్, డీఆర్డీఏ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బీ, హౌసింగ్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల ప్రాదేశిక సభ్యులు, ఎంపీపీలు తమ తమ మండలాల్లోని అనేక ప్రజా సమస్యలపై తమ గళం వినిపిస్తూ, అధికారుల తీరును ప్రశ్నించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల మొక్కజొన్నకు గిట్టుబాటు ధర లేదని, గత వైసీపీ ప్రభుత్వం కల్పించిన విధంగా స్వయం సహాయక సంఘాలకు జీరో వడ్డీ రుణాల మంజూరు లేదని, రెండేళ్ల కూటమి పాలనలో ఒక్క కొత్త ఫించన్ కూడా మంజూరు కాలేదని, ఉపాధి హామీ పథకంలో అనేక సమస్యలు వల్ల వేతన దారులకు ఉపాధి లభించడం లేదని, గత వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు తప్ప, ఈ రెండేళ్లలో ఒక్క కొత్త ఇల్లు కూడా మంజూరు కాలేదన్న వాస్తవాలను అధికారుల నోట నుంచే రాబట్టించి, మీడియా ద్వారా చిన్నశ్రీను ప్రజల ముంగిటకు తీసుకు వెళ్ళే ప్రయత్నం చేశారు. జెడ్పీ సర్వ సభ్య సమావేశం ప్రజా సమస్యలపై సభ్యుల ఏకరువు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే సమీక్షగా సాగింది. మొక్కజొన్న పంటపై మార్క్ ఫెడ్ తో సమీక్షించిన ఛైర్పర్సన్ చిన్నశ్రీను, పంట కోతలు ముగిసి రైతులు ఎకరాకు రూ.25 వేలు వరకు నష్టపోతున్నా ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడానికి గల కారణాలపై అధికారులను ప్రశ్నించారు. దీనిపై సభ్యులు కూడా మొక్క జొన్న రైతులు పడుతున్న కష్టాలను సభలో ప్రస్తావిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర రూ.2400 లభించేలా మేజర్ వ్యాపారస్తులతో సూచించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని చిన్నశ్రీను ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకంపై సమీక్షించిన ఛైర్పర్సన్ ఆ పథకంలో విధానాలను సభ్యులకు వివరించాలని అధికారులకు సూచించారు. సమీక్ష జరుగుతున్న క్రమంలో అనేక మంది సభ్యులు ప్రస్తుతం నరేగా అమల్లో జరుగుతున్న లోపాలను ఎత్తి చూపారు. ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల పని దినాలు కల్పించడం లేదని, పని ఉన్న చోట సగటు వేతనం రూ. 280/260 కూడా రావడం లేదని, రూ.186 మాత్రమే లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా పని చేసే చోట టెంట్లు, నీరు వంటి సదుపాయాలు లేవని, వైద్య అలవెన్సులు తీసేసారని, చనిపోతే భీమా కూడా రావడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా కొత్త పథకంలో పని కల్పించకపోతే నిరుద్యోగ భృతిని ఎలా పొందుకోవాలనే దానిపై ఛైర్పర్సన్ ప్రశ్నించారు. దానిపై అధికారులు సుదీర్ఘ వివరణ ఇవ్వడం జరిగింది. డీఆర్డీఏ శాఖపై ఛైర్పర్సన్ చిన్నశ్రీను సమీక్షించిన క్రమంలో అరకు ఎంపీ డాక్టర్ తనూజ రాణి మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలకు గత ప్రభుత్వం జీరో వడ్డీ రుణాలను మంజూరు చేసిందని, ఈ కూటమి ప్రభుత్వంలో జీరో వడ్డీ కింద రుణాలు మంజూరు చేస్తున్నారా అని అధికారులను ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఛైర్పర్సన్ సభ్యురాలి ప్రశ్నపై అధికారులను జీరో వడ్డీ రుణాలపై వివరణ ఇవ్వాలని సూచించగా, సంబంధిత అధికారులు ఈ ప్రభుత్వంలో జీరో వడ్డీ రుణాలు మంజూరు వంటి పథకం ఏదీ లేదని వివరణ ఇచ్చారు. ఇదే శాఖపై జరిగిన సమీక్షలో పింఛన్లు అంశంపై చర్చించగా, కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలో విజయనగరం జిల్లాలో 9,437 స్పౌజ్ పెన్షన్లు తప్ప, కొత్త వృద్ధాప్య, పింఛన్లు ఏవీ ఇవ్వలేదని అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతీ నెలా 15 నుంచి 18 వేల పెన్షన్లు డెత్, వలస వంటి కారణాలతో రీబ్యాక్ అవుతున్నాయని అధికారులు ఛైర్పర్సన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే వీటిల్లో చాలా వరకు బట్వాడా ఉద్యోగులు ఉద్దేశ్య పూర్వకంగానే నిలిపివేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలపాలని అధికారులను ప్రశ్నించారు. దీనిపై దృష్టి పెట్టాలని జేసికి చిన్నశ్రీను సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా కొత్త పెన్షన్లు ఇవ్వకపోయినా, గజపతినగరం ని.వ.లో మంత్రి కొండపల్లి ప్రత్యేక అనుమతులతో పెన్షన్లు ఇస్తున్నారని అది ఎలా సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు ప్రశ్నించగా, అధికారులు అటువంటిదేమీ లేదని, అందుకు తగ్గ ఆధారాలు ఇవ్వాలని కోరగా, ఆధారాలతో మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ప్రెస్ మీట్ పెట్టి వివరించారని తెలిపారు. ఆధారాలు ఉన్నాయని, అందిస్తామని తెలిపారు. హౌసింగ్ పై జరిగిన సమీక్షలో ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో కొత్త ఇళ్లు ఏవైనా మంజూరయ్యాయా అని ఛైర్పర్సన్ అధికారులని ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన, చేపట్టిన దాదాపు 19 వేల ఇళ్లు ప్రోగ్రెస్ లో ఉన్నాయని తెలిపారు. ఈ రెండేళ్లలో కొత్త ఇళ్ళ పథకం ఇంకా అమల్లోకి రాలేదని, రెండు జిల్లాల్లో దాదాపు 70 వేల కొత్త దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. మంజూరు అనుమతులు ఇంకా రాలేదని అధికారులు వివరణ ఇచ్చారు. అదేవిధంగా అరకు ఎంపీ తనూజ రాణి , తన ఎంపీ లాడ్స్ రూ. 2 కోట్లతో 2024 సెప్టెంబర్ లో పార్వతీపురం జిల్లాలోని గిరిజన గ్రామాల్లో రోడ్లు, తాగునీటి కోసం ప్రతిపాదనలు ఇస్తే, అక్కడి ఎమ్మెల్యేలు చెప్పారని, పనులు గ్రౌండ్ అవ్వకుండా కలెక్టర్ అనుమతులు ఇవ్వకుండా తనను అవమానిస్తున్నారని, ప్రజల ముంగిట తనను దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సభలో భావోద్వేగంగా మాట్లాడారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి పరిపాలనా అనుమతులు ఇవ్వడంతో పాటు ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చినట్టు తెలిపారు. అలసత్వం చేసిన వారికి షోకాజు కూడా ఇచ్చామని తెలిపారు. త్వరలోనే అన్నీ గ్రౌండ్ అవుతాయని తెలిపారు. దీనిపై స్పందించిన జెడ్పీ ఛైర్పర్సన్ చిన్నశ్రీను త్వరలోనే ఒక సమావేశం పెట్టాలని, జెడ్పీ నుంచి కూడా తాము ఆ పనులపై మానిటరింగ్ చేస్తామని చెప్పారు. అలాగే విజయనగరం ఎంపీడీవో పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేయాలని, గుర్ల మండలం గొలగాంలో అక్రమ బిల్లులపై విచారణ చేయాలని జెడ్పీ ఛైర్పర్సన్ చిన్నశ్రీను జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు పెనుమత్స సురేష్ బాబు, ఇందుకూరి రఘురాజు పలు అంశాలపై మాట్లాడారు. కూటమి ప్రజాప్రతినిధులు గైర్హాజరు పై చిన్నశ్రీను మాట్లాడుతూ, వారికి ప్రజల సమస్యల బాధ్యత లేదని ఎద్దేవా చేశారు. విజయనగరం జిల్లా ప్రజా ప్రతినిధులు అందుబాటులో లేరనకుంటే, మన్యం జిల్లా ప్రజాప్రతినిధులు కూడా సమావేశానికి హాజరుకాకపోవడాన్ని ఆయన అక్షేపించారు.

# అకట్టుకున్న కోలాటం, కూచిపూడి ప్రదర్శన కార్యక్రమాలు

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి రాష్ట్ర మహోత్సవాలు 24వ రోజుకు చేరుకున్నాయి. గురువారం అనకాపల్లి లో నిర్వహించిన వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) పర్యవేక్షణలో ఉత్సవాలు కనివిని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మైదానంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అన్నమయ్య చార్య వాగ్గాయ వరదాయని బృందం ప్రదర్శించిన కోలాటం ప్రేక్షకులను అలరించింది. పులకండ విజయబాబు ఈలపాటలు ఉత్సాహాన్ని నింపాయి. చివరగా ఉమామహేశ్వర మ్యూజిక్ కూచిపూడి అకాడమీ కళాకారులు అందించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. ముందుగా పులకండ విజయబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, మణి కుమారి, సీనియర్ పాత్రికేయులు దళపతి భాను, మద్దాల కృష్ణ, శృంగవరపు శ్రీకాళహస్తి, మల్ల బాబు, భారతి, ప్రియాంక తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శీను, ఈవో శ్రీధర్, ధర్మకర్తల మండల సభ్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ లు తిమ్మపాత్రుని చక్రవర్తి, సకాల గోవింద్, గండేపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**విజయనగరం జిల్లా బొబ్బిలి , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09 :** అమరావతిలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు వారు నిన్న సాయంత్రం విజయనగరం జిల్లా ప్రజా ప్రతినిధుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు..ప్రతి నియోజకవర్గంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు, సాగునీటి వనరుల నిర్వహణ మరియు జిల్లా అభివృద్ధి ప్రతిపాదనలపై అందరు ఎమ్మెల్యే లతో చర్చించారు.. ప్రధానంగా చర్చించిన అంశాలు: విజయనగరం జిల్లా ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. బొబ్బిలి నియోజక వర్గానికి సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన శాసనసభ్యులు ఆర్.వి.ఎస్. కె.కె.రంగారావు (బేబీ నాయన).. వాటిలో ప్రధానంగా,పారాది కొత్త వంతెన,మరియు దాని అనుసంధాన రోడ్డు కోసం అంచనావ్యయం పెరగడంతో అదనపు నిధులు. లోచర్ల – శివడవలస ఎత్తిపోతల పథకానికి నిధులు. గొల్లాదిలి వంతెన నిర్మాణానికి నిధులు. బొబ్బిలి పట్టణ రోడ్ల అభివృద్ధికి నిధులు. అనంతరం, తమ తండ్రి ఆర్.వి.జి. కె.రంగారావు (కుమార్ రాజా ) 1961వ సంవత్సరంలో రికార్డు స్థాయిలో చెరకు పంటను పండించిన ఫోటోను గౌరవ ముఖ్యమంత్రి కి బహుకరించారు. ఎమ్మెల్యే బేబీనాయన పనితీరు బావుందని,ఇంకా మెరుగువరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా, పెండింగులో ఉన్న పనులకు, ముఖ్యమైన ప్రాజెక్టులకు ఊరట లభించే అవకాశం ఉందని, ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు.

# ఉత్తరాంధ్ర రైతులతో ముఖాముఖీ సమావేశం



**నక్కపల్లి , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** బాబు జగజట్ట్వానరామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి రైతుల తో ముఖాముఖి సమావేశానికి నక్కపల్లి మండలం నల్లరేగులపాలెం, కొండుపాలెం గ్రామాలలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తాసిల్దార్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు హాజర య్యారు.. ఈ కార్యక్రమం లో రైతులు నష్టపరిహారం విషయంలో నిర్వాసితులకు ఇచ్చే పరిహారం సంతృప్తి కరంగా లేదని దీనికి గవర్నమెంట్ వారు భూమి కోల్పోయిన రైతులకు ప్రస్తుత మార్కెట్ విలువకి 3 రేట్లు చెల్లించాలని ఎం పి టి సి రాపేటి రాము అధికారులని కోరారు. అధికారులు ప్రతిపాదించిన పరిహారం తో రైతులు అసంతృప్తి చెందడం తో అధికారులు ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎం పి టి సి రాపేటి రాము, మాజీ సర్పంచ్ లు రామకోటి అప్పారావు, మామిడి శంకరావు, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎన్.సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**అనకాపల్లి , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లాలో ఎన్టీఆర్ హాస్పిటల్ నందు గల మేటర్నిటీ వార్డులో పాలిచ్చే తల్లులకు మరియు బాలింతలకు మరియు గర్భిణీ స్త్రీలకు 8వ.పోషణ పక్షవాడ ప్రోగ్రాంకి సంబంధించి మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎన్.సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ 8వ.పోషణ పక్షవాడ ప్రోగ్రాం ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 తేది వరకు జరుగుతుందని ఇది పిల్లల్లో మెదడు అభివృద్ధి పోషణపై దృష్టి పెడుతూ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మొదటి ఆరు సంవత్సరాలలో మెదడు అభివృద్ధిని గరిష్టం చేయడం అనే. థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతుందని ఇది ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు తల్లుల పోషణ పై అవగాహన కల్పించే కార్యక్రమం అని పేర్కొన్నారు. మరియు 2026 పోషణ పక్షవాడ ముఖ్యతీమ అనేది జీవితంలోని మొదటి ఆరు సంవత్సరాలలో మెదడు అభివృద్ధిని గరిష్టం చేయటం అనే విషయాన్ని వివరించారు. మరియు ఈ పోషన్ పక్షవాడ యొక్క లక్ష్యం చిన్నపిల్లలు అనగా సున్నా నుంచి ఆరు సంవత్సరాలు పిల్లలు మెదడు వికాసం పోషణ శారీరక ఆరోగ్యం పై అవగాహన పెంచడం అనే విషయాన్ని వివరించారు. మరియు కీలక అంశాలైన గర్భధారణ సమయంలో జననం తర్వాత మొదటి 1000 రోజుల పోషణ, తల్లిపాలు ఇవ్వడం, అనుబంధ ఆహారం మరియు అంగన్వాడీ కేంద్రాల బలోపేతంపై దృష్టి సారించటం అనేది ఈ పోషన్ పక్షవాడా ప్రోగ్రాం యొక్క కీలక అంశాలుగా వివరించారు. మరియు ఇది ఒక ప్రజా ఉద్యమముగా కమ్యూనిటీ భాగస్వామ్యంతో నిర్వహించబడాలని ఈ పోషణ పక్వాడ పక్షం రోజులు చాలా ఘనంగా జరుపుకోవాలని ప్రజల్లో ఒక అవగాహన తీసుకొని వచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మరియు ఆరేళ్ల లోపు పిల్లలు మెదడు అభివృద్ధిలో 85% పైగా జరుగుతుందని శాస్త్రీయంగా నిరూపించబడిందని కాబట్టి ఈ సమయంలో సరైన పోషణ అవసరమని తెలిపారు. మరియు స్త్రీలు పిల్లలలో రక్తహీనత పౌష్టికాహార లోపం తగ్గించాలని వారిని బలంగా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని అందుకోసమే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సమతుల్య ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఆసుపత్రి నర్సింగ్ సూపరెంట్ సోఫియా . అనకాపల్లి సిడిపిఓ రమణ కుమారి. ఏసి.డిపి.ఓ శశికళ .వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ మంజుల వాణి ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి. పారామెడికల్ శిరీష .మరియు అంగన్వాడీ వర్కర్స్ మరియు హాస్పిటల్ సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఐక్యమత్యంతో పనిచేస్తేనే విజయం మనదే

**పలాస , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సంపూర్ణ విజయాన్ని కైవసం చేసుకునేందుకు తెలుగుదేశం పార్టీ పక్కా వ్యూహరచనతో సిద్ధమవుతోంది. క్షేత్రస్థాయిలో బూత్ కమిటీల నుండి పార్టీని పటిష్టం చేయడం, మరోవైపు ఎమ్మెల్యే గౌతు శిరీష నాయకత్వంలో సాధించిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం అనే ద్వంద్వ వ్యూహంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఉన్నత నాయకత్వం దిశానిర్దేశం చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఏపీ టీడీపీ చైర్మన్ వజ్జ బాబురావు మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలను ప్రతి గడపకూ చేరవేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. స్థానిక నాయకత్వం యొక్క కృషికి రాష్ట్ర స్థాయి నుండి సంపూర్ణ సహకారం అందించి, రానున్న ఎన్నికలలో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి–ఐక్యత' ప్రధాన ప్రచారాస్త్రాలు కేవలం సంస్థాగత నిర్మాణంపైనే కాకుండా, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ప్రచార అస్త్రాలపై కూడా పార్టీ స్పష్టమైన వైఖరితో ఉంది. రాష్ట్ర టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు మాట్లాడుతూ,"ఈసారి అన్ని వార్డులలోనూ గెలుపొందడమే మన లక్ష్యం. మన ఐక్యత, అభివృద్ధి ముందు ప్రత్యర్థులు నిలవలేరు. నూటికి, నూరు శాతం గెలిచినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని పేర్కొన్నారు.ప్రచారంలో కీలక అంశాలు: ఎమ్మెల్యే నాయకత్వంలో అభివృద్ధి: "గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి గౌతు శిరీష నాయకత్వంలో జరిగింది" అనే వాస్తవాన్ని ప్రజలకు వివరించాలి విశాఖ డివిజన్ విలీనం: దశాబ్దాల నాటి కలను సాకారం చేస్తూ, స్థానిక ప్రాంతాన్ని విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం చారిత్రాత్మక విజయమని, దీని ఘనత ఎమ్మెల్యే గౌతు శిరీష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడులకే దక్కుతుందని ప్రచారం చేయాలి. ఐక్యతే మహాబలం: ప్రత్యర్థులను తక్కువ అంచనా వేయకుండా, పూర్తి ఐక్యమత్యంతో ఎన్నికలను ఎదుర్కోవాలని నాయకులు హెచ్చరించారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయ ప్రారంభోత్సవం కు హాజరుకావాలని బి. సత్యవతికి ఆహ్వానం



**ఎస్.రాయవరం ,ఏప్రిల్ 09 (మనసులో మాట) :** మండల కేంద్రమైన ఎస్. రాయవరం లో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయ ప్రారంభోత్సవం కు హాజరుకావాలని కోరుతూ గురువారం మాజీ ఎంపి బి. సత్యవతి కి ఆహ్వాన పత్రికనుఅందచేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మాడుగుల శాసన సభ్యుడు బండారు సత్య నారాయణ మూర్తి, రాష్ట్ర హౌసింగ్ బోర్డుచైర్మన్ బి. తాతయ్య బాబు, డిసి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలజీలకు ఆహ్వానపత్రిక అందచేసినట్లు కొణతాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో సోమిరెడ్డి రాజు, బత్తుల శ్రీనివాస రావు, సూరిబాబుతదితరులు పాల్గొన్నారు.

# బ్యాన్ ఏబిఎన్ సేవ్ ఆంధ్ర ప్రదేశ్

## ఏబిఎన్ రాధాకృష్ణ పై చర్యలు తీసుకోండి : మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు



**పలాస , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** రాష్ట్ర మహిళలు ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా మాట్లాడుతు ఏ బి ఎన్ న్యూస్ చానల్ లో అనుచిత వ్యాఖ్యలు ప్రచారం చేసిన ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ,ఆంధ్రజ్యోతి ఎడిటర్ మరియు యాంకర్ పైన కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కాశీబుగ్గ సి ఐ వై రామకృష్ణకు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిర్యాదు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పైల.వెంకటరావు(చిట్టిబాబు), పలాస-కాశీబుగ్గ పట్టణ అధ్యక్షుడు శిష్టు.గోపీ, వజ్రపుకొత్తూరు ఎంపీపీ ఉప్పరపల్లి ఉదయకుమార్, మందస ఎంపీపీ దొక్కర.దానయ్య, పలాస మాజీ ఎంపీపీ, జిల్లా పార్టీ కార్యదర్శి బత్తిని.హేమేశ్వరరావు, వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి.దుర్యోధనరావు, పలాస మండల పార్టీ అధ్యక్షుడు దువ్వాడ.రవి, మందస మండల పార్టీ అధ్యక్షుడు డల్లి.జనాకిరెడ్డి, వజ్రపుకొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు తిర్రి.రాజారావు, పిసిఎంఎ మాజీ అధ్యక్షుడు, పట్టణ వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి మల్లా.సురేష్ కుమార్, జిల్లా పార్టీ కార్యదర్శ పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ.మధుకేశ్వరరావు, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం గ్రీవిన్స్ సెల్ అధ్యక్షుడు ఇరోతు.హేమంత్ కుమార్, పట్టణ మునిసిపల్ మాజీ కౌన్సిలర్లు బెల్లాల.శ్రీనివాసరావు, సనపల.సింహాచలం, పిచ్చుక.అజయ్, దున్న.సత్యం, వైఎస్ఆర్ టియుసి అధ్యక్షుడు అంబటి.ఆనందరావు, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సుజాత.పాండా, మాజీ కౌన్సిలర్ సవర.సోమేశ్వరరావు, దువ్వాడ.రమణయ్య, వైస్సార్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రి.మాధవరావు, పట్టణ వైస్సార్సీపీ ఉపాధ్యక్షుడు నర్తు.వెంకటరమణ, వైస్సార్సీపీ పట్టణ యువజన అధ్యక్షుడు పోతనపల్లి.హరిప్రసాద్, వైస్సార్సీపీ పట్టణ కార్యదర్శి సిందిరి.నరేష్, వైస్సార్సీపీ ఉద్యోగులఉపించనుదార్లు అధ్యక్షుడు కాంచరాన.చిన్నబాబు, వైస్సార్సీపీ రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి త్యాడి, బాలిగం సోర్ర.ఢిల్లీశ్వరరావు, మట్ట.జయరాం, దున్న.హరికృష్ణ, కొంచాడ.రాజశ్రీకాంత్, బత్తిని.లక్ష్మణ, వడ్డి.కరుణాకర్, గంప.జగదీష్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి

# గిరిజన ప్రాంతంలో పర్యటన : పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్



**రంపచోడవరం , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** పోలవరం జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలలోని బాల బాలికలకు ఆటపాటలతో చదువుపై దృష్టి పెట్టే విధంగా బాల బాలికలకు అవగాహన కల్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి,పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం గుర్తేడు మండలం కానీ వాడ పంచాయతీలోని పెదలోవ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, కానివాడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలని, మారేడుమిల్లి మండలం బంధ గ్రామములోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను కానివాడ గ్రామంలోని గిరిజనుల తో రబ్బర్ ప్లాంటేషన్ వేయుటకు చర్యలపై పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలోని బాల బాలికలకు మేధాశక్తి పెంపొందించే విధంగా ఈనెల తొమ్మిదో తారీఖు నుండి ఈనెల 23వ తారీకు వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. పెద్దలోవ, కానీవాడ గ్రామాల లోని అంగన్వాడి కేంద్రాలలో ఎంతమంది బాలబాలికలు ఉన్నది అదేవిధంగా ప్రభుత్వం నిబంధన ప్రకారం పౌష్టికాహారం ఏ విధంగా అందజేయు చున్నది ఆయన ఆరా తీశారు. ఈ రెండు అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఎంతమంది బాలింతలు ఉన్నది, ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది అదేవిధంగా ఒక్కొక్క అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది బాలబాలికలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఎప్పటికప్పుడు బాల బాలికలు ఎంత బరువు పెరుగుచున్నది ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆయన అన్నారు. ప్రతి నెల అంగన్వాడి కేంద్రాలకు పాలు గుడ్లు తదితర సరుకులు వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా కానివాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా నిర్వహించుచున్నది ఆయన ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోని రబ్బర్ ప్లాంట్ అభివృద్ధికి తగు చర్యలు చేపట్టే విధంగా కానివాడ గ్రామ గిరిజనులతో చర్చించడం జరిగింది. ఈ ప్రాంతంలోని రబ్బర్ తోటలు వేసుకునే రైతులు దరఖాస్తు చేసుకున్న ఎడల రబ్బరు మొక్కలు సరఫరా చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని అదేవిధంగా ప్రోత్సాహాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులకు ఆయన తెలిపారు. అనంతరం మారేడుమిల్లి మండలం బంద గ్రామములోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ ఆశ్రమ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ముందుగా ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం ప్రతిరోజు మెనూ అమలు చేయాలని అదేవిధంగా ప్రతిరోజు విద్యార్థులకు కాచి చల్లార్చిన త్రాగునీరు అందించాలని ఆయన ఆదేశించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విద్యార్థులకు అర్థమవుచున్నది లేనిది విద్యార్థులను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, పాలు గుడ్లు తదితర నిత్యవసర సరుకులు వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏ విద్యార్థికైనా అనారోగ్యంగా ఉన్న ఎడల వెంటనే దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్యం చేయించాలని ఆయన అన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు తయారుచేసిన వేడివేడి ఆహార పదార్థాలు అందచేయాలని ఆయన ఆదేశించారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట జిల్లా ఉద్యానవన శాఖ అధికారి పి. దేవదానం, జిల్లా శిశు సంక్షేమం శాఖ అధికారి కె. ఉమా, ఎంపీడీవో బాపన్న దొర, రబ్బర్ బోర్డు డెవలప్మెంట్ అధికారి సుశాంత్ కుమార్ నాయక్, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె. సంబుడు,ఎఫ్టిఓ ఎల్. సాయి, రబ్బర్ బోర్డు క్షేత్రస్థాయి అధికారి సాల్మన్ రాజ్, మాజీ సర్పంచ్ పల్లాల శిల్పారాణి తదితరులు పాల్గొన్నారు.





# మృతి చెందిన జనసైనికుడి కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకులు

**గూడెం / సీలేరు , ఏప్రిల్ 09 (మనసులో మాట) :** గూడెం కొత్తవీధి మండలం, పెదవలస గ్రామ పంచాయతీ పరిధిలోని చాపరతిపాలెం గ్రామానికి చెందిన జనసైనికుడు కసింకోట వెంకట రమణ మంగళవారం రాత్రి మృతి చెందడం ఆ ప్రాంతాన్ని విషాదంలో ముంచెత్తింది. ఈ విషాదకర విషయం తెలుసుకున్న వెంటనే, జనసేన పార్టీ పాడేరు ఇంచార్జి, రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డా. వంపూరు గంగులయ్య వారి ఆదేశాల మేరకు, జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్ మరియు పలువురు నాయకులు మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల బాధను చూసి నాయకులు కూడా భావోద్వేగానికి గురయ్యారు. "వెంకట రమణ ఇక లేరు కానీ, ఆయన కుటుంబం ఒంటరిగా లేదు... జనసేన పార్టీ ఎల్లప్పుడూ మీతోనే ఉంటుంది" అని ధైర్యం చెప్పారు. మాజీ (పియస్) చైర్మన్ వసుపరి ప్రసాద్, మాజీ సర్పంచ్ జంబూ బాలరాజు, వసుపరి తిమోతి, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు, పంచాయతీ అధ్యక్షులు విరోజీ త్రిమూర్తులు, వార్డు మెంబర్ దారబాబు, వీరామహిళా కంకిపాటి సత్యవేణి తదితరులు పాల్గొని కుటుంబానికి మానసికంగా తోడుగా నిలిచారు. వెంకట రమణ మరణం జనసేన కుటుంబానికి తీరని లోటు... ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు అన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
శుక్రవారం 10 ఏప్రిల్ 2026 పేజీ : 1

### ఏలూరులో రూ. 2.73 కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మించిన

# మహిళా పోలీసుస్టేషన్ భవనం ప్రారంభం

### ప్రజల రక్షణలో వినూత్న కార్యక్రమాల అమలు చేస్తున్న జిల్లా ఎస్పీ ని అభినందించిన రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత



**ఏలూరు, ఏప్రియల్ 09 (మనసులో మాట)..** మహిళలకు భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ ప్రాంగణంనకు అతి సమీపములో నిర్మించిన నూతన మహిళా పోలీసు స్టేషను భవనాన్ని గురువారం రాష్ట్రహోం శాఖా మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత లాంఛనంగా ప్రారంభించారు. సుమారు 30 సెంట్ల విస్తీర్ణంలో రూ 2 కోట్ల 73 లక్షలు రూపాయలు భారీ వ్యయంతో అన్ని రకాలు హంగులతో ఈ రెండంతస్తులు భవనాన్ని నిర్మించారు. భవనములో శిశు సంరక్షణ కేంద్రం స్టేషనుకు వచ్చే మహిళలతో పాటు వారి చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా 'చిల్డ్రన్స్ ప్లే ఏరియా' మరియు అవసరమైన సదుపాయాలను కల్పించడం ఈ భవనం యొక్క ప్రత్యేకత. ఆధునిక వసతులు మహిళా మరియు పురుష సిబ్బంది కోసం విడివిడిగా అత్యాధునిక బేరక్ . విశాలమైన కాన్ఫరెన్స్ హాలు మరియు సమావేశ మందిరాలు. సురక్షితమైన లాకప్ గదులు మరియు సందర్శకులు కోసం వెయిటింగు హాలు. సాంకేతికత భావితరాలు అవసరాలకు తగ్గట్టుగా పూర్తిస్థాయా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా నెట్‌వర్కింగు మరియు డిజిటల్ సదుపాయాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఈ రోజు పెదపాడు పోలీస్ స్టేషన్ ను ప్రారంభించామని, ముందుగా నిర్వహించిన పోలీసు స్టేషను యొక్క స్థితి గతులను చూసి తాను ఎంతో ఆవేదన చెందానని, అటువంటి వసతులు లేనటువంటి ప్రాంతంలో ఉద్యోగ నిర్వహణ చేసినటు వంటి ఆ పోలీసు స్టేషను అధికారులను, సిబ్బందిని అభినందించానని అన్నారు. మహిళలు తమ సమస్యలను నిర్భయంగా చెప్పుకునేలా వారికి స్నేహపూర్వక వాతావరణం కల్పించడమే ప్రధాన కర్తవ్యంమని అన్నారు. మహిళలకు ఏదైనా కష్టం సంభవించిన యెడల పుట్టింటికి వెళ్ళి ఏ విధముగా వారి యొక్క సమస్యలను తెలియ చేసుకుంటారో అదే విధమైనటు వంటి అదే విధముగా మహిళా పోలీసు స్టేషనుకి మహిళలు వచ్చి వారి బాధలను తెలియ చేసుకుని వారి సమస్యలు పరిష్కారంతో సంతోషంతో ఇంటికి వెళ్లేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకుంటారన్నారు. అత్యాధునిక వసతులతో కూడిన ఇటువంటి పోలీసుభవనాలు సేవలు నాణ్యతను మరింత పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఏలూరు లో నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అభయ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటుచేశారని, ఈ బాక్స్ లో మహిళలు తమ ఫిర్యాదులను ఒక కాగితంపై రాసి వేయవచ్చన్నారు. నిరక్షరాస్యులు తమ సమస్యను తమ వాయిస్ ద్వారా తెలియజేస్తే, ఫిర్యాదు గా టైప్ అయి ఆన్లైన్ ద్వారా సదరు పోలీస్ స్టేషన్ కు వెళుతుందన్నారు. ప్రజలకు మెరుగైన రక్షణ చర్యలు తీసుకోవడంలో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెడుతున్న జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ను హోమ్ మంత్రి అభినందించారు. ఇటువంటి వినూత్న కార్యక్రమాలను రూపొందించడంలో ఏలూరు జిల్లా ఎస్పీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నోసార్లు ప్రశంసించారని, రానున్న కాలంలో మెరుగైన సేవలను అందించుటలో ఏలూరు జిల్లాకి ఒక ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అన్నారు. ఏలూరు జిల్లాలో ఫైలెట్ ప్రాజెక్టుగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ - మిగతా వార్త 2లో



# పటిష్ఠంగా గోదావరి రివర్ ఫ్రంట్ పనులు

- టెక్నికల్ ప్రమాణాలతో రివర్ ఫ్రంట్
- వర్షా కాలానికి ముందే డ్రెయినేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- రియల్ టైమ్ మానిటరింగ్‌తో పుష్కర ఘాట్లు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

మిగతా 2



## నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పై కలెక్టర్ సమీక్ష

**ఏలూరు , ఏప్రిల్, 9 (మనసులో మాట) ..** 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపట్టవలసిన మరమ్మత్తులు, పూడికతీత, తదితర పనులు కాల్వలు, చెరువుల వివరాలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంపై ఇరిగేషన్ శాఖాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నీటి పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంతో 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వర్షాకాలం - మిగతా వార్త 2లో

# వార్షిక రుణ ప్రణాళిక అమలు



- ప్రతి గ్రామంలో ఒక పారిశ్రామికవేత్త లక్ష్యం దిశగా అడుగులు
- విద్యార్థుల్లో గ్రహణ శక్తి పెంచేలా బోధనా పద్ధతులు అవసరం
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** మహిళలు ఆర్థిక సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా వార్షిక రుణ, జీవనోపాధి కార్యాచరణ ప్రణాళిక (ఏసీఎల్‌పీ) సమర్థవంతంగా అమలు చేయడం, ప్రతి గ్రామంలో కనీసం ఒక పారిశ్రామికవేత్తను సృష్టించడం, అలాగే విద్యార్థుల్లో గ్రహణ శక్తి పెంచేలా బోధన పద్ధతులను అభివృద్ధి చేయడంలో ప్రతి మహిళా సభ్యురాలు అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గురువారం స్థానిక సైన్స్ పార్క్ సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో 2026-27 వార్షిక రుణ, జీవనోపాధి కార్యాచరణ ప్రణాళిక తయారీపై శిక్షణ, మండల సమాఖ్యల సమీక్ష, ఏసీఎల్‌పీ తయారీలో ఎదురయ్యే సవాళ్లు పరిష్కారాలపై చర్చ, బ్యాంకింగ్ రంగం 2025-26 పురోగతి సమీక్షతో పాటు 2026 -27 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన, ప్రతి మండలానికి ఒక పారిశ్రామికవేత్తను సృష్టించే లక్ష్యం, పీఎంఈజీపీ/పీఎంఎఫ్ఎంఈ కింద 500 యూనిట్ల స్థాపనకు బ్యాంకు మద్దతు అంశాలు, జీఎస్ఎల్ విద్యా బోధన పద్ధతులు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరచిన సిబ్బంది..ఏపీఎంలు రామకృష్ణ, పెరవళి, కొవ్వూరు, ఆశాలత కమ్యూనిటీ కోర్డినేటర్ శ్రీనివాస్ (చాగల్లు)లకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం విద్యార్థుల్లో గ్రహణ శక్తి, నేర్చుకునే విధానంలో కొంత వెనుకబాటు కనిపిస్తోందని తెలిపారు. ముఖ్యంగా 1 నుంచి 3వ తరగతి విద్యార్థుల్లో బేసిక్ సబ్ట్రాక్షన్, మల్టిప్లికేషన్, ఆడిషన్ వంటి ప్రాథమిక అంశాల్లో లోపాలు గుర్తించబడుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బోధనా విధానాల్లో మార్పులు అవసరమని సూచించారు. - మిగతా వార్త 2లో

# నేడు రాజమండ్రి రానున్న రాష్ట్ర గవర్నర్

- భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ నరసింహా కిషోర్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నేడు (శుక్రవారం) తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను గురువారం తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ పరిశీలించారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలో ఉన్న నన్నయ యూనివర్సిటీలో నిర్వహించే స్నాతకోత్సవంలో పాల్గొననున్నారు. గవర్నర్ పర్యటన సజావుగా కొనసాగేలా గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ఏరియాను, నన్నయ యూనివర్సిటీ లో స్నాతకోత్సవంలో జరగబోయే సభా మందిరాన్ని తదితర ప్రాంతాలలో అధికారులు తీసుకున్న ముందస్తు భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులకు తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ దిశా నిర్దేశం చేశారు. అంతే కాకుండా నన్నయ యూనివర్సిటీలో ఉన్న లైబ్రరీని ఎస్పీ సందర్శించి అక్కడ ఉన్న పుస్తకాలను పరిశీలించి విద్యార్థులతో కొంత సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ వెంట అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎల్ చెంచి రెడ్డి, సంబంధిత డీఎస్పీలు, ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.



రాబోయే పుష్కరాల నాటికి అభివృద్ధి కార్యక్రమాలపై

# ప్రత్యేక ప్రణాళిక

**- జిల్లా కలెక్టర్ తో నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల..**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** రాబోయే పుష్కరాలు నాటికి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక ప్రణాళికతో కార్యాచరణ సిద్ధం చేయించాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కోరారు. గురువారం బొమ్మూరు కలెక్టర్ కార్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, త్వరలో నగర వార్డుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, నూతన సబ్ స్టేషన్లు నిర్మించేందుకు, అనుకూలమైన స్థలము యొక్క వివరాలను కలెక్టర్ కి ఎమ్మెల్యే గోరంట్ల అందజేశారు. అలాగే కొంతమూరు గ్రామంలో మైనార్టీ బరియల్ గ్రౌండ్ లో ఆక్రమణాలు ఉన్నాయని, అనేక షాపులు నిర్మించి వ్యాపారాలు ఏర్పాటు చేసి అక్రమార్కులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని, తక్షణమే వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక మంది కుటుంబాలకు వెళ్లే రోడ్డు మార్గ వివాదాన్ని కూడా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే గోరంట్ల కోరారు.

## వార్షిక రుణ ప్రణాళిక అమలు

- మొదటి పేజీ తరువాయి ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్ఎల్ కార్యక్రమం ద్వారా 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల్లో కాన్సెప్చువల్ అండర్‌స్టాండింగ్ పెంపొందించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వివరించారు. చదవటం, రాయటం వంటి ప్రాథమిక నైపుణ్యాల్లో కూడా కొంత వెనుకబాటు ఉందన్నారు. అయితే దీనికి



ఉపాధ్యాయులను లేదా పాఠశాలలను మాత్రమే బాధ్యులను చేయడం సరికాదని, ఇంటి వాతావరణం, కోవిడ్ ప్రభావం వంటి పలు కారణాలు కలసి ప్రభావితం చేశాయని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక సారి విద్యార్థి ఆత్మవిశ్వాసం కోల్పోతే దాని ప్రభావం తరువాత తరగతులపైనా పడుతుందన్నారు. అందుకే సృజనాత్మక బోధనా పద్ధతులు, ప్రోత్సాహక వాతావరణం కల్పించడం అత్యవసరమని అన్నారు. అదే విధంగా అక్లాప్ తయారీలో ఎదురయ్యే సవాళ్లు, బ్యాంకింగ్ రంగంలో 2025-26 పురోగతి, 2026-27 కార్యాచరణ ప్రణాళికపై సమగ్రంగా చర్చించాలని సూచించారు. పీఎంఈజీపీ/పీఎంఎఫ్ఎంఈ యూనిట్ల కింద 500 యూనిట్ల స్థాపనకు బ్యాంకుల మద్దతు పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. మండల సమాఖ్యల ప్రదర్శనల సమీక్ష, డీఆర్డీఏ సిబ్బందికి శిక్షణా అంశాలపై కూడా దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా పాఠశాల విద్యాధికారి కే వాసుదేవరావు, ఎస్-ఎస్ఏ పీడీ ఎస్ సుభాషిని, లీడ్ బ్యాంక్ మేనేజర్ డీవీ ప్రసాద్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణ కుమారి, జిల్లా సమాఖ్య కార్యదర్శి డొక్కు లక్ష్మి పార్వతి, కోశాధికారి షేక్ ఫాతిమా, జిల్లా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయ సంఘాల మహిళలు, డీఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ఠంగా గోదావరి రివర్ ఫ్రంట్ పనులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణంలో ఎటువంటి రాజీ లేకుండా టెక్నికల్ ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. ఫిల్లర్లు నాలుగు మీటర్ల లోతులో వేసి, ఫౌండేషన్‌ను లేయర్ బై లేయర్ సాండ్, గ్రావెల్‌తో బలంగా నిర్మించామని చెప్పారు. పనులు పూర్తిగా నాణ్యతతో జరుగుతున్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడారు. పబ్లిక్ హెల్త్, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల సమన్వయంతో విస్తృత స్థాయి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

**ఇరిగేషన్ శాఖ సర్టిఫికేషన్ తీసుకోనున్నాం..**

రివర్ ఫ్రంట్ పనుల బలాన్ని మరింత నిర్ధారించేందుకు ఇరిగేషన్ శాఖ ద్వారా కూడా సర్టిఫికేషన్ తీసుకుంటామని తెలిపారు. గతంలో వచ్చిన భారీ వరదలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

**పుష్కర ఘాట్లలో రియల్ టైమ్ మానిటరింగ్..**

పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని నియంత్రించేందుకు రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్ అమలు చేస్తామన్నారు. ప్రతి ఘాట్‌కు కెపాసిటీ నిర్ణయించి, ఆ పరిమితి దాటితే భక్తులను ఇతర ఘాట్లకు మళ్లించే విధంగా వ్యవస్థను సిద్ధం చేశామని చెప్పారు. శివరాత్రి సందర్భంగా రియల్ టైమ్‌తో తాము చేసిన ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించామని వెల్లడించారు.

**భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు..**

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కరాల రేవు వద్ద టైల్ క్వాలిటీపై వచ్చిన అనుమానాలపై స్పందిస్తూ, జారిపడకుండా గ్రూవ్ ఏర్పాటు చేస్తామన్నారు. గత ఘటనలను దృష్టిలో పెట్టుకుని భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

**వర్షాకాలానికి ముందే డ్రెయినేజీ సమస్యల పరిష్కారం..**

నగరంలో వర్షాకాలంలో నీట మునిగే సమస్యలను పరిష్కరించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు ఎమ్మెల్యే వాసు తెలిపారు. మేజర్ డ్రైన్స్ డీ-సిల్టింగ్‌తో పాటు బాటిల్ నెక్స్ తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**ప్రధాన డ్రైనేజీ పనులకు శ్రీకారం..**

హైటెక్ బస్ స్టాండు వద్ద రూ. 3.7 కోట్లతో మేజర్ డ్రెయిన్ పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. వీటితో ఆ ప్రాంతంలో నీట మునిగే సమస్య పూర్తిగా తొలగిపోతుందన్నారు. అలాగే వీఎల్పురం, తిలక్ రోడ్, డీమార్ట్ వెనుక ప్రాంతాల్లో కూడా డ్రెయినేజీ విస్తరణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

**భవిష్యత్తు దృష్టితో ప్రణాళికలు..**

ప్రతి ప్రాంతంలో నీటి ప్రవాహాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, ఎక్కడ సమస్యలున్నాయో గుర్తించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పుష్కరాల కంటే ముందే అన్ని పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడించారు.

**ఫీల్డ్ విజిట్స్‌తో పనుల పర్యవేక్షణ..**

అధికారులతో కలసి ఫీల్డ్ విజిట్స్ నిర్వహిస్తూ ప్రతి పనిని దగ్గరగా పరిశీలిస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. నగర అభివృద్ధి, ప్రజల భద్రతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

**కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ...**

మేజర్, మైనర్ డ్రెయినేజీల్లో డీ సిల్టేషన్ పనులు త్వరలోనే చేపడతామన్నారు. తక్కువ ఎత్తున్న ప్రాంతాల్లో ఇంజనీరింగ్ మార్పులు, అవసరమైన చోట వెంట్ల విస్తరణ వంటివి చేపట్టాలని నిర్ణయించామన్నారు.

**మే 31లోగా పనుల పూర్తి లక్ష్యం..**

వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ముఖ్యంగా మే నెలలో జరగనున్న అంతర్జాతీయ స్థాయి డ్రాగన్ బోట్ రేస్ నేపథ్యంలో నగరానికి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉండటంతో శానిటేషన్, డ్రెయినేజీ వ్యవస్థలను మెరుగుపరచడం అత్యవసరమన్నారు.

**నల్లా ఛానల్, ఇంజనీరింగ్ పనులపై చర్చ..**

నల్లా ఛానల్ వద్ద డబుల్ లైన్ సిస్టమ్ ప్రతిపాదనపై చర్చించగా, ప్రస్తుత స్థితి, పనుల పురోగతి, అవసరమైన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

**వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు..**

వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాటర్ పంపులు సిద్ధంగా ఉంచడం, మోటార్ క్లీనింగ్ కోసం అదనపు యంత్రాలు కొనుగోలు, ఫీల్డ్ సిబ్బందికి ప్రత్యేక బాధ్యతలు కేటాయింపు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు.

ఏలూరులో రూ. 2.73 కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మించిన

# మహిళా పోలీసుస్టేషన్ భవనం ప్రారంభం



- మొదటి పేజీ తరువాయిఏలూరు జిల్లాని ఎంపిక చేయడం జరిగిందని, నేర నియంత్రణ కొరకు ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. విద్యాధికులే ఎక్కువగా సైబర్ నేరాలకు గురవుతున్నారని, సైబర్ నేరాలపై కూడా ప్రజలకు విస్తృతమైన అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ ప్రత్యేకంగా తయారు చేయబడిన షీ బాక్స్ ను ప్రారంభించిన ఈ సందర్భంగా షి బాక్స్ ను గురించి తెలియ జేస్తూ పోలీసు స్టేషను వరకు వచ్చివారి యొక్క సమస్యలను తెలియ జేసుకోలేనటువంటి మహిళలు కొరకు ధర్మాయాఫ్ న్యాయ సహాయకు ద్వారా వారి యొక్క సమస్యను ఈ షీ బాక్స్ వద్ద వాయిస్ రికార్డ్ చేసిన వెంటనే సంబంధిత అధికారులు సదరు రిపోర్టును తన అంతట తానుగా రూపొందించి సంబంధిత అధికారులకు తెలియ జేయడం జరుగుతుందని తెలిపారు. నూతన భవనాన్ని పరిశీలించిన అనంతరం హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత పోలీసులు పనితీరును అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఏలూరు ట్రాఫిక్ క్రాస్ రోడ్డు పార్కును మంత్రివర్యులు సందర్శించి, సదరు పార్కులో విద్యార్థిని, విద్యార్థులకు చిన్నతనం నుంచే ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించే విధంగా ఏర్పాటు చేయించిన జిల్లా ఎస్పీ ని మంత్రివర్యులు అభినందించినారు.



## నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పై కలెక్టర్ సమీక్ష

- మొదటి పేజీ తరువాయి సీజన్ ప్రారంభం నాటికి నీటి వనరులన్నింటినీ పూర్తి నీటి నిల్వ సామర్థ్యంతో సిద్ధం చేయాలన్నారు. అందుకు అవసరమైన సమాచారాన్ని అందించాలని, జిల్లాలో నీటి వనరులు ఎన్ని ఉన్నాయి , వాటిని పూర్తి నీటి నిల్వ సామర్థ్యంతో నీటిని నింపేందుకు తీసుకోవలసిన చర్యలపై గ్రామాల వారీగా నివేదిక అందించాలన్నారు. నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్క, తూడు తొలగింపు, పూడిక తీత, ఆక్రమణల తొలగింపు, చెరువు, కాలవల గట్లు పటిష్టం, తదితర పనులకు అవసరమైన నిధుల వివరాలతో ప్రాథమిక ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిపాదనలు రూపొందించడంలో సాగు నీటి వినియోగదారుల సంఘాల సూచనలు పరిగణనలోనికి తీసుకోవాలన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సత్రం భూమి విషయంలో గందరగోళం

### రెవెన్యూ - ఎండోమెంట్ అధికారులు స్పందించాలి




**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 9..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం శ్రీ పానుగంటి లక్ష్మీ వెంకాయ్యమ్మా ధర్మ సత్రానికి సంబంధించిన భూమి సుమారు 150 ఎకరాలు జగ్గంపేట లో కలదు. ఈ భూమిలో అనేక అవకతవకలు జరుగుతున్న రెవెన్యూ అధికారులు–ఎండోమెంట్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆరోపిస్తూ జగ్గంపేటలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ భూమిలో నిరుపేదలు సంవత్సరానికి 4000 చొప్పున శిస్తులు కడుతూ పంటను చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.కానీ ఎండోమెంట్ అధికారుల రికార్డుల ప్రకారం 25 ఎకరాలకే పందిరి ఆనంద్ మరియు వారి వర్గీయులు పాటలు పాడి శిస్తులు కడుతున్నారని చెపుతున్నారు. గత 15 సంవత్సరాల నుంచి 25 ఎకరాలకే శిస్తూ కడితే మిగిలి ఉన్న మొత్తం భూమికి ప్రజల దగ్గర శిస్తులు ఎందుకు కట్టించుకుంటున్నారని, మరి ఆ సొమ్ము అంతా ఏమైపోతుందని కర్నాకుల ఆరోపించారు. అలాగే ఈ మొత్తం భూమికి పట్టాదారు పాసుబుక్కులు ఇప్పిస్తామని చెప్పి అమాయకులైన నిరుపేదల వద్ద నుంచి 15000 రూపాయలు అడ్వాన్స్ రూపంలో తీసుకోవడం జరిగిందని, పాస్ బుక్కులు వచ్చిన తర్వాత మరో 15 వేల రూపాయలు ఇవ్వాలని ఇవ్వకపోతే మీ వాటా తీసేసుకుంటామని, బెదిరిస్తున్నారని ఈ విషయం రెవెన్యూ అధికారులకి తెలియజేసిన గాని ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. ఒక ప్రక్క అమాయక ప్రజలు అటు శిస్తులు కడుతున్నాం ఇటు అప్పులు చేసి,బంగారం తాకట్టు పెట్టి 15 వేల రూపాయలు ఇస్తున్నామని, ఏమైపోతుందో అనే భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. వెంటనే రెవెన్యూ అధికారులు,ఎండోమెంట్ అధికారులు స్పందించి ప్రజల్లో ఉన్న అనుమానాలను, భయాలను పోగొట్టి, స్పష్టమైన రిపోర్ట్ ఇవ్వాలని ఆయన కోరారు. పట్టాల కోసం డబ్బులు వసూళ్లు చేయడం జరిగింది . ఆ డబ్బులను ప్రజలకు తిరిగి ఇచ్చేయాలని, ఇలాంటి విషయాలు పునరావృతం అయితే మేము కూడా పేదల పక్షాన ఉండి పోటలకు వస్తామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.నతీష్, నాయకులు కే. రామలింగేశ్వరరావు, కొండేపూడి మంగయమ్మ, లక్ష్మీ, రమణ పాల్గొన్నారు.



## పెద్దాపురంలో వైకాపా ఆందోళన

**పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 9;** కాకినాడ జిల్లా పెద్దాపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు గురువారం ఆందోళన నిర్వహించారు. ఏబీఎన్ రాధాకృష్ణ పై చర్యలు చేపట్టాలని కోరుతూ పెద్దాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో సామర్లకోట నుండి పెద్దాపురం డిఎస్పి కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణపై చర్యలు చేపట్టాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు. డీఎస్పీ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ కు వినతిపత్రం అందించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నెక్కంటి సాయి ప్రసాద్, పాగా సురేష్ కుమార్, ఆవాల లక్ష్మీనారాయణ, ఇరుసు మల్ల సాయి సత్యనారాయణ, షేపెని సురేష్, తలారి దొరబాబు, మహిళా నేత షేపెని రూపా దేవి, పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజపుడి హై స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నెహ్రూ

### మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 9..** జగంపేట మండలం రాజపూడి హై స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి దగ్గరుండి పిల్లలకు వడ్డన చేయించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలతో, మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రాజపూడి హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగిందని అన్నారు.మొట్టమొదటిసారిగా రాజపూడి హై స్కూల్ పరిశీలించడం జరిగిందని దీనికి ముఖ్య కారణం గతంలో స్కూల్లో సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు విద్యార్థిని విద్యార్థులు ఇక్కడ భోజనం సరిగా ఉండటం లేదని నాకు కంప్లైంట్ చేయడంతో ఇక్కడ వంట చేసే వారిని నా కార్యకర్తలైన తొలగించి కొత్తవారిని పెట్టడం జరిగిందని వారు ఏ విధంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారో అని పరిశీలించడం జరిగిందని ఇక్కడ 540 మంది మధ్యాహ్న భోజనం చేస్తున్నారని ఒంటిపూట బడులు సందర్భంగా 240 మంది ఈరోజు భోజనం చేశారని అన్నారు. రాజపూడి హై స్కూల్ లో విద్యాబోధన బాగుంటుందని ఈ విద్యా సంవత్సరం లో టెన్త్ క్లాస్ 112 మంది పరీక్షలు రాయిగా 96 మంది ఉత్తీర్ణులు అవ్వగా అందులో 67 మంది ఫస్ట్ క్లాసులో ఉత్తీర్ణులు అయ్యారని అన్నారు. ఇంటర్లో జిల్లాలో సెకండ్ ఈ కళాశాల వచ్చిందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి కావలసిన కంచాలు విద్యార్థిని విద్యార్థులు అందరికీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఈరోజు అందించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు ఉప్పలపాటి బుల్లెబ్బు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, నండ్ల చిరంజీవి బత్తుల వెంకన్న, ముమ్మన దుర్గ, కందుల సత్యనారాయణ, పి అచ్చారావు హై స్కూల్ హెచ్ఎం కే సుబ్బారావు, పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు

### పిల్లల్లో స్క్రీన్ టైమ్ తగ్గించడం లక్ష్యం - సిడిపిఓ ఎం పూర్ణిమ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 9..** పిల్లల్లో మొబైల్,టివి వంటి స్క్రీన్ లను చూసే సమయాన్ని తగ్గించడం ఈ ఏడాది "పోషణ్ పక్వాడ" పక్షోత్సవాలు ప్రధాన లక్ష్యమని సిడిపివో యమ్. పూర్ణిమ అన్నారు.గురువారం జగంపేట మండలం రాజపూడి పి.హెచ్.సి లో బిఎస్ఎమ్ ఎంఎ ( ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ ) గర్భిణీ లకు బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి మండలం లోని పీహెచ్సీ లలో పోషన్ పక్వాడా పక్షోత్సవాలు ప్రారంభించామని చెప్పారు. దీనిలో ప్రధానంగా ఐదు అంశాలు

1.తల్లి మహిళ శిశు పోషణ,

2) మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో మేధాభివృద్ధి, ఆట ఆధారిత విద్య,

3)పిల్లల్లో స్క్రీన్ టైం తగ్గించేందుకుగాను తల్లిదండ్రులు మరియు సమాజం పాత్ర,

4) అంగన్వాడీ కోసం సమాజ మద్దతు సమీకరణ,

5)పిల్లలకు ప్రాసెస్డ్ ఫుడ్డు తగ్గించడం, హానికర అలవాట్లు( ఫోను స్క్రీన్ తగ్గించడం), నేచర్, ఆటలు అలవర్చడం,

ఎక్కువ సాల్టు ఉన్న పదార్థాలు తినడం వలన పిల్లల్లో బరువు పెరిగి, జీర్ణకోశ సమస్యలు ఏర్పడుతున్న కారణంగా తల్లులతోపాటు తండ్రులకు కూడా ఈ విషయాన్ని వివరించారు భాగస్వాములు చేయడం, అవగాహన కార్యక్రమాల్లో కుటుంబాల్లో ఉన్న గ్రాండ్ పేరెంట్స్ ను భాగస్వాములను చేసి వారి ద్వారా పిల్లలకు మంచి అలవాట్లు నేర్పడం ఈ పక్షోత్సవాల్లో షెడ్యూల్ గా ఉన్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో రాజపూడి పీహెచ్సీ డాక్టర్ పూజ, పీహెచ్ ఎన్ లక్ష్మి కాంతం, సూపర్వైజర్ అమ్మాజి,గర్భిణీ లు, బాలింతలు, స్థానిక ప్రజలు అంగన్వాడీ టీచర్ లు, ఏ ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత




**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 9:** అనపర్తి మండలం అనపర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన 100 రోజుల కార్యక్రమం లో భాగంగా, బుధవారం అనపర్తి నీటి సంఘ ప్రతినిధులు ఎన్డీఏ కూటమి నాయకులు, ఎన్ ఆర్.జి.ఎస్ ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది సమావేశం నిర్వహించారు. అనంతరం అనపర్తి లో చెరువుల పరిశీలన చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత" అనే పేరుతో ఏప్రిల్ 6 నుండి జులై 15, 2026 వరకు 100 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు పునరుద్ధరించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం , చెరువులను సమీప నీటి వనరులతో అనుసంధానం చేయటం, కాలువలు నుండి సాగునీటి సరఫరాను మెరుగుపరచడం , డ్రైన్లు మరియు ఇతర జలవనరుల సంరక్షణ, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, ఫీడర్ ఛానళ్ల శు ద్రపరచడం ,భూగర్భ జలాల పెంపు , పచ్చదనం పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణారెడ్డి త మలంపూడి సుధాకర్ రెడ్డి, కొవ్వూరు శ్రీనివాసరెడ్డి, మామిడి శెట్టి శ్రీను, వైజాగ్ శ్రీను, మల్లిడి ఆదినారాయణ రెడ్డి, అన్నవరం ఓగిరెడ్డి రాధా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అనంతగిరి మండలం మలుంగుమ్మి జలపాతంలో జారిపడి ముగ్గురు యువతులు మృతి

రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 9 అల్లూరి జిల్లా అనంతగిరి మండలం మలుంగుమ్మి జలపాతం వద్ద ఫోటోలు తీసుకునిచుండగా ప్రమాదవసత్తు కాలుజారి ముగ్గురు యువతులు మృతి చెందిన సంఘటన గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే జంబు వలస గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు అనంతగిరి మండలం మాలూమ్ గుమ్మి జలపాతం చూడ్డానికి వచ్చి అక్కడ వారు ఫోటోలు తీసుకొని చూడగా చండగా చుండగా ప్రమాదవసత్తు కాలుజారి ఒకే కుటుంబానికి చెందిన సాలెపు త్రిష 17 సంవత్సరాలు పవిత్ర 16 రత్నకుమారి 15 అనే ముగ్గురు యువతులు లోయలో పడి మృతి చెందినట్లుగా స్థానికులు తెలిపారు. వీరిని ఫోటో తీస్తున్న అంజలి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను చికిత్స నిమిత్తము లుంగ పర్తి ఆసుపత్రికి తరలించారు. ఒకే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువతులు మృతి చెందడంతో జంబు వలసలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# యానాంలో పోలింగ్ ప్రశాంతం

## - 93.35 శాతం పోలింగ్ నమోదు



యానాం (మనసులో మాట) ఏప్రిల్ 9: కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలోని 42 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. ఓటర్లు ఉదయం నుంచి ఓటు వేసేందుకు బారులు తీరారు. వృద్ధులు, వికలాంగులు సైతం ఓటు హక్కును వినియోగించుకున్నందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఈ మేరకు యంత్రాంగం పటిష్ఠ ఏర్పాటు చేసింది. యానం నియోజకవర్గం లో 37,972 మంది ఓటర్లు ఉండగా 93.35 శాతం 35,455 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 11 గంటలకు 36.4% పోలింగ్ నమోదయి, 1398 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం ఒంటిగంటకు 57% పోలింగ్ నమోదయి 21,689 మంది ఓటు వేశారు. కాగా మధ్యాహ్నం మూడు గంటలకు అత్యధికంగా 74.63% పోలింగ్ నమోదయింది. ఐదు గంటలకు 89.80% అనగా 34,098 మంది వినియోగించుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చెదురు మదురు సంఘటనలు మినహా పోలింగ్ అంతా ప్రశాంతంగా సాగింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి శివరాజ్ మీనా పర్యవేక్షణలో సుమారు 600 మంది సిబ్బంది పోలింగ్ నిర్వహించారు. ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారీ స్థాయిలో పోలింగ్ శాతం నమోదు కావడంతో పోలింగ్ కేంద్రాల వారిగా తమ ఓట్లను అభ్యర్థులు అంచనా వేసుకుంటున్నారు. పెరిగిన ఓట్ల శాతం ఎవరిని గట్టెక్కిస్తుందో, ఎవరికి గండి కొడుతుందోనని చర్చ జరుగుతుంది.

ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు...

యానం సిట్టింగ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ స్థానిక పశువుల ఆసుపత్రి వద్ద ఉన్న 15వ నెంబర్ పోలింగ్ బూత్ లో తన భార్య లక్ష్మీ స్నేహ తల్లి భారతి తో కలిసి ఓటు వేసారు. అదేవిధంగా అదే పోలింగ్ కేంద్రంలో మాజీ మంత్రి ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి మల్లాడి కృష్ణారావు, తనయుడు రఘువంశీ తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీవీకే అభ్యర్థి తోటరాజు మదర్ థెరిసా పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసెర్చ్ సెంటర్లోని 19 నెంబర్ పోలింగ్ బూత్ లో భార్య నాగలక్ష్మి తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో అధిక శాతం పోలింగ్ నమోదు కావడంతో తమ విజయంపై అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**ఆకట్టుకున్న పింక్ పోలింగ్ బూత్**

స్థానిక ఎం జి జి బాయ్స్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పింక్ పోలింగ్ బూత్ ఆకట్టుకుంది. పోలింగ్ బూత్ కు పింక్ కలర్ వేసి పింక్ బెలూన్లను ఏర్పాటు చేశారు. మహిళా ఓటర్ల కోసం ఈ పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఆంధ్రజ్యోతి ఎడిటర్ రాధాకృష్ణ పై ఫిర్యాదు

## - రాధాకృష్ణ అరెస్టు చేయాలని వైఎస్ఆర్సీపీ నేతలు డిమాండు

రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ఆంధ్రజ్యోతి పత్రికలో రాసిన వ్యాసంలో వైఎస్ఆర్సీపీ నేతలు, మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆ పత్రిక ఎడిటర్ రాధాకృష్ణ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వైసీపీ నేతలు డిమాండు చేశారు. ఈ మేరకు స్థానిక వన్ టౌన్ పోలీసు స్టేషన్లో గురువారం వైసీపీ శ్రేణులు సబ్ ఇన్స్పెక్టర్ కేశవకు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో వైసీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు మార్తి లక్ష్మి మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ ముసుగులో మహిళలపై, వైసీపీ నేతలపై ఆంధ్రజ్యోతి ఎడిటర్ రాధాకృష్ణ దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైసీపీ నేతల మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, మితిమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాధాకృష్ణ మహిళలకు బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని



డిమాండు చేశారు. చంద్రబాబు నాయుడు దగ్గర ప్యాకేజీలు తీసుకుని, తప్పుడు కథనాలు రాస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడా ఏ చోటా మహిళలపై దౌర్జన్యాలను జరిగినా ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఏమైపోయారని ఆమె ప్రశ్నించారు. వైసీపీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి గంగాధర రావు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఎడిటర్ రాధాకృష్ణ వ్యాఖ్యలు వైసీపీ మహిళల మనోభావాలను దెబ్బతీశాయని అన్నారు. రాధాకృష్ణ నోరు అదుపులో పెట్టుకోవాలని, జరిగిందానికి వైసీపీ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. వన్ టౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశామని, రాధాకృష్ణ మాట్లాడిన మాటల సాక్ష్యాలతో కూడిన పెన్ డ్రైవ్ పోలీసు అధికారులకు ఇచ్చామని, అరెస్టు చేయాలని డిమాండు చేశారు. లేని యెడల తమ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తామని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు మార్తి నాగేశ్వరరావు, మజ్జి అప్పారావు, మార్గాని సురేష్, రజనీకాంత్, అరే చిన్ని, తిరగాటి దుర్గారావు, బిల్డర్ చిన్నా, రొక్కం త్రినాథ్, సప్ప ఆదినారాయణ, దుర్యాసుల సత్యనారాయణ, యజ్జవరపు శ్రీను, నందం స్వామి, శాండీ, అందనాపల్లి సత్యనారాయణ, చెక్కా వెంకటేశ్వర రావు, ఉమా యాదవ్, ఇమ్రాన్, బబ్లూ, గౌరీ శంకర్, కటకం చిన్నా, గుడివాడ అప్పారావు, వట్టికూటి కృష్ణవేణి, అనురాధ పాల్గొన్నారు.

# మెప్మా పథకాల అమలుపై సమీక్ష

## - లక్ష్య సాధనకు కట్టుదిట్టమైన చర్యలు - పీడీ కనక రాజు

రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9: తూర్పు గోదావరి జిల్లాలోని నాలుగు యూఎల్బీల్లో పనిచేస్తున్న సిబ్బందికి సంబంధించి మెప్మా పథకాల అమలుపై సమీక్షా సమావేశం గురువారం స్థానిక వైటీసీ లోని మెప్మా కార్యాలయంలో పీడీ టీ కనక రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత పరిస్థితులు, అమలు స్థితిగతులు, లక్ష్యాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ప్రస్తుతం అమలులో ఉన్న మొబైల్ బుక్ కీపింగ్, మైక్రో క్రెడిట్ ప్లాన్ కార్యక్రమాలను పారదర్శకంగా, నిర్ణీత గడువులో



పూర్తిచేయాలని సూచించారు. అలాగే 2026-27 సంవత్సరానికి సంబంధించిన లైవ్లీ హుడ్ యూనిట్ల ఏర్పాటుకు ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసి, వంద శాతం ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల సహకారంతో పీఎం స్వానిధి లోన్లు మరింతగా మంజూరు అయ్యేలా కృషి చేయాలని, "రీచ్ మై స్టోర్" ద్వారా కొత్త యూనిట్లు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. యూఎల్బీల్లో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి సిబ్బంది, యూఎల్బీ సిటీ మిషన్ మేనేజర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు (డీఈఓలు) పాల్గొన్నారు.



### విద్యార్థుల సమస్యల పరిష్కారానికి

# ఎన్ఎస్ యూఐ కృషి

### నవ తారకేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9: కాంగ్రెస్ పార్టీ విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ యూఐ) నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ పట్నాల శ్రీనివాస్, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఎన్ఎస్ యూఐ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక దానవాయిపేటలో ఎన్ఎస్ యూఐ స్టేట్ జనరల్ సెక్రెటరీ గట్టి నవతారకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్నాల శ్రీనివాస్, కొవ్వూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఎన్ఎస్ యూఐ సమర్థవంతంగా పనిచేస్తోందని, విద్యార్థుల సమస్యల పరిష్కారం పట్ల అవిశ్రాంతంగా పనిచేస్తూ వారికి రక్షణ కవచంలో ఉంటోందన్నారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఫీజులు చెల్లించకపోయినా, వారికి సర్టిఫికెట్లు ఇవ్వకపోయినా దాని మీద ఎన్ఎస్ యూఐ శ్రద్ధ వహించి ఇబ్బందులను తొలగించి విరివిగా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన విద్యార్థి విభాగమే ఎన్ఎస్ యూఐ అని, ఈ విభాగం ఇందిరా గాంధీ 1971 ఏప్రిల్ 9న కేరళ స్టూడెంట్స్ యూనియన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఛత్ర పరిషత్‌లను విలీనం చేసి ఎన్ఎస్‌యూఐగా సంస్థను ఏర్పాటు చేశారన్నారు. వేడుకల సందర్భంగా మిఠాయిలు పంచారు. ఎన్ఎస్ యూఐని సమర్థవంతంగా నడిపిస్తున్న నవతారకేష్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నరాల నందకిషోర్, సభ్యులు రవి, ప్రవీణ్, పవన్, సంపత్, కిరణ్, కాంగ్రెస్ నాయకులు కాపు చిన్న వీరభద్రరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### ఏపీఎస్పీ రామాలయం వద్ద

# భారీ అన్నదానం



కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9.. కాకినాడ లోని రమణయ్యపేట ఏపీఎస్పీ వద్ద గల రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని గురువారం భారీ ఎత్తున అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఏ. దక్షిణామూర్తి మాట్లాడుతూ ధర్మాలన్నిటిలో అన్నదానం ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు. దానికన్నా శ్రేష్ఠమైనది మరేదీ లేదని అన్నారు. సర్వ ప్రాణులను జీవింప చేసేది అన్నమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, ఎస్ .శ్రీ నగేష్ ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బి కె మహేష్ తదితర ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్యకు చెక్

- వెంకటేశ్వర నగర్ లో అందుబాటులోకి 10 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకు
- రోజుకు రెండు పూటల నీటి సరఫరా లక్ష్యం
- పద్మావతి నగర్‌కు కూడా విస్తరణ ప్రణాళిక
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- రూ. 2.9 కోట్ల ఓవర్ హెడ్ ట్యాంకు ప్రారంభం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** స్థానిక 9వ డివిజన్లోని వెంకటేశ్వర నగర్ దాని పరిసర ప్రాంతాలకు ఏళ్ల తరబడి ఉన్న నీటి సమస్యను శాశ్వత పరిష్కారం చూపిం చామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. వెంకటేశ్వర నగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 2,90,60,000 వ్యయంతో నూతనంగా నిర్మించిన 1000 కిలో లీటర్ల (సుమారు 10 లక్షల లీటర్ల) సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్‌ను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మాజీ కార్పొరేటర్ కోసూరి చండిప్రియ, నగర పాలక సంస్థ ఎస్ఈ రీటా, అధికారులు, స్థానిక మహిళల తో కలసి అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఇప్పటి వరకు వెంకటేశ్వర నగర్, బర్మా కాలనీ ప్రాంతాల ప్రజలు తీవ్రమైన త్రాగునీటి సమస్యలను ఎదుర్కొన్నా రని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి నీటి సరఫరా జరగటం వల్ల ప్రెజర్ తగ్గి, రోజుకు ఒక్క సారే నీరు అందుతోందని చెప్పారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఈ కొత్త ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపట్టామని, ఇకపై రోజుకు రెండు పూటలా.. ప్రతి సారి సుమారు గంట పాటు నీటి సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇకపోతే.. పద్మావతి నగర్ ప్రాంతానికి కూడా ఇదే ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేసే అవకాశా లను పరిశీలిస్తున్నామని, అవసరమైన పైపు లైన్ పనులు త్వరలో చేపడతామని తెలిపారు. ఈ ట్యాంక్ ప్రారంభంతో ప్రస్తుతం 1, 2, 10, 11 వార్డుల మధ్య ఉన్న నీటి సరఫరా ప్రెజర్ పెరుగుతుందని చెప్పారు.

మరోవైపు ఇటీవల టింబర్ యార్డ్ వద్ద రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించిన మరో ఓవర్ హెడ్ ట్యాంకును కూడా ప్రారంభించామని, ఈ రెండు ట్యాంక్‌లతో అనేక వార్డులకు శాశ్వత నీటి సమస్య పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని త్రాగునీరు, రోడ్లు, డ్రెయినేజ్ వంటి ప్రాథమిక వసతుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సురక్షితమైన తాగునీరు అందించడమే అమరజీవి జలధార ముఖ్యోద్దేశం

- రూ.850 కోట్లతో సెంట్రల్ డెల్టా లో సుమారు 7 లక్షల మందికి తాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం.
- కొత్తపేట, పి గన్నవరం, రాజోలు, అమలాపురం పార్ట్ నియోజకవర్గాలకు సురక్షిత మంచినీరు అందించే ప్రాజెక్టు ఆత్రేయపురం మండలం లోని వసంత వాడలో ఏర్పాటు చేయడం మన అదృష్టం - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట( మనసులో మాట) ఏప్రిల్ 9..** ప్రతీ ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే అమరజీవి జలధార కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం వసంతవాడలో మెగా వాటర్ ప్రాజెక్టుకు ఆయన కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం.చంద్రబాబు, డిప్యూటీ సీ.ఎం. పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో అమరజీవి జలధార తో రూ.850 కోట్లతో సెంట్రల్ డెల్టాలో సుమారు ఏడు లక్షల మందికి తాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దానిలో భాగంగా సెంట్రల్ డెల్టాకు సంబంధించిన నాలుగు నియోజకవర్గాలకు, 11 మండలాలకు, ఏడు లక్షల మందికి తాగునీరు అందించే హెడ్ వర్క్స్ కార్యక్రమానికి ఆత్రేయపురం మండలం వసంత వాడలో 10 ఎకరాలు స్థలాన్ని రైతుల దగ్గర సేకరించి ప్రాజెక్టు పనులకు గురువారం శంకుస్థాపన జరిగిందని, స్థలం ఇచ్చిన రైతులను సన్మానించి అభినందలను తెలిపారు.లక్షలాదిమందికి సురక్షితమైన తాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు.పి గన్నవరం, రాజోలు, కొత్తపేట,అమలాపురం ప్రాంతాల్లోని ప్రజలందరికీ ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటుతో పాటు ఇప్పటికే ఉన్న వాటర్ ట్యాంక్లు అన్నిటికీ సురక్షితమైన తాగునీరు లింక్ ఆఫ్ చేసే కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ ప్రాజెక్టు మెగా ఇంజనీరింగ్ కంపెనీ చేపట్టడం, ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్, ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని. కోనసీమ ప్రజలకు తాగునీరు అందించే ప్రాజెక్టు కొత్తపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం ఇందుకు వసంతవాడ గ్రామం వేదిక అవడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు మంజూరు చేసిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కూటమి పాలనలో ఆత్రేయపురం మండలానికి మహర్దశ పట్టిందని వ్యాఖ్యానించారు. కోనసీమ తిరుమల వాడపల్లి దేవస్థానం అభివృద్ధి, లొల్లలాకుల పునర్నిర్మాణానికి నిధుల మంజూరు, వసంతవాడలో మెగా వాటర్ ప్రాజెక్ట్ ఏర్పాటు, టెంపుల్ టూరిజం, డ్రాగన్ పడవల పోటీలతో టూరిజం అభివృద్ధి ఇలా అన్ని రంగాల్లో ఆత్రేయపురం మండలం అభివృద్ధిలో దూసుకుపోతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు, మాజీ ఎంపీపీ పిఎస్ రాజు, జనసేన నాయకుడు చేకూరి కృష్ణంరాజు,బిజెపి నాయకులు పాలూరి సత్యానందం, శిష్ట కుటుంబరావు, జగన్మోహిని కేశవ స్వామి ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు ( బాబు)కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే సుస్థిర అభివృద్ధి

- అజోల్లా సాగుపై ఐడియల్ కాలేజీ విద్యార్థులకు అవగాహన




**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 9** .. ఆధునిక వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి సిద్ధమైన పద్ధతులతో అధిక లాభాలు గడించవచ్చని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. జగ్గంపేట, ఏలేశ్వరం మండల పరిధిలోని గ్రామాల్లో ఏపీసీఎన్ఎఫ్ ఫీల్డ్ మానిటరింగ్ టీమ్ సభ్యులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడియల్ కాలేజీ విద్యార్థులు పాల్గొని, తక్కువ ఖర్చుతో పశుగ్రాసాన్ని పెంచుకునే 'అజోల్లా' సాగు విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి తెలుసుకున్నారు.పశువులకు పోషక లక్ష్మి అజోల్లా అనేది నీటిపై పెరిగే ఒక రకమైన నాచు మొక్క. ఇది పశువులు, కోళ్లు మరియు చేపలకు అత్యుత్తమ పోషక ఆహారంగా పనిచేస్తుందని నాగేశ్వరరావు వివరించారు. సాగు విధానం: నీడ ఉన్న ప్రదేశంలో ప్లాస్టిక్ షీట్‌తో చిన్న గుంతను ఏర్పాటు చేసి, అందులో మట్టి, ఆవు పేడ నీటిని కలిపి అజోల్లా విత్తనాలను వేయాలి. కేవలం 10 సెంటీమీటర్ల నీటి మట్టం ఉంటే సరిపోతుంది.విత్తిన 7 నుండి 10 రోజుల్లోనే ఇది నీటిపై పచ్చటి పరుపులా విస్తరిస్తుంది. ఆ తర్వాత ప్రతిరోజూ దీనిని సేకరించవచ్చు. ఎండిన అజోల్లాలో 25-35% ప్రోటీన్లతో పాటు ఖనిజ లవణాలు, అమినో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. రైతులకు చేకూరుతున్న ప్రయోజనాలు ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. అజోల్లాను మేతగా ఇవ్వడం వల్ల పశువులలో పాల దిగుబడి పెరగడమే కాకుండా, పశు గ్రాసం ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. వరి పొలాల్లో ఇది నత్రజనిని స్థిరీకరించి, సహజ ఎరువుగా పనిచేస్తుంది. నేల సారాన్ని పెంచడంతో పాటు తెగుళ్ళను మరియు దోమల వ్యాప్తిని అరికడుతుంది. అజోల్లాను కోసిన తర్వాత నీటితో బాగా శుభ్రం చేసి, పేడ వాసన పోయాక పశువులకు మేపాలని నిపుణులు సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఐడియల్ కాలేజీ విద్యార్థులతో పాటు పలువురు స్థానిక రైతులు, కౌలు రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడమే కాకుండా, పెట్టుబడి లేని వ్యవసాయం సాధ్యమవుతుందని విద్యార్థులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

### పేరవరం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో...

# లేగ దూడల ప్రదర్శనలో పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 9..** ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు గాణభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

దీనిలో భాగంగా కృత్రిమ గర్భధారణ ద్వారా ఒక సంవత్సరం లోపు పుట్టిన 40 పెయ్య దూడల ప్రదర్శన చేపట్టారు. ఈ 40 లేగ దూడలకు ఏలిక పాముల నివారణకు మందును అందించారు. ఈ ప్రదర్శనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఆయా రైతులు సత్తిబాబు, బర్ల త్రిమూర్తులు, నేకూరి కొండయ్య లకు సంబంధించిన పెయ్య దూడలకు బహుమతులు అందజేశారు. ప్రదర్శనకు వచ్చిన అన్ని దూడలకు కాల్షియమ్, లివర్ టానిక్స్, మినరల్ బ్లాక్స్ అందించారు. ఈ కార్యక్రమం లో పశు గణాభి వృద్ధి డిప్యూటీ డైరెక్టర్ కాంతారావు, ఎంపీటీసీ బొడ్డు సూరిబాబు కర్రి సుబ్బారావు, అవసరాల సూర్యప్రకాశరావు, కర్రి సూర్యప్రకాశరావు, సొసైటీ డైరెక్టర్ వేమగిరి సత్యానందం, బర్ల అర్జునుడు,ప్రత్తిపాడు సహాయ సంచాలకులు డాక్టర్ చిక్కం బాల చంద్ర యోగీశ్వర్, పశువైద్య శాస్త్రచికిత్స సహాయకులు , డాక్టర్ ఈ సతీష్ కుమార్, సాయి కృష్ణ, టి వి కళ్యాణి, సిబ్బంది వంశీ, హుస్సేన్, చంద్రరావు, రాజు, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట



వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం లో

# అభివృద్ధి పనులకు శ్రీకారం

**కొత్తపేట (మనసులో మాట) ఏప్రిల్ 9..** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. సుమారు రూ.1 కోటి 75 లక్షల వ్యయంతో 8.88 సెంట్ల భూమిలో నూతన పార్కింగ్ స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ పనుల్లో భాగంగా భూమి ఫిల్లింగ్, లెవెలింగ్ చేసి భక్తులకు సౌకర్యవంతమైన పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.94 లక్షల 50 వేల అంచనాతో 200 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ నీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు ఈ 200ఖూ నీటి ట్యాంక్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి,భక్తుల సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సలాది నాగేశ్వరావు, చలుమూరి రాంబాబు, తమ్మన సాయి ప్రసాద్, సరేళ్ల సరిత, పెండ్యాల భవాని, యల్లమిల్లి చంద్రకుమారి, చింతపల్లి సత్యనారాయణ, గంగవరపు పద్మావతి, దాలిపర్తి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నారై కళ్లేపల్లి రాజేష్ ని పరామర్శించిన

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 9..** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఎన్నారై కళ్లేపల్లి రాజేష్ కుటుంబాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే,జ్యోతుల నెహ్రూ గురువారం కాట్రావులపల్లి రాజేష్ స్వగృహంలో ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇటీవల కళ్లేపల్లి రాజేష్ మాతృమూర్తి కళ్లేపల్లి అచ్యుతం ఇటీవలే మరణించగా, వారి నివాసానికి వెళ్లి అచ్యుతం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రాజేష్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోముసిరెడ్డి నాగేశ్వరావు, సుంకర సీతారామయ్య కంటే రామారావు, బిక్కిన బాబి, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, పప్పు గణేష్ కాకరపల్లి కామేశ్వరరావు, జ్యోతుల రామకృష్ణ, చింతల నాని, జగ్గంపేట ఎస్సై రఘునాధరావు, సూరి మిల్లి సత్తిబాబు, కల్లేపల్లి మల్లిబాబు, జన్నెల శంకర్ కాట్రాలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బీసీ హక్కుల సాధనే లక్ష్యంగా..

# బీసీ ధర్మ దీక్ష..

**- బీసీవై పార్టీ ఆధ్వర్యంలో రాజమండ్రి జీటీఆర్ ఆర్టీఓ సమీపంలో రిలే దీక్షలు**

**- బీసీ సోదరులంతా కదలి రావాలని పీఏసీ సభ్యుడు అత్తిలి రాజు పిలుపు**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** బీసీ హక్కుల సాధనే ప్రధాన లక్ష్యంగా బీసీవై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బీసీ ధర్మ దీక్ష"కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బీసీవై రాష్ట్ర పీఏసీ సభ్యుడు అత్తిలి రాజు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని జీటీఆర్ ఆర్టీఓ కార్యాలయ సమీపంలో బీసీవై నేత అత్తిలి రాజు నేతృత్వంలో 'బీసీ ధర్మ దీక్ష' పేరిట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బీసీవై సిటీ కన్వీనర్ వనుము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పీఏసీ సభ్యుడు అత్తిలి రాజు మాట్లాడుతూ..

"బీసీ వర్గాల హక్కుల కోసం జరుగుతున్న ఈ ధర్మ దీక్ష చారిత్రాత్మక పోరాటంగా అభివర్ణించారు. ప్రభుత్వాలు మారినా, బీసీల సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయన్నారు. విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిథ్యం వంటి కీలక అంశాల్లో బీసీలకు తగిన న్యాయం జరగడం లేదని అత్తిలి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీవై రాష్ట్ర మహిళ కో-కన్వీనర్ నాగేశ్వరీ శ్రీ మాట్లాడుతూ బీసీ వర్గాలు ఇక మౌనంగా ఉండకూడదన్నారు. తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని, బీసీవై పార్టీ ఎప్పుడూ బీసీల పక్షాన నిలుస్తుందని అన్నారు. ఆ పార్టీ జిల్లా యూత్ కన్వీనర్ నీలపాల సాయి మణికంఠ మాట్లాడుతూ "ఈ ధర్మ దీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ మద్దతు లభిస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీల ఐదు కీలక డిమాండ్లను అమలు చేయాలని కోరారు. బీసీవై నగర కన్వీనర్ వనుము శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించని పక్షంలో తమ పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చేపట్టే ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా మరింత తీవ్రంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గౌతమ్, సాయి, నాగేంద్ర, గోవింద్ తదితరులు పాల్గొనగా, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై మద్దతు ప్రకటించారు.

# భారతీయ హోమియోపతి ప్రాధాన్యం



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9** భారత దేశంలో వైద్యరంగం అనేక విధానాలలో సమృద్ధిగా అభివృద్ధి చెందింది. సంప్రదాయ వైద్య విధానాలలో హోమియోపతి ప్రజల విశ్వాసాన్ని సంపాధించిన ఒక ముఖ్యమైన వైద్య పద్ధతి. 1973లో భారత ప్రభుత్వం హోమియోపతిని ఒక జాతీయ వైద్య విధానంగా గుర్తించింది. దీని విద్య ప్రాక్టీసు నియంత్రించడానికి సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హోమియోపతి వంటి సంస్థలను ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వశాఖ ద్వారా హోమియోపతి అభివృద్ధికి మరియు పరిశోధనలకు భారీగా నిధులు కేటాయిస్తుంది. జాతీయ హోమియో దినోత్సవం ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీన ప్రపంచ హోమియోపతి దినోత్సవం జరుపుకుంటారు. గురువారం హోమి యోపతి వైద్య విధాన స్థాపకుడు డా. క్రిస్టియన్ ఫ్రెడరిచ్ సామ్యూల్ హనీమాన్ జన్మదినం సందర్భంగా నిర్వహించబడుతుంది. హోమియోపతి సిమిలియా సిమిలిబస్ క్యూరెంటర్ అనే సిద్ధాంతంపై ఆధారపడి ఉంటుంది. అంటే సమానమైనది సమానాన్ని నయం చేస్తుంది అనే అర్థం ఈ సూత్రం ప్రకారం ఒక పదార్థం ఆరోగ్యవంతుడిలో కలిగించే లక్షణాలను అదే పదార్థం తక్కువ మోతాదులో రోగిలో ఉన్న అదే లక్షణాలను తగ్గించడానికి ఉపయోగిస్తారు.హోమియోపతి ఔషధాలు సహజ సిద్ధమైన మూల పదార్థాల నుండి తయారవుతాయి. ఇవి చాలా చిన్న మోతాదులో ఇవ్వబడటం వల్ల దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయి. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు వంటి సున్నిత వర్గాలకు ఇది సురక్షితంగా ఉపయోగించవచ్చు.

హోమియోపతి వైద్య విధానం ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం వ్యాధి లక్షణాలను మాత్రమే కాదు, రోగిని మొత్తం వ్యక్తిగా పరిగణిస్తుంది. రోగి యొక్క శారీరక, మానసిక భావోద్వేక స్థితులను సమగ్రంగా విశ్లేషించి వ్యక్తిగతంగా అనుకూలమైన ఔషధాన్ని నిర్ధారించడం దీని ముఖ్య లక్షణం. అందువల్ల ఒకే వ్యాధికి వివిధ వ్యక్తులకు వేర్వేరు ఔషదాలు ఇవ్వబడతాయి. ఈ విధానం రోగిని పూర్తిగా ఆరోగ్యవంతుడిగా మార్చడంపై దృష్టి పెడుతుంది.భారత దేశంలో హోమియోపతి ప్రాధాన్యం రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా తక్కువ ఖర్చుతో సులభంగా అందుబాటులో ఉండే ఈ వైద్య విధానం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో సమానంగా ప్రాచుర్యం పొందింది. ఆర్థికంగా బలహీన వర్గాలకు ఇది ఎంతో ఉపయోకరంగా ఉంటుంది. చాలా సందర్భాల్లో దీర్ఘకాలిక వ్యాధులు, అలెర్జీలు, చర్మ సమస్యలకు హోమయోపతి మంచి పరిష్కారం అందిస్తుంది. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, కాలుష్యం మరియు అనారోగ్యకరమైన అలవాట్లు వల్ల వచ్చే సమస్యలకు హోమియోపతి ఒక సమగ్ర పరిష్కారంగా మారుతోంది. ఇది శరీర రోగ్యనిరోధక శక్తిని పెంచి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడంలో కూడా హోమియోపతి కీలకంగా పనిచేస్తుంది. ముగింపుగా భారతీయ హోమియోపతి తక్కువ ఖర్చుతో సురక్షితంగా వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా చికిత్స అందించే సమర్థవంతమైన వైద్య విధానం. ఇది భారతదేశ ఆరోగ్య రంగంలో ఒక ముఖ్యమైన స్థానం సంపాదించి ప్రజల ఆరోగ్యానికి విశేషంగా దోహదపడుతోంది. భవిష్యత్లో మరింత పరిశోధన అభివృద్ధి ద్వారా హోమియోపతి మరింత ప్రభావవంతంగా మారే అవకాశాలు ఉన్నాయి.



# ముక్కామల శ్రీ శ్రీధర్ స్వామీజీ ఆశీస్సులు పొందిన కోట రామ ప్రసాద్

**నిడదవోలు (మనసులో మాట)/పెరవలి ఏప్రియల్ 8..** తూర్పు గోదావరి జిల్లా, పెరవలి మండలం, ముక్కామల గ్రామం లోని శ్రీ శ్రీధర్ స్వామీజీ ఆశ్రమంలో రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్, గేయ రచయిత కోట రామ ప్రసాద్ స్వామీజీని కలిసి వారి ఆశీస్సులు పొందారు. తాను క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా టీవీ, సినీ రంగాలలో నటిస్తున్నాననీ, అలాగే టీవీ సీరియల్స్, సినిమాలకు గేయాలు వ్రాస్తున్నాననీ స్వామీజీ కి కోట రామ ప్రసాద్ వివరించారు. 2027 వ సంవత్సరంలో రాబోయే పుష్కరాలకు సంబంధించి కూడా గేయాలు వ్రాస్తున్నట్లు కోట రామ ప్రసాద్ శ్రీ శ్రీధర్ స్వామీజీ కి వివరించారు.

# 14న దళితుల ఐక్యతా ర్యాలీకి తరలిరండి..

## - అంబేడ్కర్ జయంతిని మద్య నిషేధ దినోత్సవంగా ప్రకటించాలి..

## - గుబ్బల రాంబాబు, అజ్జరపు వాసు డిమాండు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యవేదిక, అంబేద్కర్ సేవా కేంద్రం సంయుక్త నిర్వహణలో ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 14న దళితుల ఐక్యతా ర్యాలీగా నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకుడు, అంబేద్కర్ సేవా కేంద్రం వ్యవస్థాపక చైర్మన్ గుబ్బల రాంబాబు, కన్వీనర్, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో స్థానిక లాలాచెరువు స్వర్ణాంధ్ర సేవా సంస్థ ప్రాంగణంలో ర్యాలీ నిర్వహణకు సంబంధించిన సన్నాహక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమ గోడ పత్రిక, ఫ్లెక్సీలను, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆస్క్ చైర్మన్ గుబ్బల రాంబాబు మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలో అది పెద్ద పండుగగా అంబేడ్కర్ జయంతిని ప్రపంచమంతా జరుపుకుంటున్నారన్నారు. జయంత్యోత్సవ ర్యాలీ ఈ ఏడాది 6వ సంవత్సరం స్థానిక క్వారీ మార్కెట్ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం నుంచి గోకవరం బస్టాండు వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు జరుగుతుందన్నారు. ఈ ర్యాలీకి ఐక్యతా ర్యాలీ అని పేరు పెట్టామన్నారు. ఈ ఐక్యతా ర్యాలీలో రాజమండ్రి సిటీ, రూరల్ పరిసర ప్రాంతాలతో ఉభయ గోదావరి జిల్లాల నుంచి అంబేద్కర్ వాదులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. దేశంలో, ముఖ్యంగా రాష్ట్రంలో దళితులు, దళిత క్రైస్తవులపై దాడులు, వివక్ష అన్ని చోట్లా ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేడ్కర్ ఇచ్చిన.. రాజ్యాంగం కల్పించిన హక్కులపై కూడా దాడులు జరగడం బాధాకరమన్నారు. దళితులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా మద్య నిషేధ దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. జరుగుతున్న దాడులు, హక్కులకు కలుగుతున్న భంగంపై అంబేద్కర్ సూచించిన (ప్రెజర్ పాలిటిక్స్ ద్వారా) వత్తిడితో కూడిన పోరాటాల ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ క్రిస్టియన్ సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి అంబేద్కర్ సేవా కేంద్రం ద్వారా ప్రయత్నిస్తామన్నారు. అజ్జరపు వాసు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ మంగళవారం ఉదయం దళిత పేటల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకుని, మధ్యాహ్నం 3 గంటలకు నగరంలో జరిగే ర్యాలీకి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ మేధావి అంబేడ్కర్ పేరుతో అమెరికాలో సైతం మ్యూజియం, అంబేడ్కర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటుచేయటం దేశం గర్వించదగ్గ అంశం అన్నారు. దళిత ఐక్యత ర్యాలీని జయప్రదం చేయటం ద్వారా దళితులు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు దువ్వాడ రాజా, ఆరే రాము, మామిడి శ్రీనివాసరావు, పోలుపల్లి సురేష్, గారా త్రినాధ్, చెక్కా నవీన్, తోడేటి రాజా, తోడేటి రాహుల్, కొమారపు సురేష్, సందీప్, జయరాజ్, ఉల్లం పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్ నియోజకవర్గం బడ్జెట్ అవుట్రీచ్ ప్రోగ్రామ్




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9..** 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అవుట్రీచ్ ప్రోగ్రామ్ సమావేశం గురువారం కాకినాడ రూరల్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి కాకినాడ రూరల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఆర్డీవో ఎస్.మల్లి బాబు హాజరై, ప్రభుత్వం కేటాయించిన నిధుల వినియోగాన్ని సమీక్షించారు. వివిధ శాఖల బడ్జెట్ అమలుపై చర్చించారు. 29 శాఖలకు చెందిన అధికారులు హాజరైన ఈ సమావేశంలో తమ శాఖలకు సంబంధించిన బడ్జెట్ వివరాలను మరియు వ్యయ ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎస్ మల్లి బాబు మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని శాఖలు నిధులను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, పరిశ్రమలు, విద్య, మహిళా సంక్షేమం & వృద్ధుల సంక్షేమం, వ్యవసాయం, ఉద్యానవనం, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, పశుసంవర్ధక శాఖలకు గణనీయమైన నిధులు కేటాయించబడినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సంక్షేమ పథకాలైన సూపర్ సిక్స్ పథకాలు ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం-2, స్త్రీ శక్తి గురించి కూడా వివరించారు. ఈ పథకాలు 20262027 అభివృద్ధి ప్రణాళికలో కీలక భాగమని, సమాజంలోని వివిధ వర్గాలకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. శాఖల మధ్య సమన్వయం, పారదర్శకత మరియు బాధ్యతాయుత వ్యవహారాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. నిధుల సరైన వినియోగంతో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. బడ్జెట్ అవుట్రీచ్ ప్రోగ్రామ్ కేవలం ఆర్థిక సమీక్ష మాత్రమే కాకుండా, రాష్ట్ర బడ్జెట్‌పై అవగాహన కల్పించడంలో మరియు శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. స్థానిక స్థాయిలో నిధుల సద్వినియోగం జరిగేలా ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఈ సమావేశంలో వివిధ శాఖల నియోజకవర్గ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం తగదు



**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 9..** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు ఆర్టీసీ డిపోను నిర్వీర్యం చేస్తున్న ఆర్టీసీ అధికారులు. ఆందోళన వ్యక్తం చేసిన నిడదవోలు ఆర్టీసీ డిపో సాధన సౌకర్యాల పోరాట కమిటీ కన్వీనర్ జువ్వల రాంబాబు రోజు రోజుకి డిపో అభివృద్ధి అవుతుందని ఎదురు చూస్తున్న ప్రజలకు ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం "కొండనాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్లుగా ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంగా ఉందని రాంబాబు విమర్శించారు. నిడదవోలు డిపోలో 2006కి ముందు 78బస్సులు ఉండేవి ఇప్పుడు 34బస్సులు మాత్రమే ఉన్నాయి అందులో సగం కాలం చెల్లిన బస్సులు తిప్పుతున్నారు అని నర్సాపురం సర్వీసులు కుదింపు విజయవాడ పల్లె వెలుగు సర్వీసులు రద్దు చేశారు. విశాఖ పట్నం ఉదయం పూట సర్వీసు రద్దు ఏలూరు భీమవరం సర్వీసులు రద్దు డిపోలో ఒక్క ఎక్స్ప్రెస్ బస్ లేదు. ఎంత దారుణం అంటే హైద్రాబాద్ వెళ్ళిన ఎక్స్ప్రెస్ ఉదయం తిరిగి వచ్చిన వెంటనే ఆ బస్ ను మెయింటెనెన్స్ చెయ్యకుండా పోలవరం పంపి తిరిగి సాయంత్రం ఆ బస్సునే ఎటువంటి మెయింటెనెన్స్ చెయ్యకుండా హైద్రాబాద్ కు పంపించి ప్రయాణికుల భద్రత సౌకర్యాలు లేకుండా చెయ్యటం ద్వార అధికారులనిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం కనిపిస్తుందని రాంబాబు విమర్శించారు. ఇచ్ఛాపురం విజయవాడ కు ఎక్స్ప్రెస్ సర్వీసులు నడపాలని రాంబాబు డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యం చూస్తే డిపో మూసివేస్తారేమో అని ప్రజలకు అనుమానాలు వస్తున్నాయి అని డిపో పరిస్థితి పై రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకెళుతున్నట్లు స్క్రాప్ బస్సులు బయటకు పంపేటప్పుడు రీప్లేస్ చెయ్యకుండా బస్సులు పంపకూడదని అధికారులను రాంబాబు డిమాండ్ చేశారు.



### భవిష్యత్తు తరాలకు ఆరోగ్యభరితమైన

# జీవితం అందించాలి

### - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** మన భవిష్యత్తు తరాలకు ఆరోగ్యభరితమైన జీవితం అందించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక ఐసీడీఎస్ ఆవరణలో నిర్వహించిన పోషణ్ పఖ్వాడా కార్యక్రమం, గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణ్ పఖ్వాడా కార్యక్రమం ఒక సాధారణ కార్యక్రమం కాదు... ఇది మన భవిష్యత్తు తరాలకు ఆరోగ్యభరితమైన జీవితం అందించే మహత్తర ఉద్యమమన్నారు. ఒక దేశం బలంగా ఉండాలంటే... ఆ దేశపు పిల్లలు బలంగా ఉండాలి. పిల్లలు బలంగా ఉండాలంటే... తల్లుల ఆరోగ్యం బాగుండాలి... అందుకే పోషణ్ పఖ్వాడా - "సంపూర్ణ పోషణ - సంపూర్ణ భారతం" అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు.

మన రాజమహేంద్రవరం నగరంలో కూడా, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు సరైన పోషకాహారం అందించడంలో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది అందరూ కలసి గొప్ప సేవ చేస్తున్నారని, ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే వాసు అభినందనలు తెలియజేశారు.

ప్రతి తల్లి తన బిడ్డకు పోషకాహారం ఇవ్వాలి.. ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలి.. ప్రతి గ్రామం, ప్రతి వార్డు పోషణలో ఆదర్శంగా నిలవాలి.. ఇది ప్రభుత్వం ఒక్కటే చేయలేని పని... ఇది మన అందరి బాధ్యత అని సూచించారు.

పిల్లలు అనారోగ్యానికి గురి కాకుండా ఉండాలంటే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలని సంప్రదాయ ఆహారానికి దగ్గరగా ఉండాలి.. పాలు, గుడ్లు, పప్పులు, ఆకుకూరలు ఇవే మన నిజమైన బలమన్నారు. పోషణ్ పఖ్వాడా సందేశం ప్రతి ఇంటికీ చేరాలని, ప్రతి తల్లికి అర్థం కావాలి... ప్రతి పిల్లవాడికి లాభం చేకూరాలని పిలుపునిచ్చారు. చివరిగా.. "ఆరోగ్యమే మహాభాగ్యం" అని మన పెద్దలు చెప్పారు... ఆ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, పిల్లలు వారి తల్లులు పాల్గొన్నారు.

### రాజేంద్ర నగర్ ఎంపీపీ పాఠశాలకు

# వాటర్ ప్యూర్ ఫైర్ వితరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** నగరంలోని రాజేంద్ర నగర్ మండల పరిషత్ పాఠశాలకు రక్షిత మంచినీటిని అందజేయాలనే ఉద్దేశంతో వాటర్ ప్యూరి ఫైర్ అందజేశారు. కొల్లి రాజన్ బాబు, శాంత కుమారీల మనవరాలు, సందీప్ రాజన్, అనూషా దంపతుల కుమార్తె చిరంజీవి అవ్యక్త రాజన్ రెండవ పుట్టిన రోజు సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎమ్సీ సభ్యులు, ది పీఎంపీ జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం మాజీ కార్పొరేటర్ నక్కా చిట్టిబాబు చేతుల మీదుగా ఈ వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జేడీఐజే డానియల్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఇలా ముందుకు వచ్చి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమి జీవ కారుణ్య సంఘం డైరెక్టర్ గూటాల సంజీవ్, జనసేన నాల్గవ వార్డు ఇంచార్జ్ గుంటముక్కల సోమ శేఖర్, ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి, సరళాదేవి, శివయ్య, సుబ్రహ్మణ్యేశ్వరరావు లతో పాటు వాసంశెట్టి కృష్ణవేణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల వైవిధ్యాన్ని అవలంబించాలి

## - ప్రకృతి వ్యవసాయంపై అవగాహనకు జిల్లా స్థాయి టీఓటీ కార్యక్రమం
## - పంటల వైవిధ్యంతో రైతుల ఆదాయం పెంపుపై కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** రైతులు కేవలం వరి పంటలపైన మాత్రమే ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని అవలంబించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టీఓటీ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా హాజరై ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి పంటలపై మాత్రమే ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని అవలంబించాలని సూచించారు. ముఖ్యంగా బోర్‌వెల్ ఆధారిత ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి ఉద్యాన పంటలు, పూల పంటలు, ఆయిల్ పామ్ వంటి పంటల వైపు మళ్లితే రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి యొక్క సారవంతత తగ్గిపోతుందని, ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగు పడుతుందని కలెక్టర్ తెలిపారు. పీఎండీఎస్ వంటి సహజ ఇన్పుట్‌ల వినియోగం ద్వారా యూరియా అవసరం తగ్గి, రైతుల ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అమలు చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతులను నేర్చుకుని వాటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని, తమ అనుభవాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ కూరగాయల సాగును అంగన్‌వాడీలతో అనుసంధానం చేసి పిల్లలకు పోషకాహారం అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పౌల్ట్రీ లిట్టర్ వంటి సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. కాలువల శుభ్రత, నీటి సరఫరా మెరుగుదల ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు, ఏఓలు, వీహెచ్‌ఏలు, వీఏఏలు, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం విస్తరణకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులు, సిబ్బంది సంకల్పం వ్యక్తం చేశారు.



## ఎబిఎన్ రాధాకృష్ణపై టూటౌన్ లో వైసీపీ ఫిర్యాదు

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9..** ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ఎబిఎన్లో కొత్త పలుకు పేరుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీని పార్టీ నాయకుల భార్యలను అభ్యంతకర భాషతో దూషించారని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నాయకులు కాకినాడ టూ టౌన్ పోలీసు స్టేషన్ సీఐ అప్పలనాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చేసిన తప్పుకు రాధా కృష్ణ క్షమాపణ చెప్పాలని నిరసన వ్యక్తం చేశారు. ఎబిఎన్ రాధాకృష్ణ, ప్రచారం చేసిన వ్యక్తుల అందరిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి ఆధ్వర్యం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర విద్యాసాగర్, మాజీ మేయర్ శివ ప్రసన్న, వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యర్రవరం ఐసిడిఎస్ సెంటర్ 5 లో 8వ పోషణ పక్వాడ లాంఛనంగా ప్రారంభించిన ప్రత్తిపాడు సిడిపిఓ పద్మావతి



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 9..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో 8 వ పోషణ పక్వాడ కార్యక్రమమును సిడిపిఓ పద్మావతి యర్రవరం సెక్టార్ సెంటర్ 5 లో లాంచనంగా గురువారం ప్రారంభించారు.

ఈ నెల 9 నుండి 23 తేదీ వరకూ ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ పరిధిలో సాక్షశీ అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ బాలింతలు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం బాలింతలకు పోషక పదార్థాలను అందించారు.

ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ చిన్నారులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే ప్రక్రియ అంగన్వాడి కేంద్రాల ద్వారానే ప్రారంభ మవుతుందని అన్నారు. చిన్నారులకు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చేసరికి మెదడు 80శాతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు వ్యసనాలైన ఐస్క్రీం చక్కెర వంటి పదార్థాలకు స్క్రీన్ టీవీ మొబైల్ ఫోన్ వంటి వాటికి దూరంగా ఉంచాలని తెలిపారు. తమ తమ పిల్లలకు ఇంటి లోపల బయట ప్రదేశాలలో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు దీని ద్వారా శారీరక నైపుణ్యాలు మెరుగుపడతాయని సామాజిక భావోద్వేగా వికాసం పెరుగు తుందని సూచించారు. మంచి పోషకాలు అందించాలని దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. నవచేతన పుస్తకాలను పంపిణీ చేశారు. వాటిలో విషయాలను పిల్లలతో చర్చించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి చక్రవేణి, టీచర్ ఎస్ ఎల్ వి నాగమణి, పలువురు గర్భిణీలు బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి దినపత్రికలో వేమూరి రాధాకృష్ణ అభ్యంతరకర వ్యాఖ్యలు

### - మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఫైర్



**తుని, (మనసులో మాట) ఏప్రియల్ 09..** ఆంధ్రజ్యోతి ఏబీఎన్ మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ ఆంధ్రజ్యోతి పత్రికలో కొత్త పలుకు పేరుతో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని మాజీ మంత్రి కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా మండిపడ్డారు. కాకినాడ జిల్లా, తునిలో వైసీపీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఎండి రాధాకృష్ణపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాధాకృష్ణ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, క్యాడర్ హృదయాలను గాయపరిచేలాగా వారి కుటుంబాలను ఇబ్బంది పెట్టేలా ఉన్నాయని ధ్వజమెత్తారు. వైసీపీకి చెందిన నేతలను టార్గెట్ చేస్తూ తప్పుడు వార్తలు రాస్తున్నారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రజలను డైవర్ట్ చేయడానికి ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాస్తుందని, నేతల వ్యక్తిగత జీవితంపై అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని, జగన్ ప్రస్తావించిన మావిగన్ నుంచి ప్రజలను డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం ఇష్టం లేక జగన్ విశాఖపట్టణాన్ని రాజధానిగా చేయాలని అనుకున్నారని కానీ సీఎం చంద్రబాబు ప్రతి స్కీమ్ లో స్కామ్ వెతుకుతుంటారని, అందుకే అమరావతి పేరుతో కోట్ల రూపాయలు దోచుకోవడానికి చూస్తున్నారని అన్నారు.

## సోలార్ రూఫ్‌టాప్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీష దేవి



**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 9..** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం మండల కేంద్రమైన అడ్డతీగల లో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సినిమాహాల్ కోలనీలో ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్‌టాప్ విద్యుత్ యూనిట్‌ను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అడ్డతీగల మండలంలో 538 సర్వీసులు ఇవ్వడం జరిగిందని సర్వీస్ టు కె డబ్ల్యూ. కెపాసిటీ టోటల్ మండల్ వన్ మెగా వాట్ జనరేషన్ చేసినట్లు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరగాలని, సౌర విద్యుత్ ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు.

తద్వారా సామాన్యులపై విద్యుత్ భారము తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి టిడిపి మండల ప్రెసిడెంట్ జర్తా వెంకటరమణారెడ్డి. బీర బాలయోగి. గొర్ల సాగర్. కూటమి నాయకులు ఎలక్ట్రికల్ ఈ ఈ బీ.వీ. రమణ రంపచోడవరం రూరల్ ఏడి గోపాలకృష్ణ. అడ్డతీగల ఎలక్ట్రికల్ ఏఈ పిట్ట సుదర్శన్. అడ్డతీగల టౌను లైన్మెన్ సుబ్రహ్మణ్యం. హెల్పర్ లోవరాజు. ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## యనమలకు సంపూర్ణ ఆరోగ్యం

**తుని,( మనసులో మాట) ఏప్రియల్ 09..** తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని మాజీ ఆర్థిక మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తెలిపారు. ఈమేరకు తేటగుంట క్యాంప్ కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. 15 రోజుల కిందట హైదరాబాద్‌లోని సింధూ హాస్పిటల్ లో యనమలకు వైద్య పరీక్షలు జరపగా డాక్టర్ సోమరాజు యాంజియో గ్రామ్ చేయగా ఆయన సూచన మేరకు ఏఐజి హాస్పటల్ లో డాక్టర్ రాజీవ్ మీనన్ యనమలకు విజయవంతంగా హార్ట్ స్టంట్ చేయడం జరిగింది. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఇప్పుడు యనమల సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. తన ఆరోగ్యం గురించి ఎవరూ ఆందోళన చెందవల్సిన అవసరం లేదని, త్వరలోనే ప్రజలను నేరుగా కలుస్తానని యనమల ఆ ప్రకటనలో తెలిపారు.



ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి లో వివేకానంద సేవా సమితి హస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ల ఆధ్వర్యంలో

# గర్భిణీలకు భోజనాలు పంపిణి

**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 9..** ఏలేశ్వరం లో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు భోజనాలను వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు,ఆస్పత్రి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ టిడిపి యువ నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణ స్వామి లు హాజరై భోజనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ప్రతినెల తొమ్మిదో తారీఖున గర్భిణీ స్త్రీలకు దాతల సహకారంతో భోజనాలను ఏర్పాటు చేయడం జరుగు తుందని గురువారం ముమ్మిడిశెట్టి మణికంఠ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సాయంతో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు.

ఇప్పటికే ఆస్పత్రి ఆవరణలో ప్రతి సోమవారం మజ్జిగ చలివేంద్రం గా ఏర్పాటు చేసి పింపిణీ చేస్తున్నామని, ప్రతిరోజు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేసిన వివేకానంద సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో రోగులకు అందించడం జరుగు తుందన్నారు. వివేకానంద సేవా సంస్థ సంయుక్తం గా వీటిని ఏర్పాటు చేసే సేవలను వారు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ కు, వాగు రాజేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆస్పత్రి సూపర్డెంట్ రమేష్,కూటమి శ్రేణులు బుగతా శ్రీను,సామంతులు గోపి,ఎండగుండి నాగబాబు,అనంతారపు రాజు,గొల్లపూడి త్రిమూర్తులు,స్కూల్ చైర్మన్ శ్రీను,శంకర్,చలంచర్ల నాగేశ్వరరావు,వాగు బద్రిష్,ఆస్పత్రి సిబ్బంది చక్రవర్తి,ప్రమీల, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు ప్రారంభం

**- పిల్లల్లో స్క్రీన్ టైమ్ తగ్గించడమే లక్ష్యం**



**తాళ్లరేవు, (మనసులో మాట) ఏప్రిల్ 9:** మండల పరిధిలోని గాడిమొగ పీహెచ్సీలో సీడీపీఓ వై .శ్రీదేవి ఆధ్వర్యంలో 8వ "పోషణ్ పక్వాడ" మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తల్లి, శిశు పోషణ గర్భవతులకు, వారి సహాయకులకు గర్భాదారణ సమయంలో ఆహారం మరియు సంరక్షణ, గర్భవతుల పరీక్షల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు ఈ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భాధారణలో సరైన బరువు పెరుగుదల పుట్టిన వెంటనే తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత గురించి ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలు ఇవ్వడము సరైన వయస్సులో అంటే 7 వ,నెల నుండి అనుబంధ పోషక ఆహారం ప్రారంభించడం, ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లపై అవగాహన కల్పించారు. సమాజంలో నో స్క్రీన్ అవర్, లేదా కుటుంబంతో ఆట సమయం కార్యక్రమాల నిర్వహణ గురించి కుటుంబ సభ్యులతో తాతలు, అమ్మమ్మలు వాళ్లతో సమయాన్ని గడపడం వల్ల పిల్లలు స్క్రీన్ నుంచి దూరంగా ఉండడానికి సహాయం పడుతుందని, పిల్లల్లో ఆటలు శారీరక వ్యాయామాలు, క్రీడలు , యోగా వాటి యొక్క ప్రాముఖ్యతనువివరించారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించే పోషన్ పక్వాడా కార్యక్రమాల ద్వారా పిల్లలకు మంచి అలవాట్లు నేర్పడం ఈ పక్షోత్సవాల్లో చిన్నారులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ఖరీఫ్ సీజన్లో సిఎంఆర్ పూర్తి చేయని రైస్ మిల్లర్లు తక్షణం సమర్పించాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9..** జిల్లాలో గత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పూర్తి చేయని రైస్ మిల్లర్లు తక్షణమే సమర్పించాలని, జిల్లాలో ప్రారంభమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మిల్లర్లను కోరారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్ల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జేసీ అపూర్వ భరత్ హాజరై, ఖరీఫ్ సీఎంఆర్ పెండింగ్ క్లియరెన్స్, బ్యాంకు గ్యారంటీల సమర్పణ, 2026 రబీ ధాన్యం కొనుగోళ్లలో కనీస మద్దతు ధర అమలు తదితర అంశాలపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. జిల్లాలో ప్రారంభమైన 2026 రబీ సీజను ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజనుకు సంబంధించి జిల్లాలో 120 రైస్ మిల్లులు ఇంకా 57345 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం సమర్పించాల్సి ఉందన్నారు. ఈ బియ్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జేసీ రైస్ మిల్లర్లను ఆదేశించారు. అలాగే మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు సకాలంలో చెల్లించి, సరఫరా వ్యవస్థను పారదర్శకంగా కొనసాగించాలని సూచించారు. సాంకేతిక, పరిపాలనా సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలో ఈ నెల 4 నుంచి కొన్ని మండలాల్లో 2026 రబీ సీజను ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని, ఈ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని జేసీ తెలిపారు. జిల్లాలో సుమారుగా ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇందుకు తగిన విధంగా రైస్ మిల్లర్లు సన్నద్ధం కావాలని ఆయన తెలిపారు. రైతు సేవ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని, మిల్లర్లు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలకు అవసరమైన గోనె సంచులను సకాలంలో అందించాలన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వాహనాలకు తప్పనిసరిగా జీపీఎస్ ఉండలని, ఈ వాహనాలన్నిటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రైతుల నుంచి తరలించిన ధాన్యం రైసు మిల్లుల వద్ద ఎక్కువ సమయం వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు వాహనాలను ఖాళీ చేసి పంపించాలన్నారు. ధాన్యం తరలింపులో ఆలస్యం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం తమ రైస్ మిల్లుకు చేరిన తరువాత తప్పనిసరిగా ఆన్ లైన్ ఎక్నాలెడ్జ్మెంట్ స్లిప్పు ఇవ్వాలని జేసీ తెలిపారు. రైస్ మిల్లులకు దగ్గరగా ఉన్న వేబ్రిడ్జిలు అన్ని సక్రమంగా పనిచేసేలా లీగల్ తనిఖీలు చేయాలని మెట్రాలజీ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు నిర్దేశిత రిజిస్టర్లు, ఆన్ లైన్ రికార్డ్స్ సక్రమంగా నిర్వహించాలని, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధర దక్కేల చూడాలని జేసీ అపూర్వ భరత్ తెలిపారు. రైస్ మిల్లర్లు తమ దృష్టికి తీసుకువచ్చిన అంశాల పరిష్కారానికి కృషి చేస్తాభని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవులా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్. సత్యనారాణ రాజు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాశరావు, వ్యవసాయ శాఖ అధికారులు ఇతర రైస్ మిల్లర్ల ప్రతినిధులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం

**-హుకుంపేట హైస్కూల్ లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల...**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** రుచికరమైన, నాణ్యత కలిగిన భోజనాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందిస్తోందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గురువారం రూరల్ మండలం హుకుంపేట జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణ ప్రక్రియను ఎమ్మెల్యే గోరంట్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో నూతన విధానాలతో ముందుకు వెళు తోందని, విద్యార్థులకు అందించే స్కూల్, యూనిఫామ్స్, బ్యాగ్స్, పుస్తకాలు, బూట్లు మంచి నాణ్యత కలిగినవి అందిస్తున్నారని తెలిపారు. మంచి వాతావరణంలో పాఠశాలలను నడిపిస్తూ అధునాతన టెక్నాలజీ వినియోగిస్తూ విద్యా బోధన చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 'తల్లికి వందనం' హామీని అమలు చేస్తూ ఒకే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా సరే ప్రతి ఒక్క విద్యార్థికి రూ.14 వేలు తల్లుల ఖాతాకి, వెయ్యి రూపాయలు స్కూల్ ఖాతాకి జమ చేసి, మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యంతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ నూతన ఒరవడితో ముందుకు తీసుకు వెళుతున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని గుర్తు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అలాగే పిల్లలకు అందించే ఆహార వివరాలు, విద్యార్థులు అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏఆర్కేడీ తులసీదాస్, హెచ్ఎం మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, పెండ్యాల రామకృష్ణ, కురుకూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామన్న కూటమి నాయకులు

**- హర్షం వ్యక్తం చేసిన కర్నాకుల**



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 9..** కాకినాడ జిల్లా జగ్గంపేట గ్రామపంచాయతీ పరిధిలో గత 20 రోజుల క్రితం డ్రైవర్ కాలనీ వాసులకు పట్టాలు రద్దు అనే ఆలోచన వెనక్కి తీసుకోవాలని, ఆ కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉన్నాము.ఈ నిరసనలు స్పందించి ఈరోజు నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ క్యాంప్ ఆఫీస్ వద్ద కూటమి నాయకులతో డ్రైవర్స్ కాలనీ వాసులు మరియు ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు సమావేశమైన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ నాయకులు పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ జగ్గంపేట డ్రైవర్స్ కాలనీలో పట్టాలు రద్దు చేయమని,మీకు ఎటువంటి భయము వద్దని, అపోహాలు నమ్మవద్దని, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజల వైపు ఉండి డ్రైవర్స్ కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తారని అన్నారు. ఈ విషయంపై కర్ణాకుల మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకులు ఈ మాటలు చెప్పడం చాలా ఆనందమని హర్షం వ్యక్తం చేశారు.అలాగే డ్రైవర్స్ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకు, మొదలగు మౌలిక వసతులు కల్పించి, వారి అభివృద్ధికి తోడ్పడతారని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.సతీష్, డ్రైవర్స్ కాలనీ వాసులు బాబ్జి, మణికుమారి, తాతాజీ, బోరా సత్తిబాబు, రాజు, కూటమి ప్రభుత్వ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## పార్కుల సుందరీకరణపై

# ప్రత్యేక దృష్టి

### - కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** నగర ప్రజలకు ఆరోగ్యంతో పాటు చక్కని ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కుల సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. గురువారం ఉదయం ప్యాకేజీ 1 లో భాగంగా 10వ వార్డులోని సాయి దీపిక నగర్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాకర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాక్ ను చదును చేయాలని.. లాన్ లో వాటరింగ్ సిస్టం (స్ప్రింక్లర్స్)ను మరింత మెరుగుపర్చాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను పరిశీలించిన ఆయన.. చిన్నారుల ఆట పరికరాల మరమ్మతులు సైతం నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా సుందరీకరణ పనులను పూర్తిచేసి.. ఓ ఐకానిక్ మోడల్ గా పార్కును తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని.. పార్కులో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఈఈలు మదర్సా అలీ, మాధవి, ఏడీహెచ్ అనిత, డీఈ లోవరాజు, ఏఈ పిల్లి ప్రసాద్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## పేదలకు అండగా ఉందాం..

### - పార్టీని బలోపేతం చేద్దాం మాజీ ఎమ్మెల్యే వర్మ



**పిఠాపురం, (మనసులో మాట)ఏప్రిల్ 9:** పిఠాపురం నియోజకవర్గ నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పట్టణంలోని 30 వార్డుల ప్రెసిడెంట్లతో మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 30 వార్డుల్లో కార్యకర్తలు ఏర్పాటు చేసిన పార్టీ దిమ్మలు, జెండాల వివరాలను, ఫోటోలను మరియు లొకేషన్లను వెంటనే 'మై టీడీపీ' యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. గ్రామ మండల పార్టీ అధ్యక్షులు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని, ప్రతి ఒక్కరూ పార్టీ నియమావళిని దాటకుండా నిబద్ధతతో పనిచేయాలని వర్మ స్పష్టం చేశారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా పేదలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు క్రమశిక్షణతో కూడిన ప్రయాణం చేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ సతీష్, కోరుప్రోలు శ్రీను, కొండేపూడి ప్రకాష్, పిల్లి చిన్న, మసకపల్లి రాజు, గంగా భవాని, నగేష్, రాయుడు శ్రీను, మట్టా గణేష్, వియ్యపు రమణ రాజు, పాపారావు, ఆలపు సూరిబాబు, బాల, రావుల రవి, ఆలం దొరబాబు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన

# అంతర్రాష్ట్ర ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు

### - ఐదు బస్సులు సీజ్ - వెల్లడించిన డీటీఓ ఆర్ సురేష్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం నుండి హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు నడుస్తున్న ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ ప్రైవేట్ బస్సులపై రవాణా శాఖ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా రవాణా అధికారి (డీటీఓ) ఆర్ సురేష్ ఆదేశాల మేరకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కలిసి గత రెండు రోజులుగా (ఏప్రిల్ 8, 9 తేదీలలో) ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా, మొత్తం 5 స్లీపర్ కోచ్ బస్సులను సీజ్ చేశారు. ఈ బస్సుల్లో ప్రయాణీకుల భద్రతను పక్కన పెట్టి పలు నిబంధనల ఉల్లంఘనలు చేసినట్లు గుర్తించారు. బస్సుల దిగువ భాగంలో అదనపు డీజిల్ ట్యాంకులను అక్రమంగా అమర్చడం, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన ఎమర్జెన్సీ ఎగ్జిట్ (ఎస్కేప్ హ్యాచ్, డోర్)లను లగేజీతో మూసివేయడం, అలాగే నిబంధనల ప్రకారం ఉండాల్సిన వెనుక ఎమర్జెన్సీ డోర్ లేకపోవడం వంటి తీవ్రమైన లోపాలు బయటపడ్డాయన్నారు. గురువారం జిల్లా రవాణా అధికారి స్వయంగా ఒక బస్సును తనిఖీ చేయగా, అందులో కూడా అదనపు డీజిల్ ట్యాంకును గుర్తించారు. పర్మిట్ నిబంధనలను అతిక్రమించడం మాత్రమే కాకుండా, ప్రయాణీకుల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ తరహా చర్యలు అత్యంత ప్రమాదకరమని ఆయన అన్నారు. సీజ్ చేసిన 5 బస్సులను ప్రస్తుతం రాజమహేంద్రవరం ఆర్టీఏ కార్యాలయంలో భద్రపరిచారు. వీటికి సంబంధించి సుమారు రూ. 2.15 లక్షల పన్ను, అపరాధ రుసుము బస్సు యజమానులు చెల్లించవలసి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రవాణా అధికారులు సంపత్ కుమార్, ప్రణీత్, ఉమామహేశ్వర రావు, రాధిక, సుమలు పాల్గొన్నారు.





# ఏబీఎన్ రాధాకృష్ణపై నిడదవోలు పట్టణ పోలీసులకు ఫిర్యాదు



**నిడదవోలు (మనసులో మాట)ఏప్రియల్ 9..** దేశ చరిత్రలో ఎప్పుడూ,ఎక్కడా లేనివిధంగా ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ఏ బి ఎన్ లో కొత్త పలుకు పేరుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి నీ పార్టీని ముఖ్యంగా పార్టీ నాయకుల భార్యలను నీచ,నికృష్టమైన భాషతో దూషించారంటూ చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకపోగ,మరింత దిగజారి ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా రాధాకృష్ణ పైన, ప్రచారం చేసిన వ్యక్తుల అందరిపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పిర్యాదు చేశారు . తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు ఆదేశాలు మేరకు గురువారం నిడదవోలు పట్టణ పోలీస్ స్టేషన్లో మాజీ కౌన్సిలర్లు, ఎంపీపీ లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కలిసి మహిళలపై అసభ్యకరమైన మాటలు మాట్లాడిన ఏబిఎన్ రాధాకృష్ణపై తగు చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.



## వంటగ్యాస్ సిలిండర్ల సరఫరాలో జాప్యం లేకుండా చేయండి

### - కాకినాడ జెసి అపూర్వ భరత్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9,** జిల్లా లో వినియోగదారులకు జాప్యం లేకుండా వంటగ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎల్పీజి డీలర్లను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి వివిధ ఎల్పీజి గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితులు, వినియోగదారులకు అందుతున్న సేవలు, సరఫరాలో సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ ఎల్పీజి గ్యాస్ బుకింగ్ చేసిన వినియోగదారులకు నిర్దిష్ట కాలవ్యవధిలో సిలిండర్లు డెలివరీ చేయాలని ఆదేశించారు. ఎల్పీజి గ్యాస్ బుకింగ్ లో ఓటిపి రాని డెలివరీలను నిలిపివేయాలని జేసీ సూచించారు. ముఖ్యంగా ఆయా గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు ఇప్పటికే పంపిణీ చేయాల్సిన గ్యాస్ సిలిండర్లను తక్షణమే సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, ఏఎస్వో లక్ష్మి ప్రసన్న దేవి, సీఎస్డీటీలు, ఆయా ఎల్పీజి గ్యాస్ డీలర్స్ ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో... 2027 లో జరిగే జనాభా లెక్కల సేకరణ పై

# శిక్షణా తరగతులు ప్రారంభం

**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 9..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలంలో 2027 సంవత్సరము లో జరిగే జనాభా లెక్కల సేకరణ పై స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో గురువారం జనగణన పై శిక్ష తరగతులు ప్రారంభించారు. ఏలేశ్వరం మండల తాసిల్దార్ చార్జ్ ఆఫీసర్ కే. కుశరాజు, అడిషనల్ చార్జ్ ఆఫీసర్ ఎంపీడీవో ఎం. వి. రామరాజ వర్మ, ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు ప్రారంభించారు. శిక్షణ చేపట్టే వారిని నాలుగు విభాగాలుగా కేటాయించి ఒక్కొక్క విభాగానికి మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించ నున్నామని తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ శిక్షణ కొన సాగుతుందని అన్నారు.మొదటి విభాగంలో ఈ గురువారం నుండి 11వ తేది వరకు మూడు రోజులు శిక్షణ కార్యక్రమం జరుగుతొందని , ఒక్కొక్క విభాగానికి మూడు రోజులు చొప్పున చేపట్టడం జరుగుతుందని చెప్పారు. దీనిలో ఇళ్ల లెక్కింపు, గృహ గణన పై ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ ప్రత్యేక శిక్షణ తరగతుల్లో ట్రైనర్లుగా ప్రసాద్, అప్పారావు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ నాగ పార్వతి తదితరులు పాల్గొన్నారు.






## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధి, నిత్య అన్నదాన పథకానికి

# రూ. 55 వేలు విరాళం

**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 9..** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధికి, కృష్ణాజిల్లా పెనమలూరు మండలం, కానూరు, చెందిన చల్లగళ్ల తిరుపతిరావు ఆలయ అభివృద్ధికి ఆన్లైన్ ద్వారా రూ, 50 వేలు, 116 పంపినట్లు, అలాగే భీమవరం చెందిన మంతెన వెంకటరాజు పద్మావతి దంపతులు రూ, 5000,నిత్య అన్నదాన పథకానికి విరాళం చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు కు అందజేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి స్వామి చిత్రపటం అందజేశారు.ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి మాట్లాడుతూ ఆన్లైన్ లో పంపిన దాతలకు పోస్టు ద్వారా రసీదులు పంపించినట్లు తెలిపారు. అలాగే ఈ నెల 12న శ్రావణ నక్షత్రం స్వామి మాస కల్యాణం జరుగునని, ఆన్లైన్ ద్వారా రూ 750, చెల్లించి కళ్యాణంలో పాల్గొనవచ్చునని తెలిపారు . ఈ కార్యక్రమంలో వేద పండిట్ ఫణి శర్మ, సిబ్బంది శ్రీనివాస్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ పక్షోత్సవాలు

# గోడ పత్రిక ఆవిష్కరణ



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 9,:** జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎనిమిదవ పోషణ పక్వాడ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం ఈ మేరకు పోషన్ పక్వాడ గోడ పత్రికను స్థానిక కలెక్టరేట్ నందు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో సెల్ఫోన్, టివి వంటి స్క్రీన్ లను చూసే సమయాన్ని తగ్గించడం ఈ ఏడాది పోషణ్ పక్వాడ పక్సోత్స వాలు ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈనెల 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పోషన్ పక్వాడా పక్షోత్సవా లు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనిలో ప్రధానంగా ఐదు అంశాలను ఉంచి వాటిపై ప్రజలకు అవగా హన కల్పించనున్నట్లు చెప్పారు. తల్లి, మహిళ, శిశు పోషణ, మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో మేధాభివృద్ధి, ఆట ఆధా రిత విద్య, పిల్లల్లో స్క్రీన్ టైం తగ్గించేందుకు గాను తల్లిదండ్రులు, సమాజం పాత్ర, అంగన్వా డీ కోసం సమాజ మద్దతు సమీకరణ, పిల్లలకు ప్రాసెస్డ్ ఫుడ్ తగ్గించడం, హానికర అలవాట్లు ఫోను స్క్రీన్ తగ్గించడం నేచర్, ఆటలు అలవర్చడం, ఎక్కువ సాల్టు ఉన్న పదార్థాలు తినడం వలన పిల్లల్లో బరువు పెరిగి, జీర్ణ కోశ సమస్యలు ఏర్పడుతున్న కారణంగా తల్లులతోపాటు తండ్రులకు కూడా ఈ విష యాన్ని వివరించి వారిని భాగస్వాములు చేయడం, అవగాహన కార్యక్రమాల్లో కుటుంబాల్లో ఉన్న గ్రాండ్ పేరెంట్స్ ను భాగస్వాములను చేసి వారి ద్వారా పిల్ల లకు మంచి అలవాట్లు నేర్పడం ఈ పక్షోత్సవాల్లో షెడ్యూల్ గా ఉన్నట్టు చెప్పారు. మొదటిరోజు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహారాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పక్షోత్స వాలను ప్రారంభించినట్లు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కే నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి టీ నాగేశ్వరరావు అదనపు డిఎం & హెచ్ ఓ సి హెచ్ వి భరత లక్ష్మి, డిఆర్డిఏ పిడి డి రాంబాబు, సిడిపిఓలు పాల్గొన్నారు.

## జల ధార జలహారతి కార్యక్రమాన్ని జిల్లాలో

# పటిష్టంగా అమలు చేయాలి

### - కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9 ..**జలధార-జలహారతి కార్యక్రమ అమలుపై కాకినాడ పట్టణం రాజా ట్యాంక్ ఆవరణ లోని ఫాబ్ కన్వెన్షన్ హాలులో జిల్లా ప్రజా పరిషత్తు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఇరిగేషన్ తదితర భాగస్వామ్య శాఖల అధికారులకు నిర్వహించిన ఒక రోజు ఓరియెంటేషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సహజ వనరులలో నీరు చాలా ప్రధానమైన వనరు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో వందరోజుల కార్యచరణ ప్రణాళికను సక్రమంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నమయ్య జిల్లాలో చేపట్టిన జలధార జల హారతి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 28 జిల్లాల్లోను చేపట్టడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి సాగునీటి సంఘాలను, ప్రజలను, అధికారులను భాగస్వామ్యం చేసి సమర్థవంతంగా నీటి వనరులను వినియోగించుకునేలా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

అదే విధంగా గ్రామస్థాయిలో ఉన్న నీటి వనరులను తీర్చే ప్రధాన ఆధారమైన నీటి వనరుల వివరాలు, భూగర్భ జలాల పెంపుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఒక ప్రక్క డెల్టా, మరో ప్రక్క మెట్ట ప్రాంతం ఉన్న కారణంగా ఆయా ప్రాంతాల్లోని భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. నీటి వనరులను మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 100 రోజుల ప్రణాళిక ప్రకారం జిల్లాలో చేపట్టాల్సిన పనులను యుద్ధ ప్రతిపాదికన గుర్తించి, ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ పనులకు సంబంధించిన అనుమతులు ఈ నెల 15 లోపు పూర్తి చేసి, జూలై నాటికి నిర్దేశించిన పనులు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. శివారు భూములకు సాగునీరు అందించేందుకు వీలుగా డ్రైయిన్స్, కాలువలకు మరమ్మతులు పనులు చేపట్టాలన్నారు. డెల్టా ప్రాంతాల్లో వర్షాలు, వరదల సమయంలో ముంపుకు గురై రైతులు పంటల నష్ట పోతున్నారన్నారు. ఈ అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కాలువలకు పూడికలు, తూటు తొలగించే పనులు చేపట్టాలన్నారు. జిల్లాలోని మిగులు జలాలు వృధా కాకుండా అవసరమైన చోటికి అనుసంధానం చేసేలా అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ జాల ధార జలహారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎవీఎస్ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ మతిన్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డ్వామా పీడీ మధుసూదన్ రావు ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితులను నమ్మవద్దు

## హైస్కూల్లో బాలికలకు పలు సూచనలు చేసిన జగ్గంపేట ఎస్.ఐ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 9..** పాఠశాలలో చదివే విద్యార్థినులు అపరిచితులను నమ్మవద్దని జగ్గంపేట ఎస్ఐ టి. రఘునాథరావు సూచించారు. ఈ సందర్భంగా రాజపూడి హైస్కూల్లో బాలికలకు పలు సూచనలు చేశారు.గురువారం జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సందర్శించే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగానే 6.

7.8.9 తరగతిలో చదివే బాలికలకు సూచనలు చేశారు.మీ తల్లిదండ్రులు పంపించారు ఇంటికి రా అని చెప్పితే అస్సలు నమ్మవద్దని , మిఠాయి ఇదిగో తీసుకో అంటే తీసుకోవద్దని,చాక్లెట్లు బిస్కెట్లు తెలియని వ్యక్తులు ఇస్తే వెంటనే పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ సిబ్బందికి గాని ,మీయొక్క బంధువులకు గాని సమాచారాన్ని తెలియజేయాలన్నారు.



## వేలం పాటలో రూ. 4వేలకు దక్కించుకున్న పులస

**అమలాపురం(మనసులో మాట) ఏప్రిల్ 9:**సాధారణంగా గోదావరి జిల్లాలో వర్షాకాలం సీజన్ లో మత్స్యకారుల వలకు చిక్కే పులస కోసం మాంసం ప్రియులు లొట్టలేసుకుంటూ ఎంత ఖరీదైనా సరే పులస ను కొనడానికి ఎగబడుతూ ఉంటారు. పుస్తెలతాడు అమ్మైనా సరే పులసను తినాలనేది పూర్వం నాటి మాట. ప్రస్తుతం వేసవికాలం పులసలకు సీజన్ కాదు ఇలా సీజన్ కానీ సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మార్కెట్లోకి మూడు కేజీల బరువు గల ఒక పులస ను మత్స్య కారుడు తీసుకొచ్చాడు. ఇంకేముంది మాంస ప్రియులు లొట్టలేసుకుంటూ ఆ పులసను కొనడానికి ఎగబడ్డారు. దీంతో ఆ మత్స్యకారుడు ఆపులసను వేలానికి పెట్టగా వేలంపాటలో ఒక వ్యక్తి 4000 రూపాయలకు పాట పాడి ఆ పులసను దక్కించుకున్నాడు. సీజన్ లో దొరికే దొరికితే పులస కంటే సీజన్ కాని సమయంలో అరుదుగా దొరికే ఇలాంటి పులుసులు మంచి రుచిగా ఉంటాయని మత్స్య కారులు చెప్పడం విశేషం.

# టెన్త్ స్పాట్ కేంద్రంలో యూటీఎఫ్ మజ్జిగ వితరణ




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** స్థానిక బీవీఎం ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి స్పాట్ కేంద్రంలో ఉపాధ్యాయులకు యూటీఎఫ్ జిల్లా యూనిట్ మజ్జిగ వితరణ చేసింది. కొవ్వూరు డివిజన్ డీవైఈఓ బీ దిలీప్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడి వాతావరణంలో స్పాట్ ఉపాధ్యాయులకు చల్లని మజ్జిగ వితరణ చేయడం మంచి కార్యక్రమం అని దిలీప్ కుమార్ యూటీఎఫ్ జిల్లా యూనిట్ ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈవీఎస్ఆర్ ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు వెంకటరమణ, జిల్లా కార్యదర్శి కే రమేష్ బాబు, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శప్రాయం
## కాల్దరి గ్రామ పంచాయితీ బోర్డు

**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 9..** పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కల్దరి పంచాయతీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ మేరకు పంచాయతీ సర్పంచ్ చీపుల్ల కుమారిని మరియు ఉప సర్పంచ్ గా పనిచేసిన ఈర్పిన సత్యనారాయణ ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. వీరు గ్రామానికి చేసిన పనులను, సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కోమట్లపల్లి వెంకట సుబ్బారావు చేతుల మీదుగా సభ్యులకు ఘన సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు కోమట్లపల్లి విశ్వనాథం,సొసైటీ అధ్యక్షుడు కోమట్లపల్లి రామదాసు,టీడీపీ లక్ష్మీనారాయణ చదలవాడ, టిడిపి మండల ఉపాధ్యక్షులు చీలి బుజ్జిబాబు, టిడిపి నేతలు, పంచాయతీ బోర్డ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వెస్ట్‌బెర్రీ హైస్కూల్‌లో క్యాంబ్రిడ్జ్ పాఠ్య ప్రణాళిక ఘనంగా ప్రారంభం



భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 9 : వెస్ట్ బెర్రీ పాఠశాల ఆధ్వర్యంలో క్యాంబ్రిడ్జ్ పాఠ్య ప్రణాళికను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం 2026 ఏప్రిల్ 8వ తేదీన అల్లూరి సీత రామ రాజు కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్యాంబ్రిడ్జ్ దక్షిణ భారత మేనేజర్ శ్రీమతి పౌలమి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అలాగే వెస్ట్‌బెర్రీ హైస్కూల్స్ అకడమిక్ అడ్వైజర్ శ్రీమతి ఇందు మాధవి గారు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా మార్చారు. ఈ వేడుకకు భారీగా తల్లిదండ్రులు హాజరై తమ మద్దతును తెలియజేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్యాంబ్రిడ్జ్ పాఠ్య ప్రణాళికపై వారు ఆసక్తి వ్యక్తం చేయడం విశేషం.

కార్యక్రమం ఆహ్వాన ప్రసంగంతో ప్రారంభమై, క్యాంబ్రిడ్జ్ విద్యా విధానం ప్రాముఖ్యత, విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎలా ఉపయోగపడుతుందనే అంశాలపై ప్రముఖులు ప్రసంగించారు. ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే పాఠశాల లక్ష్యాన్ని వారు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ నడింపల్లి మహేష్ కుమార్ గారు మరియు స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి సారా స్మిత గారు క్యాంబ్రిడ్జ్ పాఠ్య ప్రణాళిక గురించి వివరించారు. వెస్ట్‌బెర్రీ హైస్కూల్ యాజమాన్యం తల్లిదండ్రుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ ప్రారంభం పాఠశాల విద్యా ప్రస్థానంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికిందని తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదంగా ముగిసి అందరికీ ప్రేరణనిచ్చింది.

### మహిళలపై ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై
# మండిపడ్డ తోట నరసింహం



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 9..** ఏ బి ఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ టెలివిజన్ ఛానల్లో ఏప్రిల్ 4న ప్రసారమైన వీకెండ్ కామెంట్స్ బై ఆర్కే కార్యక్రమంలో చేసిన అత్యంత అవమానకర, దూషణాత్మక ,అసత్యము, మరియు దురుద్దేశ పూర్వక వ్యాఖ్యలను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాధాకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని జగ్గంపేట పోలీసు వారికి కంప్లైంట్ ఇచ్చిన మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యుడు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ కండకావరంతో మహిళలపై చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల వారు కూడా తలదించుకునే విధంగా ఉన్నాయని అన్నారు. మీడియా రంగాన్ని అడ్డుపెట్టుకుని మీరు చేస్తున్నటు వంటి అనేక తప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారని అన్నారు. మీడియా రంగం అనేది సమాజానికి మంచి చేసే విధంగా ఉండాలి కానీ ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని మీరు చేసినటువంటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అదేవిధంగా మహిళల పట్ల సమాజంలో మీరు గౌరవంగా నడుచుకుంటే మంచిది లేకపోతే కండకావరము ఎక్కువై కొట్టుకుంటే తగిన మూల్యం రానున్న రోజులలో మీరు చెల్లించుకోక తప్పదని 2029లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని అప్పుడు మీరు ఎక్కడ ఉంటారు అది మీకే ఎరుకని తోట నరసింహం హెచ్చరించారు. యావత్ మహిళా లోకానికి మీరు క్షమాపణలు చెప్పాలని ఇలాంటివి పునరావృతం అయినట్లయితే యావత్ మహిళా లోకం ఆగ్రహానికి మీరు గురికాక తప్పదని అన్నారు. అదేవిధంగా అత్యంత అవమానకరమైన మరియు సామాజికంగా అసహ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ద్వారా వ్యక్తిగత గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడం జరిగింది ప్రత్యేకంగా మహిళను అవమానకరంగా అసభ్యకరంగా,అగౌరవంగా సూచించే విధంగా ఉన్నాయి. ఈ విధమైన వ్యాఖ్యలు మహిళను ఒక వస్తువుగా చూపిస్తూ వారి వ్యక్తిత్వం గౌరవం మరియు సామాజిక స్థాయిని దిగజార్చేలా ఉన్నాయి ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో మహిళల పట్ల అవమాన భావనను పెంపొందించడమే కాకుండా లింగ సమానత్వ సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోట నరసింహం దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## సర్పంచులను ఘనంగా సత్కరించిన ముద్రగడ గిరిబాబు



**రౌతులపూడి, (మనసులో మాట) ఏప్రియల్ 09** :మండలంలోని సర్పంచులుగా పదవి కాలం పూర్తయిన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ ఆధ్వర్యంలో సర్పంచ్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రతి పని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ముద్రగడ గిరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిబాబు చేతుల మీదుగా సర్పంచులకు దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నాకు వెన్నంటి నిలబడిన సర్పంచులకు పార్టీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని మీరు చేసే సేవ మరువలేనిదని గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి ( చిన్న దివానం ), రౌతులపూడి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకాయల వీర వెంకట సత్యనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గొల్లు వెంకటరమణ. మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరు రాధాకృష్ణపై...
# ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు



**ప్రత్తిపాడు (మనసులో మాట) ఏప్రిల్ 9..** వైసిపి నాయకుల భార్యల పట్ల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ సభ్య సమాజం తలదించుకునే తరహాలో అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గిరి బాబు అన్నారు. వైసిపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈరోజు ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వైసిపి పార్టీ శ్రేణులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ గిరిబాబు మాట్లాడుతూ.

మీడియా వ్యవస్థలో ఉన్నతంగా వ్యవహరించ వలసిన వ్యక్తులు దిగజారుడు మాటలు మాట్లాడటం సరికాదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబంధించిన మహిళలపై ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. రాధాకృష్ణ తన చానల్లో ప్రసారం చేసిన వీకెండ్ కామెంట్ బై ఆర్కే దురుద్దేశ పూర్వకంగా వ్యాఖ్యల పై ఆయన మండి పడ్డారు. ఇటువంటి వ్యాఖ్యలు బాధ్యతా యుతమైన జర్నలిజం లో ఉన్న ఎవరూ ఈ తరహా వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ పై ప్రజలలో విస్తృత ప్రచారం జరుగుతున్న నేపద్యంలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ఈ తరహా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర వైసీపీ నాయకులు,కార్యకర్త ముందుంటామని, ఈ సందర్భంగా ఆయన మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి జమీలు, మండల కన్వీనర్ రామిశెట్టి నాని జడ్పిటిసి బెహర రాజేశ్వరి దొరబాబు, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, అడ్వకేట్ లక్ష్మీప్రసన్న, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, అడపా సోమేశ్, సకురు గుర్రాజు, నరాల శ్రీను, గొల్లపల్లి సురేష్, మిరియాల పద్మావతి, గొంతిరెడ్డి సతీష్, బులిపే దేవి, పేయ్యాల రాజా, పిల్లా కొండలరావు, దాడిశెట్టి చక్రధర్, పినిశెట్టి ప్రకాష్, సేరు కృష్ణ, కట్టమూరి కొండబాబు, మేడిబోయిన చంద్రశేఖర్, జువ్వల సుజాత బాబులు, వమ్మి రమణ, రత్నం కోటితదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట



## కోటనందూరు పీహెచ్సీలో గర్భిణీలకు పౌష్టికాహారం

**- అల్లూరి సీతారామరాజు సేవ కమిటీ**

**కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 9..** కోటనందూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష సంపూర్ణ పోషణ పథకాన్ని డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు ఘనంగా ప్రారంభించారు. ఆసుపత్రి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించే క్రమంలో, వారికి అండగా నిలిచేందుకు శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం డాక్టర్ కృష్ణారావు ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

ముఖ్యంగా మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు మరియు ప్రభుత్వ విప్ యనమల దివ్య ఆదేశాల మేరకు.. మండలంలోని ప్రతి కుటుంబం యొక్క ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, మౌలిక వసతుల కల్పనలో తమ బృందం ఎల్లప్పుడూ ముందుంటుందని వెంకటకృష్ణారావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడమే కాకుండా, 9వ నెల నిండిన 20 మంది గర్భిణి స్త్రీల కు శాస్త్రోక్తంగా సీమంత వేడుకలు నిర్వహించారు. గత ఐదేళ్లుగా నిరంతరాయంగా సాగుతున్న ఈ సేవా కార్యక్రమం గర్భిణుల్లో ఎంతో ధీమాను నింపుతోందని డాక్టర్ యామిని కావ్య అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ మీరాబాయి, అంకంరెడ్డి వెంకటేష్, నందిక నాని, ఆదినారాయణ, అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ సభ్యులు మరియు ఆసుపత్రి వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ మనవడు యశ్వంత్ అంబేద్కర్ కు అమలాపురంలో ఘనస్వాగతం..



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 9:** అమలాపురం రూరల్ మండలం ఏ.వేమవరపాడు గ్రామ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు యశ్వంత్ అంబేద్కర్ ఆవిష్కరించారు. అమలాపురం విచ్చేసి న యశ్వంత్ అంబేద్కర్ కు దళిత నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అమలాపురం బుద్ధ విహార్ వ్యవస్థాపకులు వైసిపి పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి సూర్యరావు ఆయనకు బుద్ధ విహార వద్ద పంచశీల కండువాతో స్వాగతం పలికారు.. బుద్ధవిహార భవనాన్ని పరిశీలించిన అనంతరం యశ్వంత్ అంబేద్కర్ సూర్యరావును అభినందించారు. గౌతమ్ బుద్ధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ చైర్ పర్సన్ నాగబత్తుల ప్రసాదరావు. సెక్రటరీ జనరల్ డీబీ లోక్. సభ్యులు కాశి వెంకట్రావు. ధోనిపాటి నాగేశ్వరరావు. కోడూరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాల అభివృద్ధికి గ్రామ సభలే మూలం

**- ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలి**

**- బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, సమస్యలు పరిష్కారం కావాలన్నా గ్రామ సభల ద్వారానే సాధ్యమని బీజేపీ జాతీయ నాయకుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. గురువారం స్థానిక జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన జిల్లాలోని మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన పార్టీ ప్రశిక్షణ తరగతులు, జనతా వారథి, మన ఊరు – మన జెండా కార్యక్రమాలపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పిక్కి నాగేంద్ర రానున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి, స్త్రీ శక్తి, సర్ పై అవగాహనా కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో బీజేపీ మరింత బలోపేతానికి పార్టీ క్యాడర్ సంకల్పంతో పని చేయాలని, నాయకులుగా రోజూ తమ సామర్థ్యాన్ని పెంచుకోవాలని, రానున్న స్థానిక ఎన్నికలలో తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కువ మంది బీజేపీ కార్యకర్తలను, నాయకులను ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఈ సందర్భంగా అన్నారు. ముఖ్య అతిథి ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గ్రామ సభలే మూలం అని, బీజేపీ కార్యకర్తలు, నాయకులు గ్రామ సభలలో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. జనతా వారధి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. పార్టీ జోనల్ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత నిర్మాణ బలంతో లక్ష్యాలను చేరుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం శివరామకృష్ణంరాజు, శెట్టిపల్లి శివనాగరాజు, మద్దిపాటి రజిని, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తగరం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంత కుమార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కందికొండ రమేష్, తనుబుద్ధి భాస్కర్, రంగినీడి గంగాధర్, గారపాటి మంగతాయారు, జిల్లా కార్యదర్శులు బూరుగుపల్లి శివరామక్రిష్ణ, గెల్లా శ్రీను, జిల్లాలోని మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# జనగణన 2027 విజయవంతానికి ప్రజలు సహకరించాలి...

**- కాకినాడ నగర కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పిలుపు**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9..** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నగర ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో నిర్వహించిన జనాభా గణన శిక్షణ కార్యక్రమం లో ఆయన పాల్గొని ఎన్యూమరేటర్లు, సూపర్వైజరీ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జనాభా గణనను సమగ్రంగా, ఖచ్చితంగా నమోదు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి జనాభా గణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎన్యూమరేటర్లు తమ స్మార్ట్‌ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్‌ల ద్వారా కుటుంబాల వివరాలను నమోదు చేస్తారని వివరించారు. డేటా సేకరణలో సాంకేతికతను సమర్థంగా వినియోగించాలని, ల్యాండ్‌మార్కుల గుర్తింపు, ఖచ్చితమైన సమాచారం నమోదు, డేటా భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అదే విధంగా ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునేలా స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) సదుపాయాన్ని కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. ఒవ.ఎవఅ–ఒబం.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఈ సదుపాయం ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ప్రజలు స్వయంగా సమర్పించిన వివరాలను తరువాత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ధృవీకరిస్తారని తెలిపారు.

జనాభా గణన కోసం ఎలాంటి పత్రాలు అవసరం లేదని, ఇంటి సభ్యులు ఇచ్చే సమాచారాన్ని ఎన్యూమరేటర్లు నేరుగా మొబైల్ యాప్‌లో నమోదు చేస్తారని ఆయన స్పష్టం చేశారు. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా సహకరించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డేటా సేకరణ విధానం, మొబైల్ యాప్ వినియోగం, ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులకు వివరణాత్మకంగా మార్గనిర్దేశం చేశారు. నగరంలో జనాభా గణనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు.

# హాస్టల్స్ పరిసరాలు పరిశుభ్రత పై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరం

**- డాక్టర్ పి.ఎల్ .సునంద**



**ఉండి, (మనసులో మాట) ఏప్రిల్. 9 :** ఉండి మండలం ఉండి గ్రామంలో ఉన్న ఎస్సీ గర్ల్స్ హాస్టల్, బిసి బాయ్స్ హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చి న్నట్లు ఉండివైద్య బృందం తెలిపారు ఉన్నతాధికారులు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ అంవిడ్ మెజిస్ట్రేట్ వారి సూచనలు మేరకే జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ వారు గురువారం ఉండి గ్రామంలోని పెద్ద పేట నందు గల ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ను, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను పర్యవేక్షించి పలు సూచనలు సలహాలు ఇచ్చామనిఎస్సీ గర్ల్స్ హాస్టల్ నందు స్లాబ్ లీకేజ్ ను గుర్తించామని హాస్టల్ కిటికీలకు దోమలు రాకుండా మెస్ ల ను ఏర్పాటు చేయాలని తెలియజేశామని ఉండి గ్రామంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ కు వాటర్ ట్యాంక్ పై మూతలు వేసుకోవాలని, వాడకం నీరు బయటకు పోవడానికి మార్గం సరిచేసుకోవాలని సూచించడం జరిగిందని ఈ రెండు హాస్టల్ నందు మిగతా అన్ని విషయములను పరిశీలించడం జరిగినది డాక్టర్ రవి డిస్టిక్ సర్వేలన్స్ ఆఫీసర్, జి సుభాష్ ఏపిడి మాలజిస్ట్, డాక్టర్ పి ఎల్ సునంద మెడికల్ ఆఫీసర్, ఆర్ కృష్ణ కుమార్ సి.హెచ్.ఓ ఎస్ ఎప్సీ కుమారి, పి. హెచ్. ఎన్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఆర్ ఐ, ఎమ్మార్వో, ఎం.ఎల్.పి.హెచ్.ఎల్.ఎస్, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, మరియు హాస్టల్ వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ స్థాయి గుర్తింపు కలిగిన ఫుట్ బాల్ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలి

**- కాకినాడ జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక...**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9..** ప్రపంచ స్థాయి గుర్తింపు కలిగిన ఫుట్ బాల్ క్రీడను క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసేవిధంగా రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ లు కృషి చేయాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. గురువారం కాకినాడ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ ఆదేశాలమేరకు నిర్వహించిన ఈ ఎన్నికలకు న్యాయవాది పి.శ్రీనివాస్ రెడ్డి ఎలక్షన్ ఆఫీసర్ గా వ్యవహరించగా ఒలంపిక్ అబ్జర్వర్ గా కె.పద్మనాభం, ఏపిఎఫ్ఏ అబ్జర్వర్ గా వై.శేషగిరి రావును వ్యవహరించారు. అసోసియేషన్ హానరబుల్ చైర్మన్ గా కోటగిరి వెంకట సత్య నారాయణమూర్తి హానరబుల్ ప్రెసిడెంట్ గా జి.వెంకటేశ్వర రావు లను నియమించగా ఈ ఎన్నికలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షునిగా ఆర్.సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా కె.స్వామి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా చిల్ల సంధ్యరాణి, ట్రెజరర్ గా వై.అశోక్ కుమార్, సభ్యులుగా డి.రేవతి, ఎం.మీనా, జె.సంధ్యరాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదుపరి అసోసియేషన్ సెక్రటరీగా డి.వెంకటసత్యనారాయణ ను, స్పోర్ట్స్ కోటాలో కోఆప్షన్ సభ్యులుగా కందికట్ల అనిల్, జి.వినీల లను ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచస్థాయి గుర్తింపు కలిగిన ఫుట్ బాల్ క్రీడను క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసేవిధంగా రాష్ట్ర మరియు జిల్లా అసోసియేషన్ లు కృషి చేయాలని, కాకినాడ జిల్లాలో ఎంతో మంది ప్రతిభ కలిగిన ఫుట్ బాల్ క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటే విధంగా తయారు చేయాలని కోరారు.

## కోటనందూరులో వైసిపి నాయకుడు కృపానందం జన్మదిన వేడుకలు



**కోటనందూరు (మనసులో మాట) ఏప్రియల్ 09..** కోటనందూరులో మాజీ సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి దొరబాబు ఆధ్వర్యంలో తుని నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మరియు లోవ కొత్తూరు మాజీ సర్పంచ్ లంక కృపానందం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. కృపానందం నకు నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయగా సాయంత్రం కోటనందూరులో మండల వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు, సమక్షంలో కేక్ కటింగ్ ఘనంగా జరిగినవి. కృపానందం చేత కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని దీవించారు. అనంతరం కృపానందం మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ కృతజ్ఞతలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు కాపారపు రత్నకుమారి, వైసిపి నాయకులు కురందాసు రాము, బిహెచ్ కోట మాజీ సర్పంచ్ జిగటాల వీరబాబు, ఎంపీటీసీ కొత్తపల్లి మాణిక్యాలరావు, బండి నాని బాబు, కోఆప్షన్ సభ్యుడు జిగటాల కోట సత్తిబాబు, కే బాలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం అధికారులకు, సిబ్బందికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. స్థానిక 36, 38, 39 డివిజన్లలో పారిశు ద్ధ్య పనులు సక్రమంగా జరగటం లేదన్న ఫిర్యాదులు రావడంతో, ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఆకస్మికంగా పర్యటించారు. స్థానిక నాయకులు, మున్సిపల్ ఆరోగ్య విభాగం అధికారులతో కలసి వివిధ కాలనీల్లో పరిశీలన చేసి పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించారు.

**రోటేషన్ విధానంలో శుభ్రత కార్యక్రమాలు..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ పారిశు ద్ధ్య కార్యక్రమాలు ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండా, సరైన ప్రణాళికతో అన్ని కాలనీల్లో రోటేషన్ విధానంలో నిర్వహించాలని సూచించారు. ప్రతి వారానికి ఒకరోజు ప్రత్యేకంగా"గ్యాంగ్ వర్క్" ఏర్పాటు చేసి శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

**ప్రజల భాగస్వామ్యం కీలకం..**

ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రదేశాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, నగరాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. కళాకారులు, యువతను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి, వారానికి ఒకసారి అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తే ప్రజల్లో మంచి స్పందన వస్తుందని తెలిపారు.

**సిబ్బందికి ప్రోత్సాహం అవసరం..**

ప్రతివారం అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించాలని, మంచి పని చేసిన వారిని ప్రోత్సహిస్తూ అవార్డులు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల పారిశుద్ధ్య సిబ్బంది మరింత ఉత్సాహంగా పనిచేస్తారని చెప్పారు. స్థానిక నాయకులు, అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుని ప్రజల సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైతే కమిషనర్‌తో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను చర్చించి పరిష్కరించాలని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# గ్రీనరీ పేరుతో రోడ్లు ఆక్రమిస్తే కఠిన చర్యలు

**- కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ హెచ్చరిక**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 9..** కాకినాడ నగరం లో గ్రీనరీ పేరుతో రోడ్లు, కాలువల పై ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. వి. వి సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం ఉదయం 47వ డివిజన్‌లోని ఎస్. అచ్యుతాపురం ప్రాంతంలో ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొంతమంది నివాసితులు కాలువలను దాటి రోడ్లపై ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నట్లు గుర్తించారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషనర్, సంబంధిత ఇంటి యజమానులను పిలిపించి వెంటనే ఫెన్సింగ్ తొలగించాలని ఆదేశించారు. మొక్కలను ఇంటి ప్రాంగణంలో లేదా టెర్రస్‌పై పెంచుకోవాలని సూచించారు. రోడ్లు ఆక్రమించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కాలువల శుభ్రత పనులు కూడా అంతరాయం కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేస్తూ, వెంటనే తొలగించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

అలాగే పర్యటనలో భాగంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, వీధిలైట్ల పని తీరు, కాలువల శుభ్రతపై కూడా కమిషనర్ ఆరా తీశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పురమిత్ర ద్వారా ఫిర్యాదులు నమోదు చేయాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్. పృథ్వీ చరణ్, డీఈ అర్జున్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల పోషణ పక్వాడ ను ప్రారంభించిన కలెక్టర్




**ఏలూరు, ఏప్రిల్, 9(మనసులో మాట)..** పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యానికి మొదటి ఆరు సంవత్సరాలలో అందించే పోషకాహారమే ప్రధానమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. పోషణ అభియాన్ లో భాగంగా 8వ విడత పోషణ పక్వాడ పోస్టర్ ను కలెక్టర్ గురువారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పోషకాహార ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్న పిల్లల్లో పోషకాహార లోపాన్ని పోగొట్టేందుకు పూర్తిస్థాయిలో పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషకాహార ప్రాధాన్యతపై ఈ సంవత్సరం పోషణ పక్వాడను ఏప్రిల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది కార్యక్రమం ప్రధానంగా "మొదటి 6 సంవత్సరాల జీవన కాలంలో సమగ్ర అభివృద్ధి" అనే అంశంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లి మరియు శిశు పోషణ, 0 - 3 సంవత్సరాల పిల్లల మానసిక అభివృద్ధి, 3-6 సంవత్సరాల పిల్లల ప్రాథమిక విద్య , స్క్రీన్ టైమ్ తగ్గించడం తల్లిదండ్రుల పాత్ర, అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి సమాజ భాగస్వామ్యం అనే అంశాలపై అవగాహన కలిగిస్తున్నామని, ప్రధాన థీమ్స్ మరియు కార్యకలాపాలలో మొదటి 1000 రోజులు లో "సుపోషిత జనని స్వస్థ శిశు" కార్యక్రమం, "సూపర్ డ్యాడ్" రెసిపీ పోటీలు, తల్లి తండ్రుల భాగస్వామ్యంపై అవగాహన వర్క్‌షాపులు

థీమ్ 2: పోషిత భారత్ జంక్ ఫుడ్ ఫ్రీ కమ్యూనిటీ , "నుక్కడ్ నాటక్" ద్వారా అవగాహన కార్యక్రమాలు, "స్వాప్ ది స్నాక్" ప్రదర్శనలు

ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై ప్రచారం , థీమ్ 3: ప్రాథమిక విద్య మరియు వృద్ధి (3-6 సంవత్సరాలు), "ఖేల్ సే సీక్" కార్నివాల్

"టాయ్-అ-థాన్" కార్యక్రమం, తండ్రులతో కథా విన్యాసం కార్యక్రమాలు, థీమ్ 1: గోల్డెన్ విండో అదనంగా, సోషల్ మీడియా ద్వారా అవగాహన సందేశాలు, డ్రాయింగ్ పోటీలు, కమ్యూనిటీ ఈవెంట్లు నిర్వహించబడతాయన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రతి కుటుంబానికి పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రజలు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.



12 లక్షల రూపాయల నిధులతో

## ఉండి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు..!!

**- సర్పంచ్. సౌజన్య బెనర్జీ**

**ఉండి, (మనసులో మాట) ఏప్రిల్. 9 :** ఉండి స్థానిక నిమ్మల పేట, కొత్తపేట, ప్రజలకు గత కొన్ని దశాబ్దాల క్రితం వేసిన పంచాయతీ పైపు కలెక్షన్లు వల్ల లీకేజీ పాడైపోవడం వంటి సమస్యలతో త్రాగునీరు సరిగా అందకపోవడంతో కొంతమేరా ఇబ్బందులకు గురవుతున్నారని,ఇక వేసవికాలంలో అయితే నీరు సరిగా అందక ప్రజలు ఇబ్బందికి గురి అయ్యేవారు అని ముఖ్యంగా వేసవికాలంలో త్రాగునీరు సమస్య అధికంగా ఉండేదని ఇదే విషయం పై ఉండి గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ,మరియు ఉండి మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు,ద్వారా ఉండి ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురాం కృష్ణంరాజు,దృష్టికి తీసుకెళ్లగా నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామం అభివృద్ధికి అందరూ సహకరించాలని ముఖ్యంగా ప్రజలు త్రాగునీరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ఆలోచనతో పనులు వేసవికాలం కన్నా ముందే త్వరగతిన పూర్తి చేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి అధికారులు ప్రజాప్రతినిధులు తమ వంతు కృషి చేయాలని అన్నారు.అనంతరం సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, మరియు కరిమెరిక నాగరాజు, మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ముఖ్య ఉద్దేశంతో పంచాయతీ నిధుల నుంచి సుమారు 12 లక్షల రూపాయలతో 1100 మీటర్లు హెచ్.డి.పి. నలుపు రంగు నాలుగు అంగుళాల పైపులు దిగుమతి చేశామని,రానున్న వారం పది రోజుల్లో పని పూర్తి చేస్తామని ఈ పనులు పూర్తయిన అనంతరం నిమ్మలపేట,కొత్తపేటకు, సుమారు 5000 వేలమంది మంది ప్రజలకు పుష్కలంగా నీళ్లు అందే అవకాశం ఉందని మండలంలో నీటి సమస్య లేకుండా వేసవికాలం ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి ఎమ్మెల్యే కనుమూరు రఘురామ కృష్ణంరాజు, ఎంతో కృషి చేస్తున్నారని ఆయన పిలుపుమేరికే దాతలు సహకారంతో ఇప్పటికే మండలంలో పలు మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

రౌతులపూడి మండలం లో

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

## గిడజం గ్రామ అధ్యక్షుడు రాజీనామా



**రౌతులపూడి, (మనసులో మాట) ఏప్రియల్ 09:** రౌతులపూడి మండలం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది గిడజం గ్రామ అధ్యక్షుడు రౌతు మూల వెంకటరమణ ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకున్నాడు. ఈ సందర్భంగా మేడిశెట్టి సూర్యకరణ్ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మూల వెంకటరమణ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితునై నేడు జనసేనలో జాయిన్ అయ్యానని వెంకటరమణ అన్నారు. ఆత్మ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, గిడజం జనసేన నాయకులు టీ. జయ గంట, టీ. ప్రసాద్, మండల కార్యదర్శి సోమిరెడ్డి కుశరాజు , పాల్గొన్నారు.

# నేడు నన్నయ స్నాతకోత్సవం

**- హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ - ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా అధికారులు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** నేడు ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 16, 17వ స్నాతకోత్సవాలకు ఏర్పాట్లు సర్వం సిద్ధమయ్యాయని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ ఒక పత్రికా ప్రకటనలో గురువారం తెలియజేశారు. స్నాతకోత్సవం ఏర్పాట్లను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, ఆర్డీవో ఆర్ శివరాముడు, గవర్నర్ కార్యాలయం సిబ్బంది పరిశీలించి పలు సూచనలు తెలియజేశారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో హెలిపాడ్ ప్రాంగణాన్ని పరిశీలించి, కాన్వాయ్ తో విశ్వ విద్యాలయానికి ట్రయల్ రన్ నిర్వహించారు. విశ్వ విద్యాలయానికి హాజరైన తూర్పు గోదావరి జిల్లా అధికారులు, పోలీసు అధికారులకు స్నాతకోత్సవ కార్యక్రమ వివరాలను, ఏర్పాట్లను వీసీ తెలియజేశారు. గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ నేటి ఉదయం 11 గంటలకు ఆదికవి నన్నయ యూనివర్సిటీకు చేరుకుని, 11నుంచి మధ్యాహ్నం 12.05 గంటల వరకు నిర్వహించే 16, 17 సంయుక్త కన్వొకేషన్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. 2022-23, 2023-24 విద్యా సంవత్సరానికి చెందిన పీహెచ్డీ, పీజీ, పీజీ డిప్లొమా, యూజీ అండ్ పీజీ ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి పట్టాలు అందిస్తామన్నారు. ఈ 16, 17వ స్నాతకోత్సవానికి వివిధ కోర్సులకు చెందిన 722 మంది విద్యార్థులు అప్లై చేసుకున్నారని చెప్పారు. ఈ 722 మందిలో పీహెచ్డీ 21, గోల్డ్ మెడల్స్ 14, ప్రైజ్ 10, మిగిలిన వారు పీజీ కోర్సులు ఎంఏ, ఎంకామ్, ఎంబీఏ, ఎల్ఎల్ఎం, ఎంఎస్సీ, ఎంసీఏ, ఎంఈడీ, ఎల్ఎల్బీ, బీఈడీ వంటి కోర్సులు పూర్తి చేసిన వారు ఉన్నారని తెలిపారు. రెండు విద్యా సంవత్సరాలలో విశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 6113 మంది, అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 45,337 మంది విద్యార్థుల పట్టాలు ఆమోదిస్తారని తెలియజేశారు. యూనివర్సిటీ ఛాన్సలర్, గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పీహెచ్డీ గోల్డ్ మెడల్స్ పట్టాల ప్రదానం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త, భారతదేశంలోని సిక్కిం విశ్వ విద్యాలయం వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్, జేఎన్ యూ సీనియర్ ప్రొఫెసర్ మహేంద్ర పీ లామా హాజరవుతున్నారని అన్నారు. విద్యా పరంగా జరిగే ఈ కార్యక్రమంలో ముందుగా సూచించిన నియమాలను అనుసరించి పట్టాదారులందరూ క్రమ శిక్షణతో హాజరు కావాలని, సూచనలు పాటించాలని తెలియజేశారు.

## మెప్మా మహిళలకు ఎమ్మెల్యే ద్వారా ఎగ్ కార్ట్ యూనిట్ల పంపిణీ

**-వైటీసీలో పథకాల అమలుపై సమీక్షతో లక్ష్య సాధనకు దిశానిర్దేశం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల పేద మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), మెప్మా పీడీ టీ కనక రాజులు అన్నారు. గురువారం నగరంలో సుమారు నాలుగు లక్షల రూపాయల విలువ గల ఎగ్ కార్ట్ యూనిట్లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచితంగా పంపిణీ చేసి, కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద మహిళలకు అండగా ఉంటుందని, ఈ యూనిట్ల ద్వారా మహిళలు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మెప్మా పథకాల అమలుపై సమీక్షా సమావేశం స్థానిక వైటీసీలోని మెప్మా కార్యాలయంలో పథక సంచాలకులు టీ కనక రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని నాలుగు యూఎల్ బీలలో అమలవుతున్న పథకాల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా పీడీ కనక రాజు మాట్లాడుతూ మొబైల్ బుక్ కీపింగ్, మైక్రో క్రెడిట్ ప్లాన్ కార్యక్రమాలను పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. అలాగే 2026-27 సంవత్సరానికి సంబంధించిన లైవ్లీహుడ్ యూనిట్ల ఏర్పాటుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, వంద శాతం ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

బ్యాంకుల సహకారంతో పీఎం స్వానిధి లోన్లు మరింతగా మంజూరు అయ్యేలా కృషి చేయాలని, “రీచ్ మై స్టోర్” కార్యక్రమం ద్వారా కొత్త యూనిట్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. యూఎల్బీలలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, జిల్లా స్థాయి అధికారులు, యూఎల్బీ సిటీ మిషన్ మేనేజర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఎగ్ కార్ట్ ఆరంభం

**- మహిళలు స్వశక్తి తో ముందుకు వెళ్ళాలి**



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 9..** మహిళలు చిన్న మధ్యతరగతి వ్యాపారాలు చేసి ఉపాధి రంగంలో స్వశక్తి తో ఎదగాలని టిడిపి నాయకులు వేగుళ్ళ అజయ్ బాబు పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘం, మెప్మా ఆధ్వర్యంలో మండపేట కృష్ణ టాకీస్ ఎదుట నూతనం గా ఏర్పాటు చేసిన ఎగ్ కార్ట్ ను వేగుళ్ళ అజయ్ బాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలు ఉపాధికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మహిళా సంఘాలు ఈ ఎగ్ కార్ట్ ద్వారా ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కమీషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ ఎగ్ కార్ట్ ద్వారా ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మెప్మా సి ఎం ఎం పి సుజాత, మండపేట పట్టణ టీడీపీ అధ్యక్షుడు మచ్చా నాగు, మాజీ కౌన్సిలర్ కాసిన కాశీ విశ్వనాథం,కొవ్వడా ఆపన్న బాబు ,బత్తుల గణపతి, మునిసిపల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ఆర్ పి లు పాల్గొన్నారు.



## వాండ్రం గ్రామం నుంచి నూతన రామాలయానికి 50,000 రూ.వితరణ

### - సర్పంచ్. దాసరి వెంకటకృష్ణ

ఉండి, (మనసులో మాట) .ఏప్రిల్. 9 : ఉండి మండలం వాండ్రం గ్రామ ప్రజల తరఫున గ్రామ పెద్దలు పలువురు ఉండి శాసనసభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు కార్యాలయము నందు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆకివీడు పెద్దపేటలో నూతన రామాలయం నిర్మాణానికి తమ గ్రామం తరఫున 50 వేల రూపాయలు చెక్కును అందించడం సంతోషంగా ఉందని ఉండి మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు మరియు వాండ్రం గ్రామ సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ అన్నారు అనంతరం మాట్లాడుతూ కనుమూరు రఘురామకృష్ణ రాజు ఉండి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన చేసిన అభివృద్ధికి వాండ్రం ప్రజలు ఎప్పుడూ రుణస్థలే ఉంటారని కనుమూరి రఘురామకృష్ణంరాజు పిలుపుమేరకే వాండ్రం గ్రామం నుంచి పలువురు స్వచ్ఛందంగా తమ విరాళం ప్రకటించారని తెలిపారు ఈ కార్యక్రమంలో వాండ్రశీ గ్రామ సర్పంచ్ దాసరి వెంకట కృష్ణ, తెలుగు దేశం సీనియర్ నాయకులు మీసాల అప్పలకృష్ణ, బీజేపీ నాయకులు చిలకపుల లక్ష్మి నారాయణ, సందక కిరణ్, జనసేన యూత్ సభ్యుడు సందక అశోక్, మరియు కూటమి సభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి దర్శించుకున్న సినీ హాస్యనటు గౌతమ్ రాజు



**అయినవిల్లి( మనసులో మాట) ఏప్రిల్ 9:** ప్రసిద్ధి చెందిన అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆలయాన్ని ప్రముఖ సినీ హాస్య నటుడు గౌతమ్ రాజు దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి విచ్చేసిన ఆయకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం అందజేసి శేషవస్త్రములతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## పిఠాపురంలో ఘనంగా 'పోషణ్ పక్వాడ' పక్షోత్సవాలు

### - తల్లీబిడ్డల ఆరోగ్యమే లక్ష్యం



**పిఠాపురం (మనసులో మాట) ఏప్రిల్ 9:** స్థానిక పిఠాపురం అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజైన ఏప్రిల్ 9న గర్భిణీ స్త్రీలు, బాలింతలు తల్లిదండ్రులకు 'తల్లి–శిశు సంరక్షణ'పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ యాళ్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ, శిశువు ఎదుగుదలలో మొదటి 1000 రోజులు అత్యంత కీలకమని, ఆ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇన్చార్జి సిడిపిఓ కె. సత్యనారాయణమ్మ మాట్లాడుతూ, గర్భిణీలు బాలింతలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బాలింతలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబీఎన్ రాధాకృష్ణ వైఖరిని ఖండిస్తూ ధవళేశ్వరం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం పోలీసు స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అంగాడ సత్యప్రియ ఆధ్వర్యంలో నాయకులు అందరూ కలిసి ఏబీఎన్, ఆంధ్రజ్యోతి సంపాదకుడు వేమూరి రాధాకృష్ణ పై ఫిర్యాదు చేశారు. అనంతరం మహిళా నేతలు అందరూ కలిసి ఆంధ్రజ్యోతి డౌన్ డౌన్, రాధాకృష్ణ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రాధాకృష్ణ రాష్ట్రంలోని మహిళలు అందరికి తక్షణమే క్షమాపణ చెప్పాలంటూ డిమాండు చేశారు. తక్షణమే రాధాకృష్ణ ను అరెస్టు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి సరిత, రాణి, రుఖియా, సయ్యద్, పట్టపగలు వెంకట లక్ష్మి, వెలగల కళ్యాణి రెడ్డి, పసుపులేటి దేవి, చప్పటి జ్యోతి, షేక్ సమీరా తదితర మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోజా నోరు అదుపులో పెట్టుకో..

- మా నేతల భార్యల గురించి తప్పుగా మాట్లాడితే సహించేది లేదు
- వైసీపీ పాలనలో మీరంతా మహిళలను ఎలా కించపరిచారో రాష్ట్ర ప్రజలకు తెలుసు
- మేం రోడ్డెక్కితే నువ్వు తట్టుకోలేవు - టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఖండవల్లి లక్ష్మి హెచ్చరిక



**రాజమహేంద్రంవరం (మనసులో మాట), ఏప్రిల్ 9:** వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఖండవల్లి లక్ష్మి హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితర మంత్రుల భార్యలను కించపరిచేలా మాట్లాడుతున్న రోజాను ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. గురువారం సాయంత్రం ఖండవల్లి లక్ష్మి స్థానిక మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రోజాతో సహా కొందరు మంత్రులు మహిళలను ఎలా దుర్భాషలాడారో ప్రజలందరికీ తెలుసన్నారు. హోం మంత్రి అనిత గురించి కూడా గతంలో తప్పుగా మాట్లాడారని గుర్తు చేశారు. అందుకే ప్రజలు వారందరినీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. రోజా రాజకీయ జీవితం చంద్రబాబు పెట్టిన భిక్ష అని గుర్తు చేశారు. ఏబీఎన్ రాధాకృష్ణ తప్పుగా రాశారని భావిస్తే చట్టపరంగా కేసులు పెట్టి తేల్చుకోవాలే కాని కూటమి నాయకుల ఇంట్లోని మహిళల గురించి రోజా నోరు జారితే తగిన శాస్తి చేస్తామని ఖండవల్లి లక్ష్మి హెచ్చరించారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడు తమకు క్రమశిక్షణ నేర్పించారని, అందుకనే ఆగుతున్నామని..లేదంటే తామంతా రోడ్డెక్కితే రోజా తట్టుకోలేదని ఖండవల్లి లక్ష్మి అన్నారు.

# ట్రాఫిక్ చిక్కులు - నిరంతరం రద్దీ

### - బ్యాంక్ వద్ద పార్కింగ్ ఏర్పాటు చేయాలి



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 9..** మండపేట మండలం ద్వారపూడి లో అనునిత్యం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది.ముఖ్యంగా ద్వారపూడి సుబ్రమణ్య స్వామి ఆలయం ఎదురుగా ట్రాఫిక్ ఎక్కువగా నిలిచిపోతుంది. యూనియన్ బ్యాంక్ (ఆంధ్ర బ్యాంకు) వద్ద ఖాతాదారులు వాహనాలను రోడ్డుపై అడ్డంగా నిలుపుతు న్నారు. దీని వలన నిరంతరం ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. బ్యాంకు ప్రక్కన ఖాళీ స్థలంలో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని స్థానికులు చెబుతున్నారు. ఖాతాదారులం దరూ పార్కింగ్ స్థలంలో వాహనాలు పార్కు చేయడం ద్వారా ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బంది తొలగుతుందనీ పేర్కొన్నారు. దీనిపై పంచాయతీ, పోలీస్ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ద్వారపూడి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# ఆదిత్య లో విజయవంతంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్




**గండేపల్లి (మనసులో మాట) ఏప్రియల్ 9:** గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ లో గత నెల 2 వ తారీకు నుంచి ఆదిత్య క్రికెట్ టోర్నమెంట్ (ఎ సి టి) పేరిట నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు విజయవంతంగా ముగియటం జరిగింది అని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ ఏ. రమేష్ తెలిపారు. యూనివర్సిటీ లో గల వివిధ బ్రాంచ్ లకు చెందిన విద్యార్థులు మొత్తం 52 టీమ్స్ గా ఏర్పడి ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం జరిగింది, ఈ టోర్నమెంట్ ఛాంపియన్స్ గా సివిల్ విభాగం టీం నిలిచి నగదు బహుమతి 25,000/- మరియు ట్రోఫీ గెలుచుకుంది ,రన్నరప్ గా ఎం.సి.ఏ విభాగం టీం నిలిచి నగదు బహుమతి 15000/- మరియు ట్రోఫీ అందుకున్నారు. అలాగే మూడవ స్థానం డేటా సైన్స్ విభాగం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ రూ 10,000 మరియు ట్రోఫీ కైవసం చేసుకున్నారు, విజేతలకు డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎమ్ శ్రీనివాస్ రెడ్డి అలాగే ఇతర అధికారులు చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సిలర్ ఎ రమేష్,ఆదిత్య యూనివర్సిటీ రిజిస్టర్ జి సురేష్,డీన్ స్టూడెంట్ ఏఫైర్స్ . డి కిషోర్ , ఆదిత్య యూనివర్సిటీ వ్యాయామ విభాగాధిపతి డా. ఎన్ రవి, కన్వీనర్ కె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా దర్బార్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 9..** ప్రభుత్వ పథకాలను, సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు తెలియజేశారు. వాడపల్లి సచివాలయం వద్ద గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష సంఖ్యలో స్పందన కనిపించింది. మొత్తం 73 మంది తమ వినతులను అందజేశారు. అధికంగా ఇంటి స్థలాలు, పింఛన్లు వంటి సమస్యలతో పాటు మరికొన్ని సమస్యలను తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పలు సమస్యలను పరిష్కరించారు. ప్రజా దర్బార్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు పిలుపునిచ్చారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజా దర్బార్ లో ప్రజల నుండి వచ్చిన ప్రతీ వినతిని పరిష్కరించాలన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శుక్రవారం 10 ఏప్రిల్ 2026
పేజీ : 1

# జూన్ 2 నుంచి విద్యార్థులకు అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం: డిప్యూటీ సీఎం భట్టి
- రాష్ట్రవ్యాప్తంగా వంద యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు



**ఖమ్మం, ఏప్రిల్ 9 (మనసులో మాట):** గత పదేళ్లలో వనరుల దోపిడీ వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. విద్య ద్వారానే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు.

### విద్యార్థులకు పోషకాహారం

జూన్ 2వ తేదీ నుంచి పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో వంద యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందని చెప్పారు.

### సాగునీటి ప్రాజెక్టుల పూర్తి

మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించడమే తన సంకల్పమని వెల్లడించారు. 36 కోట్ల రూపాయలతో కట్టలేరు కాలువల మరమ్మతులు చేపట్టామన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలోని భూములను రెండవ జోన్ కిందకు తెచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరందిస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్టును గాలికొదిలేశారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పనులు పూర్తి చేయిస్తోందని స్పష్టం చేశారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల బాధ్యత

### వృద్ధుల పట్ల ఆదరణ పెరగాలన్న మంత్రి సీతక్క

### అంగన్వాడీలకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ

**మహబూబాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడా రు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్ధిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం జీవన్‌రెడ్డి

### రాజకీయాల్లో నిఖార్సయిన నేత అని కొనియాడిన కేటీఆర్

### జగిత్యాలలో మాజీ మంత్రితో భేటీ.. బీఆర్ఎస్ లోకి సాదర ఆహ్వానం



**జగిత్యాల, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకు పైగా పరస్పర గౌరవం, స్నేహం ఉన్నాయని తెలిపారు. గతంలో జరిగిన రెండు కీలక సంఘటనలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.

### అడిగిన వెంటనే వంతెన మంజూరు

2014లో కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన మొదటి అధికారిక సమావేశంలోనే జీవన్ రెడ్డిపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారని కేటీఆర్ వివరించారు. ప్రతిపక్ష సభ్యుడైనప్పటికీ జీవన్ రెడ్డికి మైక్ ఇచ్చి మాట్లాడించారని, ఆయన అడిగిన వెంటనే బోర్నపల్లి బ్రిడ్జి కోసం 70 కోట్ల రూపాయలు అక్కడికక్కడే మంజూరు చేశారని తెలిపారు. 2014 ఎన్నికల ముందే ఆహ్వానించినప్పటికీ నిబద్ధత గల నాయకుడిగా అప్పుడు కాంగ్రెస్‌లోనే కొనసాగారని కొనియాడారు.

### రైతు పక్షపాతిగా గుర్తింపు

అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యలపై, ముఖ్యంగా రైతుల కోసం జీవన్ రెడ్డి గట్టిగా మాట్లాడతారని కేటీఆర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. మహారాష్ట్ర తరహాలో సహకార వ్యవస్థను బలోపేతం చేసి షుగర్ మిల్లులను బాగు చేయవచ్చని, ఇందుకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆనాడు కేసీఆర్ నిండు సభలో ప్రకటించారని తెలిపారు. అంతకుముందు జగిత్యాల పట్టణంలో కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. భారీ బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకోవడంతో పట్టణమంతా గులాబీమయంగా మారింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# కేసీఆర్‌ను విమర్శించింది మరిచారా?

- జీవన్‌రెడ్డి తీరుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం
- కాంగ్రెస్‌లో సమున్నత గౌరవం పొంది విమర్శలు చేయడం సరికాదని హితవు

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేకసార్లు విమర్శించిన జీవన్ రెడ్డి, నేడు అవే విషయాలను మరిచి మాట్లాడటం సరికాదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోవడంపై ఆయన స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ గొప్ప గౌరవం ఇచ్చిందని, 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్ రెడ్డి అని, రేవంత్ రెడ్డి పోవాలి, మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరని ప్రశ్నించారు. ఆయనకు కాంగ్రెస్ లో ఉండటం ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు ఓ హద్దు ఉండాలని హితవు పలికారు.

## పొంగులేటిపై విమర్శలకు సవాల్

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపై వస్తున్న ఆరోపణలపైనా మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీభవన్‌లో చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై ధ్వజం

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా



అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.



# రేవంత్ పాలన కన్నా కేసీఆర్ పాలనే బేటర్

**జగిత్యాల, ఏప్రిల్ 9 (మనసులో మాట):** రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్‌లో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని, రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బేటర్ అని, రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు.

## గులాబీమయమైన జగిత్యాల

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి జగిత్యాల చేరుకున్నారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికాయి. అక్కడి నుంచి భారీ బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు జీవన్‌రెడ్డి ఇంటికి వచ్చారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించిన అనంతరం ఆయనను పార్టీలోకి లాంఛనంగా కేటీఆర్ ఆహ్వానించారు.

## నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం

1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డి నలభై మూడు ఏళ్లుగా ఉత్తర తెలంగాణలో కీలక నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి మూడుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత కాంగ్రెస్ తరఫున ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి మండలిలో కాంగ్రెస్ పక్షాన నిలిచారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తన వర్గానికి ప్రాధాన్యత తగ్గడం, అనుచరుడి హత్య వంటి పరిణామాలతో అసహనం వ్యక్తం చేస్తూ గత నెల 25న కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే ఆయన బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవాలని నిర్ణయించుకున్నారు.

# పొంగులేటి కాదు.. 'పొంగులూటీ'

## సొంత కంపెనీ అవినీతిపై సీఎం చెప్పింది తప్పా.. మంత్రి చెప్పింది తప్పా?

## ప్రభుత్వ భూములైతే నాదర్‌గుల్ ఆక్రమణలపై హైడ్రా ఎందుకు వెళ్లడం లేదు?

**వనపర్తి, ఏప్రిల్ 9 (మనసులో మాట):** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసలు పేరు పొంగులేటి కాదు.. ఆయన 'పొంగులూటీ', 'బాంబులేటి' అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగాపూర్‌లో పర్యటించిన ఆయన.. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన తెలుపుతున్న రైతులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో కూర్చొని మంత్రి నిజాలు దాచి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాటలు వింటే ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని, గత ఏడాది కాలంగా బాంబులు పడతాయని ఆయన చెబుతున్న మాటలు తుస్సుమన్నాయని సెటైర్లు వేశారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు.

## సొంత కంపెనీ అవినీతిపై నిలదీత

రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అనే సొంత కంపెనీలో జరిగిన అవినీతిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అసెంబ్లీలో బయటపెట్టారని హరీశ్ రావు గుర్తు చేశారు. అనుమతులు లేకుండా కంపెనీ నడుపుతున్నారని అధికారులు నోటీసులు కూడా ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. లేక పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని తాము లేవనెత్తిన తర్వాతే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్ పై రంగు వేసి కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే



బయటపెట్టారని ఎద్దేవా చేశారు.

## హైడ్రా తీరుపై సవాల్

కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను రక్షించామని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఆ భూములు ప్రభుత్వానివి అని కోర్టులో తేలినా వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదని నిలదీశారు. అవి ప్రభుత్వ భూములైతే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పేదల ఇళ్లపైకే హైడ్రా వెళ్తుందా అని అడిగారు. కాంపౌండ్ వాల్ కూలగొట్టి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని నిలదీశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# దళారులకు అమ్మి మోసపోవద్దు

**రైతులకు మేలు చేసేందుకే కొనుగోలు కేంద్రాలు: మంత్రి సీతక్క**

**క్వింటాకు రూ. 2,400 గిట్టుబాటు ధర.. ప్రతి గింజను కొంటామన్న భరోసా**

**మహబూబాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** మొక్కజొన్నలను ప్రైవేట్ దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని, పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. గురువారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేటలో ఆమె పర్యటించారు. స్థానిక రైతులతో మాట్లాడి వారి కోరిక మేరకు మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు 2,400 రూపాయల గిట్టుబాటు ధర కల్పించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దోపిడీకి గురవుతున్నారన్న ఫిర్యాదులపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఎకరానికి 25 క్వింటాళ్లు మాత్రమే కాకుండా 50 క్వింటాళ్లు పండించినా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాలనే సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారుల చేతిలో మోసపోకుండా గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.

# చట్టాన్ని రద్దు చేయాలి

**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ట్రాన్స్‌జెండర్ల హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రాన్స్‌జెండర్లు భారీ ధర్నా నిర్వహించారు. ఈ చట్టం తమకు ఏమాత్రం అనుకూలంగా లేదని వారు వాపోయారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. సమాజంలో తమకు ఇతర పౌరులతో సమానంగా హక్కులు కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఎటువంటి వివక్ష లేకుండా తాము గౌరవప్రదమైన జీవనం గడపాలని, అందుకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత చట్టం తమ హక్కులను కాపాడటంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం గుర్తించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో ట్రాన్స్‌జెండర్లు పాల్గొని తమ గళాన్ని వినిపించారు.

# ఎమ్మెల్యే పల్లాకు సైబర్ కేటుగాడి బురిడీ

- కేంద్ర పథకం పేరుతో లక్ష రూపాయల లూటీ
- అదనపు కార్యదర్శిగా నమ్మించి వంచించిన వైనం



**జనగామ, ఏప్రిల్ 9 (మనసులో మాట):** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైబర్ నేరగాడి చేతిలో మోసపోయారు. కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా రుణాలు ఇప్పిస్తానని నమ్మించిన ఓ కేటుగాడు ఆయన నుంచి లక్ష రూపాయలు కొట్టేశాడు. ఈ నెల 5న హైదరాబాద్‌లో ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి తనను ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీ అనంతరామి రెడ్డిగా పరిచయం చేసుకున్నాడు. ప్రభుత్వ ఉన్నతాధికారి పేరుతో ఫోన్ చేయడంతో ఎమ్మెల్యే ఆయన మాటలను నమ్మారు.

**రుణాల పేరుతో వంచన**

కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'వికసిత్ భారత్' పథకం కింద నిరుద్యోగ యువతకు 10 లక్షల రూపాయల వరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని నిందితుడు నమ్మించాడు. నియోజకవర్గంలోని 40 మంది లబ్ధిదారుల జాబితా పంపాలని, దరఖాస్తుకు అదే చివరి రోజని ఒత్తిడి పెంచాడు. ఒక్కో దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజు కింద 2,500 రూపాయల చొప్పున మొత్తం లక్ష రూపాయలు తక్షణమే ఫోన్ పే చేయాలని కోరాడు. యువతకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆ మొత్తాన్ని నిందితుడు చెప్పిన నంబర్‌కు బదిలీ చేశారు.

**పోలీసులకు ఫిర్యాదు**

డబ్బులు పంపిన తర్వాత నిందితుడి నుంచి స్పందన లేకపోవడంతో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరా తీశారు. అసలు ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీ తనకు ఫోన్ చేయలేదని తెలియడంతో మోసపోయినట్లు గుర్తించి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ పథకాలకు వ్యక్తిగత ఫోన్ పే నంబర్లకు డబ్బులు పంపవద్దని, ఇలాంటి అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# రైతులకు ఇబ్బంది పెడితే చర్యలు

- రైతులకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే పల్లా
- పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**జనగామ, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ధాన్యం కొనుగోలులో రైతులను మిల్లర్లు ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం జనగామ మండలంలోని పెంబర్తి, వడ్లకొండ, ఎర్ర గొల్ల పహాడ్, అడవి కేశవాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం అమ్మకాల్లో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

**చెల్లింపుల బాధ్యత నాది**

మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని పల్లా పేర్కొన్నారు. రైతుల ధాన్యం అమ్మిన తర్వాత చెల్లింపులు ఆలస్యమైతే త్వరగా జమ చేయిస్తానని భరోసా ఇచ్చారు. ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. ధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాత బకాయిలతో పాటు రైతుల సమస్యలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాధ్యతగా తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, సర్పంచులు చిన్నబోయిన రేఖ, కాయిదాపురం మహేందర్ రెడ్డి, చిర్ర సత్యనారాయణ రెడ్డి, భూరెడ్డి చైతన్య ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దే సిద్ధి లింగం, నాయకులు బైరగోని యాదగిరి గౌడ్, చంద్రం గౌడ్, సీఈఓ భాస్కర్ రెడ్డి, రామ్మోహన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిర శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిలిచి మాట్లాడితే బాగుండేది

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** సీనియర్ నాయకుడు టీ. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడడం అత్యంత బాధాకరమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబానికి విధేయుడిగా ఉన్న ఆయన గులాబీ జెండా కప్పుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి అసంతృప్తిపై ఢిల్లీ నాయకత్వం ముందే స్పందించి చర్చించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు.

**అధిష్ఠానం స్పందించాల్సింది**

పార్టీలో అంతర్గతంగా ఏం జరుగుతుందో ఏఐసీసీ స్థాయిలో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని జగ్గారెడ్డి తెలిపారు. అసంతృప్తితో ఉన్న నేతలతో అధిష్ఠానమే నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించి ఉండాల్సిందని చెప్పారు. కీలక నేత దూరం కావడంపై ఏఐసీసీ స్థాయిలో ముందే చెక్ చేసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇది



**జీవన్ రెడ్డి పార్టీని వీడడంపై జగ్గారెడ్డి ఆవేదన**

**సీనియర్ నేత దూరం కావడం కాంగ్రెస్‌కు తీరని లోటు**

తన వ్యక్తిగత అభిప్రాయమని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి పార్టీ మారడానికి గల కారణాలను బహిరంగంగా మీడియాకు చెప్పలేమని జగ్గారెడ్డి పేర్కొన్నారు. పార్టీకి సంబంధించిన ఈ అంశాలను అంతర్గత సమావేశాల్లో చర్చిస్తామని వెల్లడించారు. సీనియర్ నేతలు పార్టీని వీడడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, పార్టీలో లోతైన చర్చ అవసరమని అభిప్రాయపడ్డారు.



# పాఠశాల గదుల కూల్చివేత దుర్మార్గం

**కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్న ఎంపీ రఘునందన్ రావు**

**కాంగ్రెస్ పాలనలో అడ్డూఅదుపులేని భూ కబ్జాలని మండిపాటు**

**సంగారెడ్డి, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ప్రభుత్వ పాఠశాల తరగతి గదులను రాత్రికి రాత్రి కూలగొట్టడం అత్యంత బాధాకరమని, దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా కబ్జా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన కబ్జాలపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు వారే కబ్జాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గురువారం పటాన్‌చెరు పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వే నంబర్ 428లో 2 ఎకరాల 18 గుంటల స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ రహదారుల విస్తరణ ప్రజా సంక్షేమం కోసం మాత్రమే కేంద్ర ప్రభుత్వం చేస్తోందని, కబ్జాదారులకు వీటికి సంబంధం లేదని స్పష్టం చేశారు. పాఠశాల కాంపౌండ్ వాల్ బయటనే రహదారి విస్తరణ చేయాల్సి ఉండగా, తరగతి గదులను కూల్చడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించి, బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

# ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేశారు

**రైతుల ఓట్లతో గెలిచి సమస్యలను విస్మరించిన కాంగ్రెస్**

**అంగన్‌వాడీల ఆవేదన పట్టదా అని దాస్యం వినయ్ భాస్కర్ నిలదీత**



**హన్మకొండ, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలతో నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచిస్తోందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. రైతుల ఓట్లు దండుకొని వారి సమస్యలను విస్మరించారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండుగలా ఉండేదని, 24 గంటల కరెంట్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని గుర్తుచేశారు. కానీ ఈ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అంగన్‌వాడీల పోరాటం**

అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కి పోరాడుతున్నా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని వినయ్ భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ అంగన్‌వాడీల జీతాలను 4 వేల నుండి 10,500 రూపాయలకు పెంచారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య పేగుబంధం ఉండేదని, నిరసనలు తెలపకముందే వారి సమస్యలను పరిష్కరించామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఉద్యోగులకు జీతాలు పెంచిన ఘనత తమదేనని స్పష్టం చేశారు.



# పుష్కర భక్తులకు ఇబ్బందులు కలగనివ్వొద్దు

**సదుపాయాలపై సీ,ఎస్ రామకృష్ణారావు సమీక్ష**

**ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం**



**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజర య్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కల గకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**ప్రతిపాదనల తయారీ**

ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు ఎనిమిది జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని తెలిపారు. ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున భారీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే ముఖ్యమంత్రి తగు సూచనలు చేశారని, ఆ ఆదేశాలకు అనుగుణంగా ప్రతిపాదనలను రూపొందించి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ,ఎన్,సీలు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పనులను పరిశీలించాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం పనులను పకడ్బందీగా చేపట్టాలని కోరారు.

# ఇంటర్ ఫలితాలపై దుష్ప్రచారాలు నమ్మొద్దు




**షెడ్యూల్ ప్రకారమే ఫలితాల విడుదల: బోర్డు స్పష్టత**

**సోషల్ మీడియా వార్తలను ఖండించిన విద్యాశాఖ**

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల ప్రకటనపై సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. ఫలితాలు ఆలస్యమవుతాయంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని విద్యాశాఖ ఖండించింది. నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే ఫలితాలు విడుదలవుతాయని వెల్లడించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలతో విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయానికి గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించింది.

**వదంతులకు స్వస్తి**

గతంలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ మొదటి వారంలో ఎప్పుడూ విడుదల కాలేదని ప్రభుత్వం గుర్తు చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఎక్స్ వేదికగా గత పదేళ్ల ఫలితాల తేదీలను వెల్లడించింది. 2014 మే 3 నుంచి 2025 ఏప్రిల్ 22 వరకు వెల్లడించిన తేదీలను పోస్ట్ చేసింది. జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర ప్రక్రియలను బట్టి ప్రతి ఏటా ఫలితాల తేదీలు మారుతుంటాయని వివరించింది.

**అధికారిక సమాచారమే ప్రామాణికం**

మూల్యాంకన సమయాన్ని బట్టి ఫలితాల విడుదలపై స్పష్టమైన ప్రకటన చేస్తామని బోర్డు తెలిపింది. విద్యార్థులు, తల్లిదండ్రులు విద్యాశాఖ ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని కోరింది. సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే తప్పుడు వార్తలను నమ్మవద్దని ప్రభుత్వం పేర్కొంది. నిర్ణీత సమయంలోనే ఫలితాలు వెల్లడవుతాయని భరోసా ఇచ్చింది.



# రేవంత్‌ను ఓడించడమే ధ్యేయం అనడం సరికాదు

**జీవన్ రెడ్డి తీరుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం**

**ఓడినా గౌరవం ఇచ్చినా విమర్శలు చేయడం అన్యాయమని మండిపాటు**

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓడించడమే తన ధ్యేయమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనడం ఏమాత్రం సరికాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విమర్శించారు. తాను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తానని చెబుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేయడంపై మండిపడ్డారు. గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ జీవన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిన పది నిమిషాలకే రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేశారని గుర్తుచేశారు. ఆ సమయంలో ఆయనకు మంత్రి పదవి ఇస్తామని కూడా హామీ ఇచ్చారని వెల్లడించారు.

**కాంగ్రెస్‌లో సమున్నత గౌరవం**

జీవన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఆయనను ఎంతో గౌరవించిందని మంత్రి పేర్కొన్నారు. ఓడిన వారికి మంత్రి పదవి ఇవ్వకూడదన్న ఏఐసీసీ నిబంధన వల్లనే అది సాధ్యం కాలేదని వివరించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీఫామ్ ఇచ్చిందని తెలిపారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అనడం సరికాదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని చెప్పారు. పార్టీకి ఎంతో చేసిన నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవు పలికారు.

## బిల్లు కోసం లంచం..

**ఏసీబీకి చిక్కిన అటవీ అధికారులు**

ఆదిలాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట): చెక్ డ్యాం బిల్లుల మంజూరు కోసం 15 వేల రూపాయల లంచం తీసుకుంటూ బోథ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి, జూనియర్ అసిస్టెంట్ ఏసీబీ అధికారులకు చిక్కారు. హరితహారంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన చెక్ డ్యాంకు సంబంధించి సుమారు 5 లక్షల రూపాయల బిల్లు పెండింగ్‌లో ఉంది. ఈ డబ్బుల కోసం బాధితుడు అధికారుల చుట్టూ తిరగగా.. ఎఫ్ఆర్ఓ టి. ప్రణయ్ లంచం డిమాండ్ చేశాడు. ఎఫ్ఆర్ఓ సూచనతో బాధితుడు జూనియర్ అసిస్టెంట్ పరశురాంకు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. విచారణలో ఎఫ్ఆర్ఓ ఆదేశాల మేరకే తాను డబ్బు తీసుకున్నట్లు పరశురాం అంగీకరించాడు.

# విరాళాలే పోరాటాలకు ప్రాణవాయువు

- ఎల్బీనగర్‌లో సీపీఐ విరాళాల సేకరణ
- పేదల అండతోనే ఉద్యమాలు: రవీంద్ర చారి

**ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో హైకోర్టు కాలనీ డివిజన్ పరిధిలోని రైతుబజార్‌లో 'పోరాటాల సీపీఐకి చేయూతనివ్వండి' అనే నినాదంతో ఇంటింటి సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిరు వ్యాపారులు, సామాన్య ప్రజల నుండి విరాళాలు సేకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**నిరుపేదల పక్షాన ఎర్రజెండా**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కేవలం పేద, బడుగు, బలహీన వర్గాల పక్షానే నిలబడి పోరాడుతోందని గుర్తుచేశారు. ఎర్రజెండా ఉద్యమాలకు బడా కార్పొరేట్ల నిధులు ఉండవని, కేవలం సామాన్య ప్రజలు, శ్రమజీవులు ఇచ్చే స్వచ్ఛంద విరాళాలే ఈ పోరాటాలకు ప్రాణవాయువు అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నిరుపేదల హక్కుల కోసం నిరంతరం వీధుల్లో ఉండి పోరాడే సీపీఐకి ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఆర్థిక సాయం అందించి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మండల సహాయ కార్యదర్శులు కర్నె సుజాత, మర్రి శోభన్, హైకోర్టు కాలనీ డివిజన్ కార్యదర్శి చెంది వెంకటేష్, అధ్యక్షులు గోల్కొండ నాగరాజు, ఏఐటీయూసీ హయత్ నగర్ మండల కార్యదర్శి పట్టేటి శేఖర్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ హయత్ నగర్ మండల కార్యదర్శి కొప్పుల సరిత, డివిజన్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు సౌజన్య, సుమతి, శివ జ్యోతి, యమున, సౌజన్య, సుజాత, కళ్యాణి, కవిత, నాగేష్, రమేష్, రవి, గిరి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మోడల్ కారిడార్‌తో ట్రాఫిక్ కష్టాలకు చెక్

- షేక్‌పేట - మాసాబ్ ట్యాంక్ మధ్య అధికారుల క్షేత్రస్థాయి పర్యటన
- నగర ట్రాఫిక్ పనుల కోసం 120 కోట్ల రూపాయల కేటాయింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** భాగ్యనగరంలోని కీలకమైన షేక్‌పేట్ ఫ్లైఓవర్ నుంచి మాసాబ్ ట్యాంక్ వరకు ట్రాఫిక్ కష్టాలను తీర్చి, ఈ మార్గాన్ని 'మోడల్ కారిడార్'గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, జీ హెచ్ ఎం సీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అధికారులందరూ కలిసి ఒకే బస్సులో ప్రయాణిస్తూ మార్గమధ్యంలో ఉన్న బాటిల్ నెక్ లు, నీరు నిలిచే ప్రాంతాలు, ఆక్రమణలను స్వయంగా పరిశీలించి తక్షణ పరిష్కార మార్గాలను సూచించారు.

**కొత్త వంతెనలు, సిగ్నళ్లు**

ఎస్ డీ ఐ హాస్పిటల్ వద్ద, బృందావన్ కాలనీ రోడ్ నంబర్ 1 వద్ద కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని నిర్ణయించారు. షేక్‌పేట్ నాలా వద్ద పెలికాన్ సిగ్నల్, జీబ్రా క్రాసింగ్‌లను ఏర్పాటు చేయనున్నారు. నానల్ నగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు వీలుగా అక్కడ ఉన్న రోటరీ వెడల్పును తగ్గించి, రహదారిని విస్తరించాలని అధికారులను ఆదేశించారు. రేతిబౌలి నుంచి నానల్ నగర్ వరకు ఉన్న సెంట్రల్ మీడియన్‌ను, అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి రోడ్డును వెడల్పు చేయనున్నారు. ఎన్ ఎం డీ సీ, డెల్ స్టోర్ ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్ ప్రకారం భూసేకరణ చేపట్టి రహదారి విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు.

**ఆక్రమణల తొలగింపు**

రహదారి మధ్యలో ఉన్న రామాలయం ఆర్చ్, బొడ్రాయి, షేక్‌పేట్ నాలా సమీపంలోని సమాధులను తొలగించి వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని కమిషనర్లు ఆదేశించారు. మాసాబ్ ట్యాంక్ ఫ్లైఓవర్ వద్ద ఎత్తు పరిమితి బారియర్లు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. మెహదీపట్నం వైపు ఉన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించి, పోచమ్మ బస్తీ నుంచి రోడ్ నంబర్ 12కు నేరుగా వెళ్లేలా స్లిప్ రోడ్డును అభివృద్ధి చేయనున్నారు.

**భారీ నిధుల కేటాయింపు**

ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా తక్షణమే చేయదగ్గ పనులు, దీర్ఘకాలిక పనులను గుర్తించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. నగరంలోని ట్రాఫిక్ పనుల నిమిత్తం ప్రతి జోన్‌కు 20 కోట్ల రూపాయల చొప్పున మొత్తం 120 కోట్లు కేటాయిస్తున్నామని జీ హెచ్ ఎం సీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ వెల్లడించారు. కేబీఆర్ పార్క్ వద్ద పెండింగ్‌లో ఉన్న పనులను రెండేళ్లలో పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీ. జోయల్ డెవిస్, జీ. ముకుంద రెడ్డి, ప్రియాంక ఆలా, కాజల్, కే. శ్రీనివాస్, ఎస్. రత్నాకర్, వేణుగోపాల్ రెడ్డి, డీ. ధనలక్ష్మి పాల్గొన్నారు.



# భూ విచారణ కోసం లంచం..

**ఏసీబీ వలలో ఆర్ఐ**

**10 వేల రూపాయలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ శ్రీమాన్**

**అంతర్గాం తహసీల్ కార్యాలయంలో కరీంనగర్ అధికారుల దాడి**

**పెద్దపల్లి, ఏప్రిల్ 9 (మనసులో మాట):** భూమికి సంబంధించిన క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి నివేదిక సమర్పించేందుకు లంచం తీసుకుంటూ అంతర్గాం మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సెదంక శ్రీమాన్ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భూభారతి చట్టం, 2025 ప్రకారం ఫిర్యాదుదారు తల్లికి చెందిన భూమికి సంబంధించి నివేదికను తహసీల్దార్‌కు పంపించాలని బాధితుడు కోరారు. ఇందుకు ప్రతిఫలంగా ఆర్ఐ లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.

**తహసీల్ కార్యాలయంలో పట్టివేత**

గురువారం తహసీల్ కార్యాలయంలో బాధితుడి నుంచి 10 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా కరీంనగర్ యూనిట్‌కు చెందిన ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు అధికారులు వెల్లడించారు. విధుల్లో అవినీతికి పాల్పడి లంచం ఆశించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని పారిశుద్ధ్య కార్మికురాలు మృతి

**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఓ పారిశుద్ధ్య కార్మికురాలు ప్రాణాలు కోల్పోయింది. అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తాలో ఈ విషాదం చోటుచేసుకుంది. మృతురాలిని పుష్పగా గుర్తించారు. రోజూలాగే ఆమె తన విధుల్లో భాగంగా రోడ్డును శుభ్రం చేస్తుండగా వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆమెను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు

# నాలుగేళ్లు సాకండి.. 30 ఏళ్లు పోషిస్తుంది!

- ఆయిల్ పామ్ రైతులకు ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి దిశానిర్దేశం
- ఎల్బీనగర్‌లో సదస్సు, హాజరైన ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి




**ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** కొత్తపేటలోని వైష్ణవి కన్వెన్షన్‌లో ఆయిల్ పామ్ సాగులో సమస్యలుఉపరిష్కారాలపై సదస్సును నల్గొండ జిల్లా ఆయిల్ పామ్ ఫార్మర్స్ సొసైటీ అధ్యక్షుడు గురువారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జీ.చిన్నారెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సదస్సును ప్రారంభించారు. ఆయిల్ పామ్ సాగు భవిష్యత్తులో రైతులకు స్థిరమైన ఆదాయం అందించే బంగారు పంటగా మారుతుందని వారు తెలిపారు. ఆయిల్ పామ్ చెట్లను నాలుగు సంవత్సరాలు పోషిస్తే, 30 సంవత్సరాల వరకు అది మనల్ని సాదుతుందన్నారు. కల్తీ మొక్కలని జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలను పెంచుతామని, త్వరలోనే గెలల కట్టర్లకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. మనుషులు బతకడానికి ఆహారం తీసుకున్నట్లే, చెట్లకు ఎరువులను సమృద్ధిగా అందించాలని సూచించారు. దేశీయంగా ఆయిల్ పామ్‌కు ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుందని, దీన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**శాస్త్రీయ సాగుతో అధిక లాభాలు**

శాస్త్రీయ పద్ధతుల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని, నీటి నిర్వహణ, ఎరువుల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నర్సరీలు, టెక్నికల్ సపోర్ట్ వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్ ఫెడ్ ద్వారా లభించే కొనుగోలు హామీ రైతులకు భరోసా ఇస్తుందని వివరించారు. ప్రస్తుతం మార్కెట్లో పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగు రైతులకు అధిక లాభాలు అందించే అవకాశముందని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక ఆదాయం, తక్కువ ప్రమాదం ఉండటంతో రైతులు ఈ పంట వైపు ముందుకు రావాలని సూచించారు.



**సమస్యలను అధికారుల దృష్టికి..**

ఈ సదస్సుకు పెద్ద ఎత్తున రైతులు హాజరై తమ సమస్యలను నేరుగా అధికారుల ముందుంచి పరిష్కార మార్గాలను తెలుసుకున్నారు. డబుల్ డ్రిప్ లైన్‌కు సబ్సిడీ, ఆయిల్ పామ్ తోటలలో ఉన్న కరెంట్ లైన్ల షిఫ్టింగ్ సమస్యను రైతులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన మద్దతు ఉండటంతో ఇది ఆర్థికంగా బలపడే మార్గంగా మారబోతోందని సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. ఈ సదస్సులో పతంజలి డిప్యూటీ జనరల్ మేనేజర్ యాదగిరి, కృపాకర్ రెడ్డి, జోషి, సాంబరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శివప్రసాద్, మేక సందీప్ రెడ్డి, నర్సిరెడ్డి, విజయ్ కుమార్, గద్దం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీఏ, ఎంసీఏ కోర్సులపై మోడల్ ప్రవేశ పరీక్ష





- ప్రభుత్వ కళాశాలలో టీజీ ఐసెట్ అవగాహన సదస్సు
- కేపీల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మోడల్ ఎంట్రన్స్ టెస్ట్

**ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థుల కోసం మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ కోర్సుల కోసం టీజీ ఐసెట్ పరీక్ష అవగాహన కార్యక్రమాన్ని కళాశాల కెరీర్ గైడెన్స్ ప్లేస్‌మెంట్ సెల్, ఇంగ్లీష్ విభాగం, కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్, మ్యాథమెటిక్స్ విభాగాల సహకారంతో నిర్వహించారు.

**కెరీర్ అవకాశాలపై సన్నద్ధత**

డిగ్రీ ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకై మోడల్ ప్రవేశ పరీక్ష రాశారు. ఈ పరీక్ష విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలకు అకాడెమిక్ సన్నద్ధతను అంచనా వేయడానికి ఉద్దేశించబడింది. కేఎల్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎంబీఏ, ఎంసీఏ తన విద్యా, ప్లేస్‌మెంట్ కార్యక్రమాల్లో భాగంగా ఈ ఆప్టిట్యూడ్ ఆధారిత మోడల్ పరీక్షను నిర్వహించామని వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.మక్క, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ శారద, ఎస్.బాల, డాక్టర్ ధనరాజ్, డాక్టర్ ఏ.దుర్గా ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్ర ఆశయాలను సాధిద్దాం

- నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యాదిరెడ్డి
- అబ్దుల్లాపూర్మెట్ మండలంలో వర్ధంతి సభ



**రంగారెడ్డి, ఏప్రిల్ 9 (మనసులో మాట):** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐకి సుదీర్ఘకాలం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చంద్ర రాజేశ్వరరావు 32వ వర్ధంతి సందర్భంగా సీపీఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

### నిరుపేదల పక్షపాతి

ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ రాజేశ్వరరావు భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ ఆధిపత్య ఆలోచనా విధానం లేకుండా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో భూమిలేని నిరుపేదలకు భూమి కోసం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపారని కొనియాడారు. “నాకు ఆస్తిపాస్తులు ఏమీ లేవు, నేను ఎవరికీ ఏమీ ఇవ్వాల్సిన పనిలేదు, ఎవరి నుంచీ ఏమీ తీసుకోలేదనే“ మాట పలువురిని ఆకర్షించిందని గుర్తుచేశారు. కార్యకర్తలతో ఆయన మెలిగే తీరుకు అందరూ ఆశ్చర్యపోయేవారని పేర్కొన్నారు. ఆదివాసీ, ముస్లిం మైనార్టీలపైన దాడులు జరిగితే ప్రత్యక్షంగా వెళ్లి పలకరించి, వాటికి వ్యతిరేకంగా పోరాటం చేశారని వివరించారు. నేటి సమాజం ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా, నాయకులు సాయిలు, పేరాల గోపి, వినోద్ నాయక్, సైదులు ముదిరాజ్, రాములు, గణేష్, దేవమ్మ, క్రాంతి, రమేష్ నాయక్, ఏకలక్ష్మి, లింగం, ఆవుల యాదగిరి, ప్రియా, లక్ష్మి, సుధాకర్, అశోక్,



# యువతిపై సామూహిక లైంగిక దాడి.. దారుణ హత్య


### నిందితులను కఠినంగా శిక్షించాలని బాధితుల ఆందోళన

### వర్ధన్నపేటలో జాతీయ రహదారిపై బంధువుల ధర్నా

**వరంగల్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** రాయపర్తి మండలంలో యువతిపై జరిగిన సామూహిక లైంగిక దాడి, హత్య ఘటన తీవ్ర కలకలం రేపింది. ఒక గ్రామానికి చెందిన 21 ఏళ్ల యువతిపై నలుగురు యువకులు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. బుధవారం రాత్రి రావూరు తండాకు చెందిన నలుగురు తమ కుమార్తెపై లైంగిక దాడి చేశారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బాధితురాలిని పాశవికంగా చిత్రహింసలకు గురిచేసి, అనంతరం ఉరివేసి చంపేశారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర రక్తస్రావం కావడం వల్లే ఆమె మృతి చెందిందని కన్నీరుమున్నీరవుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా వర్ధన్నపేటలో మార్చురీ ఎదుట జాతీయ రహదారిపై బంధువులు బైఠాయించి ధర్నాకు దిగారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ దారుణానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మరో 3 డిగ్రీలు పెరగనున్న ఉష్ణోగ్రతలు

- ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక
- వచ్చే వారం రోజులు పొడి వాతావరణమే: వాతావరణ శాఖ




**హైదరాబాద్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** తెలంగాణలో ఎండలు తీవ్రమవుతున్నాయని, ఉష్ణోగ్రతలు మరో మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గురువారం ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా, మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఉదయం పది గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు.

### వచ్చే వారం పొడి వాతావరణమే

రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారం పొడి వాతావరణమే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే ఈసారి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఎండల తీవ్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

### జిల్లావారీగా ఉష్ణోగ్రతలు

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో అత్యధికంగా 41.6 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో 41.5 డిగ్రీల చొప్పున రికార్డయ్యాయి. నల్లగొండ జిల్లా నేరడుగొమ్ము, సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో కూడా ఎండలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళ బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు.



# బహదూర్‌పల్లిలో భారీ అగ్నిప్రమాదం

### డెకరేషన్ స్క్రాప్ గోదాంలో ఎగిసిపడ్డ మంటలు

### అపార్ట్‌మెంట్ వాహనాలకూ వ్యాపించిన అగ్నికీలలు

**మేడ్చల్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** మేడ్చల్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దుండిగల్ పరిధి బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలోని డెకరేషన్ స్క్రాప్ గోదాంలో మంటలు చెలరేగాయి. అగ్నికీలలు వేగంగా వ్యాపించడంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌లో పార్క్ చేసిన వాహనాలకు కూడా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదం కారణంగా కాలనీలో దట్టమైన పొగ వ్యాపించింది. ఎగిసిపడుతున్న మంటలు, కమ్మేసిన పొగతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేసేందుకు కృషి చేశారు. సకాలంలో స్పందించి మంటలు ఆర్పడంతో పెద్ద ముప్పు తప్పింది. మరోవైపు జీడిమెట్ల పారిశ్రామిక వాడలోనూ



# లక్ష ఇస్తే 5 లక్షల నకిలీ నోట్లా? నమ్మొద్దు

**నల్ల కాగితాలను కెమికల్‌తో ముంచి బురిడీ కొట్టిస్తున్న వైనం**

**నల్లగొండలో కేటుగాడిని పట్టుకున్న తిప్పర్తి పోలీసులు**


**నల్లగొండ, ఏప్రిల్ 9 (మనసులో మాట):** లక్ష రూపాయల అసలు కరెన్సీకి ఐదు లక్షల నకిలీ నోట్లు ఇస్తామని చెప్పి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా అమాయకులను పరిచయం చేసుకుని ఈ కేటుగాడు వల విసురుతున్నాడు. నల్ల కాగితాలను కెమికల్‌తో కడిగి అసలు నోట్లలా మార్చి చూపిస్తూ నమ్మిస్తున్నాడు. నోట్ల కట్టల పైభాగంలో అసలు నోట్లు ఉంచి, లోపల నల్ల కాగితాల కట్టలతో మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

## కెమికల్ బాటిల్, కాగితాల స్వాధీనం

మల్లేపల్లి వారిగూడేనికి చెందిన వంగూరి జానయ్య మోసానికి గురై ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ట్రాప్ వేసి తిప్పర్తి రైల్వే స్టేషన్ వద్ద నిందితుడిని పట్టుకున్నారు. అతని నుంచి నల్ల కాగితం కట్టలు, కెమికల్ బాటిల్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు పశ్చిమ ఆఫ్రికాకు చెందిన సల్మాన్ ఉమా డాలియా పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుడు రెండేళ్ల క్రితం భారత్‌కు వచ్చి బెంగళూరు కేంద్రంగా ఈ దందాను నడిపిస్తున్నట్లు విచారణలో తేలింది. నకిలీ కరెన్సీ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే ఆశతో మోసగాళ్ల చేతిలో చిక్కవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఇలాంటి లావాదేవీలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు ఛేదించిన డీఎస్పీ శివరాం రెడ్డి, సీఐ కొండల్ రెడ్డి, ఎస్ఐ శంకర్ బృందాన్ని ఎస్పీ అభినందించారు.

# రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. పిల్లి

- కమీషన్ల కోసమే కొత్త రిజర్వాయర్లంటూ హరీష్ రావు ధ్వజం
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 20 శాతం పనులు చేయడం చేతకాదా?



**వనపర్తి, ఏప్రిల్ 9 (మనసులో మాట):** పాలమూరు వలస జిల్లాగా మారడానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 80 శాతం పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన 20 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. తమ హయాంలో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చామని, కానీ రేవంత్ రెడ్డి కాంట్రాక్టులు, కమీషన్ల కోసం కొత్త ప్రాజెక్టులు చేపడుతున్నారని ఆరోపించారు.

## నిరుపయోగమైన రిజర్వాయర్లు

అవసరం లేని గొల్లపల్లి, చీర్కపల్లి రిజర్వాయర్లు ఎందుకు నిర్మిస్తున్నారని హరీష్ రావు ప్రశ్నించారు. జూరాల వద్ద ఎత్తిపోతల పథకం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ఇప్పటికే మూడు విడతల రైతు బంధు నిధులు ఎగ్గొట్టారని, ఏ గ్రామంలోనైనా వంద శాతం రుణమాఫీ జరిగిందా అని నిలదీశారు. నాలుగు విడతల రైతు బంధు వచ్చిందని రైతులు చెబితే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు.

## సింగిల్ డిజిట్‌కే పరిమితం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగటి కలలు కంటోందని, ఈసారి ఎన్నికల్లో ఆ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని హరీష్ రావు జోస్యం చెప్పారు. కార్యకర్తలు పోలీసు కేసులకు భయపడాల్సిన పని లేదని, రెండేళ్ల తర్వాత మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. మక్కజొన్నలు కొనుగోలు చేయలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు.

# చెరువుల అభివృద్ధికి అధికారుల తనిఖీ

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో ఈఈ సందర్శన
- కుమ్మరి కుంట, బాతుల చెరువుల వద్ద సుందరీకరణ పనులు





**ఎల్బీనగర్, ఏప్రిల్ 9 (మనసులో మాట):** ఉమ్మడి హయత్ నగర్ లోని కుమ్మరి కుంట, బాతుల చెరువుల అభివృద్ధి కొరకై టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ చేసిన విన్నపం మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఈఈ రామకృష్ణ ఈ ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు.

## అధునాతన వసతులు

కుమ్మరి కుంట కట్టపైన రోడ్డు నిర్మాణం, సాహెబ్ నగర్ వెళ్లే దారిలో తూముపై బ్రిడ్జి నిర్మాణం, చెరువు చుట్టూ సుందరీకరణ పనులు చేపడతామని అధికారులు తెలిపారు. బాతుల చెరువు కట్టను వెడల్పు చేసి వాకింగ్ ట్రాక్, పార్క్, రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తామన్నారు. రజక సోదరుల కోసం దోబీ ఘాట్ నిర్మిస్తామని వెల్లడించారు. దీనికి సంబంధించిన సర్వే నిర్వహించి పూర్తి నివేదికను మంత్రికి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌కు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, రజక సోదరులు పాల్గొన్నారు.